అనుదినం... జనస్వరం

www.navatelangana.com

నవతెలంగాణ

గురువారం 21-12-2023

సమగ్ర తెలుగు దినపత్రిక

సంపుటి : 9 | సంచిక : 350 | Published from Hyderabad, Rangareddy, Khammam, Karimnagar | 14 పేజీలు | వెల : 6.50



మరో ఇద్దరు ఎంపీలపై వేటు..

ప్రతిపక్షాల ఆగ్రహం

మూడు క్రిమినల్ చట్టాల సవరణ బిల్లులు, టెలి కమ్యూనికేషన్ బిల్లుకు లోక్‌సభ ఆమోదం

నవతెలంగాణ - న్యూఢిల్లీ బ్యూరో

పార్లమెంట్‌లో భద్రతా వైఫల్యంపై చర్చించాలనీ, కేంద్ర హోం మంత్రి సమాధానం చెప్పాలని డిమాండ్ వేస్తూ ఆందోళన చేసిన మరో ఇద్దరు ఎంపీలపై మోడీ ప్రభుత్వం వేటు వేసింది. సీపీఐ(ఎం) ఎంపీ ఎఎం ఆరీఫ్, కేరళ కాంగ్రెస్ ఎంపీ థామస్ చజికదన్‌లను స్పీకర్ ఓం బిర్లా బుధవారం సస్పెండ్ చేశారు. తాజా వేటుతో ఈ సెషన్‌లో సస్పెండ్ అయిన వారి సంఖ్య 143కు చేరింది. సభ్యుల సస్పెన్షన్‌పై పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి ప్రహ్లాద్ జోషి ప్రవేశపెట్టిన తీర్మానాన్ని మూజువాణీ ఓటుతో లోక్‌సభ ఆమోదించింది. అనంతరం స్పీకర్ ఓం బిర్లా తన నిర్ణయాన్ని ప్రకటించారు. ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తే సస్పెండ్ ఎలా చేస్తారంటూ ప్రతిపక్ష సభ్యులు నిరసనలు తెలిపారు. సస్పెన్షన్‌కు వ్యతిరేకంగా పార్లమెంటు ఆవరణలో ఎంపీలు సేవ్ డెమోక్రసీ నినాదాలతో ఆందోళన చేపట్టారు.

మూడు క్రిమినల్ చట్టాల సవరణ బిల్లులు ఆమోదం

బ్రిటిష్ హయాం నుంచి అమలులో ఉన్న భారతీయ శిక్షాస్మృతి (ఐపీసీ), నేర శిక్షాస్మృతి (సీఆర్పీసీ), సాక్ష్యాధార చట్టం (ఎవిడెన్స్ యాక్ట్) స్థానంలో కొత్త చట్టాలను తీసుకొచ్చేందుకు రూపొందించిన మూడు నేర శిక్షాస్మృతి బిల్లులకు లోక్‌సభ ఆమోదం తెలిపింది. బీజేపీ, దానికి ప్రత్యక్షంగా, పరోక్షంగా మద్దతు ఇచ్చే పార్టీలతో తూతూమంత్రంగా చర్చ జరిపి కీలకమైన బిల్లులను ఆమోదించారు. పై మూడు చట్టాల స్థానంలో కేంద్ర ప్రభుత్వం భారతీయ న్యాయ సంహిత (బీఎన్ఎస్), భారతీయ నాగరిక్ సురక్షా సంహిత (బీఎన్ఎస్ఎస్), భారతీయ సాక్ష్య (బీఎస్) పేరుతో మూడు కొత్త బిల్లులను తీసుకొచ్చిన విషయం తెలిసిందే. ఈ ఏడాది ఆగస్టులో జరిగిన పార్లమెంట్ శీతాకాల సమావేశాల్లో వీటిని కేంద్రం వెనక్కు తీసుకుంది. ఆ తరువాత వీటిలో మార్పులు చేసి.. 'భారతీయ న్యాయ (రెండో) సంహిత', 'భారతీయ నాగరిక్ సురక్షా (రెండో) సంహిత', 'భారతీయ సాక్ష్య (రెండో)' బిల్లులను మళ్లీ ప్రవేశపెట్టారు. ఈ మూడు బిల్లులను లోక్‌సభ ఆమోదించడంతో వాటిని రాజ్యసభకు పంపనున్నారు. ఈ శీతాకాల సమావేశాల్లోనే వీటిని ఆమోదించుకోవాలని ...13లో



ప్రజాస్వామ్యం గొంతు నొక్కారు

చట్టబద్ధమైన డిమాండ్‌లకు అవకాశమే లేదు

సోనియా గాంధీ ఆగ్రహం

వివరాలు 6లో..



శ్వేతపత్రంపై సెగలు...

ఇటు రేవంత్..అటు హరీశ్.. వాడి వేడిగా అసెంబ్లీ

- ప్రత్యర్థుల మీద దాడి కోసమే ఇదంతా : మాజీ ఆర్థిక మంత్రి
- ప్రజలకు నిజం తెలియాలనే.. : సీఎం
- ఉదయం 11 నుంచి రాత్రి 8.20 గంటల దాకా కొనసాగిన సభ



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

అదే వాడీ వేడి. అదే విమర్శల దాడి. అధికార, ప్రతిపక్షాల మధ్య వాగ్బాణాలు, ఒకరి మీద మరొకరు సెటైర్లు. వెరసి రాష్ట్ర అసెంబ్లీ సమాశాలు హాట్ హాట్‌గా కొనసాగుతున్నాయి. 'రాష్ట్ర ఆర్థిక స్థితిగతులు-శ్వేతపత్రం'పై బుధవారం సభలో జరిగిన చర్చ సైతం ఆద్యంతం నువ్వా.. నేనా... అన్నట్టు కొనసాగింది. ప్రధాన ప్రతిపక్షం బీఆర్ఎస్ నుంచి మాజీ ఆర్థిక మంత్రి తన్నీరు హరీశ్‌రావు శ్వేతపత్రాన్ని తప్పుల తడకగా కొట్టి పారేయగా... అధికార పక్షం నుంచి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సైతం ధీటుగా జవాబిచ్చారు. ఒక సందర్భంలో 'మూడేండ్ల నుంచి రాష్ట్రంలో ప్రజలు మిషన్ భగీరథ నీళ్ల తాగుతున్నారు.. వారికి విషయాలన్నీ తెలుసు...' అంటూ హరీశ్ వ్యాఖ్యానించగా, '2014 కంటే ముందు ఈ రాష్ట్రంలో ఎవ్వరూ మంచినీళ్లు తాగనట్టు మీరు (బీఆర్ఎస్) చెబుతున్నారు. శివుడి నెత్తి మీదనున్న గంగను మీరే కిందికి దింపి, నల్లాల్లో పోసి ఇంటిటికీ పంపినట్టు చెబుతున్నారు...' అంటూ సీఎం ఎద్దేవా చేశారు. ఈ వాద ప్రతివాదాలు, వాగ్వివాదాల నడుమ శాసనసభ బుధవారం ఉదయం 11 గంటలకు ప్రారంభమై... రాత్రి 8.20 గంటల వరకూ కొనసాగింది. అనంతరం సభను గురువారానికి వాయిదా వేస్తున్నట్టు స్పీకర్ ప్రకటించారు. మూడు రోజుల విరామానంతరం బుధవారం ఉదయం 11 గంటలకు శాసనసభ ప్రారంభం కాగానే ఇటీవల మరణించిన మాజీ సభ్యులు రామన్నగారి శ్రీనివాస్‌రెడ్డి, కొప్పుల హరీశ్వర్‌రెడ్డి, కుంజా సత్యవతి మృతిపట్ల సంతాపం తెలుపుతూ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ తీర్మానాన్ని ప్రతిపాదించారు. ఈ సందర్భంగా సభ రెండు నిమిషాలు మౌనాన్ని పాటించి, వారికి ఘన నివాళులర్పించింది. అనంతరం శాసనసభలో ఎంఐఎం పక్ష నేతగా ...13లో

ఆర్థిక సంస్థలను తప్పుతోవ పట్టించారు

ఇష్టం వచ్చినట్టు అప్పులు తెచ్చారు

- 2014కు ముందు ప్రజలు మంచినీళ్లు తాగలేదా?
- సాగునీరు, ఆర్థికశాఖలన్నీ మీ కుటుంబానివేగా...
- అన్నీ లెక్కతేలుస్తాం
- నీటి వ్యాపారం చేసి అప్పులు తీరుస్తామన్నారు
- అసెంబ్లీలో హరీశ్‌రావుకు సీఎం రేవంత్‌రెడ్డి కౌంటర్

వివరాలు 3లో

తప్పుల తడకగా ఆర్థిక శ్వేతపత్రం

హైకోర్టు సిట్టింగ్ జడ్జితో న్యాయవిచారణ జరిపించాలి

- గత ప్రభుత్వాన్ని బదనాం చేయాలనే ఈ ధోరణి
- రాజకీయ కక్ష వద్దు..అభివృద్ధి కక్ష్యలో వెళ్దాం
- దివాళా..దివాళా అంటే పెట్టుబడులు వస్తాయా?
- ప్రభుత్వ చర్యలతో తెలంగాణ విశ్వసనీయత దెబ్బతింటుంది
- 'తెలంగాణ రాష్ట్ర ఆర్థిక పరిస్థితులు-శ్వేతపత్రం'పై లఘుచర్చలో హరీశ్‌రావు

వివరాలు 3లో


శాసనసభలో రాష్ట్ర ఆర్థిక స్థితిగతులపై శ్వేతపత్రాన్ని ప్రవేశపెడుతున్న ఆర్థికమంత్రి భట్టి విక్రమార్క

మొత్తం అప్పులు రూ.6,12,343 కోట్లు

రాష్ట్రం ఏర్పడే నాటికి ఉన్న రుణం రూ.72,658 కోట్లే

- రుణభారం పెరిగినా మౌలిక సదుపాయాల కల్పన జరగలేదు
- ఐదు కార్పొరేషన్లకే 95 శాతం రుణాలు
- చెల్లించే వడ్డీ రేటు 8.93 శాతం నుంచి 10.49 శాతం
- అధిక వడ్డీతో ఆర్థిక పరిస్థితిపై ప్రతికూల ప్రభావం

శ్వేతపత్రంలో వెల్లడించిన ప్రభుత్వం

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

గత పదేండ్ల బీఆర్ఎస్ సర్కార్... రాష్ట్రాన్ని అప్పుల కుప్ప చేసి, తమ చేతికి అప్పగించిందని నూతన కాంగ్రెస్ ప్రభుత్వం ఆవేదన వ్యక్తం చేసింది. తెలంగాణ ఏర్పడే నాటికి ఉన్న అప్పు కేవలం రూ.72,658 కోట్లేనని తెలిపింది. 2023-24 ఆర్థిక సంవత్సరంలో రాష్ట్ర రుణం రూ.3,89,679 కోట్లకు చేరుతుందని అంచనా వేశారని పేర్కొంది. ప్రభుత్వం హామీనిచ్చిన ఎస్‌వీపీల రుణాన్ని కూడా పరిగణనలోకి తీసుకుంటే వాస్తవ రుణం రూ.5,16,881 కోట్లవుతుందని వివరించింది. ప్రభుత్వం హామీనిచ్చిన రుణాలను కూడా కలుపుకుంటే మొత్తం రుణభారం రూ.6,12,343 కోట్లకు చేరుతుందని వెల్లడించింది. తెలంగాణ రాష్ట్ర ఆర్థిక శ్వేతపత్రం పేరిట బుధవారం శాసనసభలో ప్రభుత్వం ఒక నివేదికను ప్రవేశపెట్టింది. సమైక్య ఆంధ్రప్రదేశ్‌లో 1956 నుంచి తెలంగాణ ప్రాంతానికి చేసిన ఖర్చులను అందులో వివరించారు. ఖర్చు చేసిన వనరుల నుంచి సృష్టించిన ఆస్తుల జాబితాను కూడా పొందుపరిచారు. తెలంగాణ ఏర్పడిన నాటి నుంచి రాష్ట్ర వృద్ధికి ఆదాయ వనరులు, రుణ స్థితిని ఇతర రాష్ట్రాలతో పోల్చుతూ కొన్ని అంశాలను వివరించారు. గత పదేండ్ల కాలంలో రుణ భారం విపరీతంగా పెరిగిన కారణంగా ప్రభుత్వం చెల్లించే అసలు, వడ్డీ చెల్లింపులు ...13లో

సంవత్సరం	బడ్జెట్ అంచనాలు (రూ.కోట్లలో)	ఖర్చు (రూ.కోట్లలో)	వ్యయం (శాతంలో)
2014-15	1,00,638	62,306	61.9
2015-16	1,15,689	97,811	84.5
2016-17	1,30,416	1,21,735	93.3
2017-18	1,49,646	1,20,211	80.3
2018-19	1,74,454	1,35,328	77.6
2019-20	1,46,492	1,42,857	97.5
2020-21	1,82,914	1,57,547	86.1
2021-22	2,30,726	1,82,998	79.3
2022-23	2,56,859	2,04,085	79.5
మొత్తం	14,87,834	12,24,877	82.3
2023-24	2,90,396	1,48,053	51.0

సుక్మా అడవుల్లో ఎన్‌కౌంటర్

ఆరుగురు మావోయిస్టులు మృతి

- వివరాలు వెల్లడించిన జిల్లా ఎస్పీ



నవతెలంగాణ-చర్ల

సరిహద్దు ఛత్తీస్‌గఢ్ సుక్మా జిల్లాలోని కొత్తపల్లి, నాగారం దండకారణ్యంల్లో పోలీసులు, మావోయిస్టులకు మధ్య జరిగిన ఎదురుకాల్పుల్లో ఆరుగురు మావోయిస్టులు మృతి చెందినట్టు సుక్మా ఎస్పీ కిరణ్ చౌహన్ తెలిపారు. సుక్మా జిల్లాలోని చింతల్నార్ పోలీసు స్టేషన్ పరిధిలోని కొత్తపల్లి -నాగారం అడవుల్లో మావోయిస్టుల ఆచూకీ కోసం పోలీసులు గాలింపు చర్యలు చేస్తున్న సమయంలో మావోయిస్టులు తారసపడ్డారు. దాంతో మావోయిస్టులు, పోలీసులకు మధ్య గంటపాటు ఎదురు కాల్పులు హెూరాహెూరీగా జరిగాయి. ఈ కాల్పుల్లో ఆరుగురు మావోయిస్టులు వరకు మృతి చెంది ఉంటారని జిల్లా ఎస్పీ ధృవీకరించారు. మావోయిస్టుల శిబిరం నుంచి భారీగా పేలుడు పదార్థాలు, దైనందిక సామగ్రి, విప్లవ సాహిత్యంతోపాటు పెద్ద ఎత్తున మందులు స్వాధీనం చేసుకున్నట్టు తెలిపారు. ఘటనా స్థలంలో పోలీసు బలగాలు భారీగా మోహరించి అడవిని జల్లెడ పడుతున్నట్టు చెప్పారు. ఇదిలా ఉంటే చింతల్ నార్ దండకారణ్యంలో బొలేరో వాహనానికి మావోయిస్టులు నిప్పంటించి తగలబెట్టారు.



పతంజలి శాస్త్రికి సాహిత్య అకాడమీ అవార్డు

'రామేశ్వరం కాకులు మరికొన్ని కథలు'కు దక్కిన పురస్కారం

- 24 భాషల్లో అవార్డులు ప్రకటించిన అకాడమీ

నవతెలంగాణ-న్యూఢిల్లీ బ్యూరో

ప్రముఖ రచయిత టి. పతంజలి శాస్త్రిని ప్రతిష్టాత్మకమైన సాహిత్య అకాడమీ అవార్డు వరించింది. తెలుగులో ఆయన రాసిన 'రామేశ్వరం కాకులు మరికొన్ని కథలు'(షార్ట్ స్టోరీస్)కు ...13లో



ట్రంప్‌కు షాక్

అమెరికా అధ్యక్ష పదవి పోటీకి అనర్హుడుగా కొలరాడో కోర్టు తీర్పు

డెన్వెర్ : అమెరికా మాజీ అధ్యక్షులు డొనాల్డ్ ట్రంప్‌కు కొలరాడో రాష్ట్ర అత్యున్నత కోర్టు షాకిచ్చింది. అమెరికా అధ్యక్ష పదవికి పోటీ చేయడానికి ట్రంప్ అనర్హుడని తీర్పు ఇచ్చింది. అలాగే, రాష్ట్ర ప్రైమరీ బ్యాలెట్ నుంచి ట్రంప్ పేరును తొలగించాలని కూడా అధికారుల్ని కోర్టు ఆదేశించింది. 2021లో కాపిటల్‌పై ...13లో

14 కోట్ల ఓటర్లకు గొంతుకే లేదు!



లోక్‌సభలో సస్పెన్షన్ల ఫలితం

- రాజ్యసభలోనూ 18 కోట్ల మందికి ప్రాతినిధ్యం లేదు

న్యూఢిల్లీ : ప్రస్తుత పార్లమెంటు శీతాకాల సమావేశాలలో గత వారం రోజుల్లో ప్రతిపక్ష పార్టీలకు చెందిన 143 మంది ఎంపీలు సస్పెన్షన్‌కు గురయ్యారు. దీంతో కోట్లాది మంది ఓటర్లకు సభలో గొంతుకే లేకుండా పోయింది. సస్పెన్షన్ల పర్వం తర్వాత 94 పార్లమెంటరీ నియోజకవర్గాలకు చెందిన 14,76,98,507 మంది ఓటర్లకు సభలో ప్రతినిధే లేకుండా పోయాడు. పుదుచ్చేరి, పంజాబ్, మహారాష్ట్ర, తమిళనాడు, కేరళ, అసోం, బీహార్, జార్ఖండ్, గోవా, జమ్మూకాశ్మీర్, ఛత్తీస్‌గఢ్, పశ్చిమబెంగాల్ రాష్ట్రాలకు చెందిన ప్రతిపక్ష సభ్యులపై వేటు పడింది. సస్పెన్షన్‌కు గురైన వారిలో కాంగ్రెస్, ఎన్సీపీ, డీఎంకే, ఐయూఎంఎల్, జేడీయూ, సీపీఐ(ఎం) నేషనల్ కాన్ఫరెన్స్, తృణమూల్ కాంగ్రెస్ ఎంపీలు ఉన్నారు.

రాజ్యసభలోనూ దాదాపు ఇదే పరిస్థితి. న్యూస్ పోర్టల్ 'వైర్' కథనం ప్రకారం ఎగువ సభలో 18,44,83,909 మంది ఓటర్లకు ప్రాతినిధ్యమే లేకుండా పోయింది. పశ్చిమ బెంగాల్, రాజస్థాన్, కర్నాటక, గుజరాత్, ఛత్తీస్‌గఢ్, మహారాష్ట్ర, హర్యానా రాష్ట్రాలకు చెందిన ఎంపీలు రాజ్యసభ నుండి సస్పెండ్ అయ్యారు. వీరిలో తృణమూల్ కాంగ్రెస్, కాంగ్రెస్ పార్టీలకు చెందిన ఎంపీలు ఉన్నారు. సస్పెన్షన్ల అనంతరం ఇప్పుడు లోక్‌సభలో కాంగ్రెస్‌కు 11 మంది, డీఎంకేకు 7, తృణమూల్ కాంగ్రెస్‌కు 9, జేడీయూకు 6, ఎన్సీపీ, నేషనల్ కాన్ఫరెన్స్, సమాజ్‌వాదీ, సీపీఐకి చెందిన ఒక్కొక్క సభ్యుడు మాత్రమే ఉన్నారు. సీపీఐ (ఎం)కు చెందిన ముగ్గురు ...13లో

రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని సమగ్రంగా విశ్లేషించాలి

సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం



నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

తెలంగాణలో పదేండ్ల ఆర్థిక పరిస్థితిని సమగ్రంగా విశ్లేషించాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కోరింది. బుధవారం ఈ మేరకు ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం ఒక ప్రకటన విడుదల చేశారు. 'పదేండ్ల తెలంగాణ ఆర్థిక పరిస్థితిపై ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం నేడు అసెంబ్లీలో ప్రకటించిన శ్వేతపత్రంలో ప్రధానంగా రాష్ట్ర అప్పులపైననే కేంద్రీకరించింది. దీనిపై సమగ్ర విశ్లేషణ అవసరం. రాష్ట్రం ఏర్పడినప్పుడు ఉన్న రు.72వేల కోట్ల అప్పు 2023 సంవత్సరానికి 6.71 లక్షల కోట్లకు పెరిగింది. మొత్తం రుణాలు రాష్ట్ర స్థూల ఉత్పత్తిలో 36.9 శాతంగా ఉన్నాయి. ఇందులో కార్పొరేషన్ సంస్థల అప్పులు కూడా ఉన్నాయి. ఈ సంస్థలకు తెచ్చిన అప్పులు తీర్చడానికి ప్రజల నుంచి వసూలు చేస్తామని షరతులు పెట్టి, ఆర్థిక సంస్థల నుంచి 10.75 శాతం అధిక వడ్డీకి తెచ్చారు. దీని వల్ల ప్రజలపై వడ్డీ భారం విపరీతంగా పడుతున్నది. సాగునీటి వసతి, దానికి కేటాయించిన వనరులు, దళిత, గిరిజన, బీసీ, మైనార్టీ, స్త్రీ, శిశు సంక్షేమం, భూమి, డబుల్‌బెడ్రూమ్ ఇండ్లు, తదితరాలకు సంబంధించిన విశ్లేషణ కూడా అసంపూర్తిగా ఉంది. ఈ నేపథ్యంలో రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై సమగ్ర విశ్లేషణ చేయాలి' అని ప్రకటనలో పేర్కొన్నారు.

న్యూస్‌క్లిక్‌పై మరోసారి పంజా

- బ్యాంక్ ఖాతాలు ఫ్రీజ్
- జీతాలు అందక ఉద్యోగుల అగచాట్లు



న్యూఢిల్లీ : న్యూస్‌క్లిక్ పోర్టల్‌పై అధికారులు మరోసారి పంజా విసిరారు. ఇప్పటికే వివిధ కేసులు, అరెస్టులతో వేధిస్తున్న అధికారులు తాజాగా ఆ వెబ్‌సైట్ బ్యాంక్ ...13లో

నేటి నుంచి బీడీ వర్కర్స్ ఫెడరేషన్ జాతీయ సమావేశాలు



- రానున్న సీఐటీయూ జాతీయ నాయకులు

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

హైదరాబాద్‌లోని బాగ్‌లింగంపల్లిలో గల సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో గురువారం నుంచి ఆలిండియా బీడీ వర్కర్స్ ఫెడరేషన్ (సీఐటీయూ అనుబంధం) జాతీయ సమావేశాలు జరగనున్నాయి. గురువారం ఉదయం 10:45 నిమిషాలకు అరుణపతాకాన్ని ఎగురవేసి సమావేశాలను ప్రారంభించనున్నారు. ఆ సమావేశాలు 21,22,23 తేదీల్లో మూడు రోజుల పాటు కొనసాగుతాయి. సమావేశాలకు సీఐటీయూ అఖిలభారత అధ్యక్షులు డాక్టర్ కె.హేమలత, రాష్ట్ర ఉపాధ్యక్షులు ఏకే.పద్మనాభం, ఆలిండియా బీడీ వర్కర్స్ ఫెడరేషన్ జాతీయ ప్రధాన కార్యదర్శి దేబశిశరాయ్, తదితర జాతీయ నాయకులు హాజరవుతారని తెలంగాణ బీడీ, సిగార్ వర్కర్స్ యూనియన్(సీఐటీయూ అనుబంధం) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్.రమ తెలిపారు. ఈ మేరకు ఎస్వీకేలో ఏర్పాట్లు చేశామని పేర్కొన్నారు.

సీఎం కలిసిన హైదరాబాద్ ఆర్చ్ బిషప్



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

హైదరాబాద్ ఆర్చ్ బిషప్ కార్డినల్ పూలా ఆంథోనీ ముఖ్యమంత్రి ఎ రేవంత్ రెడ్డి నికలిశారు. బుధవారం అసెంబ్లీలోమర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. డిసెంబర్ 25న జరుగనున్న క్రిస్మస్ వేడుకలకు సంబంధించి ఇరువురు చర్చించినట్టు తెలిసింది.

సమిష్టి కృషితోనే డ్రగ్స్‌కు చెక్

యాక్షన్ ప్లాన్‌తో ముందుకు సాగాలని
సీపీలు, జిల్లాల ఎస్పీలకు డీజీపీ గుప్తా ఆదేశాలు

నవతెలంగాణ-ప్రత్యేక ప్రతినిధి

రాష్ట్రంలో మాదక పదార్థాల రవాణా, వినియోగంపై ఉక్కుపాదం మోపటానికి సమిష్టి కృషితో ముందుకు సాగాలని అన్ని జిల్లాల ఎస్పీలు, నగర పోలీసు కమిషనర్లకు రాష్ట్ర డీజీపీ డాక్టర్ రవి గుప్తా ఆదేశాలు జారీ చేశారు. మహమ్మారిలా డ్రగ్స్ వ్యాపారం రాష్ట్రంలో విస్తరించకుండా కచ్చితమైన యాక్షన్ ప్లాన్‌ను రూపొందించుకొని అమలు జరపాలని ఆయన కోరారు. మాదక పదార్థాలను అన్నెం పున్నెమెరుగని బడి పిల్లలు మొదలుకొని ఉన్నత చదువులు చదువుతున్నవారి వరకు బానిసలవుతున్నట్టు గతంలో అనేక సందర్భాల్లో వెలుగు చూసిందనీ, దీనిని కఠినంగా అణచివేయకపోతే యువత నిర్వీర్యమవుతుందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం సైతం మాదక పదార్థాల నిరోధంపై సీరియస్‌గా ఉన్నదనీ, దీని నివారణకు పోలీసుశాఖకు పూర్తి చేయూతనిస్తున్నదని ఆయన పేర్కొన్నారు. ముఖ్యంగా, ఆంధ్ర, ఛత్తీస్‌గఢ్, ఒడిశా రాష్ట్రాల నుంచి గంజాయి స్మగ్లింగ్ ఎక్కువగా జరుగుతున్నదనీ, ఈ నేపథ్యంలో ఈ మూడు రాష్ట్రాల సరిహద్దుల్లో నిఘాను పెంచాలని ఆయన ఆదేశించారు. ఈ కార్యాచరణను సమర్థవంతంగా నిర్వహించటానికి నగర పోలీసు కమిషనర్లు, అన్ని జిల్లాల ఎస్పీలు ఎప్పటికప్పుడు సమన్వయంతో మెలగాలని ఆయన సూచించారు. న్యూ ఇయర్ వేడుకల సందర్భంగా పబ్బులు, క్లబ్బులు, రేవ్‌పార్టీలు, రిసార్ట్‌ల పైనా డ్రగ్స్ వినియోగం జరగకుండా నిఘా వేసి ఉంచాలని ఆయన ఆదేశించారు.

ఆర్థిక సంస్థలను తప్పుతోవ పట్టించారు



ఇష్టం వచ్చినట్టు అప్పులు తెచ్చారు

- 2014కు ముందు ప్రజలు మంచినీళ్లు తాగలేదా?
- సాగునీరు, ఆర్థికశాఖలన్నీ మీ కుటుంబానివేగా...
- అన్నీ లెక్కతేలుస్తాం : అసెంబ్లీలో హరీశ్‌రావుకు సీఎం రేవంత్‌రెడ్డి కౌంటర్

నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

"బ్యాంకులు, ఆర్థిక సంస్థలకు తప్పుడు రిపోర్టులు ఇచ్చి మోసం చేశారు. వాటి ఆధారంగా ఇష్టం వచ్చినట్టు అప్పులు చేశారు. ఐదుసార్లు ఎమ్మెల్యేగా ఎన్నికైన హరీశ్‌రావు 2014 నుంచి 2018 వరకు సాగునీటిశాఖ మంత్రిగా పనిచేశారు. ఆ తర్వాత కేసీఆర్ ముఖ్యమంత్రితో పాటు సాగునీటి శాఖనూ నిర్వహించారు. 2018 నుంచి 2023 వరకు ఆర్థిక మంత్రిగా హరీశ్‌రావు పనిచేశారు. గడచిన తొమ్మిదన్నరేండ్లలో ఆ శాఖలు ఆ కుటుంబం చేతిలోనే ఉన్నాయి" అని ముఖ్యమంత్రి ఏ రేవంత్‌రెడ్డి అన్నారు. శ్వేతపత్రంపై బీఆర్ఎస్ సభ్యులు హరీశ్‌రావు మాట్లాడిన అనంతరం ఆయన స్పందించారు. "కాళేశ్వరాన్ని రూ. 80వేల కోట్లతో కట్టామనడం అబద్ధం. కాళేశ్వరం కార్పొరేషన్ రుణమే రూ.97, 449 కోట్లు మంజూరైంది. దానిలో రూ.74వేల కోట్లు విడుదలైంది. దానికి ప్రభుత్వం పెట్టిన ఖర్చు, ఇతర మార్గాల్లో తెచ్చిన రుణాలు కలిపితే అసలు లెక్క తేలుతుంది. సాగునీటి ప్రాజెక్టులపై చర్చ సందర్భంగా ఆ వివరాలు వెల్లడిస్తాం" అని చెప్పారు. కాళేశ్వరం నీటితో వ్యాపారం చేసి, రైతులు, పరిశ్రమలకు సరఫరా చేసి ఏటా రూ.5,199 కోట్లు సంపాదిస్తామని చెప్పి బ్యాంకులు, ఆర్థిక సంస్థల నుంచి అప్పులు తెచ్చారు. అలాగే మిషన్ భగీరథ వ్యాపారం ద్వారా ప్రజలు, పరిశ్రమలకు తాగునీటిని అమ్మి ఏటా రూ.5,720 కోట్లు సంపాదిస్తామని చెప్పారు" అని అన్నారు. "నీటి వ్యాపారం ద్వారా రాష్ట్ర ప్రభుత్వానికి ఏటా రూ.10,800 కోట్ల ఆదాయం వస్తుందని చెప్పి బ్యాంకులను మభ్యపెట్టి తప్పుడు నివేదికలు ఇచ్చారు. అత్యధిక వడ్డీలతో అడ్డగోలుగా రుణాలు తెచ్చి, రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చారు' అని విమర్శించారు. ఈ విషయాలను 2015-16 ఆర్థిక సంవత్సరంలో 'కాగ్' నివేదికలో పేర్కొన్నారు. రాని ఆదాయాన్ని కాగితాల్లో చూపించి బ్యాంకుల నుంచి అప్పులు తెచ్చారని 'కాగ్' అభ్యంతరం చెప్పినా పట్టించుకోలేదు" అని అన్నారు. "2018-19లో బడ్జెట్ తయారీనే లోపభూయిష్టంగా ఉందని 'కాగ్' స్పష్టంగా చెప్పింది. అయినా తీరు మార్చుకోలేదు" అని విమర్శించారు. 'టీఎస్ఐఐసీ రుణాలు కూడా ఇలాగే తీసుకున్నారు. వారి అప్పుల్ని వారే చెల్లిస్తారని నివేదికల్లో చెప్పారు. ఒక్కరూపాయి కూడా కట్టలేదు' అని చెప్పారు. శాసనసభలో తప్పుడు సమాచారంతో సభ్యులు మాట్లాడితే ఎలాంటి చర్యలు తీసుకోవచ్చో శాసనసభా వ్యవహారాల మంత్రి శ్రీధరబాబు పరిశీలన చేయాలని సూచించారు.

సభానాయకుడే తప్పుతోవపట్టించారు : హరీశ్‌రావు

సభానాయకుడే సభను తప్పుతోవ పట్టించారని బీఆర్ఎస్ సభ్యులు టీ హరీశ్‌రావు అన్నారు. కాళేశ్వరం కోసమే అప్పు చేయలేదనీ, పాలమూరు ఎత్తిపోతల పథకం కూడా దానిలో భాగమేనని చెప్పారు. టీఎస్ఐఐసీ రుణాలతో నిమ్జ్, ఫార్మాసిటీ భూ సేకరణకు ఖర్చు చేశామనీ, తాత్కాలికంగా ప్రభుత్వం అప్పులు చెల్లించినా, ఆ తర్వాత తిరిగి అవి ఖజానాకు వస్తాయని తెలిపారు.

తప్పుల తడకగా ఆర్థిక శ్వేతపత్రం

హైకోర్టు సిట్టింగ్ జడ్జితో న్యాయవిచారణ జరిపించాలి

- గత ప్రభుత్వాన్ని బదనాం చేయాలనే ఈ ధోరణి
- రాజకీయ కక్ష వద్దు..అభివృద్ధి కక్ష్యలో వెళ్దాం
- దివాళా..దివాళా అంటే పెట్టుబడులు వస్తాయా?
- ప్రభుత్వ చర్యలతో తెలంగాణ విశ్వసనీయత దెబ్బతింటుంది : 'తెలంగాణ రాష్ట్ర ఆర్థిక పరిస్థితులు-శ్వేతపత్రం'పై లఘుచర్చలో హరీశ్‌రావు



నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

"రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై కాంగ్రెస్ ప్రభుత్వం విడుదల చేసిన శ్వేతపత్రం తప్పుల తడకగా ఉంది. గత ప్రభుత్వాన్ని బదనాం చేయాలనే ధోరణితోనే దీన్ని ప్రవేశపెట్టినట్టు కనిపిస్తుంది. తెలంగాణ రాష్ట్రం ఆర్థికంగా చితికిపోయిందనీ, దివాళా..దివాళా అంటే పెట్టుబడులు వస్తాయా? ప్రభుత్వం ఇలాగే వ్యవహరిస్తే రాష్ట్ర విశ్వసనీయత దెబ్బతింటుంది. గడచిన తొమ్మిదిన్నరేండ్ల జమా ఖర్చులపై హైకోర్టు సిట్టింగ్ జడ్జితో న్యాయవిచారణ జరిపించాలి. దాన్ని ఎదుర్కొనేందుకు మేం సిద్ధంగా ఉన్నాం. ప్రభుత్వానికి రాజకీయ కక్ష వద్దు..అభివృద్ధి కక్ష్యలో ముందుకెళ్దాం" అని భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) సభ్యులు, మాజీ మంత్రి టీ హరీశ్‌రావు అన్నారు. బుధవారం అసెంబ్లీ సమావేశాల్లో 'తెలంగాణ రాష్ట్ర ఆర్థిక పరిస్థితులు-శ్వేతపత్రం' అనే అంశంపై జరిగిన లఘుచర్చలో ఆయన మాట్లాడారు. "శ్వేతపత్రంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ వ్యయం-తెలంగాణ వాటా కింద 1956-57 నుంచి 2013-14 వరకు 41.68 శాతం ఖర్చు చేసినట్టు గంపగుత్త లెక్క తీశారు. ఈ లెక్కలన్నీ శుద్ధ తప్పు" అని కొట్టిపారేశారు. అవసరమనుకుంటే దీనిపై హౌస్ కమిటీ వేయాలని డిమాండ్ చేశారు. తెలంగాణ అధికారులపై నమ్మకం లేక సీఎం గురువుగారి (చంద్రబాబునాయుడు) దగ్గర పనిచేసి సస్పెండ్ అయిన రిటైర్డ్, ఏపీ అధికారులతో దీన్ని తయారు చేయించారని ఆరోపించారు. సభ అనుమతిస్తే పేర్లు కూడా బయటపెడుతామని చెప్పారు. పదేండ్లలో చాలా రంగాల్లో తెలంగాణ ప్రగతి సాధించిందనీ, దాన్ని రిపోర్టులో ఎక్కడా చూపించలేదని విమర్శించారు. ఎవరైనా అప్పులను డెడ్ టు జీఎస్‌డీపీ రేషియోలో చూస్తారనీ, శ్వేతపత్రంలో మాత్రం డెడ్ టు రెవెన్యూ రిసిప్ట్‌ను చూపించారని ఆరోపించారు. కరోనా సంవత్సరాన్ని తీసుకుని దాని ప్రకారం చూపించే ప్రయత్నం చేశారని తెలిపారు. రాష్ట్రానికి జీఎస్టీ పరిహారం చెల్లింపు, 14,15 ఫైనాన్స్ కమిషన్ల ద్వారా రావాల్సిన నిధుల విషయంలోనూ తెలంగాణకు కేంద్రం తీవ్ర అన్యాయం చేసిందన్నారు. ఆర్బీఐ లెక్కల ప్రకారం జీఎస్‌డీపీ రేషియో ప్రకారం అతి తక్కువ అప్పులు తీసుకున్న రాష్ట్రాల్లో కింది నుంచి తెలంగాణ ఐదో స్థానంలో ఉందని చెప్పారు. తొమ్మిదిన్నరేండ్ల కాలంలో రూ. 3,36,916 కోట్ల అప్పును చూపారనీ, కానీ భవిష్యత్ తరాల కోసం సృష్టించిన ఆస్తుల వివరాలు వెల్లడించలేదన్నారు.

ఈ సందర్భంగా తమ ప్రభుత్వ హయాంలో ఆయా శాఖలకు కేటాయించిన బడ్జెట్ లెక్కలు, మూలధన పెట్టుబడి సౌకర్యాలను వెల్లడించారు. 'మాతో పనిచేసిన అధికారులే ఇప్పుడు మీ దగ్గరా ఉన్నారు. ఎఫ్ఆర్‌బీఎమ్‌కు లోబడే రుణాలు తీసుకున్నామన్నారు.

అప్పులే కావాలనుకుంటే కేంద్రం ప్రతిపాదించిన విద్యుత్ నిబంధనలు అమలు చేసి రూ.35వేల కోట్లు తెచ్చుకొనేవాళ్లం. కానీ రైతుల బోర్లకు మీటర్లు పెట్టి బిల్లులు వసూలు చేయాలనే కేంద్ర ప్రభుత్వ నిబంధనల్ని ఇదే అసెంబ్లీ సాక్షిగా తిరస్కరించి, రాష్ట్ర రైతాంగ ప్రయోజనాలకే పెద్దపీట వేశాం' అని అన్నారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి హరీశ్‌రావు వ్యాఖ్యల్ని తీవ్రంగా తప్పుపట్టారు. కేంద్రం ఎక్కడా రైతుల నుంచి బిల్లులు వసూలు చేయమని చెప్పలేదనీ, అప్పుడు తాను పార్లమెంటులో ఆ కమిటీ సభ్యుడిగా ఉన్నానని చెప్పారు. ఒకే అబద్ధాన్ని వందసార్లు వల్లెవేస్తే వాస్తవం కాబోదని అన్నారు. దీనిపై మంత్రికీ, హరీశ్‌రావుకు మధ్య స్వల్ప వాగ్వివాదం జరిగింది.

అప్పుల పరిణామాన్ని ఎక్కువ చేసి చూపేందుకు కార్పొరేషన్ల అప్పుల్ని కూడా రాష్ట్ర అప్పులుగా చూపించారని అభ్యంతరం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మంత్రి జూపల్లి కృష్ణారావు జోక్యం చేసుకొని 'ఇరిగేషన్ ప్రాజెక్టులు, మిషన్ భగీరథ కోసం తీసుకున్న రుణాలను ప్రజల నుంచి బిల్లులు వసూలు చేసి కడతారా? లేక ప్రభుత్వం చెల్లిస్తుందా? తప్పుల్ని సమర్థించుకొనేందుకు సాంకేతికంగా మాట్లాడొద్దు. వాస్తవాలు చెప్పండి' అని అన్నారు. ఈ సందర్భంగా హరీశ్‌రావు మాట్లాడుతూ సంపాదించిన ఆస్తుల్ని చూపకుండా, కేవలం అప్పులు మాత్రమే చూపిస్తున్నారని చెప్పారు. ఆ సమయంలో మరో మంత్రి కొండా సురేఖ జోక్యం చేసుకొని 'వరంగల్‌లో పురాతన జైలును కూలగొట్టి అక్కడ ఆస్పత్రి కట్టడం, బాగున్న సచివాలయాన్ని కూలగొట్టి, కొత్త భవనం కొట్టడం ఇవేనా మీరు సంపాదించిన ఆస్తులు. ఉన్న ఆస్తుల్ని ధ్వంసం చేసి, కమిషన్ల కోసం అక్కడే కొత్త నిర్మాణాలు చేపట్టారు' అని తీవ్రంగా విమర్శించారు. 'ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డితో కలిసి అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ భోజనం చేస్తారు. ఓ రాష్ట్ర ముఖ్యమంత్రి వస్తే, ఆయనతోపాటు ఇరు రాష్ట్రాల ప్రభుత్వ ప్రధాన కార్యదర్శులు ఉండాలి. అలా కాకుండా మంత్రి కేటీఆర్ అక్కడ ఉంటారు. వాళ్లేదో అభివృద్ధి గురించి మాట్లాడుకున్నారంటూ, ఆంధ్రప్రదేశ్ దోపిడీ చేస్తుందని బయటకు వచ్చి మీడియాకు చెప్తారు. ఇదేనా మీరు కూడబెట్టిన ఆస్తులు అని అడిగారు.

హరీశ్, కేటీఆర్ ఆలింగనం

శ్వేతపత్రంపై బీఆర్ఎస్ సభ్యులు హరీశ్‌రావు ప్రసంగం పూర్తికాగానే మాజీ మంత్రి కే తారకరామారావు ఆయన్ని ఆలింగనం చేసుకున్నారు. బాగా మాట్లాడారు అని ప్రశంసించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ సభ్యులు పెద్దగా నవ్వారు. 'మీకేమైంది' అంటూ కేటీఆర్ కాంగ్రెస్ సభ్యుల్ని ఉద్దేశించి వ్యాఖ్యలు చేయడం కనిపించింది.

హరీశ్‌వ్యాఖ్యలపై అభ్యంతరం

రాష్ట్ర అధికారులతో కాకుండా వేరేవాళ్లతో శ్వేతపత్రం తయారు చేయించారన్న మాజీ మంత్రి హరీశ్‌రావు వ్యాఖ్యలను మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు ఖండించారు. నిరాధార, సత్యదూర మాటలు చెప్పి సభను పక్కదోవ పట్టించొద్దని సూచించారు. ఎవరో ప్రిపేర్ చేశారనే మాటల్ని విత్‌డ్రా చేసుకోవాలని కోరారు. అయినా, హరీశ్‌రావు వెనక్కి తగ్గలేదు. మరో సందర్భంలో పొన్నం ప్రభాకర్ జోక్యం చేసుకుంటూ..ఉద్యోగులకు ఒకటో తేదీన జీతాలు ఇవ్వలేని పరిస్థితి ఉందన్నారు. ఏరోజుకారోజు వచ్చే ఆదాయంతో ప్రభుత్వాన్ని నెట్టుకురావాల్సిన పరిస్థితి ఉందని సభకు వివరించారు. గత ప్రభుత్వం గురుకులాల్లో విద్యార్థులకు 1.25, లక్షలు ఖర్చు చేశామని చూపెట్టడం శుద్ధ అబద్ధం అని అన్నారు.

ఎమ్‌డీ ఆదిల్ హైమద్ వైద్యఖర్చులను భరిస్తాం

- హామీనిచ్చిన సీఎం రేవంత్‌రెడ్డి

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

బోన్ క్యాన్సర్‌తో బాధపడుతున్న హన్మకొండ జిల్లా రెడ్డికాలనీకి చెందిన ఎమ్‌డీ ఆదిల్ హైమద్ అనే అబ్బాయి వైద్యఖర్చులను రాష్ట్ర ప్రభుత్వమే భరిస్తుందని సీఎం రేవంత్‌రెడ్డి ప్రకటించారు. ఆ దిశగా చర్యలు తీసుకోవాలని అధికారులను సీఎం ఆదేశించారు. నసీమ్, హైమద్ దంపతుల చిన్న కుమారుడు కొంత కాలంగా బోన్‌క్యాన్సర్‌తో బాధపడుతున్నాడు. ఆ కుటుంబ సభ్యులు అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండ సురేఖను కలిసి తాము పడుతున్న బాధలను వివరించారు. ఈ విషయాన్ని మంత్రి కొండా సురేఖ సీఎం రేవంత్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. వెంటనే సీఎం స్పందించి ఆ అబ్బాయికి మెరుగైన వైద్యం అందించేలా చూడాలని ఆదేశించారు. అతని వైద్యానికయ్యే ఖర్చులన్నీ ప్రభుత్వమే భరిస్తుందని తెలిపారు. తమ ప్రభుత్వం పేద ప్రజల వైద్యానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోందనీ, ఆపదలో ఉన్న రోగులను ఆదుకునేందుకు అన్ని విధాల అండగా ఉంటామని మంత్రి కొండా సురేఖ తెలిపారు. ప్రజా సంక్షేమమే లక్ష్యంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సారథ్యంలో ముందుకు సాగుతామని చెప్పారు. ప్రజా వైద్య సమస్యల దృష్ట్యా రాజీవ్ ఆరోగ్యశ్రీని రూ. 5 లక్షల నుంచి రూ.10 లక్షల వరకు పెంచిన ఘనత తమ ప్రభుత్వానికే దక్కుతుందని చెప్పారు.

తమ ప్రభుత్వం మత సామరస్యాన్ని కాపాడుతుంది


- రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి డి. అనసూయ (సీతక్క)

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

తమ ప్రభుత్వం రాష్ట్రంలో మత సామరస్యాన్ని కాపాడుతుందని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి దనసరి అనసూయ(సీతక్క) అన్నారు. బుధవారం డాక్టర్ బీఆర్ అంబేద్కర్ తెలంగాణ సచివాలయంలో క్రిస్టియన్ ఎంప్లాయిస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో క్రిస్మస్ వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా సీతక్క మాట్లాడుతూ.. ప్రపంచవ్యాప్తంగా ఎంతో సంతోషంగా, ఆనందంగా జరుపుకునే పండుగ క్రిస్మస్ అని చెప్పారు. విద్యావైద్య రంగాల్లో కొనియాడదగిన సేవలను క్రైస్తవులు అందిస్తున్నారని కొనియాడారు. రాష్ట్రంలో క్రైస్తవులకు రక్షణ కల్పిస్తామనీ, ప్రజలందరూ, శాంతి, సోదరభావంతో మెలగాలని కోరారు. ముఖ్యవక్తగా హాజరైన ఎడ్వర్డ్ విలియమ్స్ క్రిస్మస్ కేక్‌ను కట్‌చేశారు. అనంతరం విలియమ్స్ మాట్లాడుతూ... పాపాలను క్షమించడానికి ఏసు ఈ లోకంలో అవతరించాడని అన్నారు. క్రిస్మస్ పండగ విశిష్టతను వివరించారు. ఏసు ప్రభువు బోధించిన శాంతి సూత్రాలను ప్రజలందరూ ఆచరించాలని కోరారు. ప్రోటోకాల్ డైరెక్టర్ అరవిందర్ సింగ్, రిటైర్డ్ ఐఏఎస్ అధికారి విజయకుమార్ శుభాకాంక్షలు తెలియజేశారు. సెక్రటేరియట్ చర్చ్ క్వయర్, సభ్యులు, మ్యూజిక్ డైరెక్టర్ పీజేడీ కుమార్ ఆధ్వర్యంలో క్రిస్మస్ పాటలు ఆలపించారు. సెక్రెటేరియట్ ఉద్యోగులు అధికసంఖ్యలో పాల్గొన్నారు. తెలంగాణ సెక్రటేరియట్ ఎంప్లాయిస్ అసోసియోషన్ వైస్ ప్రెసిడెంట్ చిట్టిబాబు అధ్యక్షత వహించగా ప్రెసిడెంట్ లాల్ బహదూర్ శాస్త్రి వందన సమర్పణ చేశారు. అసోసియోషన్ సభ్యులు సువర్ణరాజు, శశిభూషన్, ప్రేమలీల, దేవరాజు, విక్రమ్, మనోరమ, స్వామినాథన్, వసంత్ విప్లవ్, జేకబ్ రాస్ తదితరులు పాల్గొన్నారు.

అప్పులతో అభివృద్ధి అంటిరి

- అసమానతలు, అంతరాలేంటి?
- కార్మికుల బతుకులపై శ్వేతపత్రం విడుదల చేయాలి: సీపీఐ సభ్యులు కూనంనేని సాంబశివరావు



నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

అతిగా అప్పులు ఎందుకు చేస్తున్నారంటే, రాష్ట్ర అభివృద్ధి కోసమంటూ బీఆర్ఎస్ ప్రభుత్వాధీశులు గతంలో బుకాయించారని సీపీఐ సభ్యులు కూనంనేని సాంబశివరావు విమర్శించారు. మరి ప్రజల మధ్య అసమానతలు, అంతరాలేంటని ప్రశ్నించారు. ధనికులు మరింత ధనికులుగా, పేదలు మరింత పేదలుగా ఎందుకు మారుతున్నారో ఆలోచించాలని కోరారు. ఆర్టీసీ, హమాలీ, హోంగార్డు, కూలీలు, ఆటో డ్రైవర్లు, ఆశాలు, అంగన్‌వాడీలతోపాటు మరెంతో మంది పేదల బతుకులపై శ్వేతపత్రం విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు. బుధవారం శాసనసభలో ఆర్థిక శ్వేతపత్రంపై చర్చలో ఆయన మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం శ్వేతపత్రం విడుదల చేయడం పొరపాటు కాదన్నారు. గత ప్రభుత్వం చేసిన అప్పులను దాయలేమని చెప్పారు. సమస్యను పక్కదారి పట్టించేందుకే ప్రధాన ప్రతిపక్ష నేతలు శ్వేతపత్రాన్ని తప్పుపడుతున్నారని చెప్పారు. రాష్ట్రం ప్రభుత్వం అప్పులు చేసి దేనికి ఖర్చు పెట్టారని ప్రశ్నించారు. మానవాభివృద్ధిలో ఆకలిసూచికను గమనంలోకి తీసుకోవాలని కోరారు. చివరికి సింగరేణి నిధులను దారి మళ్లించారని గుర్తుచేశారు. పైకి మాత్రం అభివృద్ధి జరిగినట్టు కనిపిస్తున్నదనీ, లోపల మాత్రం ఆకలి బాధలు కనిపిస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ వ్యవస్థలను రద్దు చేస్తామంటూ మాజీ సీఎం కేసీఆర్ చెప్పి కూడా అమలు చేయలేదని విమర్శించారు.

చాలిచాలని వేతనాలిచ్చి శ్రమదోపిడీకి గురి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కష్టం మాత్రం కార్మికులది ఫలితం మరొకరిదని చెప్పారు. పౌష్టికాహారం లోపంలో పిల్లలు చనిపోతున్నారని తెలిపారు. జీఎస్టీ పేరుతోరూ 18 లక్షల కోట్లు వసూలైతే, అందులో మూడు శాతం సంపన్నవర్గం, 15 శాతం పేదలు చెల్లిస్తున్నారని చెప్పారు. పేదలకు ఇస్తున్న సబ్సిడీపై కొంత మంది దుష్ప్రచారం చేస్తున్నారని విమర్శించారు. అక్రమార్కులపై నిఘా సంస్థలు దృష్టి సారిస్తే కొంతమంది వద్ద డబ్బు కేంద్రికరణ తగ్గుతుందని ఆయన సూచించారు.

పదేండ్లలో వెలకట్టలేని ఆస్తులు సృష్టించాం

- డాక్యుమెంట్‌ను విడుదల చేసిన బీఆర్ఎస్

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్



పదేండ్లలో వెలకట్టలేని ఆస్తులను సృష్టించామని బీఆర్ఎస్ తెలిపింది. తెలంగాణ ఆర్థిక పరిస్థితిపై కాంగ్రెస్ అసెంబ్లీలో విడుదల చేసిన శ్వేత పత్రానికి కౌంటర్‌గా ఆ పార్టీ ఒక డాక్యుమెంట్‌ను బుధవారం విడుదల చేసింది. కేసీఆర్ హయంలో సృష్టించిన ఆస్తుల జాబితాను అందులో పొందు పరిచింది. 2013-14 సంవత్సరంలో రూ.కోటి 7లక్షల 49 వేల టన్నుల పంట దిగుబడి కాగా, 2022-23 సంవత్సరంలో రూ.4 కోట్ల 65 లక్షల 24 వేల 336 టన్నుల దిగుబడి వచ్చిందని డాక్యుమెంట్ తెలిపింది. ఈ రకంగా పదేండ్లలో నాలుగు రేట్లు పెరుగుదల నమోదైందని పేర్కొన్నారు. సాగునీటి రంగంలో కాళేశ్వరం, ఎంఎంఆర్, గౌరవెల్లి, కేఎల్ఐ, నెట్టెంపాడు, భీమా, తుమ్మిళ్ల, భక్త రామదాసు, చణాకా కొరాటా తదితర ప్రాజెక్టుల ద్వారా 218. 55 టీఎంసీల నీటి నిల్వ సామర్థ్యాన్ని పెంచినట్టు తెలిపారు. 2014లో రూ.7 వేల 778 మెగవాట్లున్న విద్యత్ సామర్థ్యాన్ని 2023 కచ్చేసరికి 18 వేల 567 మెగవాట్లకు పెంచినట్టు పేరొన్నారు. 1,649.62 కోట్లతో 30 జిల్లాల్లో నూతన కలెక్టరేట్ భవనాలు నిర్మించామని తెలిపారు. రాష్ట్ర ఏర్పాటుకు ముందు 24,245 కిలోమీటర్ల రోడ్లుండగా, ప్రస్తుతం 32,717 కిలోమీటర్లకు వాటి విస్తీర్ణాన్ని పెంచామని డాక్యుమెంట్‌లో తెలిపారు. 2014లో 293 గురుకులాలుంటే, 2023 నాటికి వాటి సంఖ్యను 1022 పెంచామనీ, రూ.57 వేల కోట్లున్న ఐటీ ఎగుమతులను రూ.2.41 లక్షల కోట్లకు, 3.2 లక్షలున్న ఐటీ ఉద్యోగాలను 9 లక్షలకు పెంచామన్నారు. వైద్యరంగంలో ఘననీయమైన పురోగతిని సాధించినట్టు పేర్కొన్నారు. 2850గా ఉన్న ఎంబీబీఎస్ సీట్ల సంఖ్యను 8515కు, 17 వేలున్న పడకలను 34 వేలకు, ఐసీయూలను 5 నుంచి 80 వరకు పెంచినట్టు తెలిపారు. అలాగే అన్ని రంగాల్లో పదేండ్లలో అస్తులను సృష్టించడంతో పాటు ప్రజల జీవన ప్రమాణాలు పెంచేందుకు ప్రభుత్వం కృషి చేసిందని బీఆర్ఎస్ విడుదల చేసిన డాక్యుమెంట్ తెలిపింది.

సీఎం రేవంత్‌రెడ్డితో బీసీ సంఘాల భేటీ

కులగణన చేయాలని వినతి

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

రాష్ట్రంలో బీసీ కులగణన చేయాలనీ, ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్‌గౌడ్ రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. బుధవారం అసెంబ్లీలో సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రి పొన్నం ప్రభాకర్‌ను బీసీ సంఘాల నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. సీఎంకు శుభాకాంక్షలు తెలిపారు. కాంగ్రెస్ ఎన్నికల మ్యానిఫెస్టోలో పొందుపర్చిన విధంగా రాష్ట్రంలో బీసీ సమగ్ర కులగణనను చేయాలని జాజుల శ్రీనివాస్‌గౌడ్ విజ్ఞప్తి చేశారు. బీసీ రిజర్వేషన్లను 42 శాతానికి పెంచాలనీ, ఆ తర్వాతనే స్థానిక సంస్థల ఎన్నికలను నిర్వహించాలని కోరారు. అప్పుడే బీసీలకు రాజకీయంగా న్యాయం జరుగుతుందని చెప్పారు. ఇచ్చిన హామీ మేరకు రాష్ట్రంలో కులగణన చేసి బీసీల లెక్కలు తీస్తామని సీఎం హామీనిచ్చారని తెలిపారు. న్యాయపర సమస్యలు ఎదురయ్యే నేపథ్యంలో ప్రత్యేక సమావేశం నిర్వహించి గ్రామపంచాయతీ ఎన్నికలపై నిర్ణయం తీసుకుంటామని సీఎం హామీనిచ్చారని తెలిపారు.

మేడిగడ్డపై తప్పనిసరిగా విచారిస్తాం

బాధ్యులను శిక్షిస్తాం

- అసెంబ్లీ ఆర్థిక శ్వేతపత్రంపై చర్చలో మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి
- వందరోజులు ఆగలేరా ? : బీజేపీకి శ్రీధర్‌బాబు, పొన్నం చురకలు
- రాష్ట్రాన్ని బద్నాం చేయకండి: అక్బరుద్దీన్
- హామీలు నెరవేర్చాల్సిందే: మహేశ్వర్‌రెడ్డి



నవతెలంగాణ ప్రత్యేక ప్రతినిధి-హైదరాబాద్

కాళేశ్వరం ప్రాజెక్టు పరిధిలోని మేడిగడ్డ బ్యారేజీ పగుళ్లపై తప్పకుండా విచారణ చేస్తామని రాష్ట్ర భారీనీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఎస్.ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ప్రకటించారు. బాధ్యులకు తప్పకుండా శిక్షపడుతుందని చెప్పారు. లక్ష కోట్లు ఖర్చుపెట్టి సృష్టించింది కొత్త ఆయకట్టు కేవలం లక్ష ఎకరాలేనా ? ఇది ఏమైనా న్యాయబద్ధంగా ఉందా ? అందుకే బాధ్యులపై తప్పకుండా విచారణ జరుగుతుందని స్పష్టం చేశారు. పాలమూరు-రంగారెడ్డిలో రూ. 25 వేల కోట్లు వ్యయం చేసినా కొత్త ఆయకట్టును సృష్టించలేదన్నారు. అలాగే సీతారామ ప్రాజెక్టు పరిస్థితీ అంతేనని వ్యాఖ్యానించారు. బుధవారం అసెంబ్లీలో రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆర్థిక పరిస్థితుల శ్వేతపత్రంపై చర్చలో భాగంగా మంత్రి ఉత్తమ్ జోక్యం చేసుకుంటూ పౌరసరఫరాల శాఖ సైతం రూ. 56 వేల కోట్ల అప్పుల్లో ఉందనీ, కార్పొరేషన్‌ని కేవలం ధాన్యం కొనుగోలుకే పరిమితం చేశారని అన్నారు. సబ్సిడి బియ్యం ఇవ్వకపోవడమే అప్పులకు కారణమని చెప్పారు. రూ.11,500 కోట్ల నష్టాలు సైతం ఉన్నాయని వివరించారు. అప్పులకు రూ. 3000 కోట్లను వడ్డీ కట్టాల్సి వస్తున్నదన్నారు. రూ.22 వేల కోట్ల ధాన్యాన్ని రైస్‌మిల్లర్ల దగ్గర ఎలాంటి భద్రతా లేకుండా ఉంచారని తెలిపారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు, బీజేపీ ఎమ్మెల్యే మహేశ్వర్‌రెడ్డి, మంత్రులు శ్రీధర్‌బాబు, పొన్నం ప్రభాకర్‌గౌడ్ చర్చలో పాల్గొన్నారు. ఒకానొక సమయంలో చర్చలోకి సీఎం రేవంత్‌రెడ్డి సైతం వచ్చారు. శ్వేతపత్రంపై మహేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వ వైఫల్యాలను విమర్శించారు. అలవికాని అప్పులు చేశారని చెప్పారు. అప్పులకు వడ్డీలు కట్టడానికి మళ్లీ అప్పులు చేశారని చెప్పారు. అప్పులు రూ. 72 వేల కోట్ల నుంచి రూ. 6.71 లక్షల కోట్లకు చేరాయని అన్నారు. ప్రపంచబ్యాంకు నుంచేగాక వాణిజ్య బ్యాంకుల నుంచీ కూడా తెచ్చారని చెప్పారు. రాష్ట్ర ప్రజలమీద పెద్దభారం మోపారని చెప్పారు. కేంద్ర ప్రభుత్వ సహకారం తీసుకోకుండా అభాండాలు వేయడం సరికాదన్నారు. కాంగ్రెస్ ఇచ్చిన హామీలు నెరవేర్చాలని అన్నారు. అనంతరం అక్బరుద్దీన్ ఒవైసీ మాట్లాడుతూ శ్వేతపత్రం పేరుతో తెలంగాణపై చెడ్డ ప్రభావం పడేలా చేయకూడదని అన్నారు. ఆర్బీఐ లెక్కలు నమ్మాలా ? రాష్ట్ర బడ్జెట్ లెక్కలను నమ్మాలా ? కాగ్ లెక్కలను నమ్మాలా ? అని ప్రశ్నించారు. అధికారులు తప్పుడు లెక్కలు ఇచ్చారని గుర్తు చేశారు. వారిపైనా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. రాష్ట్రం అభివృద్ధికోసం ప్రభుత్వంతో కలిసి పనిచేస్తామన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలు, అన్ని మతాలకు న్యాయం జరిగేలా పరిపాలన ఉండాలని అభిప్రాయపడ్డారు. ఈసందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి స్పందిస్తూ కర్నాటకకు సంబంధించి ఆ రాష్ట్ర బడ్జెట్ లెక్కలను మాత్రమే పత్రంలో పేర్కొన్నట్టు చెప్పారు. అంతకుముందు అక్బరుద్దీన్ అడిగిన ప్రశ్నకు మంత్రి శ్రీధర్‌బాబు సమాధానమిస్తూ రాష్ట్రం పరువు తీయడానికి తాము శ్వేతపత్రం ప్రకటించలేదన్నారు. గత పదేండ్ల ప్రొగ్రెస్ రిపోర్టు మాత్రమే ఇచ్చామని అన్నారు. అప్పులు చేయడం ప్రభుత్వాలకు సాధారణమేననీ, కాని తెచ్చిన అప్పులను ఎలా ఖర్చుపెట్టామనేది ముఖ్యమని వ్యాఖ్యానించారు. సభ్యులకు నిబంధనల మేరకే సమయాన్ని కేటాయిస్తున్నామన్నారు. చర్చలోకి వచ్చిన మంత్రి పొన్నం ప్రభాకర్‌గౌడ్ మాట్లాడుతూ కచ్చితంగా వందరోజుల్లో ఆరు గ్యారంటీలను అమలుచేస్తామని అన్నారు. కేంద్రంలోని బీజేపీ విదేశాల నుంచి నల్లధనాన్ని తెచ్చి ప్రజల ఖాతాల్లో రూ. 15 లక్షలు వేసిందా ? అని ప్రశ్నించారు. ప్రజాసమస్యలపైప్రశ్నిస్తే ఎంపీలను సస్పెండ్ చేసిందనీ, ప్రజాస్వామ్యం ఎక్కడుందని అన్నారు. పదేండ్ల కాలంలో పరిస్థితి దిగజారిందని చెప్పారు. సిలిండర్ బరువును బీజేపీ ప్రభుత్వం మోస్తుందా అని కూడా అడిగారు. పార్లమెంటుపై దాడి చేస్తే మోడీ సర్కారు ఏంచేయలేకపోయిందనీ, ప్రశ్నిస్తే సభ్యులను సస్పెండ్ చేసిందని గుర్తు చేశారు.

కోమటిరెడ్డి-హరీశ్‌రావు వాగ్వాదం

నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

'ఎంత గట్టిగా అరిచినా నీకు మంత్రి పదవి రాదు. కూసో' అని బీఆర్ఎస్ సభ్యులు టీ హరీశ్‌రావు కాంగ్రెస్ సభ్యుడు కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డిని ఉద్దేశించి వ్యాఖ్యానించడంపై సభలో తీవ్ర వాగ్వివాదం జరిగింది. దీనికి ప్రతిగా బుధవారం రాజగోపాల్‌రెడ్డి... హరీశ్‌రావును ఉద్దేశించి వ్యాఖ్యలు చేశారు. 'ఎప్పటికీ నువ్వు ముఖ్యమంత్రివి కాలేవు. కేసీఆర్ తర్వాత ఆయన కొడుకు కేటీఆర్ ముఖ్యమంత్రి అవుతాడు. నిన్ను తండ్రీ కొడుకులు వాడుకుంటున్నారు. ముందు అది అర్థం చేసుకో' అని రాజగోపాల్‌రెడ్డి అన్నారు. దీనిపై సభలో దుమారం చెలరేగింది. ఓ దశలో హరీశ్‌రావుకు మాట్లాడే అవకాశం ఇవ్వాలని బీఆర్ఎస్ సభ్యులు స్పీకర్ పోడియం దగ్గరకు వెళ్లి నినాదాలు చేశారు. అనంతరం హరీశ్‌రావు మాట్లాడుతూ 'రూ.50 కోట్లు ఇచ్చి పీసీసీ పదవి కొనుక్కున్న వ్యక్తి... మీ నాయకుడు' అంటూ దెప్పిపొడిచారు. దీనితో కాంగ్రెస్, బీఆర్ఎస్ సభ్యుల మధ్య తీవ్ర వాగ్వివాదం జరిగింది.

హరీశ్‌రావు వ్యాఖ్యలు ఉపసంహరించుకోవాలని శాసనసభావ్యవహారాల మంత్రి డీ శ్రీధర్‌బాబు స్పీకర్‌కు విజ్ఞప్తి చేశారు. కోమటిరెడ్డి రాజగోపాల్ తన వ్యాఖ్యలు ఉపసంహరించుకుంటే, తానూ ఉపసంహరించుకుంటానని హరీశ్‌రావు చెప్పారు. అయినా ఆ మాటలు తనవి కాదనీ, స్వయంగా కోమటిరెడ్డి బ్రదర్స్ అన్నవేనని తెలిపారు. ఆ వ్యాఖ్యల్ని ఉపసంహరించుకోవాలని స్పీకర్ పలుమార్లు హరీశ్‌రావుకు విజ్ఞప్తి చేసినా, ఆయన స్పందించలేదు. దీనితో అసెంబ్లీ రికార్డుల నుంచి హరీశ్‌రావు వ్యాఖ్యల్ని తొలగిస్తున్నట్టు స్పీకర్ ప్రకటించారు. దీనితో సభ అదుపులోకి వచ్చింది.

సంపాదకీయం

మనిషి బతికే ఉన్నాడు

*"One owes respect to the living
To the dead one owes nothing, but the truth"*

- Voltaire

(బతికున్న వారి గురించి గౌరవంగా మాట్లాడు. కాని గతించిన వారి గురించి కేవలం నిజాలే చెప్పు) 18వ శతాబ్దపు ఫ్రెంచ్ పునరుజ్జీవనోద్యమ మహాకవి వోల్టెయిర్ అన్న మాటల సందర్భం వేరు కావచ్చు!. నేడు దేశంలోని

> **నేడు ఒక పక్క బుల్డోజర్ రాజ్యంలో దాడులు దౌర్జన్యాలు ముస్లిములపై సాగుతున్నా... మొన్న ప్రపంచ కప్‌లో భారతదేశాన్ని విజయం అంచుకి తీసికెళ్లిన మొహ్మద్ షమి ఉత్తరప్రదేశ్ వాడే. గతంలో ప్రత్యర్థి టీమ్‌ల వెన్నులో చలి పుట్టించిన ఇర్ఫాన్ పఠాన్ ముస్లింల ఊచకోత సాగిన గుజరాత్ వాడు. దేశ స్వాతంత్ర్యం కోసం మొదలుపెట్టి ఆటల్లో దేశాన్ని విజయపథంలో నడిపేందుకు ప్రయత్నించే వారి వరకు దేశంలో జరిగే రాజకీయ పరిణామాలతో ప్రభావితం కాని వారే వీరందరూ!**

పరిస్థితుల దృష్ట్యా, మరీ ముఖ్యంగా మతోన్మాదం వెర్రితలలు వేస్తున్న ఉత్తర భారత దేశానికి చెందిన సోనూ కుమార్ చిందించిన రక్తం నేర్పిన నిజమేమంటే మనుషుల కోసం మనుషులు స్పందిస్తారు. బాధ పడతారు. అవసరమైతే రక్త తర్పణం చేస్తారు. పటాన్‌చెరు పక్కనే జాతీయ రహదారిపై ఉన్న ముత్తంగి గ్రామం. ఆకలి ఒక చోటికి చేర్చిన వలస కూలీలు సోనూ కుమార్, అబేద్ అలీలు. ఎవరికి ఎవరూ ఏమీ కాని రెండు కుటుంబాలు. ఒకరిది బీహార్. మరొకరిది అస్సాం. పక్క పక్క ఇళ్లవారు కాదు కదా, పక్క రాష్ట్రాల వారు కూడా కాదు. ఏ బంధమూ లేని ఆ ఇద్దరినీ కలిపిన స్వేద బంధమే పేగు బంధాన్ని మించి పెనవేసుకుంది. మొన్న ఆదివారం ఆకలేసి అబేద్ అలీ నాలుగేళ్ల కొడుకు ఏడ్చి ఉండకపోతే, ఆ పిలగాడి ఏడుపు ఆ గుడిసె లోనుండి ఈ గుడిసెలోకి వినపడకపోయుంటే, దానికి సోనూ కుమార్ గుండె చలించకపోయుంటే నేడు విగత జీవులైన ఆ ఇద్దరూ సజీవులుగా ఉండి ఉండేవారు. బిస్కెట్ ప్యాకెట్ కోసం ఆ పిల్లవాణ్ణి ఎత్తుకుని నల్లతాచు లాంటి ఆ రోడ్డును దాటి బిస్కెట్ పాకెట్‌తో విజయుడై తిరిగి వస్తూండగా దూసుకొచ్చిన నాలుగు చక్రాలకు బలైనా రివురా! ఆ రోడ్డుకు అది అలవాటే. చతుష్పాద జంతువు లెన్ని చావట్లే!? ఏ రాష్ట్ర ఓటర్ల లిస్టులో లేని కార్మికులకూ ఆ చావులు అలవాటే! నిజమే! పాతికేండ్ల సోనూ కుమార్, నాలుగేండ్ల రంజాన్ అలీ కలిపి నాలుగు కాళ్లే సుమా! పోలీసు దర్యాప్తు సా... గుతుందో, గుర్తు తెలియని వాహనం ఢీ కొందని ఆగుతుందో తెలియదు! ఏడ్చే కండ్లే లేకపోతే దర్యాప్తు 'పాపం'! ముందుకేమి పోతుంది?!



పరివార మూకకు ఇదొక అనుభవాన్ని నేర్పితే, మతోన్మాదంపై అహరహం పోరాడే శక్తులకు మరొక విలువైన పాఠాన్నందిస్తుంది. 'తురకోడి' బిడ్డ కోసం ఒక హిందూ 'ఆత్మ' విలవిల్లాడట మేంటని మతోన్మాదుల ఆలోచన! 'మిథిలా' నగరం బీహార్, ఝార్ఖండ్‌ల నడుమనుంటుందని గూగుల్ తల్లి చెబుతోంది. ఆ మిథిల లోనే సాక్షాత్తు జనక మహారాజు (ఆ రోజు కూలీలెవరూ పన్లోకి వచ్చుండక పోవచ్చు!) పొలం దున్నుతూంటే ఒక పెట్టె దొరికింది. దాన్లో బిడ్డ సీతమ్మ దొరికిందని పురాణాల్లో ఉంది. అందుకే అక్కడ సీతాజన్మస్థాన ఆందోళనకు గోచీలెగ్గడ్తున్నారు. బీహార్, జార్ఖండ్‌లు ప్రస్తుతానికి బీజేపీకి కొరకరాని కొయ్యలుగా ఉన్నాయి. పన్లో పనిగా వాటి 'పనీ' పూర్తి చేయొచ్చు. పార్లమెంటు ఎన్నికల నాటికేమవుతుందో చూద్దాం. సోనూకుమార్ లాంటి 'ఆత్మ'లకు విరుగుడుకు ప్రయత్నాల్లో 'పరివార'ముంటుంది.

హిందూత్వ శక్తులకు వ్యతిరేకంగా పోరాడే వారికి ఈ ఘటనిచ్చే ఆలంబనేమంటే అది ఉత్తరమా, దక్షిణమా, తూర్పా, పడమరా అన్న తేడా లేకుండా హిందూ ముస్లిం చీలిక ఇంకా సమాజంలో కిందిస్థాయికి దిగలేదు. ముఖ్యంగా ఫ్యాక్టరీ ఉత్పత్తి విధానం కార్మికుల్లో తెచ్చిన ఐక్యత సజీవంగా ఉంది. మొన్నటి రైతు ఉద్యమం సహరాన్‌పూర్‌లో ముస్లిం, సిక్కు రైతుల్ని ఐక్యం చేసిన తీరు, ముజఫర్‌పూర్‌లో దళిత రైతులు, ముస్లిం రైతులు చెట్టాపట్టాలేసుకుని నడిచిన తీరు చూశాం. వర్గపోరాటం ప్రజల మధ్య తెచ్చే ఐక్య ప్రాధాన్యతను అర్థం చేసుకుంటే మతోన్మాదంపై పోరాడే శక్తులకు వెయ్యేనుగుల బలం వస్తుంది.

నేడు ఒక పక్క బుల్డోజర్ రాజ్యంలో దాడులు దౌర్జన్యాలు ముస్లిములపై సాగుతున్నా... మొన్న ప్రపంచ కప్‌లో భారత దేశాన్ని విజయం అంచుకి తీసికెళ్లిన మొహ్మద్ షమి ఉత్తరప్రదేశ్ వాడే. గతంలో ప్రత్యర్థి టీమ్‌ల వెన్నులో చలి పుట్టించిన ఇర్ఫాన్ పఠాన్ ముస్లింల ఊచకోత సాగిన గుజరాత్ వాడు. దేశ స్వాతంత్ర్యం కోసం మొదలుపెట్టి ఆటల్లో దేశాన్ని విజయ పథంలో నడిపేందుకు ప్రయత్నించే వారి వరకు దేశంలో జరిగే రాజకీయ పరిణామాలతో ప్రభావితం కాని వారే వీరందరూ!

ఈ కుండ పాలలో ఉప్పు కల్లు వేసేందుకు పొంచి ఉన్న శక్తులను గమనించాలి.

అందుకే, గుండెలకే కండ్లుంటే
వాటి నిండా బిందెలకొద్దీ నీళ్లుంటే
ముత్తంగి లాంటి ఘటనలకు
బడబాగ్నులు బద్దలై సునామీలు విరుచుకుపడవా!


అసైన్డ్ చట్టాల మార్పు రక్షణ కల్పిస్తుందా?



సారంపల్లి మల్లారెడ్డి
9490098666

రాష్ట్రంలో అధికారానికి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం అసైన్డ్ భూముల పట్టేదారులకు విక్రయహక్కు కల్పిస్తామని 9/77 చట్టాన్ని రద్దు చేస్తామని మ్యానిఫెస్టోలో ప్రకటించారు. అందుకు అనుగుణంగా కమిటీ వేసి నిర్ణయం చేయబోతున్నారు. పేదలకు ప్రభుత్వ భూములను పంపిణీ చేయడానికి 1956లో ఆసైన్డ్‌మెంట్ చట్టం రూపొందించారు. ఈ చట్టం ప్రకారం ప్రభుత్వ భూములు, ప్రభుత్వం ద్వారా పంపిణీ చేసే మిగులు భూములు, బంజారు భూములు, పేదలు అనగా 2.5 ఎకరాల మగాణి లేదా ఐదెకరాల మెట్టకు లోపు ఉన్న వారికి ఈ భూములు "లావోని పట్టా" చేస్తారు. ప్రభుత్వ భూమితో కలుపుకొని ఐదెకరాల మెట్టకు మించి ఉండరాదు. దళితులు, గిరిజనులు, వెనుకబడిన తరగతులు, అగ్ర కుల పేదలకు ప్రభుత్వం భూములు పంపిణీ చేయడానికి ఈ చట్టాన్ని నిర్దేశించారు. ప్రభుత్వాలు మారిన కొలది ఈ చట్టాలలో కూడా మార్పులు చేస్తూ వస్తున్నారు.

చట్టాలు



1956లో ఆసైన్డ్ భూముల చట్టం నాటి కాంగ్రెస్ ప్రభుత్వం తెచ్చింది. ఈ భూములు వారసత్వమేగానీ అమ్మడానికి వీలు లేదు. ప్రజా ప్రయోజనాల కోసం ప్రభుత్వం సేకరించే హక్కును లావోని చట్ట ప్రకారం కలిగి ఉంది. పట్టా ఇచ్చిన తరువాత మూడేండ్లు సాగు చేయనిచో ఈ భూమిని మరొకరికి పట్టా చేస్తారు. ఈ నిబంధనలతో "లావోని పట్టా" ఏర్పాటు చేశారు. 29 జనవరి 1977లో ఆసైన్డ్ భూముల అమ్మకాన్ని నిషేధిస్తూ 9/77 చట్టం చేశారు. 2004లో వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం 9/77 సవరణ చట్టం 29 జనవరి 2007 న ఈ చట్టానికి సవరణ తెచ్చింది. చట్టాన్ని అతిక్రమించి భూములు అమ్ముకున్నప్పటికీ కొనుగోలు చేసిన వారి నుండి భూములు తీసుకొని తిరిగి పాత పట్టాదారుకు ఇవ్వాలి. రెండవసారి భూములు అమ్ముకున్నప్పటికీ కొనుగోలు చేసిన వారిని తొలగించి పట్టేదారుకే ఇవ్వాలి. మూడవ సారి అమ్ముకున్నచో ప్రభుత్వం మరో పేదవాడికి పట్టా లివ్వాలని చట్టం పేర్కొంది. గతంలో నిర్ణయించినట్లు రెండుసార్లు కాకుండా ఒకేసారి అమ్ముకున్న లావోని పట్టాదార్లను తొలగించి ప్రభుత్వ ప్రయోజనాలకు వినియోగించవచ్చు. ప్రాజెక్టులు, ఇండ్ల స్థలాలు, రహదారులు తదితర అవసరాలకు వినియోగించవచ్చాని దివంగత డాక్టర్ వై.యస్. రాజశేఖర్‌రెడ్డి సవరణ చట్టం చేశారు. ఆ తరువాత వచ్చిన టీఆర్ఎస్ ప్రభుత్వం 2007 చట్టానికి సవరణ తెచ్చింది. 2017 డిసెంబర్ 31 వరకు పొడిగిస్తూ కొనుగోలు చేసిన వారికి పట్టా హక్కులు కల్పిస్తామని శాసన సభలో చట్ట సవరణ చేసింది. 20మార్చి2018న (1/18) ఈ చట్టం చేసినా టిఆర్ఎస్ ప్రభుత్వం దీన్ని అమలు చేయలేదు.

ప్రభుత్వ సర్వే

రాష్ట్ర ప్రభుత్వ సర్వే ప్రకారం 1956 నుండి 2014 వరకు ప్రభుత్వ భూములు 22,55,617 ఎకరాలను 13,88,530 మందికి పట్టాలిచ్చారు. అందులో 2,41,749 ఎకరాలను 84,706 మంది చట్ట విరుద్ధంగా కొనుగోలు చేసినట్టు ప్రభుత్వం రికార్డులో ఉంది. ఈ భూమిని పరిష్కారం చూపకుండా ప్రభుత్వం పెండింగ్‌లో పెట్టింది. కొనుగోలు చేసినవారు. అర్హులైనచో అనగా కొనుగోలు చేసిన భూమితో సహా 2.5 ఎకరాల మాగాణి (తరి) లేదా ఐదెకరాల మెట్టకు మించి ఉండరాదు. అట్టివారికి మాత్రమే పట్టాలు రెగ్యులరైస్ చేయాలని కోరడం జరిగింది. ఇండ్ల స్థలాలకు కూడా ప్రభుత్వ స్థలాలను పంపిణీ చేస్తూ పట్టాలిచ్చారు.

ల్యాండ్ పూలింగ్ జీఓ

టీఆర్ఎస్ ప్రభుత్వం "ల్యాండ్ పూలింగ్" జీఓ తెచ్చి ఆసైన్డ్ భూములను పరిహారం ఇవ్వకుండా తీసుకుంది. పల్లె వనాలు, ఇండ్ల స్థలాలు, ప్రభుత్వ కార్యాలయాల నిర్మాణాల పేరుతో వాడుకుంది. ల్యాండ్ పూలింగ్‌లో తీసుకున్న వేల ఎకరాల భూమిలో 300-400 చ.గ మాత్రమే భూ యాజమానికి ఇచ్చి మిగిలిన భూమి డెవలప్ చేసి కోట్ల రూపాయలకు అమ్ముకుంది. 23డిసెంబర్1993లో (రెవెన్యూ డిపార్ట్‌మెంట్) తెచ్చిన జి.ఓ నంబర్ 1307 ప్రకారం ఆసైన్డ్ భూమి సాగునీటి ప్రాజెక్టులు సేకరించదలుచుకున్నప్పుడు పట్టా భూమితో సమానంగా పరిహారం చెల్లించాలని జీఓ ఉంది. కానీ, ఆ జీఓను ఏ జిల్లాల్లోనూ అమలు చేయలేదు.ఆసైన్డ్ భూములను ఇతరులకు రిజిష్టర్ చేయకుండా రిజిష్ట్రేషన్ ఆఫీసులో 22ఏ రిజిస్టర్‌ను తయారు చేసి అందులో ఈ సర్వే నంబర్లు నమోదు చేశారు. ఆసైన్డ్ భూముల చట్టానికి రూల్స్ రూపొందించారు. ఆసైన్డ్ భూములు (డికెటి, డిఫారం పట్టాలు) పేదలకు పంపిణీ చేసిన సందర్భంలో 50 శాతం దళిత, గిరిజనులకు, 25 శాతం బీసీలకు, మిగిలిన 25 శాతం అగ్రకుల పేదలకివ్వాలి.1956 నుండి 2014 వరకు ప్రభుత్వ భూములను ఆసైన్డ్ చేయడానికి శాసనసభ నియోజకవర్గ స్థాయిలో ఎమ్మెల్యే చైర్మన్‌గా కమిటీ వేశారు. ఈ కమిటీకి ఆర్డిఓ కన్వీనర్‌గా ఉంటాడు. దళిత సర్పంచ్‌ను, ఒక మహిళతో సహా మరో ముగ్గురిని సభ్యులుగా ప్రభుత్వం నామినేట్ చేస్తుంది. ఈ కమిటీకి గ్రామాధికారులు, ప్రభుత్వ భూముల జాబితాను తయారు చేసి ఎవరికి పంపిణీ చేయాలో పేదల జాబితాను తయారు చేస్తారు. ఈ జాబితాను గ్రామంలో బహిరంగంగా ప్రకటిస్తారు. అభ్యంతరాలు వచ్చినచో వాటిని పరిష్కరించిన తరువాత పేదలకు ఆసైన్డ్ చేస్తూ సర్టిఫికేట్లు ఇస్తారు. ఆ విధంగా ప్రభుత్వ భూములు ప్రజాస్వామ్యయుతంగా పేదలు పట్టాలు పొందారు. 1982లో గత కాంగ్రెస్ ప్రభుత్వం భూములు కొనుగోలు చేసి దళితులకు 41 వేల ఎకరాలు పంపిణీ చేసింది. ఇండ్ల స్థలాలకు కూడా భూముల్ని ఇచ్చింది.

> **ప్రభుత్వ భూములను పేదలకు ఆసైన్డ్ చేసి వారికి జీవనాధారం కల్పించాలని సదుద్దేశంతో చేసిన చట్టాలకు వక్రీకరణలు, సవరణలు చేస్తూ వారికి పంచిన భూములను ఆక్రమించారు. చివరికి ప్రభుత్వ భూములను కూడా పేదలకు దక్కకుండా పెద్దల ఆక్రమణలో ఉన్నాయి. కొనేరు రంగారావు కమిషన్ రికమండేషన్ ప్రకారం లక్షల ఎకరాల భూమి పేదలకు పంచడానికి అనువుగా ఉందని నివేదిక ఇచ్చింది. కానీ ఆ నివేదికను నేటికీ అమలు చేయలేదు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ఆ నివేదికను అమలు చేస్తామని ప్రకటించింది.**

> **టీఆర్ఎస్ ప్రభుత్వం "ల్యాండ్ పూలింగ్" జీఓ తెచ్చి ఆసైన్డ్ భూములను పరిహారం ఇవ్వకుండా తీసుకుంది. పల్లె వనాలు, ఇండ్ల స్థలాలు, ప్రభుత్వ కార్యాలయాల నిర్మాణాల పేరుతో వాడుకుంది. ల్యాండ్ పూలింగ్‌లో తీసుకున్న వేల ఎకరాల భూమిలో 300-400 చ.గ మాత్రమే భూ యాజమానికి ఇచ్చి మిగిలిన భూమి డెవలప్ చేసి కోట్ల రూపాయలకు అమ్ముకుంది. 23 డిసెంబర్ 1993లో (రెవెన్యూ డిపార్ట్‌మెంట్) తెచ్చిన జి.ఓ నంబర్ 1307 ప్రకారం ఆసైన్డ్ భూమి సాగునీటి ప్రాజెక్టులు సేకరించదలుచుకున్నప్పుడు పట్టా భూమితో సమానంగా పరిహారం చెల్లించాలని జీఓ ఉంది. కానీ, ఆ జీఓను ఏ జిల్లాల్లోనూ అమలు చేయలేదు.**

అసైన్డ్ భూముల ఆక్రమణ

అసైన్డ్ భూముల రక్షణకు తెచ్చిన చట్టాన్ని తొలగించాలని మొదటి నుండి భూస్వామ్య వర్గం పాలక వర్గంపై ఒత్తిడి తెస్తూనే ఉంది. నేటికి విజయం సాధించింది. ఇంతకాలం రక్షణ చర్యలు ఉండడం వలన కొంతమేరకైన అసైన్డ్ భూములు పేదల చేతులలో ఉన్నాయి. అడవిలో పులి, మేక బతకాలంటే ఎదోఒకటి బోనులో ఉండాల్సిందే. రెండిటికి స్వేచ్ఛ కల్పిస్తే మేకలను పులి కాజేస్తుందన్న వాస్తవం అసైన్డ్ భూ యాజమానులకు వర్తిస్తుంది. గ్రామాల్లోని భూస్వామ్య వర్గం అసైన్డ్ భూములను అక్రమంగా ఆక్రమించారు. ముఖ్యంగా రియలేస్టేట్ వ్యాపారం ప్రారంభమైన తరువాత పట్టణానికి, మండలానికి అందుబాటులోనున్న అసైన్డ్ భూములపై దృష్టిపెట్టి, బెదిరించి పేదలను భూముల నుండి తరిమివేశారు. పేదలు రెవెన్యూ అధికారులకు దరఖాస్తు చేసుకున్నప్పటికీ శాసన సభ్యుల ప్రోద్బలం ఉన్న భూస్వాములు భూములను వదిలి పెట్టలేదు. వారిపై చర్యలు తీసుకోవడానికి ఏ అధికారి సాహసించలేదు. టీఆర్ఎస్ జనరల్ సెక్రెటరీగా ఉన్న వ్యక్తి 30 ఎకరాల అసైన్డ్ భూములను ఆక్రమించిన కేసులో దోషిగా పట్టుకున్నారు. ఆందోళన ఫలితంగా భూమి రిజిస్ట్రేషన్‌ను వదులుకున్నారు. శాసనసభ్యులు, జిల్లా ప్రభుత్వ అధికారులు ఫాంహౌజ్‌ల పేరుతో అసైన్డ్ భూములను ఆక్రమించారు. భూములను సర్వేచేసి దురాక్రమణదారులను తొలగిస్తానని ప్రభుత్వం పదేపదే ప్రకటించినప్పటికీ ఆక్రమార్కులను తొలగించకపోగా ప్రభుత్వమే ఆక్రమ ఆక్రమణలకు పాల్పడింది. 1973లో వచ్చిన భూ సంస్కరణల చట్టం ప్రకారం రాష్ట్రంలో నేటికి పేదలకు పంపిణీ చేయకుండా భూస్వాముల వద్ద 89,410 ఎకరాల మిగులు భూమి ఉంది. వివిధ కేసుల్లో ఈ భూములున్నప్పటికీ వాటిని పరిష్కరించకుండ గత ప్రభుత్వాలు చర్యలు తీసుకోలేదు. ఇందులో పాలక వర్గ నేతలు కూడా ఉన్నారు. నేటికి భూములను రీ-సర్వే చేస్తామని గత బీఆర్ఎస్‌తో పాటు నేటి కాంగ్రెస్ ప్రభుత్వం కూడా ప్రకటించింది. గత ప్రభుత్వం సర్వే నిర్వహించలేదు. సర్వే చేస్తే పాలక వర్గంలో ఉన్న అక్రమ అక్రమణలు బయటపడుతాయి. అందువలన భూసర్వే చేయడం నిలిపివేస్తున్నారు.

చట్టాల అమలు తీరు

ప్రభుత్వ భూములను పేదలకు ఆసైన్డ్ చేసి వారికి జీవనాధారం కల్పించాలని సదుద్దేశంతో చేసిన చట్టాలకు వక్రీకరణలు, సవరణలు చేస్తూ వారికి పంచిన భూములను ఆక్రమించారు. చివరికి ప్రభుత్వ భూములను కూడా పేదలకు దక్కకుండా పెద్దల ఆక్రమణలో ఉన్నాయి. కొనేరు రంగారావు కమిషన్ రికమండేషన్ ప్రకారం లక్షల ఎకరాల భూమి పేదలకు పంచడానికి అనువుగా ఉందని నివేదిక ఇచ్చింది. కానీ ఆ నివేదికను నేటికీ అమలు చేయలేదు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ఆ నివేదికను అమలు చేస్తామని ప్రకటించింది. అసైన్డ్ భూముల విక్రయ నిషేదం ఉన్నప్పటికి పెద్దఎత్తున భూస్వాములు, పాలక వర్గలు రిజిస్ట్రేషన్లు కూడా చేసుకొని అక్రమించుకున్నారు. అంతేకాకుండా ప్రభుత్వ భూములను కూడా అక్రమించారు. రియల్ ఎస్టేట్ వ్యాపారంతో కోట్ల రూపాయల ధరలు పేరగడంతో పేదల భూముల అక్రమణలు కొనసాగుతున్నాయి. అధికారులు చట్టాలను అమలు చేయడంలేదు. దురాక్రమణదారులకే వత్తాసు పలుకుతున్నారు. దళిత, గిరిజనులు పట్టాలుపొందిన అసైన్డ్ భూములు చాలా వరకు కొల్పోయారు. చట్టాలు అమలు చేయించుకోవడాడికి కోర్టులకు వెళ్ళగలిగిన ఆర్థిక స్థోమత లేక భూములు వదులుకుంటున్నారు. వీరికి అన్ని హక్కులున్నప్పటికీ పోలీసులు కూడా భూస్వాములకు సహకరించి పేదలపై నిర్బందాలు సాగిస్తున్నారు. తమ భూములు తమకే ఉండాలని కోరిన వారిని గ్రామబహిష్కరణలు, కుల బహిష్కరణలు చేస్తున్నారు. భూములు కొల్పోయిన కొంత మంది అధికారుల ముందే ఆత్మహత్యలకు పాల్పడ్డారు. నేడు తెలంగాణలో భూముల విలువ పెరగడంతో పేదల భూముల అక్రమణకు చట్టాల మార్పిడి చేస్తున్నారు. చట్ట సవరణ చేసే ముందు రాష్ట్రంలోని వాస్తవ పరిస్థితులను గుర్తించాలి. అసైన్డ్ భూములు పొందిన వారికి ఆ భూములపై సర్వహక్కులు కల్పించాలి. హక్కులు లేవని ప్రస్తుతం జరుగుతున్న దుష్ప్రచారంలోని వాస్తవాన్ని గమనించాలి. ప్రస్తుతం భూస్వాముల వద్దగల ప్రభుత్వ భూములు, బంజర భూములు, చెరువుపడకలు, సీలింగ్ భూములు, అటవిబంజర్లు పేదలకు పంపిణీ చేయాలి. రాష్ట్రంలో భూసర్వే చేసి వాస్తవాలను వెలికి తీయాలి. భూ దురాక్రమణదారుల కబంధ హస్తాలనుండి దళిత, గిరిజనులకు రక్షణ కల్పించాలి.

> **1973లో వచ్చిన భూ సంస్కరణల చట్టం ప్రకారం రాష్ట్రంలో నేటికి పేదలకు పంపిణీ చేయకుండా భూస్వాముల వద్ద 89,410 ఎకరాల మిగులు భూమి ఉంది. వివిధ కేసుల్లో ఈ భూములున్నప్పటికీ వాటిని పరిష్కరించకుండ గత ప్రభుత్వాలు చర్యలు తీసుకోలేదు. ఇందులో పాలక వర్గ నేతలు కూడా ఉన్నారు. నేటికి భూములను రీ-సర్వే చేస్తామని గత బీఆర్ఎస్‌తోపాటు నేటి కాంగ్రెస్ ప్రభుత్వం కూడా ప్రకటించింది. గత ప్రభుత్వం సర్వే నిర్వహించలేదు. సర్వే చేస్తే పాలక వర్గంలో ఉన్న అక్రమ అక్రమణలు బయటపడుతాయి.అందువలన భూసర్వే చేయడం నిలిపివేస్తున్నారు.**

చైనాపై సామ్రాజ్యవాద నిరంతర వక్రీకరణలు



ఎం కోటేశ్వరరావు
8331013288

> **మన దేశంలో ఒకనాడు బిఏ, బికాం, బిఎస్‌సి వంటి డిగ్రీలకు ఎంతో విలువ, తరువాత ఇంజనీరింగ్, ఇప్పుడు అదే ఇంజనీర్ల పరిస్థితి ఏమిటో, ఉపాధి దొరికిన వారికి ఇస్తున్న వేతనాలెంతో చూస్తున్నాము. నిరుద్యోగ సమస్యను పాలకుల దృష్టికి తెచ్చేందుకే తాము లోక్‌సభలో పొగబాంబులు వేసినట్లు దాడికి పాల్పడిన యువకులు చెప్పినట్లు వార్తలు. అదే నిజమైతే మనదేశంలో పరిస్థితి గురించి ఆలోచించాలి. ఐదేండ్లనాటి కంటే నేడు యువ నిరుద్యోగుల సంఖ్య ఎక్కువ అన్నది వాస్తవం, సరైన లెక్కలు లేవు. ఉన్నవాటిని ప్రకటించకుండా మూసిపెడుతున్నారు గనుక వాస్తవాలు తెలియటం లేదు.**

సంస్కరణల బాటపట్టిన 1978 నుంచీ చైనాలో జరుగుతున్న పరిణామాల గురించి ప్రతికూలంగా స్పందించకపోతే ప్రపంచ మీడియాకు రోజు గడవదంటే అతిశయోక్తి కాదు. రాసేవారి బుర్ర ఎంతో పదునుగా ఉంటోంది గనుకనే పదే పదే కొత్తకొత్త "కత"లతో జనం ముందుకు వస్తున్నారు. యుద్ధాలలో అమాయకులు బలౌతున్నట్లే వర్తమాన ప్రచార దాడులలో అనేక మంది మెదళ్లకు గాయాలై సరిగా పనిచేయటం లేదు. ఆ ప్రచారం వారికి ఒక సినిమాలో చెప్పినట్లు అదో తుత్తి (తృప్తి) నిస్తోంది. కరోనా నిరోధానికి విపరీత కట్టుబాట్లతో చైనా కుప్పకూలిపోయిందని చెప్పి కొందరు సంతోషించారు. నమ్మినవారిని వెర్రి వెంగళప్పలను చేశారు. ప్రపంచ వాణిజ్య సంస్థ నమోదు చేసిన సమాచారాన్ని విశ్లేషిస్తే ప్రపంచ వస్తువుల ఎగుమతుల విలువ 2022లో 25లక్షల కోట్ల డాలర్లు. దానిలో కేవలం పదకొండు పెద్ద ఎగుమతి దేశాల వాటా 12.8 లక్షల కోట్లు. మిగతా దేశాలన్నింటిదీ 12.1 లక్షల కోట్లే. కరోనా నుంచి పూర్తిగా బయటపడ్డామని, దేశాన్ని తిరిగి అభివృద్ధి పట్టాల మీద ఎక్కించామని మన కేంద్ర ప్రభుత్వం, బీజేపీ ఎంతగా చెప్పుకున్నా తొలి పదకొండు దేశాల జాబితాలోలేదు. చివరికి పదో స్థానంలో ఉన్న హాంకాంగ్(చైనా) ప్రాంత ఎగుమతులు 609.9 బి.డాలర్లు కాగా మనవి 453.5 బి.డాలర్లు మాత్రమే. ప్రథమ స్థానంలో ఉన్న చైనా 3.6లక్షల కోట్ల డాలర్ల మేర ఎగుమతి చేసింది. అంటే 14.4 శాతం వాటా కలిగి ఉంది. తరువాత ఉన్న అమెరికా 8.4శాతం కలిగి ఉంది.2009 నుంచి చైనా తన ప్రథమ స్థానాన్ని కొనసాగిస్తూనే ఉంది. దాన్ని అధిగమించి తెల్లవారే సరికి మన దేశాన్ని ముందుకు తీసుకుపోతామని నరేంద్రమోడీ అండ్‌కో చెబుతుంటే జనం నిజమే అని నమ్ముతున్నారు.

ఇటీవలి కాలంలో తమ విదేశీ వాణిజ్యం తిరిగి పట్టాలకు ఎక్కటం ప్రారంభమైందని చైనా ప్రకటిం చింది. ఆగస్టు నుంచి తిరోగమనంలో ఉన్నది గతే డాది నవంబరుతో పోలిస్తే ఈ ఏడాది 1.2శాతం పెరిగిందని అధికారులు ప్రకటించారు. అమెరికాకు గత పద్నాలుగు నెలలుగా తగ్గుముఖం పట్టిన ఎగుమతులు కూడా 9.6 శాతం అధికంగా ఉన్నా యి. చైనా చెప్పిన అంకెలను ఎప్పుడూ నమ్మని నిత్య శంకితులు, తమకు అనుకూలం అనుకున్నవాటిని మాత్రమే చెప్పేవారు ఉంటారన్నది తెలిసిందే. ఎవరు నమ్మినా నమ్మకున్నా చైనాకు పోయేదీ, ఇతర దేశాలకు వచ్చేదేమీ లేదు. డిసెంబరు పద్నాలుగవ తేదీన ఎకానమిస్ట్ పత్రిక "తన ఎగుమతి విజయాన్ని చైనా తక్కువ చేసి చూపుతోందా" అంటూ ఒక విశ్లేషణను ప్రచురించింది. గడచిన రెండు దశాబ్దాలలో తన వాణిజ్య మిగులును సబ్సిడీలుగా ఇచ్చి ఎగుమతులతో ఇతర దేశాల్లో ఉపాధిని హరించిందని, ఇప్పుడు విద్యుత్ కార్లను వేగంగా ఉత్పత్తి చేసిన తన వాణిజ్య భాగస్వాములను ఆందోళనకు గురిచేస్తోందనీ దానిలో పేర్కొన్నారు. చైనా వాణిజ్య మిగులు ఇప్పుడు 312బిలియన్ డాలర్లుగా ఉందని చైనా విదేశీ మారకద్రవ్య యంత్రాంగం (సేఫ్) పేర్కొన్న అంకెలు నిజమేనా అన్న సందేహాన్ని వెలిబుచ్చారు. అమెరికా విదేశీ సంబంధాల మండలికి చెందిన బ్రాడ్ సెట్సర్, ఆర్థిక వ్యవహారాల వ్యాఖ్యాత మాథ్యూ కెలిన్ అభిప్రాయాలను దానిలో ఉటంకించారు. ప్రస్తుతం ఉన్న ప్రపంచ ఆర్థిక వ్యవస్థను చూసినపుడు చైనా మిగులు ఎక్కువగా ఉన్నప్పటికీ నాటకీయంగా తక్కువ చేసి చూపుతున్నారని, విదేశీ ఆస్తుల నుంచి వచ్చిన రాబడి, ఎగుమతులను తక్కువగా చూపుతున్నారని వారు పేర్కొన్నారు. ప్రకటించిన మిగులు కంటే రెండు వందల బిలియన్ డాలర్లు ఎక్కువగా ఉంటాయని సెట్సర్ చెప్పాడు. చైనా నుంచి లెక్కల్లో చూపకుండా విదేశాలకు తరలుతున్న పెట్టుబడులను దాచిపెట్టేందుకు చూస్తున్న కారణంగానే తక్కువ చేసి చూపుతున్నారని వారు ఆరోపించారు. తక్కువ- ఎక్కువ ఏది చెప్పినా ఇతరులకు నష్టం ఏమిటి? గడచిన ఆరు నెలల్లో తొలిసారిగా చైనా ఎగుమతులు పెరిగి నందున అక్కడి ఫ్యాక్టరీలకు ఎంతో ఉపశమనం కలి గించిందని రాయిటర్స్ పేర్కొన్నది. ధరలు తగ్గించిన కారణంగా ఎగుమతులు పెరిగాయని, ఇలా ఎంతకాలం కొనసాగిస్తారని కొందరు అనుమానాలు వెల్లడించారు. ఎక్కువగా ఎగుమతులు ఎలక్ట్రానిక్ యంత్రాలు, కార్లు ఉన్నాయని, ఐరోపా, రష్యాలో ఉన్న గిరాకీ కారణంగా ఎగుమతులు ఇంకా పెరగ వచ్చని భావిస్తున్నారు. విదేశీ వాణిజ్యలోటు ఉన్న మన దేశమే ఎగుమతి ప్రోత్సాహకాల పేరుతో ఎగుమతిదార్లకు రెండు లక్షల కోట్లు పక్కన పెట్టిన సంగతి తెలిసిందే. ఆ వచ్చే రాయితీల మేరకు మన దేశం లోని వారు కూడా వస్తువుల ధరలను తగ్గించి దిగుమతి దార్లను ఆకర్షిస్తారు. వ్రతం చెడ్డా మనకు ఫలం దక్కటం లేదు.

చైనా జిడిపి వృద్ధి రేటు 2024 లో 4.8 నుంచి 4.4శాతానికి తగ్గుతుందని ప్రపంచబ్యాంకు తాజాగా పేర్కొన్నది. అక్కడి ఆర్థిక వ్యవస్థ బాగు చేయలేనంత దుస్థితిలో లేదని అమెరికాలోని నార్త్ వెస్ట్రన్ యూనివర్సిటీ ప్రొఫెసర్ నాన్సీ క్వియాన్ చెప్పారు. ఓయిసిడి దేశాలైన స్వీడెన్, స్పెయిన్, ఇటలీ వంటి వాటితో పోలిస్తే యువతీ యువకుల్లో నిరుద్యోగం పెరుగుదల చైనాలో తక్కువ అని ఆమె అన్నారు. ఇటీవలి దశాబ్దాలలో సాధించిన ప్రగతితో పోల్చిచూస్తే తాజాగా చిన్నపోయినట్లు కనిపించవచ్చు తప్ప మరింకేమీ కాదని చెప్పారు. చైనా వాణిజ్య మిగులు పెరిగితే విదేశాల్లో ప్రతిగా రక్షణాత్మక చర్యలు పెరిగే అవకాశం ఉందని బాకోని విశ్వవిద్యాలయానికి చెందిన డేనియల్ గ్రోస్ చెప్పాడు. చైనా అనుసరిస్తున్న విధానాల కారణంగానే అక్కడ రియలెస్టేట్ బుడగ ఎప్పటినుంచో తయారవుతున్నదని ఇప్పుడు పేలిందని కొందరు చెబుతున్నారు. దానిలో భాగంగానే ఎవర్‌గ్రాండే కంపెనీ చెల్లింపుల సంక్షోభంతో అమెరికాలో దివాలా రక్షణ కోరింది. దీన్ని చూసి ఇంకే ముంది



> **చైనా అనుసరిస్తున్న విధానాల కారణంగానే అక్కడ రియలెస్టేట్ బుడగ ఎప్పటి నుంచో తయారవు తున్నదని ఇప్పుడు పేలిందని కొందరు చెబుతున్నారు. దానిలో భాగంగానే ఎవర్‌గ్రాండే కంపెనీ చెల్లింపుల సంక్షోభంతో అమెరికాలో దివాలా రక్షణ కోరింది. దీన్ని చూసి ఇంకే ముంది చైనా మొత్తం దివాలా తీయనుందని ఊదరగొట్టారు. ఒక నిర్మాణ కంపెనీ చేతులెత్తేస్తే దానిలో లాభాల కోసం పెట్టుబడులు పెట్టిన వారు దెబ్బ తింటారు. దాని దగ్గర ఉన్న భూములు, అసంపూర్తిగా ఉన్న నిర్మాణాలు ఎక్కడకూ పోవు. ప్రభుత్వం లేదా మరొక సంస్థ వాటిని పూర్తి చేస్తుంది. చైనా సంస్కరణల్లో భాగంగా ప్రయివేటు సంస్థలను ప్రోత్సహించారు. అక్రమాలకు పాల్పడితే బాధ్యులైన వారు కటకటాలపాలు కావాల్సిందే.**

చైనా మొత్తం దివాలా తీయనుందని ఊదరగొట్టారు. ఒక నిర్మాణ కంపెనీ చేతులెత్తేస్తే దానిలో లాభాల కోసం పెట్టుబడులు పెట్టిన వారు దెబ్బ తింటారు. దాని దగ్గర ఉన్న భూములు, అసం పూర్తిగా ఉన్న నిర్మాణాలు ఎక్కడకూ పోవు. ప్రభుత్వం లేదా మరొక సంస్థ వాటిని పూర్తి చేస్తుంది. చైనా సంస్కరణల్లో భాగంగా ప్రయివేటు సంస్థలను ప్రోత్సహించారు.అక్రమాలకు పాల్పడితే బాధ్యులైన వారు కటకటాలపాలు కావాల్సిందే. దేశాన్ని ముందుకు తీసుకుపోయేందుకు చైనా నిపుణులు అనేక ప్రయోగాలు చేశారు. పట్టణీకరణ వేగంగా పెరుగుతున్న పూర్వరంగంలో నిర్మాణ రంగంలో భారీ పెట్టుబడులను చైనా ప్రోత్సహించింది. ఇప్పుడు తలెత్తిన సంక్షోభం నుంచి పాఠాలు నేర్చుకుంటున్నది. 2010లో అక్కడ ఇళ్లు కొనే వయస్సులో ఉన్న జనాభా 20 కోట్ల మంది ఉంటే అది 2020నాటికి 22 కోట్లకు చేరి అప్పటి నుంచి తగ్గుతున్నది. ఎవర్‌గ్రాండే సమస్యలు కూడా ప్రారంభం అప్పుడే.2030 నాటికి పదిహేను కోట్లకు తగ్గి తరువాత 2040 నాటికి 16 కోట్లకు పెరుగు తుందన్నది ఒక అంచనా కాగా 12 కోట్లకు తగ్గవచ్చు న్నది మరొక అభిప్రాయం. ఒక కుటుంబంలో ఇల్లు కొంటే అది తరువాత తరాలకూ ఉంటుంది, అందువలన గిరాకీ ఎప్పుడూ ఒకేమాదిరి ఉండదు.

అలాగే ఒక బిడ్డ విధానం. అది ప్రతికూల సమస్యలను ముందుకు తెచ్చినట్లు గ్రహించగానే దాన్ని ఎత్తివేశారు. సంస్కరణల ప్రారంభంలో జనాభా ఎక్కువగా ఉండటం, వారికి అవసరమైన ఆహార ధాన్యాలు పండించేందుకు సాగు భూమి తక్కువగా ఉండటంతో కుటుంబనియంత్రణకు పూనుకున్నారు. మనదేశంతో పోలిస్తే 1980లో తలసరి సాగు భూమి అక్కడ 40శాతమే. అది వాస్తవం కాదని, అంతకంటే ఎక్కువగా ఉందని తరువాత సర్వేల్లో తేలింది. 2022లో మనదేశ సాగుభూమిలో 77 శాతమే చైనాలో ఉంది.కానీ అక్కడి ధాన్య ఉత్పత్తి మన కంటే రెండు రెట్లు ఎక్కువగా ఉంది.చైనాలో భూమిని "ము" ప్రమాణంలో కొలుస్తారు(ఒక ము మన పదహారు సెంట్లకు సమానం).ఒక ము విస్తీ ర్ణంలో 1980లో 196కిలోల తృణధాన్యాలు పండితే 2021 నాటికి 421 కిలోలకు పెరిగింది. అందు వలన సాగుభూమిని బట్టి జనాభా ఉండాలన్న అవగాహన తప్పని తేలింది. అయినప్పటికీ చైనా ఇప్పటికీ తన ఉత్పత్తిలో ఐదో వంతుకు సమంగా దిగుమతులు చేసుకుంటున్నది. ప్రస్తుతం ఉన్న 195 కోట్ల "ము"లకు తోడు మరో 85 కోట్ల ము లను సాగులోకి తేవచ్చని చైనా సైన్సు అకాడమీ అధ్యయనంలో తేలింది. దీనికి తోడు రెండువందల కోట్ల ము ల ఎడారిలో కూడా సాగు చేసేందుకు ఉన్న అవకాశాలను ఇప్పటికే పరీక్షిస్తున్నారు. ఆరు వందల కోట్ల ము ల గడ్డి భూములలో మాంసం, పాల ఉత్పత్తి పెంచేందుకు చూస్తున్నారు.

చైనా ఆర్థిక వృద్ధి గురించి ప్రపంచ బాంకు ప్రధాన ఆర్థికవేత్తగా పని చేసిన డేవిడ్ దావోకుయి లీ, చైనా ఆర్థికవేత్త జస్టిన్ ఇపు లిన్ వంటి వారు చెప్పిన అంచనాలు తప్పాయి. వారు చెప్పిందేమిటి? 2025 వరకు ఎనిమిది, అప్పటి నుంచి 2050వరకు ఆరుశాతం చొప్పున ఆర్థిక వృద్ధి ఉంటుందని, అమెరికాకు మూడు రెట్లు అవుతుందన్నారు. కానీ జరిగిందేమిటి ? 2011లో 9.6శాతంగా ఉన్న వృద్ధి రేటు 2019నాటికి ఆరుకు, తరువాత 4.5శాతానికి తగ్గింది. యువ నిరుద్యోగుల పెరుగుదల గురించి వార్తలు రావటంతో ఇంకే ముంది చైనా ఆర్థిక వ్యవస్థ కుప్ప కూలిపోతున్నదంటూ వాటికి ప్రతికూల భాష్యాలు వెలువడటంతో ప్రభుత్వం నెలవారీ సమాచార విడుదల నిలిపివేసింది. నిజానికి కూలిపోవాల్సి వస్తే ఐఎంఎఫ్ చెప్పినట్లుగా 2024లో అమెరికాలో ఈ ఏడాది 1.6, వచ్చే ఏడాది 1.1, అలాగే బ్రిటన్‌లో మైనస్ 0.3 - 1, జర్మనీలో మైనస్ 0.1 -1.1 శాతాలుగా ఉంటాయని చెప్పగా చైనాలో అవి 5.2-4.5శాతాలుగా ఉన్నాయి. అందువలన ఓయిసిడి దేశాలలో ఏండ్ల తరబడి 20శాతంగా ఉన్న యువ నిరుద్యోగంతో పోలిస్తే చైనా గురించి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని కొందరు నిపుణులు చెబుతున్నారు. అన్ని దేశాల్లో పరిస్థితులు మారుతున్నాయి. మన దేశంలో ఒకనాడు బిఏ, బికాం, బిఎస్‌సి వంటి డిగ్రీలకు ఎంతో విలువ, తరువాత ఇంజనీరింగ్, ఇప్పుడు అదే ఇంజనీర్ల పరిస్థితి ఏమిటో, ఉపాధి దొరికిన వారికి ఇస్తున్న వేతనాలెంతో చూస్తున్నాము. నిరుద్యోగ సమస్యను పాలకుల దృష్టికి తెచ్చేందుకే తాము లోక్‌సభలో పొగబాంబులు వేసినట్లు దాడికి పాల్పడిన యువకులు చెప్పినట్లు వార్తలు. అదే నిజమైతే మనదేశంలో పరిస్థితి గురించి ఆలోచించాలి. ఐదేండ్లనాటి కంటే నేడు యువ నిరుద్యోగుల సంఖ్య ఎక్కువ అన్నది వాస్తవం, సరైన లెక్కలు లేవు, ఉన్నవాటిని ప్రకటించకుండా మూసిపెడుతున్నారు గనుక వాస్తవాలు తెలియటం లేదు. ప్రస్తుతం చైనా ఉపాధి ఎక్కువగా ఉండే పరిశ్రమల నుంచి ఉన్నత సాంకేతిక పరిజ్ఞానం ఉండే సంస్థలు పెరుగుతున్నాయి. ఈ క్రమంలో సర్దుబాటుకు కొంత సమయం పడుతుంది. ప్రస్తుతం చైనా మీద అనేక దేశాలు వాణిజ్య యుద్ధం ప్రకటించి అమలు జరుపుతున్నాయి. అలాంటి పరిస్థితి మనకు గానీ, అమెరికా, ఐరోపా దేశాలకు లేదు.చైనా ఎదుర్కొంటున్న సవాళ్ల లేవు.

అయ్యా సారూ...!!

కరువు కాని కరువు కాటేస్తాంటే
అరువు బరువు మోయలేక
కర్షక లోకం కుంగిపోతాంది
పొయ్యి పైన ఎసరు లేని గిన్నె
బిక్కు బిక్కున చూస్తాంటే
దిక్కు తెలియని స్థితిలో
కాలే కడుపు పకపకా నవ్వుతాండాది

అయ్యా సారూ కాస్త చూడరాదు

వాగు వచ్చి సెలకల్ని తన్నుకెళ్తాంటే
నడుము విరిగిన కంకి
గట్టుకు కొట్టుకొచ్చి ఏడుస్తుండాది
చిరిగిన అంగీలకు
మరమ్మతులు చేసుకోలేక
సగటు బతుకు కుమిలిపోతాండాది

లెక్క కుదిరాక ఎక్కాల్ని మరచినట్టు
సీటు దొరికినాక
స్థిరత్వాన్ని మరిస్తే ఎట్లా సారూ
గువ్వలు వలసెళ్ళి
గూడు చెదిరిపోతాంటే
ఊరు ఎక్కిళ్ళు పెట్టి ఏడుస్తుండాది
పూట గడవని బతుకులు
మూల మూలలో ఒదిగిపోతాంటే
వీధి అంగలార్చుతుండాది
అయ్యా సారూ కాయింత సూడండ్రీ

తడి లేని పేగు తల్లడిల్లుతాంటే
బక్క ప్రాణం కంట్లో తడి పెట్టుకున్నాది
ఉన్నోళ్లకే ఊపిరి అందిస్తాంటే
ఆయాసపడే బడుగు జీవనం
మౌనంగా మూలన కూర్చుండాది
అయ్యా సారూ
ఎరగని బతుకులు ఎంగిలి పడలే
కాస్త కనిపెట్టి కనికరించండ్రి

- నరెడ్డుల రాజారెడ్డి, 9666016636

కలెక్టర్ల కాన్ఫరెన్స్ వాయిదా

- వచ్చే వారంలో నిర్వహణ ?

నవతెలంగాణ ప్రత్యేక ప్రతినిధి-హైదరాబాద్

తెలంగాణలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం తొలిసారిగా నిర్వహించాలనుకున్న కలెక్టర్ల కాన్ఫరెన్స్ వాయిదా పడింది. ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి షెడ్యూల్ బీజీగా ఉండటమే ఇందుకు కారణమని సీఎంవో అధికారులు చెబుతున్నారు. తొలుత మొదటి కలెక్టర్ల సమావేశంలో పరిపాలనాపరమైన సాధారణ అంశాలు, కాంగ్రెస్ మ్యానిఫెస్టోలోని ప్రధానంగా ఆరు గ్యారంటీలు, ధరణి, ప్రజావాణిలో వస్తున్న భూసమస్యలు ఇతర అంశాలపై చర్చించాలని భావించారు. ప్రభుత్వ ప్రాధాన్యతలకు అనుగుణంగా పాలనకు సహకరించాలని చెప్పడమే కాన్ఫరెన్స్ ఉద్దేశం. అంతేగాకుండా కొన్ని ముఖ్యమైన విషయాలను కలెక్టర్లకు దిశానిర్దేశం చేయాలని సైతం సీఎం భావించినట్టు తెలిసింది. ఈమేరకు సీఎం రేవంత్ షెడ్యూల్ రూపొందింది. అయితే కాంగ్రెస్ హైకమాండ్ గురువారం ఢిల్లీలో కాంగ్రెస్ పాలితరాష్ట్రాల ముఖ్యమంత్రుల సమావేశం నిర్వహించాలని తలపెట్టింది. ఇటీవలే ఎన్నికలు జరిగి తెలంగాణ కొత్త ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన రేవంత్‌రెడ్డి ఆ సమావేశానికి తప్పనిసరిగా వెళ్లాల్సిన అవసరం ఏర్పడింది. దీంతో ప్రభుత్వ ప్రధానకార్యదర్శి శాంతికుమారితో ఆయా అంశాలను చర్చించిన అనంతరం కలెక్టర్ల కాన్ఫరెన్స్‌ను వాయిదా వేయాలని కోరినట్టు తెలిసింది. అయితే ఈ సమావేశం ఈవారంలో కాకుండా వచ్చే వారంలో నిర్వహించే అవకాశాలు లేకపోలేదని సీఎంవో వర్గాలు తెలిపాయి.

నిజాం కళాశాల విద్యార్థినుల ధర్నా

- సైఫాబాద్ హాస్టల్‌లో వసతుల్లేక ఇబ్బందులు: పెద్దఎత్తున బషీర్‌బాగ్‌లోని రోడ్డుపై బైటాయించి ధర్నా
- పలువురు విద్యార్థినుల అరెస్ట్



నవతెలంగాణ-హిమాయత్ నగర్

హైదరాబాద్‌లోని నిజాం కళాశాల విద్యార్థినులు బుధవారం పెద్దఎత్తున్న ధర్నాకు దిగారు. కళాశాల పీజీ ఫస్ట్ ఇయర్ విద్యార్థినులకు కేటాయించిన సైఫాబాద్ హాస్టల్‌లో సరైన వసతులు లేవని, సక్రమంగా భోజనం, టిఫిన్స్ పెట్టడం లేదని, ప్రిన్సిపాల్‌కు ఎన్నిసార్లు చెప్పినా తమ గోడు పట్టించుకోవట్లేదంటూ బుధవారం కళాశాల ప్రిన్సిపాల్ కార్యాలయం ఎదుట నిరసన తెలిపారు. అనంతరం బషీర్‌బాగ్ రోడ్డుపై బైటాయించి ధర్నా చేపట్టారు. ఈ క్రమంలో పోలీసులు విద్యార్థినులను అదుపులోకి తీసుకున్నారు. వారిని రోడ్డు మీద ఈడ్చుకుంటూ తీసుకెళ్లి వాహనాల్లోకి తోసేశారు. అంతకు ముందు విద్యార్థినులు ప్రిన్సిపాల్ కార్యాలయం ఎదుట సుమారు గంటన్నరసేపు ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు విద్యార్థినులు మాట్లాడుతూ.. సైఫాబాద్ హాస్టల్‌లో రెండు గదుల్లో 70 మందిమి ఉంటున్నామని, కనీస వసతులు లేవని, మంచినీటి సరఫరా సక్రమంగా లేదని చెప్పారు. బాత్రూంలు దారుణంగా ఉన్నాయని, వంట సిబ్బంది లేక టిఫిన్స్, భోజనం తామే చేసుకుని కళాశాలకు వస్తున్నామని వాపోయారు. ఉదయం చేసుకున్న టిఫిన్స్ మధ్యాహ్నం లంచ్, రాత్రి భోజనానికి వాడుకోవాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయాలపై 20 రోజులుగా కళాశాల ప్రిన్సిపాల్‌కు విజ్ఞప్తి చేసినా పట్టించుకోలేదని తెలిపారు. అనంతరం పోలీసు అధికారులు ప్రిన్సిపాల్‌తో విద్యార్థినుల సమావేశం ఏర్పాటు చేశారు. వారు చెప్పిన పలు సమస్యలను పరిష్కరించేందుకు ప్రిన్సిపాల్ హామీ ఇచ్చారు.

అక్రమ కట్టడాలను కూల్చివేసిన రెవెన్యూ అధికారులు

- నవతెలంగాణ కథనానికి స్పందన



నవతెలంగాణ-ఆదిభట్ల

రంగారెడ్డి జిల్లా ఆదిభట్ల మున్సిపాలిటీ పరిధిలోని పటేల్‌గూడ గ్రామంలోని ప్రభుత్వ భూమి సర్వే నంబర్ 96లో నిర్మించిన అక్రమ కట్టడాలను రెవెన్యూ అధికారులు బుధవారం కూల్చివేశారు. తహసీల్దార్ అన్వర్ తెలిపిన వివరాల ప్రకారం.. విశ్వేశ్వరయ్య ఇంజనీరింగ్ కళాశాల యాజమాన్యం అనిల్ గ్రూప్ కన్‌స్ట్రక్షన్ వారికి విల్లాస్ కట్టడం కోసం ఈ భూమిని అప్పగించింది. ఆ భూమిలో ఆరు గుంటలు కబ్జా అయినట్టు గుర్తించి వారం కింద సర్వే చేయించి హద్దు రాళ్లు పాతారు. కానీ అక్రమంగా నిర్మించిన కట్టడాలు అలాగే ఉండటంతో మళ్లీ బుధవారం రెండోసారి సర్వే చేయించి అక్రమ కట్టడాలను కూల్చివేశారు. మళ్లీ ఇలాంటివి ఎక్కడైనా పునరావృతం అయితే కఠిన చర్యలు తీసుకుంటామని అధికారులు హెచ్చరించారు. కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

చేపల వేటకు వెళ్లి నీట మునిగి..

- తండ్రీ కొడుకు మృతి



నవతెలంగాణ-హత్నూర

ఊర చెరువులో చేపలు పట్టడానికి వెళ్లి.. ప్రమాదవశాత్తు కాలుజారి నీట మునిగి తండ్రీకొడుకు మృతి చెందారు. ఈ విషాదకర ఘటన సంగారెడ్డి జిల్లా హత్నూర మండలంలోని సాధులనగర్ గ్రామంలో జరిగింది. పోలీసులు, మృతుల కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. సాధులనగర్ గ్రామానికి చెందిన చెక్కల ప్రభు(46), నాగరాజు(23) తండ్రీకొడుకులు. వీరిద్దరూ కలిసి తుర్కల్ ఖానాపూర్ గ్రామ శివారులోని ఊర చెరువులో చేపలు పట్టడానికి మంగళవారం సాయంత్రం వెళ్లారు. ఈ క్రమంలో పొరపాటున తండ్రి(ప్రభు) వలలో చిక్కుకోగా.. ఆయన్ను కాపాడటానికి నాగరాజు ప్రయత్నం చేశాడు. అయితే అతనికి ఈత రాకపోవడంతో తండ్రితో పాటు నీట మునిగి మృతి చెందాడు. తండ్రీకొడుకు ఒకే ప్రమాదంలో మృతి చెందడంతో.. వారి కుటుంబ సభ్యులు కన్నీటిపర్యంతమయ్యారు. హత్నూర ఎస్ఐ సుభాష్ ఘటనా స్థలానికి చేరుకొని.. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం నర్సాపూర్ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు చెప్పారు.

యువగళం -నవశకం సభకు తరలి వెళ్లిన టీడీపీ శ్రేణులు

నవతెలంగాణ-హైదరాబాద్



తెలుగుదేశం జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ విజయనగరం జిల్లా భోగాపురం వద్ద పోలిపల్లిలో తలపెట్టిన బహిరంగసభకు తెలంగాణ నుంచి ఆపార్టీ నాయకులు, కార్యకర్తలు తరలివెళ్లారు. 2023 జనవరి 27న తలపెట్టిన యువగళం పాదయాత్ర 226 రోజులుగా 97 నియోజకవర్గాల్లో 2100 గ్రామాలను చుడుతూ 3132 కిలో మీటర్ల పాటు పాదయాత్ర నిర్వహించిన సంగతి తెలిసిందే.

ఈ సభకు తెలంగాణ నుంచి టీడీపీ నాయకులు, కార్యకర్తలు తరలి వెళ్లారు. పొలిట్ బ్యూరో సభ్యులు అరవింద్ కుమార్.అధికార ప్రతినిధి జ్యోత్స్నా, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జక్కలి ఐలయ్య యాదవ్, గడ్డి పద్మావతి, రాజునాయక్, శ్రీనివాస్ నాయుడు, అనూప్ కుమార్, భవనం షికిలారెడ్డి, పొగాకు జయరాం, జనగాం నర్సింగ్‌తో పాటు పార్టీ శ్రేణులు యువకులు పాల్గొన్నారు.

సర్వే అడ్డగింత

రాయపోల్‌లోని సర్కార్‌తోట భూమిపై వివాదం

- లేని వారసులను సృష్టించి భూమి కొనుగోలు
- చేతులు మారుతున్న నిజాం జాగీర్దార్ భూమి
- 20 ఏండ్లుగా భూమి కోసం గ్రామస్తుల పోరాటం
- గవర్నర్ పేరు మీద 5 ఎకరాల భూమి రిజిస్ట్రేషన్ చేసిన యజమాని
- భారీగా మోహరించిన పోలీసులు
- వందలాది మంది అరెస్ట్
- ఆ భూమి గ్రామానికే చెందాలంటూ డిమాండ్



నవ తెలంగాణ - రాయపోల్

'సర్కార్‌తోట భూమి మొత్తం రాయపోలు గ్రామానికి చెందాలి. నూతన మండలంలో ప్రభుత్వ కార్యాలయాలకు ఆ భూమిని వినియోగించుకోవాలి. కొందరు అక్రమార్కులు లేని వారసులను సృష్టించి 20.20 ఎకరాల భూమిని అమ్మేశారు. కాలం గడిచిన కొద్దీ ఆ భూమి చేతులు మారుతోంది' అని 20 ఏండ్లుగా ఆ భూమి కోసం పోరాటం చేస్తున్న సిద్దిపేట జిల్లా రాయపోలు గ్రామస్తుల ఆవేదన ఇది. ఈ భూమిలో నుంచి యజమాని ఐదు ఎకరాలు గవర్నర్ పేరు మీద దాన పూర్వకంగా రిజిస్ట్రేషన్ చేశారు. భూమి సర్వే కోసం అధికారులు బుధవారం గ్రామానికి రాగా గ్రామస్తులు అడ్డుకున్నారు. బుధవారం తెల్లవారుజామున మూడు గంటల నుంచి గ్రామస్తులను పోలీసులు ముందస్తు అరెస్టులు చేసేందుకు రాగా.. గ్రామస్తులు, పోలీసులకు మధ్య వాగ్వాదం జరిగింది. పోలీసులు లాఠీచార్జి చేయగా, కొంతమంది మహిళలకు తీవ్ర గాయాలయ్యాయి. గ్రామస్తులు, మహిళలనూ అరెస్ట్ చేసి తొగుట, గజ్వేల్, జగదేవపూర్ పోలీస్ స్టేషన్లకు తరలించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం..

రాయపోల్ మండల కేంద్రంలో నిజాం నవాబుకు చెందిన సర్కార్‌తోట భూమి సర్వే నంబర్ 720లో 15 ఎకరాల 20 గుంటలు, సర్వే నంబర్ 1391 లో 5 ఎకరాల భూమి 20.20 ఎకరాల ఉంది. నిజాం జాగీర్దారుకి వారసులు లేకపోవడంతో ఆ తర్వాత ప్రభుత్వ అధీనంలో ఉంది. మామిడి తోట, చింతతోట గ్రామ పంచాయతీ అధీనంలో కొనసాగింది. గ్రామ పంచాయతీ తరపునే ప్రభుత్వానికి భూమి శిస్తు చెల్లిస్తున్నారు. ఈ భూమిపై కొందరు అక్రమార్కుల కన్ను పడింది. 2004లో నిజాం జాగీర్దార్‌కు వారసులను సృష్టించి వారి పేరు మీద భూమి పత్రాలు తయారుచేసి మాధవచారి అనే ప్రయివేటు వ్యక్తికి అమ్మారు. విషయం తెలిసినప్పటి నుంచి రాయపోల్ గ్రామస్తులు భూమి కోసం పోరాడుతూనే ఉన్నారు. మాధవ చారికి రిజిస్ట్రేషన్ అవ్వడంతో చట్టం ప్రకారం అతనే పట్టాదారుగా కొనసాగుతున్నాడు. మాధవచారి 2006లోనే గ్రామస్తులైన భాగన్నగారి రంగారెడ్డికి 7 ఎకరాలు అమ్మినట్టుగా గ్రామస్తుల దగ్గర కాగితాలున్నాయి. మళ్లీ ఇదే భూమిని మరో వ్యక్తి జలంధర్‌రెడ్డికి అమ్మారు. 5 ఎకరాలను ప్రభుత్వ కార్యాలయాల నిర్మాణం కోసం ఇస్తున్నట్టు జలంధర్‌రెడ్డి గవర్నర్ పేరు మీద గిఫ్ట్ రిజిస్ట్రేషన్ చేశారు. గిఫ్ట్‌డీడ్ పత్రాలను జిల్లా అధికారి శ్రీనివాస్ రెడ్డికి అందజేశారు. మండల కేంద్రంలో ప్రభుత్వ కార్యాలయాల ఏర్పాటుకు స్థలం లేనందున ఐదు ఎకరాల భూమిని ఉచితంగా ఇస్తున్నట్టు జలంధర్‌రెడ్డి ప్రకటించుకున్నారు. ఈ భూమిలో గ్రామస్తులు కష్టపడి చెట్లు పెంచారు. 2004 నుంచి భూమి కోసం పోరాడుతున్నామన్నారు. అక్రమంగా కొనుగోలు చేసిన వ్యక్తి కోర్టును ఆశ్రయించి కేసులు నమోదు చేయించారని గ్రామస్తులు తెలిపారు. ఎన్ని కేసులు నమోదు చేసినా వెనుకడుగు వేసే ప్రసక్తే లేదని, పైగా ఈ భూమిని ఎంత మందికి విక్రయించాలని చూసినా అడ్డుకుంటామని, ఎన్ని రోజులకైనా సర్కార్‌తోట భూమి గ్రామానికే చెందుతుందని స్థానికులు తేల్చి చెప్పారు. ఈ భూమి సమస్యను 20 ఏండ్లుగా ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఎమ్మెల్సీలు, మంత్రులు, జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లి విన్నవించినా పరిష్కారం కావడం లేదన్నారు. ఎన్నికల వచ్చినప్పుడల్లా అన్ని పార్టీలు ఈ భూమి సమస్యను పరిష్కరిస్తామని హామీ కూడా ఇచ్చారని, ఏ పార్టీ కూడా పరిష్కారం చూపడం లేదని మండిపడ్డారు.

కోర్ట్ స్టే తేస్తేనే సర్వే నిలిపివేస్తాం: గజ్వేల్ ఆర్డీవో బన్సీలాల్



రాయపోల్ మండల కేంద్రంలోని 720 సర్వే నెంబర్‌లో 15.20 ఎకరాల భూమి ఉంది. ఈ భూమి యజమాని జలంధర్ రెడ్డి మండల కార్యాలయాల కోసం ఐదు ఎకరాల భూమిని ప్రభుత్వానికి 2022లో రిజిస్ట్రేషన్ చేసి ఇచ్చారు. ఆ భూమిని సర్వే చేయడం కోసం వస్తే చుట్టుపక్కల ఉండే రైతులు అడ్డుకున్నారు. వారికి మూడు రోజులు సమయం ఇచ్చాం. ఈ భూమిపై ఎలాంటి హక్కులు ఉన్నా కోర్టు స్టే తీసుకొని రావాలని చెప్పాం. లేనిపక్షంలో మూడు రోజుల తర్వాత మళ్లీ యథావిధిగా సర్వే నిర్వహిస్తాం.

బీసీ గురుకులాల పనివేళలు మార్చాలి

- టీఎస్‌యూటీఎఫ్ డిమాండ్

నవతెలంగాణ ప్రత్యేక ప్రతినిధి-హైదరాబాద్

మహాత్మా జ్యోతిరావు పూలే బీసీ సంక్షేమ గురుకుల విద్యాలయాల పనివేళలను ఇతర సంక్షేమ గురుకుల విద్యాలయాలతో సమానంగా మార్పు చేయాలని తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (టీఎస్‌యూటీఎఫ్) అధ్యక్షులు కె.జంగయ్య, ప్రధాన కార్యదర్శి చావ రవి డిమాండ్ చేశారు. ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ గురుకుల విద్యాలయాల్లో విద్యార్థులకు అనుకూలంగా పనివేళలు మార్చినప్పటికీ, బీసీ గురుకులాల్లో ఏకపక్ష వైఖరితో పాతపద్ధతిలోనే కొనసాగిస్తున్నారని విమర్శించారు.

టీఎస్‌యూటీఎఫ్‌కు అనుబంధంగా కొత్త కమిటీ ఎన్నిక

టీఎస్‌యూటీఎఫ్‌కు అనుబంధంగా బీసీ గురుకుల ఉపాధ్యాయుల విభాగం రాష్ట్ర కమిటీ సమావేశం బుధవారం టీఎస్‌యూటీఎఫ్ రాష్ట్ర కార్యాలయంలో ఎస్ శ్రీజన అధ్యక్షతన జరిగింది. దీనికి టీఎస్‌యూటీఎఫ్ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. గురుకుల ఉపాధ్యాయులపై బోధనేతర పనుల భారం



తగ్గించాలనీ, శ్రమకు తగిన వేతనాలు ఇవ్వాలనీ, పదోన్నతులు, బదిలీలు నిర్వహించాలనే తదితర తీర్మానాలను సమావేశం ఆమోదించింది. అనంతరం రాష్ట్ర నూతన కమిటీని ఎన్నుకున్నారు. రాష్ట్ర అధ్యక్షులుగా ఎస్ శ్రీజన, రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా జి లివిన్ స్టన్, కోశాధికారిగా కె ఆంజనేయులు, ఉపాధ్యక్షులుగా జె రామకష్ణ , సీహెచ్ సతీష్, వి మురళి, ఎ అరుణాదేవి, వి స్వర్ణ లత, బి రమేష్, కార్యదర్శులుగా జీ రమేష్, ఎస్ సునీల్, సీహెచ్ కష్ణయ్య, ఆర్ మధు, వి లింగదాస్, లావణ్యతో పాటు మరో పదిహేను మంది రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

ఆశా వర్కర్ల సమస్యలు పరిష్కరించండి

మంత్రి దామోదర రాజనర్సింహ్మాకు సీఐటీయూ వినతి



నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

రాష్ట్రంలో ఆశా వర్కర్ల సమస్యలను పరిష్కరించాలని తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ (సీఐటీయూ అనుబంధం) రాష్ట్ర అధ్యక్షులు పి.జయలక్ష్మి కోరారు. బుధవారం హైదరాబాద్‌లో ఆ యూనియన్ ప్రతినిధులు వైద్యారోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ్మాను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ వినతిపత్రాన్ని అందజేశారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా పారితోషికాలను రూ.18వేలకు పెంచి ఫిక్స్‌డ్ వేతనం నిర్ణయించాలని విన్నవించారు. అక్టోబర్ తొమ్మిదో తేదీన గత ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చాలని కోరారు. ఆరునెలల ఏరియర్స్‌ను వెంటనే చెల్లించాలని కోరారు. కరోనా రిస్క్ అలవెన్సుకు సంబంధించిన 16 నెలల బకాయి డబ్బులను చెల్లించాలని విజ్ఞప్తి చేశశారు. ఆశాలకు పీఎఫ్, ఈఎస్ఐ, రూ.5 లక్షల ప్రమాదబీమా, రిటైర్డ్ బెనిఫిట్ రూ.5 లక్షలు వర్తింపజేయాలని డిమాండ్ చేశారు. సంక్షేమపథకాలన్నింటికీ అర్హులుగా ప్రకటించాలని కోరారు. టీబీ స్పూటమ్ డబ్బాలను ఆశాలతో మోపించే పనిని రద్దు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఆశాలకు పనిభారం తగ్గించాలనీ, జాబ్‌చార్ట్ విడుదల చేయాలని కోరారు. 32 రకాల రిజిష్టర్లను ముద్రించి పంపిణీ చేయలని విన్నవించారు. ఐదేండ్ల పెండింగ్ యూనిఫామ్స్‌ను అందజేయాలని డిమాండ్ చేశారు. ప్రతి నెలా రెండో తేదీనే ఆశాలకు పారితోషికాలను చెల్లించాలని కోరారు. సమస్యలన్నింటినీ మంత్రి నోట్ చేసుకున్నారు. సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తామని మంత్రి హామీనిచ్చారు. కార్యక్రమంలో ఆశ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు పి.జయలక్ష్మి, ఉపాధ్యక్షులు జి. కవిత, ఏ.హేమలత, రాష్ట్ర నాయకులు ఎం.మీనా, టి.యాదమ్మ, ఎం.అనిత, పి.సంపూర్ణ, జే.సంతోషి, జి.చంద్రకాంత పాల్గొన్నారు.

డిటెన్షన్ సెంటర్లలో మానవ హక్కుల ఉల్లంఘన

- నేరస్తులతోనే సెల్‌లలో ఖైదీలు
- అసోంలోని పరిస్థితులపై వెల్లువెత్తుతున్న ఆందోళన



న్యూఢిల్లీ : ఈశాన్య రాష్ట్రం అసోంలోని డిటెన్షన్ సెంటర్లలో పరిస్థితులపై సామాజిక కార్యకర్తలు, మేధావులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. నిర్బంధంలో ఉన్నవారు నేరస్థులతో సెల్‌లలో ఉండాల్సిన పరిస్థితులు ఉన్నాయని చెప్తున్నారు. ఈ సంవత్సరం ప్రారంభంలో గోల్‌పరా జిల్లాలోని మాటియా ట్రాన్సిట్ క్యాంప్‌లో భారతదేశ అతిపెద్ద నిర్బంధ కేంద్రం నిర్మాణాన్ని పూర్తి చేయటం, కార్యకలాపాలు ప్రారంభించటం అసోం ప్రజలలో ఆగ్రహాన్ని రేకెత్తించింది.బంగ్లాదేశ్ నుంచి అక్రమ వలసదారులుగా అనుమానించబడిన వ్యక్తులు, విదేశీయులుగా వర్గీకరించబడిన వ్యక్తులు, అనుమానాస్పద ఓటర్లు, నేషనల్ రిజిస్టర్ ఆఫ్ సిటిజన్స్ జాబితా నుంచి మినహాయించబడిన వ్యక్తులు నిర్బంధ ప్రమాదంలో ఉన్నారు. అసోంలో పౌరసత్వ సంక్షోభం వివాదాస్పద సమస్య కారణంగా 2010 నుంచి రాష్ట్రంలో నిర్బంధ కేంద్రాలు పనిచేస్తున్నాయి. నిర్బంధ కేంద్రాలు మానవతావాద ఆందోళనలను నిరంతరం లేవనెత్తాయి. అయితే, ఇలాంటి నిర్బంధ కేంద్రాల్లో స్వేచ్ఛ, మానవ హక్కులు వంటివి హరించబడుతున్నాయనీ, నిర్బంధాలు, ఏకపక్ష అరెస్టులు ఉంటున్నాయని సామాజిక కార్యకర్తలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇది వారి (నిర్బంధంలో ఉన్నవారి) ప్రాథమిక మానవ హక్కులను హరిస్తుందని అంటున్నారు. సెంటర్ ఫర్ న్యూ ఎకనామిక్స్ స్టడీస్ ఆజాద్ ఆవాజ్ బృందం అసోంలోని ఈ నిర్బంధ కేంద్రాలు ఎలా పని చేస్తున్నాయో తెలుసుకోవటానికి క్షేత్రస్థాయిలో వెళ్లి అభిప్రాయాలు సేకరించింది. ఇందులో నిర్బంధంలో ఉన్న వారి కుటుంబీకులు, ప్రజలు తమ అభిప్రాయలు తెలిపారు.నిర్బంధ కేంద్రాలతో అస్థిర, అమానవీయ పరిస్థితులు నెలకొన్నాయని పలువురు చెప్పారు. " ఒక సెల్‌లో ఒక అటాచ్డ్ బాత్‌రూమ్‌తో దాదాపు 14 నుంచి 15 మంది ఉంటారు. బాత్‌రూమ్‌ల తలుపులు పాక్షికంగా నిర్మించబడి ఉన్నాయి. బాత్రూమ్ నుంచి దుర్వాసన వస్తుంది. అక్కడ ఉండటం భరించలేం. నేను వరుసగా రెండు రాత్రులు నిద్రపోలేను. నేను మొత్తం సమయం కూర్చుని ఉన్నాను. వారు నాకు అందించిన మంచం, పరుపులు దారుణంగా ఉన్నాయి" అని ఒక వ్యక్తి తన అనుభవాన్ని వివరించారు.

ఆరు గ్యారంటీలకు.. ప్రభుత్వమే జిమ్మేదారి

- సీపీఐ(ఎం), సీపీఐ(ఎంఎల్ న్యూడెమోక్రసీ) సలహాలు కూడా తీసుకుంటాం
- అఖిలపక్షంలో చర్చించాకే డాక్యుమెంట్
- కాంగ్రెస్‌కు మెజార్టీ, మైనార్టీ అనే తేడా లేదు
- శాసనసభలో ఆర్థిక శ్వేతపత్రంపై చర్చలో సీఎం రేవంత్‌రెడ్డి



నవతెలంగాణబ్యూరో -హైదరాబాద్

కాంగ్రెస్ ప్రకటించిన ఆరు గ్యారంటీలకు రాష్ట్ర ప్రభుత్వమే జిమ్మేదారి అని ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి పునరుద్ఘాటించారు. రాష్ట్రంలో కొత్త ప్రభుత్వం ఏర్పడిన తర్వాత సుపరిపాలనకు శ్రీకారం చుట్టామని తెలిపారు. ప్రజాపాలనను ప్రజలకు అందుబాటులోకి తీసుకొచ్చామని చెప్పారు. ఎవరినో కించపరిచేందుకో, వారిని తక్కువ చేసి చూపేందుకో, తాము రాజకీయ లబ్దిపొందేందుకో ఆర్థిక శ్వేతపత్రాన్ని శాసనసభ ముందుంచలేదని స్పష్టం చేశారు. వాస్తవ పరిస్థితులను ప్రజలకు చెప్పేందుకే ఆ పత్రాన్ని సభలో ప్రవేశ పెట్టామని స్పష్టం చేశారు. హైదరాబాద్ అభివృద్ధిపై త్వరలో ఎమ్మెల్యేలు, ఇతర పక్షాలతో సమావేశం నిర్వహిస్తామన్నారు. రాష్ట్రాభివృద్ధి కోసం అన్ని పక్షాల సలహాలు, సూచనలు తీసుకుంటామనీ, అందులో తమకు ఎలాంటి బేషజాలు లేవన్నారు. ప్రజల తరపున పోరాడే సీపీఐ(ఎం), సీపీఐ (ఎంఎల్ న్యూడెమోక్రసీ) వంటి పార్టీల అభిప్రాయాలు కూడా తీసుకుంటామన్నారు. అఖిలపక్షాన్ని ఏర్పాటు చేసి సభలోని లేని పార్టీలను కూడా ఆ భేటీకి ఆహ్వానిస్తామని చెప్పారు. బుధవారం శాసససభలో ఆర్థిక శ్వేతపత్రంపై జరిగిన చర్చలో సీఎం రేవంత్ మాట్లాడారు. గత ప్రభుత్వం చేసిన అప్పులకు సంబంధించిన వివరాలను ఆర్‌బీఐ, కాగ్, గత ప్రభుత్వం ప్రవేశ పెట్టిన బడ్జెట్ల నుంచి తీసుకున్నట్టు తెలిపారు. రుణాలు, అడ్వాన్సులు, ఉద్యోగుల జీతభత్యాలకు సంబంధించిన వివరాలు, గత బడ్జెట్ అంచనాలు, చేసిన ఖర్చుల ఆధారంగా వివరాలు పొందుపరిచినట్టు తెలిపారు. ఇవన్నీ లోపభుయిష్టంగా ఉన్నాయని కాగ్ పేర్కొన్న విషయాన్ని ఆయన గుర్తు చేశారు. తెలంగాణ ఏర్పడిన తర్వాత రోజువారీగా మిగులు నిధులు తగ్గుతూ వచ్చాయన్నారు. తుదకు జీతభత్యాల కోసం కూడా అప్పులు తీసుకునే పరిస్థితి ఏర్పడిందన్నారు. ఉద్యోగులకు జీతాలు ఆలస్యం కావడంతో వారి సివిల్ స్కోర్ తగ్గిపోయిందని ఆందోళన వ్యక్తం చేశారు. చివరకు వాళ్లను బ్యాంకులు మోసగాళ్లుగా చిత్రీకరించే పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతిపక్ష బీఆర్ఎస్ ఆరు గ్యారంటీలను కూడా ఎగతాళి చేస్తోందని విమర్శించారు. బడ్జెట్ ప్రవేశ పెట్టే సందర్భంలో బీఆర్ఎస్ ప్రభుత్వం తాను ఏదో అద్భుతాలను ఆవిష్కరిస్తున్నట్టు చెప్పేదని గుర్తు చేశారు. ఇప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు వాస్తవాలు చెప్పి నిస్సయులకు సాయం అందించేందుకు ఆర్థిక శ్వేతపత్రాన్ని గతంలోని అధికారులే రూపొందించారనీ, ఆ పత్రంపై ఆర్థిక శాఖ కార్యదర్శి సంతకం పెట్టారని గుర్తు చేశారు. వారిని కూడా నిందించేలా బీఆర్ఎస్ సభ్యులు మాట్లాడుతున్నారని చెప్పారు. సీఎంను చాలా మంది మర్యాదపూర్వకంగా కలుస్తుంటారనీ, దాన్ని కూడా బీఆర్ఎస్ తప్పు పడుతున్నదని చెప్పారు. నాటి సీఎం వైఎస్ రాజశేఖరరెడ్డితో హరీశ్‌రావు ఉన్న పోటోను సభకు చూపించి, దీన్ని ఏమంటారని నిలదీశారు. సిద్ధాంతపరంగా బీజేపీకి, కాంగ్రెస్ వ్యతిరేకమైనప్పటికీ రాష్ట్ర ప్రయోజనాల దృష్ట్యా కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డికి ఫోన్ చేసినట్టు గుర్తు చేశారు. త్వరలో సాగునీటిపై శ్వేత్పత్రం విడుదల చేస్తామని సీఎం ఈ సందర్భంగా తెలిపారు.

పదేండ్లలో ఆర్థిక విధ్వంసం

- అంచనాలకు బడ్జెట్‌కు పొంతన లేదు
- ప్రతి ఏటా 20 శాతం లోటు రుణభారం ఉన్నా...
- ప్రజల ఆశలు నెరవేరుస్తాం
- అభివృద్ధి, సంక్షేమం, సంపద పంపకానికి అంకితభావంతో ఉన్నాం
- రోజువారి ఖర్చులకు కూడా అప్పులు చేయాల్సిన పరిస్థితి : శ్వేతపత్రంపై జరిగిన చర్చలో డిప్యూటీ సీఎం భట్టి



నవతెలంగాణ బ్యూరో- హైదరాబాద్

'రాష్ట్రంలో పదేండ్లలో ఆర్థిక విధ్వంసం జరిగింది. బీఆర్ఎస్ ఇష్టానుసారంగా చేసి అప్పుల రాష్ట్రం కోలుకోని విధంగా దెబ్బతింది. రోజు వారి ఖర్చులు కూడా గడవని దుర్భర పరిస్థితిని కల్పించారు' అని రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు. శాసనసభలో ప్రవేశ పెట్టిన శ్వేతపత్రంపై జరిగిన చర్చకు ఆయన సమాధానమిచ్చారు. వాస్తవాలు సభకు, తెలంగాణ సమాజానికి తెలియపర్చాలని శ్వేత పత్రాన్ని విడుదల చేశామే తప్ప మాకు ఎవరిపై కక్ష లేదని స్పష్టం చేశారు. వాస్తవాలకు దూరంగా, వనరుల లభ్యతపై అంచనా లేకుండా బడ్జెట్‌ను రూపొందించారని విమర్శించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం రుణభారం వదిలి వెళ్లినప్పటికీ ప్రజల ఆశలు నెరవేర్చేందుకు కట్టబడి ఉన్నామని చెప్పారు. వచ్చే ఆదాయంతో వచ్చే సంపదతో సంక్షేమాన్ని అమలు చేస్తూ అందరికి సమానంగా పంచేందుకు సిద్ధంగా ఉన్నామని స్పష్టం చేశారు. రూ. ఏడు లక్షల కోట్ల అప్పులు చేశారని విమర్శించారు. ఎఫ్ఆర్‌బీఎం నుంచి తప్పించుకునేందుకే కార్పొరేషన్లు, ఎస్పీవీయూల పేరుతో అప్పులు చేసినా అవి చెల్లించాల్సిన గ్యారంటీలిచ్చిన యజమానిగా ప్రభుత్వమేనని చెప్పారు. బీఆర్ఎస్ వద్ద పదేండ్లుగా పని చేస్తున్న అధికారుల ద్వారానే తాము శ్వేతపత్రం తయారు చేశామే తప్ప ఇతరులతో కాదని స్పష్టం చేశారు. తమకు తెలంగాణ అధికారులపై సంపూర్ణ నమ్మకం ఉందనీ, గత ప్రభుత్వానికి ఆ నమ్మకం లేకనే ఆంధ్ర క్యాడర్ వారిని సీఎస్, డీజీపీలుగా చేసుకోవడంతో పాటు రిటైర్డ్ అయిన వారితో నింపుకుందని ఎద్దేవా చేశారు. ఎలాంటి వివక్ష లేకుండా రాష్ట్రంలో అందరినీ సమసమాజం కోసం, సమానత్వం కోసం ముందుకు తీసుకెళ్లడమే తమ భావజాలమని తెలిపారు. బీఆర్ఎస్ భావజాలం అది కాదనీ, కనుకే దాన్ని వ్యతిరేకిస్తున్నామన్నారు. రెవెన్యూ రాబడి, జీఎస్డీపీ పెరిగితే అప్పులు చేస్తారా? అని ప్రశ్నించారు. గత ప్రభుత్వం మాదిరిగా కాకుండా ఆర్థిక క్రమశిక్షణతో ప్రగతిపథంలో నడిపిస్తామని మాటిచ్చారు. 'సరైన ఆర్థిక ప్రణాళిక లేకుండా రూపొందించిన బడ్జెట్ వల్ల రాష్ట్రానికి తీవ్ర నష్టం జరిగింది. 2014 నుంచి 2023 వరకు అంచనాలకు వ్యయానికి మధ్య సగటున 20 లోటు ఏర్పడింది. అన్ని వనరులున్న రాష్ట్రాన్ని తెలంగాణ రాష్ట్రంతో పోల్చుకుంటూ అన్నింటా ముందున్నామని అబద్దాలను ప్రచారం చేసింది. రాజస్థాన్ లాంటి రాష్ట్రాల్లో అంచనాలకు మించి ఖర్చు చేశారు. 70 ఏండ్లలో రూ. 70 వేల కోట్ల అప్పులు అయితే పదేండ్లలో ఏడు లక్షల కోట్ల అప్పులు చేసింది. పరిమిత వనరులతో తెలంగాణలో కాంగ్రెస్ అనేక నాగార్జున సాగర్, శ్రీరాంసాగర్, శ్రీపాద ఎల్లంపల్లి లాంటి అనేక భారీ ప్రాజెక్టులతో పాటు 103 ప్రసిద్ధ సంస్థలను నెలకొల్పాం' అన్నారు.

భట్టి వ్యాఖ్యలపై బీఆర్ఎస్ సభ్యులు హరీశ్ రావు అభ్యంతరం వ్యక్తంచేశారు. మంత్రి సభను తప్పుదోవ పట్టిస్తూ సత్యదూరంగా మాట్లాడుతున్నారన్నారు. రూ.ఐదు లక్షల కోట్ల అప్పులను రూ.ఏడు లక్షల కోట్లుగా చెబుతున్నారన్నారు. ఆదాయ వనరులు, తలసరి ఆదాయం, పంటల ఉత్పత్తి, వద్దులకు ఆసరా పెన్షన్లు, రైతుబంధు, కళ్యాణ లక్ష్మి, ఆస్పత్రుల మెరుగుదల, ఇతర అభివృద్ధి పనులను ప్రస్తావించడం లేదని చెప్పారు. కొత్త రాష్ట్రంలో కొత్త ప్రభుత్వంగా బీఆర్ఎస్ ఏర్పడిందని గుర్తుచేశారు. తర్వాత కరోనా, కేంద్ర ప్రభుత్వ సహాయ నిరాకరణల మధ్య కాంగ్రెస్ తలపెట్టిన ప్రాజెక్టులను బీఆర్ఎస్ పూర్తి చేసి నీళ్లించిందన్నారు. వెనుకబడిన తరగతుల శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వ సమయంలో ఉపకారవేతనాలకు గ్రీన్‌చానల్ ఉండేదనీ, బీఆర్ఎస్ వచ్చాక ఎత్తేసిందని తెలిపారు. ఎస్సీ, ఎస్టి, బీసీల హాస్టల్ భవనలాకు కిరాయిలు కూడా సరిగ్గా చెల్లించలేదని తెలిపారు. గురుకులాల విద్యార్థులకు ఏటా రూ.1.20 లక్షలు వెచ్చించినట్టు తప్పుడు లెక్కలు చెప్పిందనీ, వాస్తవంలో రూ.55 వేలకు మించి ఇవ్వలేదని విమర్శించారు.

సీఎం రేవంత్ రెడ్డి జోక్యం చేసుకుంటూ కాళేశ్వరంలో బీఆర్ఎస్ సర్కార్ రూ.ఒక లక్ష కోట్లు ఖర్చు చేసిన కాళేశ్వరం నుంచి లక్ష ఎకరాలకు మాత్రమే నీరిచ్చిందని తెలిపారు. పదేండ్లలో రూ.13.72 లక్షల కోట్లు ఖర్చు చేసిన బీఆర్ఎస్ పేదలకు డబుల్ బెడ్ రూం ఇండ్లు, దళితులకు మూడెకరాల భూమి ఇవ్వలేదన్నారు. రూ.4 వేల కోట్లు ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు చెల్లించలేదన్నారు. ఉద్యోగులకు వేతనాలు ఇవ్వలేని పరిస్థితికి రాష్ట్రాన్ని తెచ్చిందని తెలిపారు. ఉన్నదంతా తెగనమ్ముకుని, ఆర్థిక విధ్వంసం చేసినా తాము బాధ్యాతాయుతంగా వాస్తవాలు చెప్పడం ద్వారా పరిస్థితిని చక్కదిద్దే ప్రయత్నం చేస్తున్నామన్నారు.

బీజేపీ సభ్యులు మహేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రం పూర్తిగా ధ్వంసమైన విషయం వాస్తవమనీ, తిరిగి ఎలా పునర్నిర్మిస్తారో చెప్పాలని కోరారు. సీపీఐ సభ్యులు కూనంనేని సాంబశివరావు మాట్లాడుతూ ఆర్టీసీ యూనియన్ల పునరుద్ధరణకు అనుమతించాలని కోరారు. ఆర్టీసీ ఉద్యోగులకు ఒక పీఆర్సీ ఇవ్వలేదని గుర్తుచేశారు. అదే విధంగా విద్యుత్ సంస్థల్లో ఆర్టిజన్లు, సింగరేణిలో కాంట్రాక్ట్ వర్కర్ల గత ప్రభుత్వం చేసిన తప్పులను సరిదిద్దాలని కోరారు.

అసెంబ్లీలోని ముఖ్యమంత్రిగారి చాంబర్‌లో సీఎం రేవంత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన కేంద్రమంత్రి భగవంత్ ఖూబా



ప్రజాస్వామ్యం గొంతు నొక్కారు

(మొదటిపేజీ తరువాయి)

నవతెలంగాణ -న్యూఢిల్లీ బ్యూరో

పార్లమెంట్ సమావేశాల్లో 143 మంది ఎంపీలను సభ నుంచి సస్పెండ్ చేయడంపై ఏఐసీసీ మాజీ అధ్యక్షురాలు సోనియా గాంధీ ఆగ్రహం వ్యక్తంచేశారు. బుధవారం నాడిక్కడ జరిగిన కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ సమావేశంలో సోనియా గాంధీ మాట్లాడారు. బీజేపీ ఆదేశాలతో ప్రజాస్వామ్యం గొంతునొక్కారని విమర్శించారు. సభలో ప్రతిపక్ష సభ్యుల న్యాయపర డిమాండ్‌లకు సమాధానం చెప్పకుండా బహిష్కరించడం ప్రజాస్వామ్యం గొంతు నొక్కడమేనని అన్నారు. 'గతంలో ఎన్నడూ ఇంత మంది సభ్యులను సస్పెండ్ చేయలేదు. డిసెంబర్ 13న జరిగిన ఘటన క్షమించరానిది. ఒక సహేతుక, చట్టబద్ధమైన డిమాండ్ లేవనెత్తినందుకుగాను సభ్యులకు ప్రభుత్వం ఈ శిక్ష విధించింది. ప్రధాని మోడీ ఈ ఘటనపై 4 రోజుల తరువాత సభలో కాకుండా పార్లమెంటు బయట స్పందించారు. జమ్మూ కాశ్మీర్ బిల్లుపై చర్చ సందర్భంగా దివంగత మాజీ ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ వంటి దేశ భక్తుల పరువు తీసేందుకు చరిత్రను వక్రీకరించారు. ప్రధాని మోడీ, హెూం మంత్రి అమిత్ షా స్వయంగా ఈ ప్రచారానికి నేతృత్వం వహించారు. అయినా మేం భయపడలేదు. నిజాలను ప్రజల ముందు ఉంచడానికి నిర్ణయించుకున్నాం. జమ్మూ కాశ్మీర్ రాష్ట్ర హెూదా తక్షణం పునరుద్ధరించాలి. వీలైనంత త్వరగా ఎన్నికలు నిర్వహించాలి. లఢక్ ప్రజల ఆకాంక్షల్ని నెరవేర్చాలి. వారి సమస్యలకు పరిష్కార మార్గాల్ని కనుక్కోవాలి. మహిళా రిజర్వేషన్లను తక్షణం అమలు చేయాలి. ఛత్తీస్‌గఢ్, మధ్యప్రదేశ్, రాజస్థాన్ అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు మాకు నిరాశ కలిగించాయి. ఓటమికి గల కారణాలను విశ్లేషించుకుంటున్నాం. ఇప్పటికే కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే సమీక్ష నిర్వహించారు. ప్రస్తుతం పార్టీ అనేక సవాళ్లు ఎదుర్కొంటున్నది. అయినప్పటికీ మా ధైర్యం మమ్మల్ని నడిపిస్తుంది' అని అన్నారు.

దేశంలో 'ఏకపార్టీ పాలన' నెలకొల్పాలని ప్రధాని మోడీ, బీజేపీ భావిస్తున్నాయని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే అన్నారు. అందుకే పార్లమెంట్ నుంచి ఎంపీలను సస్పెండ్ చేశారని ఆరోపించారు. పార్లమెంట్‌లో భద్రతా ఉల్లంఘనపై హెూం మంత్రి నుంచి ప్రకటన కోరినందుకు 141 మంది సభ్యులను సస్పెండ్ చేశారన్నారు. మరోవైపు నిందితులు సభలోకి చొరబడడానికి కారణమైన బీజేపీ ఎంపీని ఇప్పటి వరకు ప్రశ్నించలేదన్నారు. పటిష్ట భద్రత ఉన్నా.. దుండగులు లోపలికి ఎలా ప్రవేశించగలిగారని ప్రశ్నించారు?

అదానీ, రాఫెల్, నిరుద్యోగంపై చర్చ లేదు : రాహుల్ గాంధీ

ప్రశ్నించిన ఎంపీలను సభ నుంచి గెంటేశారని, దానిపై మాత్రం ఎలాంటి చర్చా లేదని కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ అన్నారు. కనీసం ఒక చిన్న వార్తయినా మీరు చూపించండి అంటూ మీడియాను రాహుల్ నిలదీశారు. 'ఎంపీలు అక్కడ కూర్చున్నారు. దానిని నేను వీడియో తీశాను. నా ఫోనులో నేను వీడియో తీశాను. మీడియా దానిని చూపిస్తున్నది. 'మా ఎంపీలను బయటకు (సభ నుంచి) విసిరేశారు. దానిపై మీడియాలో చర్చే లేదు. అదానీపై చర్చ లేదు, రాఫెల్‌పై చర్చ లేదు, నిరుద్యోగంపై చర్చలేదు. మా ఎంపీలు మనస్తాపంతో పార్లమెంటు బయట కూర్చున్నారు. కానీ దీనిపై ఏదైనా వార్త ఉందేమో చూపించండి. ఇది మీ బాధ్యత. కానీ మీరు కేవలం మిమిక్రీ గురించి మాత్రమే మాట్లాడుతున్నారు' అని రాహుల్ ప్రశ్నించారు.

ఏడు రోజులైనా ఎందుకు పాస్ లిచ్చిన ఎంపీని ప్రశ్నించలేదు

జైరాం రమేష్ మాట్లాడుతూ 'ఈ ఘటన జరిగి సరిగ్గా వారం రోజులు గడుస్తున్నది. దానిపై విచారణ ప్రారంభమైందని ప్రధాని, హెూం మంత్రి, లోక్‌సభ స్పీకర్ వెల్లడించారు. అది అలా ఉంచండి. ఆ దుండగులకు పాస్‌లు ఇచ్చిన బీజేపీ ఎంపీ ప్రతాప్ సింహాను ఏడు రోజులు గడుస్తున్నా ఎందుకు ప్రశ్నించలేదు. మరోపక్క డిసెంబర్ 13 ఘటనపై హెూం మంత్రి ప్రకటన కోసం చట్టబద్ధ డిమాండ్ చేసిన 140 మందికిపైగా ఎంపీలను సస్పెండ్ చేశారు' అన్నారు.

విజయవంతమైన మెడికల్, సేల్స్ రిప్రజెంటేటివ్స్ దేశవ్యాప్త సమ్మె

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

ఫెడరేషన్ ఆఫ్ మెడికల్ అండ్ సేల్స్ రిప్రజెంటేటివ్స్ దేశవ్యాప్త పిలుపులో భాగంగా బుధవారం రాష్ట్రంలో నిర్వహించిన సమ్మె విజయవంతమైంది. రాష్ట్రంలో మొత్తం 15 శాఖల్లో దాదాపు 10 వేల మంది మెడికల్ అండ్ సేల్స్ రిప్రజెంటేటివ్స్ సమ్మెలో పాల్గొన్నారు. సేల్స్ ప్రమోషన్ ఎంప్లాయీస్ యాక్ట్ 1976ను పునరుద్దరించాలనీ, సేల్స్ ప్రమోషన్ ఎంప్లాయీస్‌కు చట్టబద్ధమైన పని విధానాలు రూపొందించాలనీ, ప్రభుత్వ ఆస్పత్రుల్లో పని చేసేందుకు చట్టబద్ధత కల్పించాలనీ, అమ్మకాల ఒత్తిడి పేరుతో మెడికల్ రిప్రజెంటేటివ్స్ ను వేధించవద్దనీ, ట్రాకింగ్ పరికరాల ద్వారా వ్యక్తిగత గోప్యతకు భంగం కలిగించవద్దని వారు డిమాండ్ చేశారు. మందుల ధరలు తగ్గించాలనీ, మందులు, వైద్య పరికరాలపై జీరో పర్సెంట్ జీఎస్టీ అమలుచేయాలని వారు కోరారు. ఈ సమ్మెకు సీఐటీయూ, వివిధ ప్రజా సంఘాలు, కార్మిక సంఘాలు, డాక్టర్స్ అసోసియేషన్లు, కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ అసోసియేషన్లు సంపూర్ణ మద్దతు తెలిపాయి.

రాయలసీమ లిఫ్ట్ పనులు ఆపండి

- కేఆర్ఎంబీకి ఈఎన్సీ లేఖ

నవతెలంగాణ ప్రత్యేక ప్రతినిధి-హైదరాబాద్

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఎన్జీటీ నిబంధనలకు విరుద్ధంగా నిర్మిస్తున్న రాయలసీమ ఎత్తిపోతల పథకాన్ని వెంటనే ఆపాలని కేఆర్ఎంబీ చైర్మెన్ తెలంగాణ సాగునీటి పారుదల శాఖ ఇంజినీర్ ఇన్ చీఫ్ సి.మురళీధర్ లేఖ రాశారు. ఈ మేరకు ఎన్జీటీ ఉత్తర్వులను సైతం లేఖకు జతచేశారు. గత రెండేండ్లుగా ఈ పనులు జరుగుతున్నాయని గుర్తు చేశారు. రాత్రిపూట సైతం పనులు చేపడుతున్నారని చెప్పారు. అయినా ఈ విషయాన్ని కేఆర్ఎంబీ పట్టించుకోకపోవడం సరికాదని అభ్యంతరం వ్యక్తం చేశారు. రాయలసీమ లిఫ్ట్ ప్రాజెక్టుకు సీడబ్లూసీ, కేంద్ర జలశక్తి శాఖ అనుమతి లేదని తెలిపారు. అక్రమంగా నిర్మిస్తున్న రాయలసీమ లిఫ్ట్ పథకం పనులు ఆపాలని విజ్ఞప్తి చేశారు.

పెన్షనర్ల పట్ల కేంద్రం వివక్ష

- తెలంగాణ ఆల్ పెన్షనర్స్, రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

పెన్షనర్ల సమస్యల పట్ల కేంద్ర ప్రభుత్వం పూర్తి వివక్షను, నిర్లక్ష్యాన్ని ప్రదర్శిస్తున్నదని ఆల్ ఇండియా కోఆర్డినేషన్ కమిటీ చైర్మెన్ ఎంఎస్ రెడ్డి విమర్శించారు. తెలంగాణ ఆల్ పెన్షనర్స్, రిటైర్డ్ అసోసియేషన్ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో ఈపీఎస్ 95 పెన్షనర్స్ సమస్యల పరిష్కారం కోసం హైదరాబాద్‌లోని ఈపీఎఫ్ఓ కార్యాలయం ఎదుట బుధవారం నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆ తర్వాత బర్కత్ పురా చౌరస్తాలో ఆల్ ఇండియా కో ఆర్డినేషన్ కమిటీ ఆఫ్ ఈపీఎస్ పెన్షనర్స్ హైదరాబాద్, సంగారెడ్డి, మల్కాజిగిరి జిల్లా కమిటీల ఆధర్యంలో రాస్తారోకో నిర్వహించారు. కార్యక్రమంలో ఎంఎస్ రెడ్డి మాట్లాడుతూ 20 నుంచి 30 ఏండ్ల పాటు పనిచేసి వివిధ ప్రభుత్వ రంగ సంస్థల అభివృద్ధికి కృషి చేసి, ఉద్యోగ విరమణ చేసిన పెన్షనర్లకు కనీస పెన్షన్ నెలకు రూ.. 9వేలు ఇవ్వకపోవటమేంటని ప్రశ్నించారు. పెన్షనర్ల వ్యతిరేక మోడీ ప్రభుత్వానికి ఇక ఎంత మాత్రమూ అధికారంలో కొనసాగటానికి అర్హత లేదని విమర్శించారు. రాష్ట్ర అధ్యక్షుడు పోతుల నారాయణ రెడ్డి మాట్లాడుతూ న్యాయ స్థానాలు పెన్షనర్లకు అనుకూలంగా ఇచ్చిన తీర్పులను వక్రీకరిస్తూ, సర్క్యులర్లు జారీ చేస్తూ వారికి తీవ్ర అన్యాయం చేస్తున్నాయని వాపోయారు. ప్రధాన కార్యదర్శి కృష్ణమూర్తి మాట్లాడుతూ పెన్షనర్లకు రైలు, ఆర్టీసీ బస్సు ప్రయాణాల్లో రాయితీలు కల్పించాలని డిమాండ్ చేశారు. ఎస్ బ్రహ్మాచారి మాట్లాడుతూ వృద్ధాప్యంలో ఆరోగ్య సదుపాయాలు కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వాలదేనని చెప్పారు. కార్యక్రమంలో కూరపాటి నాగేశ్వర్ రావు, కె. వైకుంఠరావు, మోతుకూరి నరహరి, ఎస్ సోమయ్య ఎం. జనార్ధన్ రెడ్డి, ఎస్. బ్రహ్మాచారి, బి. స్వరాజ్ కుమార్, జి. అశోక్, బి. రామారావు, పి శివలింగం, బీజేఎం రెడ్డి, కె. అశోక్, మస్తాన్ రావు, తదితరులు పాల్గొన్నారు.

ప్రజారోగ్య సంచాలకుడిగా డాక్టర్ రవిందర్ నాయక్

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

రాష్ట్ర ప్రజారోగ్య సంచాలకుడిగా డాక్టర్ రవిందర్ నాయక్‌ను ప్రభుత్వం నియమించింది. ఇంఛార్జ్ డీఎంఈగా డాక్టర్ త్రివేణి బాధ్యతలు స్వీకరించారు. ఎంతో కాలంగా ప్రభుత్వ వైద్యులు డిమాండ్ చేస్తున్న డైరెక్టర్ ఆఫ్ హెల్త్ , డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ పోస్టులకు సీనియర్లను నియమించినందుకు తెలంగాణ ప్రభుత్వ వైద్యుల సంఘం తరుపున వారు సీఎం రేవంత్‌రెడ్డి, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహకు కృతజ్ఞతలు తెలిపారు.

సెల్ఫ్ ఫైనాన్స్ కోర్సులను రెగ్యులర్ చేయాలి

- పీడీఎస్‌యూ

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

ప్రభుత్వ డిగ్రీ, పీజీ కళాశాలల్లో నడుపుతున్న సెల్ఫ్ ఫైనాన్స్ కోర్సులను రెగ్యులర్ చేయాలని ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం(పీడీఎస్‌యూ) రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మహేశ్, శ్రీకాంత్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు బుధవారం హైదరాబాద్‌లో రాష్ట్ర విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి బుర్ర వెంకటేశంకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కోర్స్ ఫీజులకు సంబంధించి డిగ్రీ విద్యార్థులకు పూర్తిస్థాయిలో ఫీజు రియంబర్స్‌మెంట్ ఇవ్వటం లేదని తెలిపారు. ఎమ్మెస్సీ విద్యార్థులకు కోర్స్ ఫీజు రూ. 36,500 ఉంటే రాష్ట్ర ప్రభుత్వం కేవలం రూ.20వేలు మాత్రమే రియంబర్స్‌మెంట్ చెల్లిస్తోందని పేర్కొన్నారు. కార్యక్రమంలో గడ్డం శ్యామ్ , జన్నారపు రాజేశ్వర్, గోకినిపల్లి మస్తాన్, వినోద్, చరణ్ తదితరులు పాల్గొన్నారు.

ఇతర రాష్ట్రాల మహిళలు టిక్కెట్ తీసుకోవాలి

- మహిళా ప్రయాణీకులు ఒరిజినల్ పత్రాలు చూపాలి
- జిరాక్స్, సెల్‌ఫోన్లలో చూపిస్తే చెల్లదు
- 11 రోజుల్లో మూడు కోట్ల మంది మహిళల ప్రయాణం :టీఎస్ఆర్టీసీ ఎమ్‌డీ వీసీ సజ్జనార్

నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

ఆర్టీసీ బస్సుల్లో 'మహాలక్ష్మి' పథకం ద్వారా ఉచిత ప్రయాణ సౌకర్యం రాష్ట్ర మహిళలకే వర్తిస్తుందనీ, ఇతర రాష్ట్రాల మహిళలు తప్పనిసరిగా టిక్కెట్లు తీసుకోవాల్సిందేనని టీఎస్ఆర్టీసీ మేనేజింగ్ డైరెక్టర్ వీసీ సజ్జనార్ తెలిపారు. ఉచిత ప్రయాణం చేసే మహిళలు తప్పనిసరిగా ఒరిజినల్ ఆధార్, డ్రైవింగ్ లైసెన్స్ లేదా ఇతర ధృవీకరణ పత్రాలు చూపాలనీ, జిరాక్స్ కాపీలు, సెల్‌ఫోన్లలో చూపిస్తే చెల్లదని స్పష్టం చేశారు. ఈ పథకం అమల్లోకి వచ్చిన 11 రోజుల్లోనే రికార్డుస్థాయిలో 3 కోట్ల మంది మహిళలు తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (టీఎస్ఆర్టీసీ) బస్సుల్లో ప్రయాణించారని తెలిపారు. రోజుకు సగటున 30 లక్షల మంది మహిళలు రాకపోకలు సాగిస్తున్నారనీ, పురుషులతో కలుపుకుంటే మొత్తంగా ప్రతి రోజూ 51 లక్షల మందిని సురక్షితంగా గమ్యస్థానాలకు చేరుస్తున్నామని వివరించారు. ఆర్టీసీ ప్రయాణికుల్లో 62 శాతం మంది మహిళలే ఉంటున్నారని చెప్పారు. గతంలో సంస్థ ఆక్యూపెన్సీ రేషియో(ఓఆర్) 69 శాతం ఉండగా, ఇప్పుడది 88 శాతానికి పెరిగిందని తెలిపారు. కొన్ని డిపోల్లో వంద శాతం ఓఆర్ నమోదైందన్నారు. బుధవారంనాడాయన అన్ని డిపోల అధికారులతో వర్చువల్‌లో సమీక్షా సమావేశం నిర్వహించారు. స్కీం అమలవుతున్న తీరు, వస్తున్న ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. గుర్తింపు కార్డుల్లో ఫొటోలు స్పష్టంగా కనిపించాలనీ, చాలా మంది ఆధార్ కార్డుల్లో చిన్నతనం నాటి ఫొటోలు ఉన్నాయనీ, వాటిని అప్‌డేట్ చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ప్రయాణికుల రద్దీ ఎక్కువగా ఉండే రూట్ బస్సుల్లో కొందరు ప్రమాదకర రీతిలో ప్రయాణం చేస్తున్నారనీ, చివరి ట్రిప్పు బస్సుల్లో ఫుట్ బోర్డు ప్రయాణంతో పాటు వెనుక లాడర్ పైన ఎక్కి ప్రయాణిస్తున్నారని చెప్పారు. ప్రాణాలను పణంగా పెట్టి ఇలా ప్రయాణించడం సరికాదనీ, రద్దీ సమయాల్లో తమ సిబ్బందికి సహకరించాలని కోరారు. త్వరలో 2,050 కొత్త బస్సులు అందుబాటులోకి వస్తాయన్నారు.

కొత్త వేరియంట్ విస్తరించకుండా ముందస్తు జాగ్రత్తలు

- రాష్ట్ర వైద్యారోగ్య శాఖ మంత్రి దామోద రాజనర్సింహ్మా



నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

రాష్ట్రంలో కరోనా కొత్త వేరియంట్ జేఎన్-1 విస్తరించకుండా ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకుంటున్నామని రాష్ట్ర వైద్యారోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ్మా తెలిపారు. కేంద్ర వైద్యారోగ్య శాఖ మంత్రి డాక్టర్ మంసుఖ్ మాండవీయ అధ్యక్షతన బుధవారం జరిగిన వీడియో కాన్ఫరెన్స్‌లో సచివాలయం నుంచి ఆయన పాల్గొన్నారు. తెలంగాణలో కరోనా కొత్త వేరియంట్ జేఎన్-1 కట్టడిపై తీసుకుంటున్న ముందస్తు చర్యలను మంత్రి దామోదర రాజనర్సింహ్మా వివరించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో తెలంగాణ రాష్ట్ర వైద్యారోగ్య శాఖ కార్యదర్శి చొంగ్తూ, డైరెక్టర్ ఆఫ్ హెల్త్ డాక్టర్ రవీంద్రనాయక్, వైద్యారోగ్య శాఖ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

పార్లమెంట్ సభ్యులను సస్పెండ్ చేయటం అప్రజాస్వామికం

- ఆప్ తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ సుధాకర్

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

ప్రతిపక్ష పార్లమెంట్ సభ్యులను సభనుంచి సస్పెండ్ చేయటమంటే ప్రజాస్వామ్యాన్ని ఖూని చేయటమేనని ఆప్ రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ దిడ్డి సుధాకర్ బుధవారం ఒక ప్రకటనలో కేంద్ర ప్రభుత్వాన్ని విమర్శించారు. వైఫల్యాలను ప్రశ్నిస్తే రెండు రోజుల్లో 141 ప్రతిపక్ష పార్లమెంట్ సభ్యులను సస్పెండ్ చేశారని తెలిపారు. పార్లమెంట్ భద్రతా ఉల్లంఘనపై ప్రతిపక్ష ఎంపీలు మాట్లాడటం తప్పెలా అవుతుందని ప్రశ్నించారు. అధికార బీజేపీ ప్రజాస్వామ్యంపై ప్రత్యక్ష దాడి చేసి అరాచకం సృష్టించిందని విమర్శించారు.

బిగ్‌బాస్-7 విన్నర్ పల్లవి ప్రశాంత అరెస్ట్

- పలు సెక్షన్ల కింద కేసు నమోదు
- కొల్గూర్ నుంచి జూబ్లీహిల్స్ పోలీస్ స్టేషన్‌కు తరలింపు

నవతెలంగాణ-ప్రజ్ఞాపూర్

బిగ్‌బాస్-7 విన్నర్ పల్లవి ప్రశాంత్‌ను జూబ్లీహిల్స్ పోలీసులు అరెస్టు చేసిన సంఘటన సిద్దిపేట జిల్లా గజ్వేల్ మండలం కొల్గూర్ గ్రామంలో బుధవారం రాత్రి చోటుచేసుకుంది. స్థానికులు, కుటుంబ సభ్యుల కథనం ప్రకారం.. బిగ్‌బాస్-7 సీజన్ విన్నర్‌గా పల్లవి ప్రశాంత్ గత ఆదివారం గెలుపొందిన విషయం తెలిసిందే. విన్నర్ ట్రోఫీ తీసుకుని వచ్చే సమయంలో హైదరాబాద్‌లో ప్రశాంత్ అభిమానులమని కొందరు ఘర్షణలు సృష్టించారు. బిగ్‌బాస్ రన్నర్‌గా నిలిచిన సీరియల్ నటుడు అమర్ దీప్ కారు, ఆర్టీసీ బస్సుల అద్దాలను ధ్వంసం చేశారు. ఈ ఘటనను సుమోటోగా తీసుకున్న పోలీసులు పలు సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు. హైదరాబాద్ నుంచి రెండు రోజుల క్రితం ప్రజ్ఞాపూర్ చేరుకున్న ప్రశాంత్ భారీ ర్యాలీతో రోడ్‌షో నిర్వహించారు. ప్రశాంత్‌పై కేసులు నమోదైనట్టు జూబ్లీహిల్స్ పోలీసులు స్థానిక పోలీస్ స్టేషన్‌కు సమాచారం అందించారు. బుధవారం రాత్రి గజ్వేల్ పోలీసుల సహాయంతో జూబ్లీహిల్స్ పోలీసులు ప్రశాంత్ ఇంటికి చేరుకున్నారు. కేసు నమోదు వివరాలను వెల్లడించి సహకరించాలని అతన్ని కోరారు. తాను ఎలాంటి తప్పు చేయలేదని, ఎక్కడికైనా వస్తానని పల్లవి ప్రశాంత్ చెప్పారు. గజ్వేల్ నుంచి తూప్రాన్ మీదుగా జూబ్లీహిల్స్ పోలీస్ స్టేషన్‌కు పల్లవి ప్రశాంతను పోలీసులు తీసుకెళ్లారు.



నా కొడుకు ఏ తప్పు చేయలేదు: తల్లిదండ్రులు సత్యనారాయణ, విజయ

బిగ్‌బాస్ విన్నర్ అయ్యాడన్న సంతోషాన్ని మాకు మిగలకుండా చేశారు. ప్రశాంత్ అభిమానులమని బస్సు, కారు అద్దాలు పగలగొట్టారని అంటున్నారు. అసలు అద్దాలు ఎవరు పగులగొట్టారో తెలియదు. అలాంటి పనులకు మేము ఎప్పుడూ ముందుకెళ్లం. వ్యవసాయం చేసుకుంటూ పొలం వద్దనే ఉండేవాళ్లం. బిగ్‌బాస్‌లో అవకాశం వచ్చిందని నా కొడుకు హైదరాబాద్ వెళ్లాడు. అక్కడ విజేతగా గెలుపొంది ఇంటికి తిరిగి వచ్చాడు. నా కొడుకు విజయాన్ని ఓర్వలేకే అనవసరమైన కేసులో ఇరికించారు. నా కొడుకును క్షేమంగా తెచ్చి ఇవ్వాలి. గొడవలకు మేం దూరంగా ఉంటాం. రైతు బిడ్డని చెప్పుకోవడమే మా తప్పా. రాత్రి ఇంటికి వచ్చి నా కొడుకుని పోలీసులు తీసుకెళ్లడం బాధ కలిగించింది.

క్రిస్మస్ వేడుకలను ఘనంగా జరుపుకోవాలి



మేయర్ పారిజాత నర్సింహారెడ్డి

నవతెలంగాణ- బడంగ్ పేట్

ఈ నెల 25న జరుపుకునే క్రిస్మస్ వేడుకలను క్రైస్తవ సోదరులు ఘనంగా జరుపుకోవాలని మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి అన్నారు. మహేశ్వరం నియోజకవర్గ పరిధిలోని బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ 31వ డివిజన్ సాయి బాలాజీ కాలనీలో బుధవారం జరిగిన క్రిస్మస్ వేడుకలకు టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, మేయర్ చిగిరింత పారిజాత నర్సింహా రెడ్డి హాజరై మాట్లాడారు. సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో కుల మతాలకు అతీతంగా ప్రతి ఒక్కరూ తమ తమ పండుగలను ప్రశాంతంగా జరుపుకోవాలని సూచించారు. ఈ వేడుకలలో క్రైస్తవ సోదరులు, మహిళలు పాల్గొన్నారు.

సెంట్రింగ్ కార్మికుడు మృతి



నవతెలంగాణ - మీర్ పేట్

ప్రమాదవశాత్తు నిర్మాణం జరుగుతున్న భవనం పైనుండి పడి సెంట్రింగ్ కార్మికుడు మృతి చెందాడు. వివరాల ప్రకారం.. రంగారెడ్డి జిల్లా మంచాల మండలం నోముల గ్రామానికి చెందిన ఎర్ర బుగ్గయ్య(45) భవన నిర్మాణ కార్మికుడు. మీర్‌పేట్ పోలీస్ స్టేషన్ పరిధిలోని వినాయక హిల్స్ రోడ్డు నెంబర్ 4లో భవనం నిర్మాణం చేస్తున్నారు. స్లాబ్‌కు సెంట్రింగ్ డబ్బా కొడుతుండగా ప్రమాదవశాత్తు మూడవ అంతస్తు నుండి జారి పడ్డాడు. తలకు బలమైన గాయం కావడంతో తీవ్ర రక్తస్రావం జరిగింది. దాంతో అక్కడికక్కడే మృతిచెందాడు. మృతిడి కుటుంబానికి న్యాయం చేయాలని కోరుతూ కుటుంబ సభ్యులు ఆందోళన చేపట్టారు. సీఐటీయూ నాయకులు డి కిషన్, అశోక్, ఎల్లయ్యలు మృతుడి కుటుంబ సభ్యులకు మద్దతు తెలిపారు. మృతుని కుటుంబానికి 20లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని, ప్రభుత్వం నుండి వచ్చే బెనిఫిట్స్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు మృతుని కుటుంబ సభ్యులను సముదాయించారు.



సరూర్ నగర్ చెరువు ముంపును తగ్గిస్తాం

- ఎల్బీనగర్ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి

నవతెలంగాణ- ఎల్బీనగర్

భవిష్యత్ నందు వచ్చే వర్షాకాలాన్ని దృష్టిలో పెట్టుకొని సరూర్ నగర్ ప్రాంతంలో చెరువు ముంపును తగ్గించేందుకు అనేక రకాల పటిష్ఠ చర్యలు తీసుకుంటున్నట్లు ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి తెలిపారు. సరూర్ నగర్ కట్ట మీద జరుగుతున్న బండ్ పనులను బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా సుధీర్ రెడ్డి మాట్లాడుతూ ప్రియదర్శిని పార్క్ మసీదు వద్ద గతంలో మూడు గేట్లు పెట్టినట్టు చెప్పారు. దానికి అనుగుణంగా మరో మూడు గేట్లు పెట్టినట్లు తెలిపారు. వర్షాకాలాన్ని దృష్టిలో పెట్టుకొని నీటి మట్టం నియంత్రణ కోసం మూడు గేట్లు ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. ఒకవేళ భారీ వర్షాలు పడి చెరువులో నీరు బయటకు వచ్చి కాలనీలు ముంచెత్తకుండా ముందు జాగ్రత్త చర్యలుగా టన్నలింగ్ వ్యవస్థను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ టన్నలింగ్ ఏర్పాటు దాదాపు మూడు, నాలుగు నెలలుగా నత్తనడకన సాగుతున్నాయని అన్నారు. అనుకున్న దానికంటే ఎక్కువ ఖర్చు అవుతుంది అని కాంట్రాక్టర్ తెలిపారని చెప్పారు. అయినా సరే వారికి అదనంగా చెల్లించడానికి ముందుకు వచ్చినట్లు వెల్లడించారు. ఎట్టకేలకు పనులు పూర్తి చేస్తున్నారని వివరించారు. దీని ముఖ్య ఉద్దేశ్యం ఏమిటంటే చెరువు యొక్క నీటి మట్టం నియంత్రణే మా లక్ష్యం అని అన్నారు. ఇప్పటికే రెండు మార్గాల ద్వారా నీరు బయటకు విడుదల చేయడం జరిగేందన్నారు. ఇప్పుడు నిర్మించిన మూడో టన్నల్ వలన చెరువులో ఉన్న నీరు త్వరగా బయటకు పోవడానికి వీలు ఉంటుందని చెప్పారు. తద్వారా నీరు ఓవర్ ఫ్లో కాకుండా క్రింద ఉన్న కాలనీలు అయిన కోదండరాం నగర్ కాలనీ, వివేకానంద నగర్, కమలానగర్, న్యూ గడ్డిఅన్నారం కాలనీ, పి అండ్ టీ కాలనీలు ముంపు ప్రాంతం నుంచి రక్షించబడతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో గడ్డిఅన్నారం మాజీ కార్పొరేటర్ భవాని ప్రవీణ్ కుమార్, విక్కీ, ప్రదీప్, సుధీర్ తదితరులు పాల్గొన్నారు.

వైన్స్‌ను తొలగించాలని ధర్నా



నవతెలంగాణ - హస్తినాపురం

హస్తినాపురం డివిజన్ పరిధిలోని జెడ్.పి రోడ్డు శ్రీరమణ కాలనీలోని వైన్స్, బార్ షాపులను తక్షణమే మూసివేయాలని కాంగ్రెస్ పార్టీ డివిజన్ అధ్యక్షుడు దెంది శశిధర్ రెడ్డి డిమాండ్ చేశారు. స్థానిక కాలనీ వాసులతో కలిసి కాంగ్రెస్ నాయకులు బుధవారం రోడ్డుపైన బైఠాయించి ధర్నా చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇప్పుడిప్పుడే అభివృద్ధి చెందుతున్న కాలనీలలో మద్యం షాప్‌లకు అనుమతులు ఇస్తే..నిత్యం అనేక సమస్యలతో స్థానిక ప్రజలు ఇబ్బందులు పడే ప్రమాదం ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రశాంతంగా ఉండే జెడ్.పి రోడ్‌లో వైన్ షాప్ పెడితే తాగి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే అవకాశం ఉందన్నారు. స్థానిక ప్రజల నుండి వైన్ షాప్ పెట్టొద్దని ప్రజల నుండి తీవ్రమైన వ్యతిరేకత ఉందన్నారు. అందుకే అలాంటి నిర్ణయాలను వెంటనే ఉపసంహరించుకోవాలని అన్నారు. ఈ సమస్యను ఉన్నతస్థాయి అధికారుల దృష్టికి తీసుకెళ్ళి, పరిష్కరించే విధంగా కృషి చేస్తానని భరోసా ఇచ్చారు. ఈ ధర్నాలో తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ మెరుగు రమేష్ రెడ్డి, డివిజన్ నాయకులు ప్రసాద్, నరేందర్ రెడ్డి, రాము గౌడ్, కాలనీ వాసులు గోవర్ధన్ రెడ్డి, కృష్ణారెడ్డి పాల్గొన్నారు.

సీసీ రోడ్డు వేయాలని వినతి



నవతెలంగాణ - ఎల్బీనగర్

విజయ పూరి కాలనీలో వెంటనే సీసీ రోడ్డు వేయాలని కోరుతూ ఆ కాలనీ నాయకులు బుధవారం సరూర్ నగర్ డిప్యూటీ కమిషనర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ మహేశ్వరం నియోజవర్గం సరూర్ నగర్ డివిజన్ పరిధిలోని విజయపురి కాలనీ రోడ్ నెంబర్ 1లో రామకృష్ణా పురం డివిజన్ టెలి ఫోన్ కాలనీ నుండి వచ్చే వరద నీరు నిలుస్తున్నందున ఐదు నెలల కిందట కాంట్రాక్టర్ సీసీ రోడ్ తవ్వి రోడ్ వేయలేదన్నారు. లెవల్ చూసి వర్షం నీరు నిలవకుండా వెంటనే సీసీ రోడ్ వేయాలని కోరారు. ఈ రోడ్ పనులు పెండింగ్‌లో ఉన్నందున కంకర రాళ్ళు తేలడం వలన వివిధ కాలనీల నుండి వచ్చి పోయే ప్రజలు, వాహన దారులు, కాలనీ వాసులు ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

ఈ సమస్యను దృష్టిలో పెట్టుకొని సరూర్ నగర్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ అరుణ కుమారికి రామకృష్ణాపురం డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, విజయపురి కాలనీ ఉపాధ్యక్షులు గణేష్ నేతతో కలిసి వినతి పత్రం అందజేసినట్లు తెలిపారు. సరూర్ నగర్ డీసీ స్పందించి, వెంటనే ఈఈ శ్రీనివాస్‌తో మాట్లాడి సమస్యను పరిష్కరించాలని ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎస్సీ సెల్ కన్వీనర్ బండి మధుసూధన్ రావ్, ఎన్ఎస్‌యూఐ శివ, దుర్గా ప్రసాద్, మణికంఠ, రవి తేజ తదితరులు పాల్గొన్నారు.

24న జనరల్ బాడీ సమావేశం

- కాలనీ సమన్వయ కమిటీ కో కన్వీనర్ వి.అల్వాల్ రెడ్డి



నవతెలంగాణ - హస్తినాపురం

గతంలో రెండు పర్యాయాలు నూతన కమిటీ ఏర్పాటు కోసం సమావేశాలు నిర్వహించగా.. ఏకాభిప్రాయం కుదరక పోవడంతో ఈ నెల 24న జనరల్ బాడీ సమావేశాన్ని నిర్వహించనున్నట్లు కాలనీ సమన్వయ కమిటీ కో కన్వీనర్ వి.అల్వాల్ రెడ్డి తెలిపారు. హస్తినాపురం డివిజన్ పరిధి లోని విశ్వేశ్వరయ్య ఇంజనీర్స్ కాలనీలో బుధవారం కాలనీ సమన్వయ కమిటీ నేతృత్వంలో విలేకరుల సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విశ్వేశ్వరయ్య ఇంజనీర్స్ కాలనీ (రి. నం 1454/2015)కి చెందిన సమన్వయ కమిటీ తీర్మానం మేరకు నూతన కమిటీని ఏర్పాటు చేయడం కోసం నిర్వహించే జనరల్ బాడీ సమావేశానికి సభ్యులు తప్పని సరిగా హాజరు కావాలని కోరారు. నూతన కమిటీ ఏర్పాటుకు కాలనీ ప్రతినిధులు సహకరించాలని, కాలనీ ప్రతిష్ఠను దెబ్బతీసే విధంగా కొంతమంది చేస్తున్న వదంతులను నమ్మవద్దని కాలనీ ప్రతినిధులు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షుడు మంఖాల శేఖర్ రెడ్డి, సమన్వయ కమిటీ సభ్యులు నర్సిరెడ్డి, రవీందర్ రెడ్డి, రాజశేఖర్ రెడ్డి, మధుసూధన్‌రెడ్డి, వెంకటేశ్వర్లు, బాల్‌రెడ్డి, అల్వాల్‌రెడ్డి, స్వామి తదితరులు పాల్గొన్నారు.

'అంబిలీప్' పేరిట ఆటల పోటీలు



నవతెలంగాణ-సిటీబ్యూరో

స్థానిక ఖైరంపేట్‌లోని "అంబిటస్ వరల్డ్ స్కూల్" వివిధ ఇంటర్నేషనల్ స్కూల్ల విద్యార్థుల కోసం "అంబిలీప్" పేరిట పలు ఆటల పోటీలను నిర్వహించింది. ఈ పోటీల్లో సాకర్, బాస్కెట్‌బాల్, తైక్వాండో, క్రికెట్, స్కేటింగ్, టెన్నిస్, స్విమ్మింగ్ లాంటి క్రీడలు నిర్వహించగా హైదరాబాద్ మహానగరంలోని ప్రముఖ విద్యా సంస్థలైన ద క్రీక్ ప్లానెట్ స్కూల్-వీనస్, ద క్రీక్ ప్లానెట్ స్కూల్-నెప్ట్యూన్, ద క్రీక్ ప్లానెట్ స్కూల్-మెర్క్యురీ, ద క్రీక్ ప్లానెట్ స్కూల్-వీనస్, ద క్రీక్ ప్లానెట్ స్కూల్-ఆర్బిట్, ద క్రీక్ ప్లానెట్ స్కూల్-సీనియర్ సీడ్స్, సాయిరామ్ యూనివర్సల్ స్కూల్, ప్రగతి సెంట్రల్ స్కూల్, ఓక్రిడ్జ్ ఇంటర్నేషనల్ స్కూల్, మెరీడియన్ స్కూల్- మాదాపూర్, మెరీడియన్ స్కూల్-బంజారాహిల్స్, రాకెల్ఫోర్డ్ ఇంటర్నేషనల్ స్కూల్, గ్లోబల్ ఎడ్జ్ స్కూల్, జెనెసిస్ స్కూల్, అంబిటస్ వరల్డ్ స్కూల్, మేథ ఇంటర్నేషనల్ స్కూల్, జీవ గురుకుల్ స్కూల్, సాధన ఇన్ఫినిటీ ఇంటర్నేషనల్ స్కూల్, సిల్వర్ ఓక్స్ ఇంటర్నేషనల్ స్కూల్, స్కాలర్స్ అకాడమీ స్కూల్ వంటి ప్రముఖ పాఠశాలలకు చెందిన విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని వారి వారి క్రీడా ప్రతిభను కనబరిచారు. ఈ క్రీడల పోటీలకు ముఖ్య అతిథిగా హాజరైన భారత బాస్కెట్‌బాల్ ఫెడరేషన్ చైర్మెన్ నార్మన్ ఐసాక్ మాట్లాడుతూ క్రీడలు విద్యార్థుల శారీరక ధారుఢ్యానికి, మానసిక వికాసానికి, వారిలో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించేందుకు ఉపయోగపడుతాయని తెలిపారు. సుమారు 15 వందల మంది విద్యార్థులు వివిధ ఆటల్లో, విభాగాల్లో పాల్గొని క్రీడోత్సవాల్లో ఉత్సాహాన్ని కనబరిచి బాస్కెట్ బాల్ లో ఓక్రిడ్జ్ స్కూల్ విద్యార్థులు రెండు విభాగాల్లోనూ గెలుపొందగా సాకర్ అండర్ 16 లో ఓక్రిడ్జ్, అండర్ 14 లో రాకెల్ఫోర్డ్ గెలుచుకున్నారు. క్రికెట్‌లో బహుమతిని అంబిటస్ కైవసం చేసుకుంది.

ఇంకా వివిధ అథ్లెటిక్స్‌లో పలు పాఠశాలల విద్యార్థులు వ్యక్తిగత క్రీడల్లో పాల్గొని బహుమతులను గెలుపొందారు. ఈ పోటీల ముగింపు కార్యక్రమంలో అంబిటస్ వరల్డ్ స్కూల్ అకడమిక్ హెడ్ డాక్టర్ అనుభూతి శుక్లా, స్కూల్ ప్రిన్సిపాల్ నిషా సింగ్ పాల్గొని గెలుపొందిన విజేతలందరికీ బహుమతులు, ప్రోత్సాహక పత్రాలను అందజేసి అభినందించారు. విద్యార్థులు ఆరోగ్యంగా, దడంగా, చైతన్యంగా ఉండాలని సూచించారు. ఆటల ఆవశ్యకతను విద్యపై వాటి ప్రభావాన్ని తెలియజేసి ఓవరాల్ చాంపియన్ షిప్ అందుకున్న అంబిటస్ స్కూల్ విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు.

ఉస్మానియాలో ముందు జాగ్రత్త చర్యలు



ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ బి నాగేందర్

నవతెలంగాణ - ధూల్ పేట్

కోవిడ్ 19 కేసుల సంఖ్య పెరుగుతున్న దృష్ట్యా.. ఉస్మానియా జనరల్ ఆసుపత్రిలో ముందస్తుగా జాగ్రత్త చర్యలు తీసుకుంటున్నామని ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ బి నాగేందర్ తెలిపారు. ఆసుపత్రిలో ఐసీయు, ఐసోలేషన్ వార్డులను బుధవారం పర్యావేక్షించి, సిద్ధం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆసుపత్రిలో చికిత్సలు పొందే ఓపీ, ఐపీ రోగులకు, ప్రధానంగా చికిత్సలు నిర్వహించే వైద్యులు, పని చేసే సిబ్బందిలకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై దిశా నిర్దేశాలు చేశారు. కోవిడ్ 19 పట్ల భయపడకుండా తగిన జాగ్రత్తలు పాటించాలన్నారు. ఎవరికి వారు బాధ్యతగా మాస్కులు ధరించాలని సూచించారు. ఆసుపత్రిలో ముందస్తుగా ఐసీయు విభాగం సన్నద్ధం చేశామన్నారు. కావాల్సిన పరికరాలు మెడికల్ చికిత్సల అవసరాలతో సహా అవసరమైన అన్ని సౌకర్యాలతో ఐదు పడకల ఐసోలేషన్ సదుపాయం సిద్ధంగా ఉందన్నారు. వెంటిలేటర్ల లభ్యత, ఆక్సిజన్ సరఫరా, తగినన్ని ఆర్టీపీసీర్ కిట్లు, మందులు ఉండేలా ఏర్పాట్లు చేశామన్నారు. మాస్కుల వాడకం, చేతుల పరిశుభ్రత చర్యలు, సామాజిక దూరం మొదలైన జాగ్రత్తలను ఖచ్చితంగా పాటించడం కోసం సిబ్బంది అందరూ అప్రమత్తమంగా ఉండేలా పర్యవేక్షణ కొనసాగిస్తారన్నారు. కోవిడ్ 19 వ్యాప్తిని అరికట్టడానికి రోగులందరూ ఆసుపత్రిలో ఉన్నప్పుడు, వారి నివాసాలలో ఉన్నప్పుడు కూడా ముందుజాగ్రత్త చర్యలను పాటించేలా అవగాహన కల్పిస్తామన్నారు.

మలబార్ గోల్డ్‌కు సుస్థిర స్థానం

మలబార్ గ్రూప్ చైర్మెన్ అహ్మద్



నవతెలంగాణ-చైతన్యపురి

నాణ్యత విషయంలో రాజీ పడకుండా ఉండడం, వినియోగదారులకు నమ్మకంతో వస్తువులు అందించడం వలనే మలబార్ గోల్డ్ ప్రజల మనస్సుల్లో సుస్థిర స్థానం సంపాదించిందని మలబార్ గ్రూప్ చైర్మెన్ ఎం పి అహ్మద్ అన్నారు. ఈ మేరకు బుధవారం ఆయన మాట్లాడుతూ దక్షిణాఫ్రికాలోని ర్యాండ్ రిఫైనరీ నుండి 100శాతం ట్రై చేయగలిగిన ర్యాండ్ ప్యూర్ బంగారాన్ని సేకరించడం ద్వారా ఎథికల్ సోర్సింగ్ పట్ల తమ నిబద్ధతను చాటి చెప్పిందని అన్నారు. 100 శాతం ట్రేస్ చేయగల ర్యాండ్ ప్యూర్ బంగారాన్ని సరఫరా చేయడానికి ప్రపంచంలోని అగ్రగామి బంగారు, వెండి రిఫైనరీలో ఒకటైన ర్యాండ్ ప్యూర్ భాగస్వామ్య ఉడంబడిక చేస్తుందని తెలిపారు. ర్యాండ్ రిఫైనరీ సి ఎఫ్ ఓ సుబ్రహ్మణ్యం, మలబార్ గోల్డ్ డైమండ్స్ సీనియర్ అధికారి సమక్షంలో ర్యాండ్ రిఫైనరీ సీఈఓ ప్రవీణ్ బైద్యనాథ్ చేతుల మీదుగా, మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ ఇంటర్నేషనల్ ఆపరేషన్స్ డైరెక్టర్ షామ్ లాల్ అహ్మద్ స్వీకరించారు.

నేడు ఎల్బీనగర్ కోర్టులో ఎమ్మెల్యేకు సన్మానం

నవతెలంగాణ-సిటీబ్యూరో

మహబూబ్‌నగర్ జిల్లా దేవరకద్ర నియోజకవర్గం ఎమ్మెల్యే, సీనియర్ న్యాయవాది జి మధుసూదన్ రెడ్డికి ఎల్బీనగర్ కోర్టు బార్ అసోసియేషన్ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో గురువారం(నేడు) పెద్ద ఎత్తున సన్మాన కార్యక్రమం నిర్వహించనున్నట్టు బార్ అసోసియేషన్ అధ్యక్షులు డికొండ రవీందర్, ప్రధాన కార్యదర్శి పటోళ్ల మాధవరెడ్డి, మిగతా కమిటీ సభ్యులు తెలిపారు. బుధవారం అధ్యక్షులు డికొండ రవీందర్ మాట్లాడుతూ ఈ కార్యక్రమానికి న్యాయవాదులు పెద్ద ఎత్తున హాజరై ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

'కాంగ్రెస్ ప్రభుత్వంలోనే అభివృద్ధి సాధ్యం'

నవతెలంగాణ-తుర్కయంజాల్

కాంగ్రెస్ ప్రభుత్వంలోనే మున్సిపాలిటీల అభివృద్ధి సాధ్యం అని తుర్కయంజాల్ మున్సిపాలిటీ 18వ వార్డు కౌన్సిలర్ కాకుమాను సునీల్ అన్నారు. కమ్మగూడ పరిధిలోని శాంతినగర్ కాలనీలో 16 లక్షల రూపాయల వ్యయంతో చేపట్టిన అంతర్గత మురుగు కాలువ నిర్మాణ పనులను బుధవారం కౌన్సిలర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందని సంతోషం వ్యక్తం చేశారు. మున్సిపాలిటీలో కాంగ్రెస్ చైర్ పర్సన్ ఉన్నదని మున్సిపాలిటీని ఎలాంటి ఆటంకాలు లేకుండా అభివృద్ధి చేసుకోవచ్చు అని ఆశాభావం వ్యక్తం చేశారు. నియోజకవర్గంలో గతంలో బీఆర్ఎస్ ఎమ్మెల్యే ఉన్నందున అభివృద్ధిలో మున్సిపాలిటీ కుంటుపడిందని ఆరోపించారు. 18వ వార్డును అభివృద్ధిలో రాజీలేకుండా ముందుకు నడిపిస్తానని హామీ ఇచ్చారు. నెల రోజుల్లో వీధిలైట్ల సమస్య లేకుండా పరిష్కరిస్తానని కాలనీ వాసులకు భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షుడు కె. ప్రభాకర్, కాలనీ వాసులు రాములు, రాజేష్ రెడ్డి, చెన్న రెడ్డి, తిరుపతయ్య రవి నాయక్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.



విదేశీ కరెన్సీ మార్పిడి పేరుతో మోసాలు



- ఏడుగురు నిందితుల అరెస్టు

నవతెలంగాణ-సిటీబ్యూరో

విదేశీ కరెన్సీని మార్పిడి చేస్తామని మోసాలకు పాల్పడుతున్న అంతరాష్ట్ర ముఠాలోని ఏడుగురిని నార్త్‌జోన్ టాస్క్‌ఫోర్సు పోలీసులు అరెస్టు చేశారు. నిందితుల నుంచి రూ.7,47,000ల విలువగల విదేశీ దిర్హామ్‌తోపాటు ద్విచక్రవాహనాన్ని స్వాధీనం చేసుకున్నారు. బుధవారం డీసీపీ శ్రీబాలా తెలిపిన వివరాల మేరకు ఢిల్లీకి చెందిన మహ్మద్ ఇమ్రాన్ షేక్, వాహిద్ షేక్, కుల్సుం, నిషా, బీహార్‌కు చెందిన ఎం.అలీ షేక్, హసీమ్ ఆలామ్, ఉత్తర్ ప్రదేశ్‌కు చెందిన షేక్ నిసార్ హైమద్‌లు ఒక ముఠాగా ఏర్పాడ్డారు. నగరంలో అమాయకులతోపాటు చిన్న వ్యాపారులను టార్గెట్ చేస్తున్న ఈ ముఠా తక్కువ శాతం కమీషన్లతో విదేశీకరెన్సీ 'దిర్హామ్'ను మార్పిడి చేస్తామని నమ్మిస్తున్నారు. వారి నుంచి ఇండియన్ కరెన్సీ తీసుకుంటున్న ఈ ముఠా రద్దీప్రాంతాల్లోకి వారిని రప్పిస్తున్నారు. ఆ తర్వాత హడావుడిగా ఓ కవర్‌లో ఉంచిన 'దిర్హామ్'ను వారికి ఇచ్చేసి అక్కడి నుంచి ఉడాయిస్తున్నారు. అయితే బాధతులు ఆ తర్వాత కవర్ తీసిచూడగా అందులో పైన, కింద దిర్హామ్‌ను పెట్టి మధ్యలో తెల్లకాగితాలు దర్శనమిస్తున్నాయి. ఈ ముఠా చేతిలో మోసపోయిన కొందరు బాధితులు టాస్క్‌ఫోర్సు పోలీసులను ఆశ్రయించడంతో సీఐ ఎల్.బాస్కర్‌రెడ్డి విచారణ చేపట్టారు. బోయిన్‌పల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలో నిందితులున్నట్టు సమాచారం అందుకుని వారిని అరెస్టు చేశారు. తదుపరి విచారణ కోసం నిందితులను బోయిన్‌పల్లి పోలీస్‌స్టేషన్‌లో అప్పగించారు.

పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించాలి

- డిప్యూటీ మేయర్ ఇబ్రహీం శేఖర్



నవతెలంగాణ- బడంగ్ పేట్

మహేశ్వరం నియోజకవర్గం బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ప్రభుత్వ పాఠశాలల్లో చేపట్టిన నిర్మాణ పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించాలని బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ ఇబ్రహీం శేఖర్ కాంట్రాక్టర్‌కు సూచించారు. బాలాపూర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల అవరణంలో అదనపు గదుల నిర్మాణ పనులను స్థానిక ఉపాధ్యాయులతో కలసి బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర మాజీ విద్యా శాఖ మంత్రి, మహేశ్వరం నియోజకవర్గం ఎమ్మెల్యే పి.సబితా ఇంద్రారెడ్డి ఆధ్వర్యంలో అనేక ప్రభుత్వ పాఠశాల అదనపు గదుల నిర్మాణ పనులకు ప్రత్యేక నిధులు మంజూరు చేయడం జరిగిందన్నారు. మున్సిపల్ కార్పొరేషన్ పాలక మండలి రూ.50లక్షల నిధులు మంజూరు చేశారన్నారు. ఎంతో కాలంగా ప్రభుత్వ పాఠశాలల్లో మరుగు దొడ్లు లేనందు వలన విద్యార్థులు ముఖ్యంగా చిన్నారి బాలికలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మరుగు దొడ్ల నిర్మాణం, వాటి నిర్వహణ కోసం మున్సిపల్ కార్పొరేషన్ సిబ్బందిని కేటాయించడం హర్షనీయమన్నారు. అదనపు గదుల నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేసి, అందుబాటులోకి తీసుకొని రావాలని కాంట్రాక్టర్లను ఆదేశించారు. అనంతరం పాఠశాల విద్యార్థులను విద్యా బోధన ఎలా ఉందనే విషయాన్ని అడిగి తెలుసుకున్నారు. పరీక్షల సమయాల్లో ఎంతో పట్టుదలతో చదవాలని విద్యార్థులకు సూచించారు. నేటి సమాజంలో ప్రతి ఒక్కరూ విద్యలో రాణించినప్పుడే సమాజం అభివృద్ధి చెందుతుందన్నారు. ప్రభుత్వ పాఠశాలల సమస్యల పరిష్కారం కోసం తన వంతు కృషి చేస్తున్నానని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

కబ్జాకు గురైన రోడ్డును పరిశీలించిన కార్పొరేటర్



నవతెలంగాణ- హయత్‌నగర్

మన్సూరాబాద్ డివిజన్ పరిధిలోని ఎల్లారెడ్డి కాలనీ, పవనగిరి కాలనీ, లక్ష్మీ భవాని కాలనీల లింకు రోడ్డు కబ్జాకు గురైన విషయాన్ని ఆయా కాలనీవాసులు కార్పొ రేటర్ కొప్పుల నర్సింహా రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. ఈ మేరకు ఆ రోడ్డును బుధవారం కార్పొరేటర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనుమతులు లేని లేఔట్లతో ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారని. అపార్ట్మెంట్ పర్మిషన్లకు వెళ్ళినప్పుడు ఒక లేఅవుట్ పర్మిషన్లు ఓసీలు రాగానే లేఔట్లు మారిపోతున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. అనుమతులు లేని లేఔట్లతో గతంలో రైన్ వాటర్ లైను ఈ రోడ్డు గుండా వేశామని, అపార్ట్మెంట్లకు త్రీఫేస్ హెచ్టి లైన్ ఈ రోడ్డు నుండే వెళ్లిందన్నారు. ఈ రోడ్డు నుండి దాదాపు 12 కాలనీలకు సంబంధించి ట్రంక్ లైన్ భూగర్భ డ్రైనేజీ వ్యవస్థ ఏర్పాటు చేయడానికి సర్వే అయి రూట్ మ్యాప్ ఇదే రోడ్ గుండా లైన్ వేయడానికి మంజూరైందన్నారు. దీంతో మరి కొన్ని రోజులలో పనులు ప్రారంభం చేయడానికి సిద్ధమవుతుండగా రోడ్డుకు అడ్డంగా గోడ నిర్మించి, రోడ్డును కబ్జా చేశారని మండిపడ్డారు. వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు. వెంటనే రోడ్డును పునరుద్ధరించాలని లేనిచో తానే స్వయంగా అడ్డుగా ఉన్న గోడను కూల్చివేస్తానని అధికారులను హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు లక్ష్మీ భవాని కాలనీ అధ్యక్షులు సత్యం, ఎల్లారెడ్డి కాలనీ అధ్యక్షులు శ్రీనివాస్, పవన్ గిరి కాలనీ అధ్యక్షులు హరినాథ్, నవీన్ రావు, మహమ్మద్ యాసీన్, కేదార్నాథ్, వెంకటరెడ్డి, విజయ్ పాల్గొన్నారు.

గాడ్గే బాబా వర్ధంతి



నవతెలంగాణ- నాగోల్

స్వచ్ఛభారత్ స్ఫూర్తి ప్రదాత సంత్ గాడ్గే బాబా 67 వర్ధంతిని నాగోల్ డివిజన్ సాయి నగర్ కాలనీలో తెలంగాణ గాడ్గే రజక సంఘం రాష్ట్ర అధ్యక్షులు పెద్దవూర బ్రహ్మయ్య, ఆదరణ చారిటబుల్ ట్రస్ట్ సంయుక్త ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా జీహెచ్ఎంసీ కార్మికులకు, వృద్ధులకు దుప్పట్లు పంపిణీ చేశారు. బీజేపీ రంగారెడ్డి జిల్లా మహిళా ఉపాధ్యక్షురాలు నందికొండ గీతారెడ్డి, బీఎస్‌రెడ్డి మాజీ కార్పొరేటర్ లక్ష్మీ ప్రసన్న గౌడ్, ఎమ్.వి. రావులు ముఖ్యఅతిథులుగా హాజరై.. గాడ్గే బాబా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గాడ్గే బాబా అనేక విద్యాలయాలు, కళాశాలలు, అనాథాశ్రమాలు, ధర్మశాలలు, గోశాలలు 150 పైగా నిర్మించారని గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో పగడాల ఎల్లయ్య, నాగిళ్ల యాదగిరి, పగడాల ఉమాపతి, పగిళ్ల వెంకటేష్, పున్నం రాములు, జూపల్లి రామకృష్ణ, చెరుకు ఉమేష్ గౌడ్, సిద్దాల అరవింద్ ఎం బాబుటి పిసిసి రాష్ట్ర ఆదివాసి గిరిజన వైస్ చైర్మన్ కె గాంధీ నాయక్ తదితరులు పాల్గొన్నారు.



ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పబ్లిక్ రిలేషన్ పీఆర్‌వో బోరెడ్డి అయోధ్యరెడ్డిని చక్రిపురం కాలనీ అధ్యక్షులు మొగిలి రాఘవరెడ్డి, ఇంద్రనగర్ కాలనీ అధ్యక్షులు బీవీయన్‌రెడ్డి, తదితరులు బుధవారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పూలబొకే అందజేసి శాలువాతో సన్మానించారు. నవతెలంగాణ, కాప్రా

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

8

మేడ్చల్-ఉప్పల్

గురువారం | డిసెంబర్ 21, 2023 | www.navatelangana.com

దాన కిశోర్‌ను కలిసిన టీఎన్జీవో రాష్ట్ర కన్వీనర్



నవతెలంగాణ-జవహర్‌నగర్

ఎంఏయూడీ ప్రిన్సిపల్ సెక్రటరీ దాన కిశోర్‌ను టీఎన్జీవో సంఘం రాష్ట్ర కన్వీనర్ ప్రభాకర్ యాదవ్ ఆధ్వర్యంలో ఉద్యోగులు బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఉద్యోగుల సమస్యలను వివరించారు. సానుకూలంగా స్పందించిన దాన కిశోర్ త్వరలోనే సమస్యలను పరిష్కరిస్తానని చెప్పారు. అనంతరం మున్సిపల్ ఉద్యోగులు మొక్కను అందజేసి సన్మానించారు. ఈ కార్యక్రమంలో టీఎన్జీవో సంఘం నాయకులు పాల్గొన్నారు.

సీసీ రోడ్డు పనులను పరిశీలించిన దేవేందర్‌రెడ్డి



నవతెలంగాణ-కాప్రా

ఓల్డ్ మల్లాపూర్‌లోని సంజయ్ పార్క్ వద్ద జరుగుతున్న సీసీ రోడ్డు పనులను కార్పొరేటర్ పన్నాల దేవేందర్‌రెడ్డి బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా పనుల్లో నాణ్యత ప్రమాణాలను పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జీహెచ్‌ఎంసీ డీఈ రూపా, ఏఈ శ్రవంతి, వర్క్ ఇన్‌స్పెక్టర్ భిక్షపతి, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

వార్డు కార్యాలయ నిర్మాణ పనులను పరిశీలించిన

కార్పొరేటర్ శాంతి సాయిజెన్ శేఖర్



నవతెలంగాణ-కాప్రా

నాచారంలో రూ.78 లక్షల వ్యయంతో నిర్మిస్తున్న నూతన వార్డు కార్యాలయం నిర్మాణ పనులను జీహెచ్‌ఎంసీ స్టాండింగ్ కమిటీ మెంబర్ నాచారం డివిజన్ కార్పొరేటర్ శాంతి సాయిజెన్‌శేఖర్ బుధవారం పరిశీలించారు. వార్డు కార్యాలయ నిర్మాణ పనులు దాదాపుగా పూర్తి అయినందున మిగతా రెండు ఫ్లోర్లకు ప్రతిపాదనలు తయారు చేయాలని అధికారులను ఆదేశించారు. కార్యాలయంలో లిఫ్ట్ సౌకర్యం ఏర్పాటు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ ఇంజనీర్ లింగారావు, బీఆర్‌ఎస్ నాయకులు భూపాల్ రెడ్డి, తుంగ తిరుపతి, రామకృష్ణ, కట్ట బుచ్చన్న గౌడ్, నర్సింగ్‌రావు, సాయిబాబా, ప్రేమ్‌కుమార్, భాను, గణేష్, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా శ్రీధర్బారన్యేశ్వరా స్వామి వారి

శనిపేయర్చి ఫెస్టివల్ వేడుకలు



- లక్షన్నర మందికి అన్నదానం చేసిన సోలిస్ ఐ కేర్ నిర్వాహకులు నందనంపాటి రామాంజనేయులు

నవతెలంగాణ-కాప్రా

పాండిచ్చేరిలోని కరాయికల్ జిల్లా తిరునల్లార్‌లోని శ్రీ ధర్బారన్యేశ్వరా స్వామి దేవస్థానం శ్రీశనేశ్వరా భగవాన్ స్థలంలో మంగళ, బుధవారాల్లో శనిపేయర్చి ఫెస్టివల్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా హైదరాబాద్ ఈసీఐఎల్ చౌరస్తాలోని సోలిస్ 'ఐ' కేర్ హాస్పిటల్స్ ప్రయివేట్ లిమిటెడ్, తులసమ్మ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో సంయుక్తంగా లక్ష 50 వేల మందికి అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి శాసనసభ్యులు అరికపూడి గాంధీ, సోలిస్ కంటి ఆస్పత్రి చైర్మెన్ రాము, మాజీ లేబర్ కమిషనర్ శ్రీనివాస్, వీహెచ్‌పీ ఇన్‌చార్జి రాఘవులు, ప్రముఖ పారిశ్రామిక వేత్తలు ముప్పవరపు సురేష్‌బాబు, భరత్ షా (బెల్జియం), సురేష్, ప్రముఖ ఆడిటర్ శివరాం, హెల్త్ అడ్డా హాస్పిటల్స్ కోటేశ్వర్ రావు, మాజీ కార్పొరేటర్ కొత్త రామారావు, సోలిస్ కంటి సిబ్బందితో పాటు వెయ్యి మంది వాలంటీర్లు పాల్గొన్నారు. రెండు రోజులుగా ఈ అన్నదాన కార్యక్రమం నిర్విరామంగా పాండిచ్చేరి ప్రభుత్వ అధికారుల సహకారంతో నిర్వహిస్తున్నారు. పోలీస్ అధికారులు విజయేందర్‌రెడ్డి, చంద్రశేఖర్, గజేందర్ తదితరులు బ్రహ్మోత్సవాల నిర్వహణకు సహకరించాలని తెలిపారు. ఈ సందర్భంగా శేరిలింగంపల్లి శాసనసభ్యులు అరికపూడి గాంధీ మాట్లాడుతూ.. శనిపేయర్చి ఫెస్టివల్ సందర్భంగా లక్షలాది మందికి అన్నదాన కార్యక్రమం చేపట్టిన సోలిస్ 'ఐ' కేర్ నిర్వాహకులు నందనంపాటి రామాంజనేయులు అభినందించారు.

మంత్రి శ్రీధర్ బాబును కలిసిన నాయకులు



నవతెలంగాణ-కాప్రా

రాష్ట్ర కాబినెట్ మినిస్టర్ ఫర్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ కమ్యూనికేషన్స్ ఎలక్ట్రనిక్స్ అండ్ ఇండస్ట్రీ కామర్స్ మంత్రి శ్రీధర్‌బాబును కాంగ్రెస్ కాప్రా డివిజన్ నాయకలు పోలేగౌని శ్రావణ్‌కుమార్ గౌడ్, కాంటెస్టెడ్ కార్పొరేటర్ పోలపాక అంజయ్య, మైనార్టీ నాయకులు ఎండీ. అహ్మద్, జానీ బుధవారం కలిశారు. ఈ సందర్భంగా మంత్రికి పూలబొకే అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

పేద కుటుంబాలకు చేయూతనివ్వాలి



- మేయర్ మేకల కావ్య

నవతెలంగాణ-జవహర్‌నగర్

పేద కుటుంబాలకు చేయూత అందించి ఆదుకోవాలని మేయర్ మేకల కావ్య అన్నారు. జవహర్‌నగర్ కార్పొరేషన్‌లోని వికలాంగుల కాలనీకి చెందిన దివ్యాంగురాలైన సుగుణ కూతురు కౌసల్య వివాహానికి బుధవారం మేయర్ కావ్య రూ.5 వేలు ఆర్థిక సాయం అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ..ఆపదలో ఉన్నవారిని ఆదుకుంటునే ఆత్మభిమానం మరింత పెరుగుతుందన్నారు. ప్రతి ఒక్కరూ సాయం చేసే గుణాన్ని అలవర్చుకోవాలని కోరారు.

పుస్తె మెట్టెలు అందజేసిన డిప్యూటీ మేయర్ దంపతులు

డిప్యూటీ మేయర్ రెడ్డిశెట్టి నాగరా జి శ్రీనివాసులు దంపతులు సుగుణ కుమార్తె కౌసల్య పెండ్లికి పుస్తే మట్టెలు అందజేశారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు బూడిద వెంకటేష్, సవితాగౌడ్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సుగుణ మాట్లాడుతూ.. తన కూతురు వివాహానికి ఆదుకున్నందుకు హృదయ పూర్వక కృతజ్ఞతుల తెలిపారు.



పార్లమెంట్ ఎన్నికలకు సర్వం సిద్ధం చేయాలి

- మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ గౌతమ్



నవతెలంగాణ-సిటీబ్యూరో

రాబోయే పార్లమెంటు ఎన్నికల కోసం అన్ని విధాలుగా సన్నద్ధం కావాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ సూచించారు. బుధవారం సాయంత్రం జిల్లా కలెక్టర్లు, ఆయా నియోజకవర్గాల రిటర్నింగ్ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష జరిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ గౌతమ్ వీడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడుతూ పెండింగ్ దరఖాస్తులను పరిష్కరించేందుకు ప్రత్యేక దృష్టిని కేంద్రీకరిస్తున్నామని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్‌రాజ్ దృష్టికి తెచ్చారు. నియోజకవర్గాల వారీగా ప్రతిరోజూ తాను సంబంధిత రిటర్నింగ్ అధికారులతో సమీక్షిస్తున్నానని, ఈ నెల 25వ తేదీ లోపు అన్ని దరఖాస్తులను పరిష్కరిస్తామని తెలిపారు. ఎన్నికల కమిషన్ ఆదేశాలను తప్పకుండా పాటిస్తూ అధికారులకు అవసరమైన ఆదేశాలు జారీ చేస్తున్నామని, ఎన్నికల విధులు నిర్వహించడంలో ఎప్పటికప్పుడు సమీక్షలు, సమావేశాలు నిర్వహిస్తున్నాం అని తెలిపారు. అనంతరం కలెక్టర్ అధికారులతో మాట్లాడుతూ ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల తరహాలోనే పార్లమెంటు ఎన్నికలను కూడా ప్రశాంత వాతావరణంలో, సాఫీగా నిర్వహించేలా అవసరమైన అన్ని ఏర్పాట్లు చేపట్టాలని సూచించారు. పార్లమెంటు నియోజకవర్గం పరిధిలోని ఒక్కో అసెంబ్లీ సెగ్మెంట్ వారీగా నిర్వహణపరమైన ఏర్పాట్లపై దృష్టిని కేంద్రీకరించాలని, ఈ నెలాఖరు నాటికి నిర్దేశించిన అంశాలతో కూడిన వివరాలను సిద్ధం చేసుకోవాలన్నారు. ఓటరు జాబితా పక్కాగా ఉండాలని, మార్పులు, చేర్పుల కోసం వచ్చే దరఖాస్తులను వెంట వెంటనే పరిశీలిస్తూ త్వరితగతిన పరిష్కరించాలని, ఎట్టి పరిస్థితుల్లోనూ పెండింగ్‌లో పెట్టకూడదన్నారు. ఓటరు జాబితాలో ఇంకనూ ఎక్కడైనా చిరునామా లు, అస్పష్టమైన ఫొటోలు ఉంటే జాబితాను క్షుణ్ణంగా పరిశీలిస్తూ అలాంటి వాటిని సవరించాలన్నారు. 2024 జనవరి 1వ తేదీ నాటికి 18 ఏండ్లు పూర్తి చేసుకుంటున్న వారందరూ ఓటరుగా పేరు నమోదు చేసుకునేలా విస్తృత చర్యలు చేపట్టాలన్నారు. కౌంటింగ్ కేంద్రాలు, స్ట్రాంగ్ రూంలను ఖరారు చేయాలని, నిబంధనలకు అనుగుణంగా అన్ని సదుపాయాలు అందుబాటులో ఉండేలా చూసుకోవా లని, భద్రతా పరమైన అంశాలకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను గుర్తిస్తూ, నివేదికలు సమర్పించాలన్నారు. ఈ వీసీలో అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి, జిల్లా రెవెన్యూ అధికారి హరిప్రియ, ఈఆర్వోలు, ఎన్నికల అధికారులు పాల్గొన్నారు.

వినియోగదారులను దోచుకుంటున్న

ఆర్టీసీ క్రాస్ రోడ్ థియేటర్లు



- వినియోగదారుల హక్కుల సంస్థ రాష్ట్ర అధ్యక్షులు రామగిరి హరిబాబు

నవతెలంగాణ-సిటీబ్యూరో

ఆర్టీసీ క్రాస్ రోడ్డులోని సినిమా థియేటర్లు వినియోగదారులను దోచుకుంటున్నాయని వినియోగ దారుల హక్కుల సంస్థ రాష్ట్ర అధ్యక్షులు రామగిరి హరిబాబు అన్నారు. హరిబాబు సీఆర్వో సంస్థ సభ్యులతో కలిసి ఆర్టీసీ క్రాస్ రోడ్డులోని దేవీ 70 ఎంఎం థియేటర్‌పై ఫిర్యాదు చేశారు. సినిమా చూడ్డానికి వచ్చిన వినియోగదారులు ఇంటర్ వెల్ సమయంలో క్యాంటీన్‌లో కొనుగోలు చేసే సమయంలో కూల్ డ్రింక్, ఇతర తిను పదార్థాలపై ఎమ్మార్పీ కంటే అధికంగా వసూలు చేస్తున్నారని సాక్షాదారులతో సహా డిపార్టుమెంట్ ఆఫ్ లీగల్ మెట్రాలజీ హైదరాబాద్ సిటీ కంట్రోలర్ సిద్ధార్థ కుమార్‌కి ఫిర్యాదు చేశారు. తక్షణమే సిద్ధార్థ్ కుమార్ ఫిర్యాదుపై సానుకూలంగా స్పందించి సంబంధిత అధికారులకు థియేటర్‌పై చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా హరిబాబు మాట్లాడుతూ ప్రభుత్వాలు నిర్ణయించిన ఎమ్మార్పీ ధరల కంటే ఎక్కువ చార్జీ వసూలు చేయడం లీగల్ మెట్రాలజీ యాక్ట్ 2009 ప్రకారం చట్టరీత్యా నేరమన్నారు. వినియోగదారులు ఇలాంటి మోస పూర్వక కార్యకలాపాలకు గురవద్దని, కొనుగోలు విషయంలో జాగ్రత్త ఊహించి ఎమ్మార్పీ కంటే ఎక్కువ చార్జీ చేస్తున్న యజమాన్యాన్ని ప్రశ్నించాలని కోరారు. తమ సంస్థ అనుక్షణం వినియోదారుల పరిరక్షణ కోసం పని చేస్తుందన్నారు. వినియోదారుల రక్షణకు సలహాలు, సూచనల కోసం సంస్థను సంప్రదించొచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంస్థ రాష్ట్ర ఉపాధ్యక్షులు గుడపర్తి శివకుమార్, వల్లాల రమేష్, రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ కాసు రాజు, గ్రేటర్ హైదరాబాద్ ఉపాధ్యక్షులు తాండ్ర రమేష్ పాల్గొన్నారు.

ఉత్తేజభరితమైన సంగీతంతో లైవ్ కాన్సర్ట్

- సంగీత ప్రియులను ఆకట్టుకున్న ఆహ్వానం రిసార్ట్



నవతెలంగాణ-సిటీబ్యూరో

సంగీత ప్రియులను మత్తెక్కించే సంగీతంతో టుబోర్గ్ ప్రెజెంట్స్ "కింగ్ న్యూ లైఫ్" లైవ్ కాన్సర్ట్ కింగ్స్ ఇండియా టూర్-2023 గండిపేట్‌లోని ఆహ్వానం రిసార్ట్‌లో జరిగింది. ఈ ఈవెంట్‌కు సుమారు 6వేల మంది ఉత్సాహభరితమైన సంగీత ప్రియులు హాజరయ్యారు. మరపురాని బీట్‌లతో "తు వేక్ దేఖ్లే," "మాన్ మేరీ జాన్," "తూ జానా నా పియా," "సర్కారే, వంటి కింగ్స్ టాప్ సాంగ్స్‌తో మంచి సంగీతాన్ని ఆస్వాదించారు. హాస్పిటాలిటీ పరిశ్రమలో ట్రెండ్‌సెట్టింగ్ విధానానికి పేరుగాంచిన ఆహ్వానం రిసార్ట్ ప్రత్యక్ష సంగీత కచేరీని నిర్వహించడానికి సరైన వేదికగా నిరూపించబడింది. ఆహ్వానం రిసార్ట్, వజ్ర ఈవెంట్స్ వ్యవస్థాపకుడు అరుణ్, గ్రాండ్ లైవ్ కాన్సర్ట్‌లు, ఇతర ముఖ్యమైన ఈవెంట్‌లను నిర్వహించడానికి ఆహ్వానం రిసార్ట్‌ను కొత్త హబ్‌గా మార్చడం పట్ల సంతోషాన్ని వ్యక్తం చేశారు. అత్యున్నత స్థాయి సౌకర్యాలు, సేవలను అందించడానికి, అతిథులకు అసాధారణమైన అనుభవాన్ని అందించడంలో రిసార్ట్ యొక్క నిబద్ధతను వివరించారు. ఆహ్వానం రిసార్ట్ పుట్టిన రోజులు, సంగీత వేడుకలు, గెట్-టూ గెదర్‌ల కోసం ట్రెండింగ్ స్టూడియో కాన్సెప్ట్ వేదికగా మారింది. రిసార్ట్ సీటింగ్ కస్టమైజ్డ్ కుర్చీలను అందిస్తుంది.

శబరిమలై బయలుదేరిన అయ్యప్ప స్వాములు



నవతెలంగాణ-శామీర్‌పేట

తూంకుంట మున్సిపల్ పరిధిలోని దేవరయాంజాల్‌లో 17 మంది అయ్యప్ప స్వాములు 41 రోజులుగా దీక్ష చేపట్టి అత్యంత భక్తి శ్రద్ధలతో పూజలు నిర్వహించారు. బుధవారం దేవరయాంజా ల్‌లోని శ్రీసీతా రామచంద్ర స్వామి ఆలయంలో ఘనపురం రాజు (గురుస్వామి) ఆధ్వర్యంలో మిర్యాలకర్ హుస్సేన్, బర్ల నరేందర్ రెడ్డి, కంచికంట్ల మహేందర్, ఎ. సాగర్, మణిగోండ మధు, మణిగోండ నరేష్, మణిగోండ సాగర్, మణిగోండ సాయి, మణిగోండ వంశీ, జూపల్లి శ్యామ్, ప్రవీణ్, ఘనపురం గణేష్, జీడిపల్లి యాదగిరి, యానాద్రి, గోవింద్, గరక రాజు, స్వాములకు సత్యం (గురుస్వామి) ఇరుముడులు కట్టగా బస్సులో శబరిమలై యాత్రకి బయలుదేరి వెళ్లారు. ఈ కార్యక్రమంలో గురుస్వాములు వలందాస్ మురళీగౌడ్, బాలింగ్ నాగేష్ గౌడ్, ఆకుల సత్యప్రభు, శివలింగారి మహేష్ గౌడ్, కౌడే వెంకటేష్, రంగప్పగారి నారాయణ గౌడ్, నానిగళ్ల హరి గోపాల్, తూంకుంట మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షులు భీమిడి జైపాల్ రెడ్డి, బీజేపీ మున్సిపల్ అధ్యక్షులు పట్నం నర్సింహ్మారెడ్డి, కాంగ్రెస్ మున్సిపల్ బీసీసెల్ అధ్యక్షులు పెండం లక్ష్మీనారాయణ, నాయకులు రంగప్పగారి నాగరాజు గౌడ్, తలగామ దర్శన్, కొండం నాగేశ్ గౌడ్, మున్సిపల్ ఎన్.ఎస్.యూ.ఐ అధ్యక్షులు పెండం సాయి మనీష్ తదితరులు పాల్గొన్నారు.

విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీని కలిసిన

కాటేపల్లి జనార్ధన్‌రెడ్డి, పీఆర్టీయూ ప్రతినిధులు



నవతెలంగాణ-శామీర్‌పేట

విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీగా బుర్రా వెంకటేశంగౌడ్ (ఐఏఎస్) బాధ్యతలు చేపట్టిన సందర్భంగా బుధవారం ఆయనను సెక్రటరీయెట్‌లో మాజీ శాసన మండలి ఫ్లోర్ లీడర్ కాటేపల్లి జనార్ధన్‌రెడ్డి ఆధ్వర్యంలో పీఆర్టీయూ ప్రతినిధులు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా 317 జీ.వో ద్వారా ఇతర జిల్లాలకు వెళ్లిన ఉపాధ్యాయులకు న్యాయం చేయాలని కోరారు. ఉన్నత పాఠశాలలో ఉన్నతి కార్యాక్రమాన్ని సరళతరం చేయాలని కాటేపల్లి జనార్ధన్‌రెడ్డి కోరారు. ఈ కార్యక్రమంలో పీఆర్టీయూ రాష్ట్ర అధ్యక్షుడు యం.చెన్నయ్య, ప్రధాన కార్యదర్శి సుంకరి భిక్షం గౌడ్, మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా అధ్యక్షులు టి.శ్రీధర్, జిల్లా ప్రధాన కార్యదర్శి రామిడి వెంకట్రా మ్‌రెడ్డి, మల్కాజిగిరి మండల అధ్యక్షులు యం.శ్రీనివాస్‌రావు పాల్గొన్నారు.

డుమ్మా ఉపాధ్యాయులకు నోటీసులు!

- ఏండ్ల తరబడి విధులకు గైర్హాజరు
- తొమ్మిది మంది టీచర్లకు డీఈవో నోటీసులు
- 30లోగా సమాధానం ఇవ్వాలని ఆదేశాలు
- లేదంటే తొలగించేందుకు చర్యలు



నవతెలంగాణ- సిటీబ్యూరో

హైదరాబాద్ జిల్లాలో బడులకు హాజరుకాని ఉపాధ్యాయులపై వేటుకు రంగం సిద్ధమైంది. సమాచారం ఇవ్వకుండా విధులకు గైర్హజరవుతున్న టీచర్ల విషయంలో కఠిన చర్యలు తీసుకోవాలని విద్యాశాఖ నిర్ణయించింది. జిల్లాలో కొన్నేండ్లుగా తొమ్మిది మంది సెకండరీ గ్రేడ్ టీచర్స్(ఎస్జీటీ) ఉర్దూ మీడియం ఉపాధ్యాయులు విధులకు దూరంగా ఉంటున్నట్టు ఆ శాఖ గుర్తించింది. ఈ మేరకు వారందరికి షోకాజు నోటీసులు జారీ చేసింది. ఈ నెల 30లోపు రాతపూర్వకంగా వివరణ ఇవ్వాలంటూ సదరు నోటీసులో పేర్కొంది. ఇందులో భాగంగా జిల్లాలో సమాచారం ఇవ్వకుండా దాదాపు 21 ఏండ్లుగా ఒక్క టీచర్ విధులకు దూరంగా ఉండగా.. మరోక టీచర్ 17 ఏండ్లుగా ఎలాంటి సమాచారం ఇవ్వకుండా విధులకు గైర్హాజరవుతున్నారు. 15ఏండ్ల నుంచి పదేండ్లకుపైగా మిగతా ఉపాధ్యాయులు విధులకు హాజరు కావడం లేదు. వీరి గురించి ఎలాంటి సమాచారం లేదు. ప్రస్తుతానికి వీరికి విద్యాశాఖ షోకాజ్ నోటీసులు జారీ చేసి వారి నుంచి వివరణ కోరింది. ఇదిలావుంటే అయిదేండ్లకుపైగా సమా చారం ఇవ్వకుండా విధులకు దూరంగా ఉన్నవారిని క్లాసిఫికేషన్, కంట్రోల్ అండ్ అప్పీల్(సీసీఏ) నిబంధనల ప్రకారం తొలగించే అవకాశముంది. గడువులోపు వివరణ ఇవ్వని వారిని ఈ నిబంధనలు అనుసరించి తొలగించేందుకు అధికారులు కసరత్తు చేస్తున్నట్టు తెలుస్తోంది.

ఆ తొమ్మిది మంది వీరే..!

జిల్లాలో ఒక్క రోజు కాదు రెండు రోజులు కాదు ఏకంగా 20 ఏండ్లకుపైగా ఓ ప్రభుత్వ స్కూల్ టీచర్ సమాచారం ఇవ్వకుండా విధులకు దూరంగా ఉండడం విశేషం. సైదాబాద్ రేంజ్-1 చంచల్‌గూడా జీపీఎస్‌లో ఎస్జీటీ టీచర్‌గా ఉన్న నాహీద్ ఫతీమ 2002 నుంచి విధులకు దూరంగా ఉన్నారు. అలాగే బండ్లగూడ మండల్-1 భవాని నగర్-2 జీపీఎస్ ఎస్జీటీ టీచర్‌గా ఉన్న హుమేరా ఫాతిమ దాదాపు 12 ఏండ్లుకుపైగా అంటే 2005 నుంచి పాఠశాల విధులకు గైర్హాజరవుతున్నారు. షేక్‌పేట్ మండల్ హకీంషానగర్ జీపీఎస్ స్కూల్‌కు చెందిన ఉపాధ్యాయురాలు షబానా మలిక్ (ఎస్జీటీ), ఇదే మండల నుంచి ఇబ్రహీంనగర్(ఉర్దుమీడియం) జీపీఎస్(ఎస్జీటీ) ఫర్హానా జబీన్, బండ్లగూడ మండల్-2, ఘాజీ-ఏ-మిల్లత్ కాలనీ, కందికల్ గేటు (ఉర్దుమీడియం) జీబీపీఎస్(ఎస్జీటీ) హూర్ బానూ 2006 నుంచి డ్యూటీకి హాజరు కావడం లేదు. అదేవిధంగా బండ్లగూడ-2 బార్కాస్ మైసారం జీజీపీఎస్ పాఠశాలకు చెందిన షాజియా ఖానం(ఎస్జీటీ) 2011 నుంచి, బండ్లగూడ జోన్ తబేలా డోంగర్ సింగ్ జీహెచ్‌ఎస్‌కు చెందిన మైమూన నాజ్ 2012 నుంచి విధులకు దూరంగా ఉన్నారు. అలాగే 2013 నుంచి బండ్లగూడ-1 భవానీనగర్-1 జీపీఎస్‌కు చెందిన సిద్దిఖా ఖలీల్(ఎస్జీటీ), బహుదూరపుర తీగలకుంట నెం-2(ఉర్దుమీడియం) జీపీఎస్‌కు చెందిన ఖలీదా అర్జుముండ్(ఎస్జీటీ) పాఠశాల విధులకు హాజరు కావడం లేదు. ఇకపోతే జిల్లాలో ఇన్నేండ్లుగా తొమ్మిది మంది ఉపాధ్యాయులు సెలవుల్లో ఉంటుంటే విద్యాశాఖ అధికారులు ఏం చేస్తున్నారని, విద్యార్థులకు పాఠాలు చెప్పాల్సిన టీచర్లు ఇలా బడులకు ముఖం చాటేస్తే ఎలా అని విద్యార్థుల తల్లిదండ్రులు ప్రశ్నిస్తున్నారు. ఇది విద్యాశాఖ అధికారుల అలసత్వానికి నిదర్శనమని వారు ఆరోపిస్తున్నారు. కనీసం ఇప్పటికైనా ఇలాంటి వారి విషయంలో కచ్చితమైన చర్యలు తీసుకుంటేనే మరోకరు ఇలా చేయకుండా ఉంటారని విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయ సంఘాల నేతలు చెబుతున్నారు.

నిబంధనలు ఇలా..

ఉపాధ్యాయులు దీర్ఘకాలిక సెలవుల్లో వెళ్లలనుకుంటే నిబంధనల ప్రకారం ముందుగా సంబంధిత అధికారుల నుంచి అనుమతి తీసుకోవాల్సి ఉంటుంది. ఇందులో విదేశాలకు వెళ్లే వారికి ఆరు నెలల పాటు అనుమతి ఉంటుంది. ఆరు నెలల వరకు సెలవులను విద్యాశాఖ పాఠశాల సంచాలకులు నుంచి తీసుకోవాలి. ఐదేండ్ల వరకు అనుమతి పొందాలంటే ప్రభుత్వ అనుమతి తప్పనిసరి. ఇందుకు సంబంధించి సంబంధిత అధికారుల నుంచి నిరభ్యంతర పత్రం(ఎన్‌వోసీ) వస్తే సెలవు మంజూరయ్యాక విధులకు గైర్హా జరయ్యేందుకు అవకాశం ఉంటుంది. కాని కొందరు టీచర్లు మాత్రం ఎటువంటి అనుమతి లేకండానే పాఠశాలలకు గైర్హాజరవుతున్నారు. మరికొందరు సరైన కారణాలు చెప్పకపోవడం, ఇంతకంటే ఎక్కువ వేతనం వచ్చే ఉద్యోగం దొరకడం వంటి కారణాలతో సమాచారం ఇవ్వడం లేదు. ఇలా అనేక కారణాలతో ఉపాధ్యాయులు పాఠశాలలకు దీర్ఘకాలికంగా గైర్హాజరవుతున్నారు. అయితే ఏడాది వరకు విధులకు హాజరు కాని వారిని వెంటనే విద్యాశాఖ అధికారులు గుర్తించి షోకాజ్ నోటీసులు జారీ చేసి చర్యలు తీసుకుంటే ఇలాంటివి మరోసారి పునరావృతం కాకుండా ఉంటాయి. అధికారులు ఆ దిశగా చర్యలు చేపడుతారో లేదో వేచిచూడాలి.



ఎమ్మెల్సీ, బీఆర్ఎస్ మేడ్చల్ జిల్లా అధ్యక్షులు శంభీపూర్ రాజుని జిల్లా పరిధిలోని పలు ప్రాంతాలకు చెందిన ప్రజాప్రతినిధులు, పార్టీ కుటుంబ సభ్యులు, ప్రజలు బుధవారం శంభీపూర్ కార్యాలయంలో కలిశారు. సమస్యలను పరిష్కరించాలని కోరగా సానుకూలంగా స్పందించారు.

నవతెలంగాణ-దుండిగల్

అయ్యో పాపం.. ఎంత పని చేసింది విధి

నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

జీడిమెట్ల పోలీస్ స్టేషన్ పరిధిలో కన్నీటి విషాద ఘటన బుధవారం వెలుగు చూసింది. వివరాల్లోకి వెళితే... చింతల్ లో నివాసముంటున్న రాధాకుమారి (45) అనారోగ్యం సమస్యతో 3 రోజుల క్రితం మృతి చెందినట్లు తెలుస్తుంది. కాగా ఇంట్లో నివసిస్తున్న తన సోదరుడికి, తల్లికి మతిస్థిమితం లేకపోవడంతో ఆమె చనిపోయిందన్న విషయాన్ని గ్రహించలేకపోయారు. 3 రోజులుగా శవాన్ని కదిలిస్తూ ఉండిపోయింది కుటుంబం. అంత్యక్రియలు చేయకుండా కుళ్ళిన శవంతో సహజీవనం చేస్తోంది. వాసన రావడంతో స్థానికులు గమనించి పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు వచ్చి తలుపులు తెరవడంతో విషయం వెలుగులోకి వచ్చింది. కుటుంబ సభ్యులకు మతిస్థిమితం సరిగా లేదని గుర్తించారు. కుళ్లిన శవంతో జీవితం గడుపుతున్న మతిస్థిమితం లేని కుటుంబ సభ్యులను చూసి కాలనీవాసులు కన్నీటి పర్యంతమయ్యారు.

సీఎం రేవంత్ రెడ్డికి వినతి



- బస్సు డిపో, సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్, గురుకుల పాఠశాల, మంజూరు చేయించాలి

నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం జగద్గిరిగుట్ట డివిజన్, జగద్గిరిగుట్ట హెచ్ఎంటీ ఖాళీ స్థలంలో ఆర్టీసీ డిపో, ప్రభుత్వ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్‌తోపాటు మంజూరైన గురుకుల పాఠశాలకు స్థలం కేటాయించి నిర్మించాలని ఐఎన్‌టీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గూడ ఐలయ్య, మాజీ కౌన్సిలర్ గూడ వరమ్మలు కోరారు. ఈ మేరకు రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం బడుగు బలహీన వర్గాల ప్రభుత్వము అన్నారు. జగద్గిరిగుట్ట ఆర్టీసీ డిపో లేనందువలన అనేక ప్రమాదాలు జరుగుతున్నాయని సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ పనులను వెంటనే చేపట్టాలని, మంజూరైన గురుకుల పాఠశాలలో శామీర్పేట నుండి తిరిగి జగద్గిరిగుట్టకు గుట్టకు తీసుకువచ్చింది భవనాలు నిర్మించాలని విజ్ఞప్తి చేశారు. దీనికి స్పందించిన సీఎం. రేవంత్ రెడ్డి సంబంధిత అధికారులకు ఆదేశించారు. వెంటనే ఆర్టీసీ డిపో, జూనియర్ కాలేజీ, గురుకుల పాఠశాల ఈ పాటకు త్వరలోనే చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

పలు ప్రాంతాల్లో ఘనంగా క్రిస్మస్ వేడుకలు



నవతెలంగాణ-దుండిగల్

గుండ్ల పోచంపల్లిలోని సెయింట్ అంథోనీ ఇంటర్నేషనల్ స్కూల్‌లో క్రిస్మస్ వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రెవరెండ్ ఫాదర్, వినీత్ హాజరై విద్యార్థులకు క్రీస్తు పుట్టుక క్రిస్మస్ గురించి చక్కటి సందేశాన్ని అందించారు. ఏసుక్రీస్తు ఈ భూలోకానికి ప్రేమ, శాంతి, సంతోషంను అందించడానికి వచ్చారని, క్రీస్తు పుట్టుకను ప్రపంచవ్యాప్తంగా పండుగ దినోత్సవంగా జరుపుకుంటారని తెలిపారు. ఏసుక్రీస్తు సర్వలోక పాపములు హరిస్తానికి భూలోకానికి వచ్చారని తెలిపారు. ఏసుక్రీస్తు పుట్టుక ద్వారా లోకానికి రక్షణ వచ్చిందని అన్నారు. అనంతరం పాఠశాల ఆవరణలో విద్యార్థులు జీసస్ పుట్టుక ప్రతిబింబించేలా నాటక ప్రదర్శన, మధురమైన పాటలు, నృత్య ప్రదర్శన, క్రిస్మస్ తాత వేషధారణ చిన్నారుల స్కిట్ వేషధారణ చూపరులను ఎంతగానో ఆకట్టుకుంది. విద్యార్థులతో కలిసి కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ ఎస్.పి సుందర , రాజు, సరిత, పాఠశాల ప్రిన్సిపాల్ దయానా, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

కేపీహెచ్‌బీ: జెఎన్‌టీయూహెచ్ యూనివర్సిటీలో క్రిస్మస్ సంబరాలు బుధవారం ఘనంగా నిర్వహించారు. యూనివర్సిటీ విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలతో, లైవ్ మ్యూజిక్‌తో, స్కిట్స్‌తో, యేసు క్రీస్తు పాటలతో సందడి చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జేఎన్‌టీయూహెచ్ యూనివర్సిటీ రిజిస్టర్ ప్రొఫెసర్ మంజూర్ హుస్సేన్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి సంవత్సరం మా యూనివర్సిటీలో మతసమరస్యం లేకుండా, కులాలకు, మతాలకు అతీతంగా అందరు విద్యార్థులు క్రిస్మస్ పండుగను జరుపుకుంటారన్నారు. జెఎన్‌టీయూహెచ్ యూనివర్సిటీలో పని చేస్తున్నా ప్రొఫెసర్లకు, విద్యార్థులు అందరికీ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమానికి స్పీకర్‌గా వచ్చిన రెహోబోథ్ ప్రార్థన మందిరం దైవ సేవకులు బ్రదర్ హగ్గయి మాట్లాడుతూ దైవ ప్రవచనాలు ఏసుక్రీస్తు జన్మ గురించి, సువార్త సందేశం ఇచ్చారు. తదనంతరం జెఎన్‌టీయూ హెచ్ క్రిస్మస్ స్పెషల్ కేక్‌ని కట్ చేశారు. కేకులు పంచుకుంటూ సంతోషం వ్యక్త పరిచారు. ఈ కార్యక్రమంలో కేపీహెచ్‌బీ ఎస్ఐ శ్రీలత రెడ్డి, జేఎన్‌టీయూ హెచ్ యూనివర్సిటీ డైరెక్టర్ ఆఫ్ ఫారిన్ రిలేషన్స్ ప్రొఫెసర్ వసుమతి, ఏపీ టెక్నికల్ బోర్డు మాజీ సెక్రటరీ ప్రొఫెసర్ సుధీర్ ప్రేమ్ కుమార్, జేఎన్‌టీయూహెచ్ యూనివర్సిటీ స్పోర్ట్స్ సెక్రటరీ ప్రొఫెసర్ దిలీప్, నాన్ టీచింగ్ స్టాఫ్ ప్రధాన కార్యదర్శి జకరయ్య, యూనివర్సిటీ స్టూడెంట్ లీడర్స్



ఎరవెల్లి జగన్, భారీ సంఖ్యలో 700పైగానే విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

కుత్బుల్లాపూర్: ఈనెల 21,23న సుభాష్ నగర్ డివిజన్ పరిధిలోని సూరారం కాలనీ, సుభాష్ నగర్, ఎస్ఆర్ నాయక్ నగర్‌లలో నిర్వహించనున్న సెమీ క్రిస్మస్ వేడుకలలో పాల్గొనవలసిందిగా మాజీ కార్పొరేటర్ జి సురేష్ రెడ్డిని క్రిస్టియన్ పెద్దలు కలిసి ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ సందర్భంగా ఆహ్వాన పత్రిక అందజేసినందుకు వచ్చిన క్రిస్టియన్ పెద్దలకు, సోదరులకు స్వాగతం పలికి, క్రిస్మస్ వేడుకల గురించి అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో దేవా, మణి ,రాజు పలు చర్చిల పాదర్లు తదితరులు పాల్గొన్నారు.



నియోజకవర్గ ప్రజలకు అండగా ఉంటా



- కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి బండి రమేష్

నవతెలంగాణ-కూకట్‌పల్లి/కేపీహెచ్‌బీ

ప్రజా సమస్యలను పరిష్కరించేందుకు తాను ఎప్పుడు ముందుంటానని కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి బండి రమేష్ అన్నారు. బుధవారం తన పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ కూకట్‌పల్లి ఇన్‌చార్జిగా నియమితులైన సందర్భంగా, నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని ఆయనకు ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా బండి రమేష్ మాట్లాడుతూ.. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కూకట్‌పల్లి నియోజకవర్గం ఇన్‌చార్జి బాధ్యతలు అప్పగించినందుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అధికారంలోకి వచ్చేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన వంతు ఎంతో కృషి చేశారని ఈ సందర్భంగా కొనియాడారు. ఆయన సారథ్యంలో తాము పనిచేసేందు కు ఎంతో గర్వంగా ఉందని పేర్కొన్నారు. అనంతరం సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకురాలు రేష్మ పుట్టినరోజు వేడుకలు నిర్వహించారు. రేష్మ పుట్టిన రోజు సందర్భంగా కేకు కట్ చేసి ఘనంగా సన్మానించారు. ఎక్స్ వైస్ చైర్మెన్ లక్ష్మయ్య, అశోక్, రాజశేఖర్ రెడ్డి, వినయ్ ముదిరాజ్, రేష్మ, పఠాన్, ఇమ్రాన్, అక్బర్, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

ప్రభుత్వ కార్యాలయాల్లో సీఎం చిత్రపటాన్ని ఏర్పాటు చేయాలి



నవతెలంగాణ-దుండిగల్

తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ టీపీసీసీ అధ్యక్షులు ఎనుముల రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రిగా కొలువుదీరిన నేపథ్యంలో అన్ని ప్రభుత్వ కార్యాలయాలలో ముఖ్యమంత్రి చిత్రపటాన్ని చేసే విధంగా అధికారులు చర్యలు చేపట్టాలని కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ మైనారిటీ సెల్ అధ్యక్షులు ఎండి. అక్బర్ తెలిపారు. ఈ మేరకు బుధవారం దుండిగల్ మండల తాసిల్దార్ కార్యాలయంలో ఎమ్మార్వో సుచరితను కలిసి ఎండి. అక్బర్ నేతృత్వంలో ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి చిత్రపటాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు రాహుల్, హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

మున్సిపల్ వనరులను సద్వినియోగించుకోవాలి

- మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ గౌతమ్

నవతెలంగాణ-దుండిగల్



కుత్బుల్లాపూర్ నియోజక వర్గం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ప్రజల కోసం కార్పొరేషన్ అభివృద్ధి పరిచినపార్కులు, బస్తీ దవాఖానాలు, ప్రజలు వినియోగించుకొనేలా అన్ని రకాల సౌకర్యాలు, కల్పించాలని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ గౌతమ్ తెలిపారు. బుధవారం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ప్రగతి నగర్‌లో గల పార్కులను బస్తీ దవాఖానాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బస్తీ దవాఖానాకు వచ్చే ప్రజలకు నాణ్యమైన వైద్యం అందించాలన్నారు. మున్సిపాలిటీల అభివృద్ధికి ప్రతి ఒక్కరూ తోడ్పాటునందించాలి. ప్రజల కోసం ఏర్పాటు చేసి అన్ని వసతులు కల్పించిన వాటిని వారు వినియోగించుకోవాలని అప్పుడే ప్రభుత్వ లక్ష్యం నెరవేరడంతో పాటు అవసరమైన మరిన్ని సదుపాయాలు, వసతులు కల్పించడం జరుగుతుందని. కలెక్టర్ గౌతమ్ అన్నారు. అనంతరం పార్కులో ఉన్న మొక్కలతోపాటు వాకింగ్ ట్రాక్లను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. అలాగే అదే ప్రాంతంలో ఉన్న క్రీడామైదానంను యువత క్రీడల కోసం వినియోగించుకోవాల్సిందిగా తెలిపారు. ప్రభుత్వం లక్షలాది రూపాయలు వెచ్చించి ప్రజలకు మంచి ఆరోగ్యం కల్పించడంతోపాటు వారికి అన్ని రకాలుగా సౌకర్యవంతంగా ఉండేలా అర్బన్ పార్కులను ఏర్పాటు చేసిందని ఉదయం, సాయంత్రం వేళల్లో వాకింగ్ చేయడానికి ఎంతో అనువుగా వాకింగ్ ట్రాక్ ఉందని దీనిని వినియోగించుకున్నట్లయితే మరిన్ని వసతులు కల్పించడానికి అవకాశం ఉంటుందని తెలిపారు. అలాగే యువత, మహిళలు, చిన్నారులు చదువుతో పాటు ఆడుకునేందుకు ఇండ్లల్లో స్థలాలు ఉండకపోవడంతో క్రీడా ప్రాంగణాలు ఏర్పాటు చేసిందని క్రీడాప్రంగణాలను వినియోగించుకోవాలన్నారు. అలాగే పార్కులో, క్రీడా ప్రాంగణంలో ఇంకా ఏమైనా అవసరాలు ఉంటే సమకూరుస్తామని కలెక్టర్ గౌతమ్ స్పష్టం చేశారు. బస్తీ దవాఖానాలకు వచ్చే వారికి మెరుగైన వైద్యం అందించడంతో పాటు దవాఖానాలో అన్ని రకాల మందులు, వైద్యులు అందుబాటులో ఉండేలా అధికారులు చర్యలు చేపట్టాలని తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రులైన బస్తీ దవాఖానాలకు వచ్చే వారికి మెరుగైన వైద్యం అందించడంతో పాటు వారి పట్ల ఎంతో అభిమానంతో మాట్లాడి వైద్యులు, సిబ్బంది తమ సేవలందించాలని అప్పుడే ప్రభుత్వాసుపత్రులంటే పేద, మధ్యతరగతి ప్రజలకు నమ్మకం కలుగుతుందని ఈ విషయంలో సిబ్బంది నుంచి ప్రతి వైద్యులు తమ విధులను సక్రమంగా నిర్వహించి ఆసుపత్రికి వచ్చే వారి పట్ల ఎంతో సంయనంతో వ్యవహరించాలని జిల్లా కలెక్టర్ గౌతమ్ అన్నారు. బుధవారం ప్రగతినగర్ వార్డునెంబర్ 4లోని బస్తీ దవాఖానాను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఔట్ పేషెంట్ విభాగంలో ఆసుపత్రికి వచ్చిన వారిని అక్కడ అందుతున్న వైద్యసేవల గురించి ప్రత్యేకంగా అడిగి తెలుసుకొన్నారు. అనంతరం ఆసుపత్రిలోని రికార్డులు, రిజిష్టర్లను, మందులకు సంబంధించిన వివరాలను కలెక్టర్ గౌతమ్ పరిశీలించారు. అలాగే ఆసుపత్రిలో ప్రస్తుతం అన్ని రకాల మందులు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాల్సిందిగా ఆసుపత్రి వైద్యాధికారికి సూచించారు. అలాగే ఆసుపత్రిలో ఉన్న స్టాక్ రిజిస్టర్లను పరిశీలించి అవసరమైన మందులను తెప్పించుకోవాల్సిందిగా పేర్కొన్నారు. దీంతో ఆసుపత్రిలో అన్ని రకాల పరీక్షలు నిర్వహించాలని ల్యాబ్లో దయాగ్నస్టిక్కు సంబంధించి ప్రతిరోజూ వచ్చే కేసుల వివరాలను కలెక్టర్ గౌతమ్ వివరంగా అడిగితెలుసుకొన్నారు. ఆసుపత్రికి వచ్చే వారికి అన్ని రకాలుగా మంచి వైద్యం అందించినట్లయితే వారికి వైద్యులంటే మరింత గౌరవం ఉంటుందని దీనిని దృష్టిలో పెట్టుకొని ప్రతి ఒక్కరూ తమ విధులు నిర్వహించాల్సిందిగా కలెక్టర్ గౌతమ్ తెలిపారు. అలాగే మున్సిపాలిటీల అభివృద్ధికి ప్రతి ఒక్కరూ తోడ్పాటునందించాలి.. మున్సిపాలిటీకి సకాలంలో పన్నులు చెల్లిస్తే మరింత అభివృద్ధికి దోహద పడుతుందని తెలిపారు. అధికారులతో సమీక్ష సమావేశంలో జిల్లా కలెక్టర్ గౌతమ్, కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని మున్సిపాలిటీ మరింత అభివృద్ధి చెందేందుకు ప్రతి ఒక్కరూ తోడ్పాటునందించి సహకరించాలని ఈ విషయంలో అధికారులు, ప్రజాప్రతినిధులు అవసరమైన అభివృద్ధి కార్యక్రమాల విషయంలో కార్యాచరణ రూపొందించుకోవాలని జిల్లా కలెక్టర్ గౌతమ్ అన్నారు. ప్రగతినగర్లోని పార్కు, బస్తీదవాఖానాలను పరిశీలించిన అనతరం మునిసిపల్ కార్పొరేషన్ ఆఫీస్ లో ఆయన అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ గౌతమ్ మాట్లాడుతూ మున్సిపాలిటీ మరింత అభివృద్ధి చెందేందుకు అందరి సహకారం అవసరమని అన్నారు. ఈ విషయంలో ఎప్పటికప్పుడు మున్సిపాలిటీకి చెల్లించాల్సిన ట్యాక్సులు (పన్నులు) వసూలు చేయాలన్నారు. సకాలంలో పన్నులు వసూలు చేసి మున్సిపాలిటీ అభివృద్ధి చెందే విధంగా చూడాల్సిందిగా అధికారులకు సూచించారు. అలాగే మున్సిపాలిటీకి వచ్చే నిధులను తప్పకుండా తీసుకొచ్చి అభివృద్ధి చేయాల్సిందిగా ఈ విషయంలో అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. మున్సిపాలిటీలో మౌలిక వసతులు, ఫుట్పాత్లు, పార్కులను ఏర్పాటు చేయడంతో పాటు పార్కులలో మరిన్ని సౌకర్యాలు కల్పించడం జరుగుతుందని కలెక్టర్ గౌతమ్ స్పష్టం చేశారు. ఈ సమావేశంలో, నిజాంపేట మున్సిపల్ కమిషనర్ రామకృష్ణ, బాచుపల్లి తహాశీల్దార్ ఫుల్ సింగ్, మున్సిపల్ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సమస్యలు లేని డివిజన్‌గా తీర్చిదిద్దడమే నా లక్ష్యం



- మాజీ కార్పొరేటర్ సురేష్ రెడ్డి

నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

సుభాష్ నగర్ డివిజన్ పరిధిలోని జై సంతోష్ నగర్‌లో నెలకొన్న అంతర్గత డ్రయినేజీ సమస్యలను కాలనీ ప్రెసిడెంట్ కిషన్ చారి స్థానిక నాయకులతో మాజీ కార్పొరేటర్ జి.సురేష్ రెడ్డిని కార్పొరేట్ కార్యాలయంలో గురువారం కలిసి అంతర్గత డ్రయినేజీ, పలు సమస్యలను కాలనీ వాసులు సురేష్ రెడ్డి దృష్టికి తీసుకువచ్చారు. త్వరితగతిన చర్యలు తీసుకుని సమస్యలను పరిష్కరించాలని జీహెచ్ఎంసీ, వాటర్ వర్క్స్ అధికారులకు మాజీ కార్పొరేటర్ సురేష్ రెడ్డి ఆదేశించారు. వీలైనంత త్వరగా అంతర్గత డ్రయినేజీ వ్యవస్థను మెరుగుపరచి రోడ్డును వెంటనే పునరుద్ధించేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు. సమస్యలు లేని డివిజన్‌గా తీర్చిదిద్దడమే తన లక్ష్యమని ... కాలనీలో ఏ సమస్యలు ఉన్న తన దృష్టికి తీసుకురావాలని వాటిని పరిష్కరిస్తానని సూచించారు.

కాలభైరవ ప్రత్యేక పూజల్లో బండి రమేష్



నవతెలంగాణ-బాలానగర్

కూకట్ పల్లి నియోజకవర్గం పరిధిలోని బాలానగర్ డివిజన్ పరిధిలోని శ్రీ శివ పంచాయాతన సహిత శ్రీ కాలభైరవ స్వామివారి బుధవారం 22వ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలలో కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి బండి రమేష్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. కాలభైరవుని పూజిస్తే అష్టైశ్వర్యాలు సిద్ధిస్తాయని బండి రమేష్ కొనియాడారు. అనంతరం అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎ బ్లాక్ ఉపాధ్యక్షుడు మాదిరెడ్డి యుగంధర్ రెడ్డి, ఫతేనగర్ డివిజన్ కాంటెస్టడ్ కార్పొరేటర్ కుక్కల రాజు ముదిరాజ్, మేడ్చల్ జిల్లా SC డిపార్ట్ మెంట్ వైస్ చైర్మెన్ మధు మోహన్, A బ్లాక్ Sc డిపార్ట్ మెంట్ ప్రెసిడెంట్ బందీగా బాలనర్సింహ, బాలరాజు ఆలయ కమిటీ పెద్దలు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ఘనంగా శ్రీ లక్ష్మీ ఫుడ్స్ చైర్మెన్ గుమ్మడి కళ్యాణ్ జన్మదిన వేడుకలు



నవతెలంగాణ-కేపీహెచ్‌బీ

ప్రముఖ వ్యాపారవేత్త శ్రీ లక్ష్మీ ఫుడ్స్ చైర్మెన్ గుమ్మడి కళ్యాణ్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. బుధవారం కూకట్‌పల్లిలో గల ఆయన శ్రీ లక్ష్మీ ఫుడ్స్ కంపెనీలో ఉద్యోగులు, సిబ్బందితో కలిసి తన జన్మదిన వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. అనంతరం శేరిలింగంపల్లి ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ, రాజకీయ, వ్యాపార ప్రముఖులు తదితరులు ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

ఢిల్లీ రిపబ్లిక్ డే క్యాంపునకు 'ఎంఎల్ఆర్ఐటీ' ఎన్ఎస్ఎస్ వాలంటీర్ యశస్విని

నవతెలంగాణ-సిటీబ్యూరో

ఎంఎల్ఆర్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీలో కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజినీరింగ్ నాలుగో సంవత్సరం చదువుతున్న ఎన్ఎస్ఎస్ వాలంటీర్ గుగ్లావత్ యశస్విని కెఎల్ యూనివర్సిటీ విజయవాడలో నిర్వహించిన వెస్ట్ జోన్ ప్రి రిపబ్లిక్ డే క్యాంపులో పాల్గొని ఢిల్లీలో నిర్వహించే రిపబ్లిక్ డే పరేడ్ క్యాంపునకు ఎంపికవడం తమ కళాశాలకు గర్వ కారణమని కళాశాల చైర్మెన్ మర్రి లక్ష్మణ్ రెడ్డి, కార్యదర్శి మర్రి రాజశేఖర్ రెడ్డి, ప్రిన్సిపల్ డాక్టర్ కె.శ్రీనివాస్ రావు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కాలేజీ ఫౌండర్ సెక్రెటరీ, మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి తమ కళాశాల జాతీయ సేవా పథకం వాలంటీర్ జి.యశస్విని ఢిల్లీ రిపబ్లిక్ డే పరేడ్ కు ఎంపికవడం పట్ల ప్రత్యేకంగా అభినందించారు. విద్యార్థులు సేవా కార్యక్రమాల్లో పాల్గొనేలా తాము నిత్యం ప్రోత్సహిస్తునే ఉంటామన్నారు. దేశానికి సేవ చేయాలనే తపన విద్యార్థుల్లో కలిగేలా తమ కార్యాచరణ ఉంటుందని, తమ కళాశాల జాతీయ సేవా పథకం ప్రోగ్రాం ఆఫీసర్ నాయిని ఉదయ్ రంజన్ గౌడ్ చురుకుగా వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తూ, వాలంటీర్లు జాతీయ స్థాయిలో ఎంపికయ్యేలా ప్రోత్సహించడాన్ని ఆయన ప్రత్యేకంగా అభినందించారు. యశస్విని ఎంపిక పట్ల కళాశాల చైర్మెన్ మర్రి లక్ష్మణ్ రెడ్డి ఆనందం వ్యక్తం చేశారు. ఎంతో కష్టపడి రిపబ్లిక్ డే పరేడ్ కు ఎంపికవడం అభినందనీయమని కొనియాడారు. జాతీయ స్థాయిలో యశస్విని ఎంపికవడం వెనుక క్రమశిక్షణ, సేవాతత్వం, పట్టుదల దాగి ఉన్నాయన్నారు. వాలంటీర్లు అందరూ ఇలాగే నిత్యం పలు సేవా కార్యక్రమాల్లో పాల్గొంటే, ఉత్తమ ఫలితాలు, జాతీయ



స్థాయిలో గుర్తింపు వస్తుందని తెలియజేస్తూ యశస్విని, ప్రోగ్రాం ఆఫీసర్ నాయిని ఉదయ్ రంజన్ గౌడ్‌లను అభినందించారు. ఎన్ఎస్ఎస్ కార్యక్రమాల్లో తమ కళాశాల వాలంటీర్లు ప్రోగ్రాం ఆఫీసర్ నాయిని ఉదయ్ రంజన్ గౌడ్ ఆధ్వర్యంలో ఎన్నో రకాల సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని తెలిపారు. జేఎన్టీయూ యూనివర్సిటీలోనే అత్యుత్తమ ప్రతిభ కనబరుస్తున్నారని తెలిపారు. శ్రీరంగవరం గ్రామాన్ని దత్తత తీసుకుని పలు సేవా కార్యక్రమాలు నిర్వహించామని గుర్తు చేశారు. వాలంటీర్లు నేషనల్ యూత్ ఫెస్టివల్, నేషనల్ ఇంటిగ్రేషన్ క్యాంపు, ప్రీ రిపబ్లిక్ డే పరేడ్ క్యాంపులతో పాటు పలు రకాల కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొన్నారని తెలిపారు. ఢిల్లీ రిపబ్లిక్ డే పరేడ్ క్యాంపునకు ఎంపికైన యశస్విని వచ్చే నెల 1వ తేదీ నుంచి నెల రోజుల పాటు ఢిల్లీలో జరిగే శిక్షణ కార్యక్రమంలో పాల్గొని రిపబ్లిక్ డే పరేడ్ లో తెలంగాణ తరపున ప్రాతినిధ్యం వహిస్తుందని తద్వారా రాష్ట్రానికి, యూనివర్సిటీకి, కళాశాలకు గుర్తింపు రానుందని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె.శ్రీనివాసరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాలేజీ డైరెక్టర్‌లు మర్రి శ్రేయారెడ్డి, ధీరన్‌రెడ్డి పాల్గొన్నారు.

317 బాధిత ఉపాధ్యాయులకు స్థానికత కల్పించాలి

రాష్ట్ర మంత్రులకు బాధిత ఉద్యోగ ఉపాధ్యాయుల విజ్ఞప్తి

నవతెలంగాణ-సిటీబ్యూరో

జీవో 317 వల్ల స్థానికత కోల్పోయిన ఉద్యోగ ఉపాధ్యాయులను తిరిగి వారి స్థానిక జిల్లాలకు కేటాయించాలని బాధిత ఉద్యోగ ఉపాధ్యాయులు మంత్రులను కలిసి కోరారు. ఈ మేరకు బుధవారం ఉపాధ్యాయులు తమకు న్యాయం చేయాలని మంత్రులు శ్రీధర్ బాబు, సీతక్కకు, విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ బుర్ర వెంకటేశంను కలిసి కోరారు. ఈ సందర్భంగా హర్షవర్ధన్ రెడ్డి, విజయ్ కుమార్, వినోద, చాముండేశ్వరి, విద్యానంద్, సందీప్ స్థానికత కోల్పోయి ఇబ్బంది పడుతున్న పరిస్థితిని వారికి వివరించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఈ విషయం ముఖ్యమంత్రి దృష్టిలో ఉందని, త్వరలో జీవో



317 ద్వారా స్థానికత కోల్పోయిన ఉపాధ్యాయులకు న్యాయం చేస్తామని హామీ ఇచ్చారని చెప్పారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తమ సమస్యను పరిష్కరిస్తారని ఉపాధ్యాయులు ఆశాభావాన్ని వ్యక్తం చేశారు.

నాటక రచనలో బలిజేపల్లి లక్ష్మీకాంతం దిట్ట

నవతెలంగాణ-కల్చరల్

బలిజేపల్లి లక్ష్మీకాంత కవి నాటక రచనలో దిట్ట అని అయన రచించిన సత్య హరిశ్చంద్ర నాటకం వేల ప్రదర్శనలు జరిగి నాటికీ నేటికీ నిత్య నూతనంగా ఉందని శాసన మండలి సభ్యుడు సిరికొండ మధుసూదనాచారి అన్నారు. శ్రీ త్యాగరాయ గాన సభ లోని కళా సుబ్బారావు కళా వేదికపై గాన సభ నిర్వహణలో జరుగుతున్న శతాబ్ది పూర్వ మహనీయులు యాదిలో భాగంగా బలిజేపల్లి లక్ష్మీకాంత కవి సంస్మరణ సమావేశం నిర్వహించారు. ముఖ్య అతిథిగా మధుసూదనాచారి పాల్గొని బలిజేపల్లి లక్ష్మీకాంత కవి అసాధారణ అవధాన పండితుడు అని వివరించారు. గాన సభ అధ్యక్షుడు కళా జనార్థన మూర్తి అధ్యక్షత వహించిన వేదిక పై జర్నలిస్ట్ హస్యావధాని శంకరనారాయణ మాట్లాడుతూ బలిజేపల్లి నాటక కర్తగానే కాక నటుడు స్వాతంత్ర్య సమరంలో జైలు కు వెళ్లారన్నారు. వర విక్రయం వంటి సినిమాలలో నటించిన అయన పలువురు నాటి తరం నటులకు మార్గ దర్శనంగా నిలిచారన్నారు. ర్పొరేటర్ పావని వినయ కుమార్, సత్యనారాయణ మూర్తి తదితరులు పాల్గొన్నారు.



'107 మెజిస్ట్రేట్ పవర్' ఉపయోగించిన నగర సీపీ కొత్తకోట శ్రీనివాస్‌రెడ్డి మెజిస్ట్రేట్ హోదాలో కేసులను పరిశీలించారు. బుధవారం బంజారా హిల్స్‌లోని టీఎస్‌సీసీసీలో తన ఛాంబర్‌లో కాలాపత్తకు, బంజారాహిల్స్ పోలీస్‌స్టేషన్ పరిధిలో పేరుమోసిన రౌడీషీటర్లను పిలిపించి కౌన్సిలింగ్ ఇచ్చారు. రెండు వేర్వేరు హత్యకేసుల్లో సంబంధమున్న కాలాపత్తర్‌కు చెందిన మొహమ్మద్ షానవాజ్ ఘాజీ ముఠాతోపాటు, బంజారాహిల్స్‌కు చెందిన రౌడీషీటర్ సయ్యద్ అజీజ్‌తో మాట్లాడారు. రెండు గ్యాంగ్‌ల కేసులను పరిశీలించిన సీపీ.. కేసులను వాయిదా వేశారు.



నవతెలంగాణ-సిటీబ్యూరో

నేటి నుంచి సదరం ఆన్‌లైన్ స్లాట్స్

- జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

నవతెలంగాణ-సిటీబ్యూరో



నేటి నుంచి సదరం ఆన్‌లైన్ స్లాట్స్ అందుబాటులో ఉంటాయని హైదరాబాద్ జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. సాఫ్ట్‌వేర్ అప్‌డేషన్‌లో భాగంగా సదరం ఆన్‌లైన్ స్లాట్‌ల బుకింగ్ నిలిపివేశామని కలెక్టర్ తెలిపారు. మళ్లీ ఎప్పటిలాగా ఆన్‌లైన్ స్లాట్‌ల బుకింగ్ ప్రక్రియ గురువారం(21వ తేదీ) నుంచి అందుబాటులోకి రానున్నాయని వివరించారు. జిల్లాకు చెందినవారు, అన్ని రకాల అర్హత కలిగిన దివ్యాంగులకు ఆన్‌లైన్‌లో స్లాట్స్ బుక్ చేసుకునే అవకాశం కల్పించామన్నారు. అర్హులు ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ కోరారు.

రైతు బిడ్డ శ్రీనయ్యకు ఓయూ డాక్టరేట్



నవతెలంగాణ-ఓయూ

నల్లమల్ల ఫారెస్ట్ నివాసి రైతుబిడ్డ అయిన బాదమోని శ్రీనయ్య ఓయూ కంప్యూటర్ సైన్స్ విభాగంలో డాక్టరేట్ అందుకున్నారు. ప్రొ. వి.బి నరసింహ (సీఎస్ఈ, ఓయూ) పర్యవేక్షణలో ఈ-గవర్నమెంట్ కోసం క్లౌడ్ కంప్యూటింగ్ అడాప్షన్ మోడల్ (ఐటీ సేవలు అందించడానికి క్లౌడ్ కంప్యూటింగ్ తప్ప నిసరిగా ఒక కొలవగల, అనువైన, వినియోగానికి చెల్లింపు చేసే మార్గం కోసం నమూనా) విభాగంలో పరిశోధన గ్రంథాన్ని సమర్పించారు. నాగర్ కర్నూల్ జిల్లా వంగూరు గ్రామంలోని నిరుపేద రైతు బాదమోని నారాయణ రెండో కూమారుడైన శ్రీనయ్య చిన్ననాటి నుంచే ఎన్నో కష్టాలు ఎదుర్కొన్నాడు. తన తల్లిదండ్రులైన నారాయణ, తల్లి యశోద వ్యవసాయ కూలీలుగా పని చేసుకుంటూ ఏడో తరగతి వరకు చదువుపించారు. ఈ తరుణంలోనే తన చదువును ఆటంకం ఏర్పడినా దాన్ని నిర్లక్ష్యం చేయకుండా లేదా తన అన్న బాదమోని బాలరాజు ప్రోత్సాహంతో చిన్నప్పుడే బీసీ రెసిడెన్షియల్ స్కూల్ ఎంట్రెన్స్ పరీక్ష రాసి, నాగార్జున సాగర్‌లో ప్రవేశం పొంది, అక్కడి నుండే తన లక్ష్యాన్ని ఏర్పరచుకొని ఉస్మానియా యూనివర్సిటీ నుంచి బీఈడి, ఎంసీఏ, ఎంటెక్ లను పూర్తి చేశారు. అదేవిదంగా మలిదశ తెలంగాణ ఉద్యమంలో ఓయూ వేదిక జరిగిన ఉద్యమంలో రబ్బర్ బుల్లెట్లను, భాష్ప వాయువులను, పోలీసుల కాల్పులను సైతం లెక్క చేయకుండా తెలంగాణ ఏర్పడేంత వరకు అలుపెరగని పోరాటం చేశారు. చివరకు తన పీహెచ్‌డీ లక్ష్యాన్ని చేరుకొన్నారు. ఈ సందర్భంగా ప్రొ. యం వెంకట్ దాస్ , ఓయూ ఆధ్యాపకులు, పరిశోధక విద్యార్థులు, ఆత్మీయ మిత్రులు శ్రీనయ్యను అభినందించారు.

ప్రభుత్వం విడుదల చేసింది శ్వేత పత్రం కాదు.. అది పద్దు పత్రం

- బీఆర్ఎస్‌వీ రాష్ట్ర నాయకులు తుంగ బాలు

నవతెలంగాణ-ఓయూ



కాంగ్రెస్ విడుదల చేసిన శ్వేత పత్రం పదేండ్ల శ్రమను అభాసుపాలు చేసే విధంగా ఉందని.. అప్పులు చెబుతూ అభివృద్ధి గురించి చెప్పని పత్రం శ్వేత పత్రం ఎలా అవుతుందని బీఆర్ఎస్‌వీ రాష్ట్ర నాయకులు తుంగ బాలు ప్రశ్నించారు.దశాబ్ద కాలంగా పెరిగిన తెలంగాణ బ్రాండ్‌ను దెబ్బతీసేలా శ్వేత పత్రం ఉందన్నారు. బుధవారం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం విడుదల చేసిన శ్వేత పత్రం కుండలో కుముదాలు బయట ఆముదాలు అన్న చందంగా ఉందని చమత్కరించారు. ఏ ఆధారాలతో మీరు శ్వేత పత్రం చేశారు.. ఆర్బీఐ నా, కాగ్ నా, కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ నా చెప్పండి అని ప్రశ్నించారు. పెన్ను ఉందని లెక్కలు రాస్తే ఎక్కాల వంటి తెలంగాణ అభివృద్ధి గురించి ఎవరు రాయాలన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో ఉన్న ప్రగతి భవన్‌లో (ప్రజా భవన్) ఉంటూ ఆర్థిక మంత్రి భట్టి పద్దు లెక్క రాసి ప్రగతి లెక్క మర్చిపోయా రనుకుంటా అని అన్నారు. మీరు హామీలు అమలు చేయలేక శ్వేత పత్రం అంటూ సాకులు చెబితే, ప్రజలు మీకు లోక్‌సభ ఎన్నికల్లోనే శూన్య హస్తం ఇస్తారని జోస్యం చెప్పారు. ఆరు గ్యారెంటీలతో ,లెక్కకు మించిన హామీలతో చేసిన మీ మ్యానిఫెస్టో పత్రాలు ప్రజల దగ్గర భద్రముగా ఉన్నాయని కాంగ్రెస్ మర్చిపోకుడదన్నారు.

దళిత క్రైస్తవ ముస్లిం రిజర్వేషన్లు రద్దు చేయడం రాజ్యాంగ విరుద్ధం

- ప్రొ. గాలి వినోద్ కుమార్



నవతెలంగాణ-ఓయూ

క్రైస్తవ ఇస్లాం మతాలను పుచ్చుకుంటే దళితులకు ఇవ్వాల్సిన 15 శాతం రిజర్వేషన్లు రద్దు కావడం రాజ్యాంగ విరుద్ధమని ఉస్మానియా తెలంగాణ విశ్వవిద్యాలయాల మాజీ డీన్ ఫ్యాకల్టీ ఆఫ్ లా ప్రొ. గాలి వినోద్ కుమార్ అన్నారు. బుధవారం తార్నాకలోని తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ క్రైస్తవ ఇస్లాం మతం మార్చుకున్న అగ్రవర్ణాలకు ఇచ్చే 10 శాతం రిజర్వేషన్లు అమలు అవుతున్నాయని, అలాగే బీసీలకు 27 శాతం, ఎస్టీలకు ఏడు శాతం క్రైస్తవ ఇస్లాం మతాల మార్చుకున్నప్పటికీ అమలవుతున్నాయని తెలిపారు. కానీ దళితులకు మాత్రమే రిజర్వేషన్లు రద్దు కావడం అంటరానితనం పాటించడం కాదా అని ఆయన ప్రశ్నించారు. భారత పౌరులందరికీ మత స్వేచ్ఛ ఉన్నప్పటికీ దళితులకు మాత్రమే ఈ స్వేచ్ఛను హరించడం పాలక అగ్రవర్ణ ప్రభుత్వాలకు ముఖ్యంగా కాంగ్రెస్, బీజేపీలు బాధ్యత వహించాలని ఆయన డిమాండ్ చేశారు. 2004లో జస్టిస్ రంగనాథ్ మిశ్రా కమిషన్ 2009లో జస్టిస్ రాజేంద్ర ప్రసాద్ సచార్ కమిటీ మతంతో సంబంధం లేకుండా పేద దళిత క్రైస్తవ ముస్లింలకు ఎస్సీ హోదా ఇచ్చి రిజర్వేషన్లు 15 శాతం అమలు చేయాలని సూచించినప్పటికీ కనీసం మైనార్టీ రక్షణ చట్టం కూడా అమలు చేయడం లేదన్నారు. కేంద్ర బీజేపీ ప్రభుత్వమైతే ఏకంగా సుప్రీంకోర్టుకు క్రైస్తవ ఇస్లాం మతం మారిన దళితులకు రిజర్వేషన్లు రద్దు చేస్తామని లిఖితపూర్వక హామీ ఇవ్వడమే కాకుండా తొలి దళిత మాజీ ప్రధాని న్యాయమూర్తి నేతృత్వంలో త్రిస భ్య కమిటీ ఏర్పాటు చేసి బలవంతంగా హిందూమతంలోనే దళితుల కొనసాగే విధంగా చేయడం రాజ్యాంగం కల్పిస్తున్న మత స్వేచ్ఛను హరించడమేనన్నారు.



సామ్యవాద భావకుడు సీ.ఎస్.రావు ఆలోచనలకు రూపు గీతాంజలి

నవతెలంగాణ-కల్చరల్

సామ్యవాద భావకుడు తన నాటక రచనలతో సమాజంలో ఆలోచనలు రేకెత్తించిన సి.ఏస్.రావు ఆలోచనలకు రూపు గీతాంజలి ఉన్నత విద్యాలయం అని ప్రముఖ సాహితీవేత్త డాక్టర్ వోలేటి పార్వతీశం అన్నారు. శ్రీ త్యాగరాయ గాన సభ ప్రధాన వేదిక పై అశోక్ నగర్ లోని గీతాంజలి హై స్కూల్ 41 వ వార్షికోత్సవం బాలల నృత్యాలు పాటలు మధ్య సందడిగా జరిగింది. ఈ సందర్భంగా జరిగిన సభా కార్యక్రమంలో ముఖ్య అతిథిగా డాక్టర్ వోలేటి పార్వతీశం పాల్గొని మాట్లాడుతూ నలభై ఏండ్ల పాటు విలువలకు కట్టుబడి విద్యాలయాన్ని నడపటం సులువు కాదన్నారు. రావు లోకాన్ని వీడి పదేండ్లు పైగా గడచినా అయన ఉన్నత ఆశయాలను కొనసాగిస్తున్న విద్యాలయ పాలక వర్గాన్ని అభినందించారు. ప్రముఖ రచయిత బి వీ.ఏస్. రవి మాట్లాడుతూ తల్లిదండ్రులు తమ పిల్లలకు తొలి గురువులు అని పేర్కొన్నారు. గీత రచయిత సిర శ్రీ ఉన్నత శ్రేణిలో పాస్ అయిన వారికి బహుమతులు అందజేశారు. రంగస్థల ప్రముఖులు డీ.ఎస్.ఎన్.మూర్తికి అతిథులు సీ.ఏస్. రావ్ స్మారక పురస్కారం బహుకరించారు. ప్రిన్సిపాల్ ఎన్. శాంత నివేదిక సమర్పించారు విద్యావేత్త సావిత్రి సందేశం ఇచ్చారు.

ఆచార్య.. ఇదేం బాగాలేదు

- ఓయూ ఓఎస్డీకి తరగతులకు మినహాయింపు
- వ్యతిరేకిస్తున్న విద్యార్థులు
- ఆదర్శంగా ఉండాల్సిన మీరే బోధనకు దూరంగానా ?
- ఓఎస్డీ పాఠం చెప్పాల్సిందే అంటూ డిమాండ్



నవతెలంగాణ-ఓయూ

పాఠ్యాంశాలు బోధించటం ఒక అధ్యాపకుని ప్రధాన వృత్తి ధర్మం. అయితే ఉస్మానియా విశ్వవిద్యాలయంలో మునుపెన్నడూ లేని విదంగా ఒక విచిత్ర పరిస్థితి నెలకొంది. వృత్తిని పక్కన పెట్టి ఓయూ ఓఎస్డీ ప్రొ.రెడ్యానాయక్ ప్రవృత్తి లో బిజీగా ఉండటంతో పాటుగా ఇటీవలే ఆయనను సీసీఈ కన్వీనర్‌గా నియమించడంతో ఆయనకు ఒక సెమిస్టర్ వరకు తరగతులతో పాటుగా ,ప్రాక్టికల్స్ తరగతుల నుండి మినహాయింపు ఇస్తూ ఇటీవలే రిజిస్ట్రార్ ఉత్తర్వులు జారీ చేసిన విషయం తెల్సిందే. అయితే ప్రొ. రెడ్యానాయక్ సీనియర్ ప్రొఫెసర్ అని, నెలకు సుమారు రూ. 3 లక్షల వేతనం తీసుకుంటారని, సీనియర్ ప్రొపెసర్ హోదాలో ఉన్న రెడ్యానాయక్‌కు బోధన నుండి ఎలా మినహాయింపు ఇస్తారని విద్యార్థులు, సహచర అధ్యాపకులు ప్రశ్నిస్తున్నారు.

ఓయూ ఓఎస్డీ ఉన్నత స్థాయి అడ్మినిస్ట్రేషన్‌లో ఉంటు 10 మందికి ఆదర్శంగా ఉండాలని కానీ ఇలా మినహాయింపుతో ఓయూ, జంతుశాస్త్ర విభాగం నవ్వుల పాలు కావడం తథ్యం అని అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి. ఎన్ని అడ్మినిస్ట్రేషన్ పోస్టుల్లో ఎంత బిజీగా ఉన్నా వృత్తి రీత్యా పాఠం చెప్పాలి.. గతంలో అందరు ఇలాగే చెప్పారు... కానీ ఓయూ చరిత్రలోనే ఇలా మినహాయింపు ఇవ్వడం అది ఉత్తర్వులు జారీ చేసి మరీ రచ్చకు ఎక్కడం సరికాదని పలువురు చెబుతున్నారు.

అసలే అధ్యాపకుల కొరత వేధిస్తున్న వేళా ఇలా పదిమందికి ఆదర్శంగా ఉండాల్సిన ఓఎస్డీయే ఇలా వృత్తిని విస్మరిస్తూ, ప్రవృత్తిపై పూర్తి స్థాయిలో దృష్టి సారించడం సమంజసం కాదన్న అభిప్రాయాలను వ్యక్తం చేస్తున్నారు కొందరు. మంగళవారం ఏబీవీపీ ఆధ్వర్యంలో జంతుశాస్త్ర విభాగం హెడ్ ప్రొ.మాధవి, సైన్సు కళాశాల ప్రిన్సిపాల్ ప్రొ.బి.వీరయ్య లను, బుధవారం ఓయూ రిజిస్ట్రార్ ప్రొ.లక్ష్మీ నారాయణను కలసి వినతిపత్రం అందజేశారు. మరి విద్యార్థులు తెస్తున్న ఒత్తిడి పరిణామాల మధ్య ఓయూ అధికారులు ఇచ్చిన మినహాయింపు వెనక్కి తీసుకుంటారా ? లేదా వేచి చూడాల్సిందే.

మరొక వైపు సైన్సు కాలేజ్ ప్రిన్సిపాల్ ప్రొ.వీరయ్యపై విద్యార్థుల ఒత్తిడి మేరకు ఆయన ఫ్యాకల్టీ మెంబర్ అయిన ఓఎస్డీ ప్రొ.రెడ్యా నాయక్‌కు నోటీసులు ఇచ్చేందుకు సన్నాహాలు చేస్తున్నట్టు తెలిసింది.

పాఠం చెప్పాల్సిందే..సర్క్యులర్ వెనక్కి తీసుకోవాలి..



100 సంవత్సరాల ఓయూ యూనివర్సిటీ చరిత్రలో సీఎంలు సైతం వీసీల అపాయింట్మెంట్ కోసం వేచి చూసేవారు .అటువంటి వీసీలు కూడా తరగతులు చెబుతూ పాలనను కొనసాగించారు. కానీ నేడు ఓఎస్డీ గా పని చేస్తున్న వ్యక్తికి తరగతుల నుండి మినహాయింపు ఇవ్వడం హాస్యాస్పదంగా ఉంది. ఒక ప్రొఫె సర్‌కు ఉండాల్సిన ప్రథమ కర్తవ్యం జ్ఞానాన్ని పంచడం. అటువంటిది పక్కన పెట్టి ఈరోజు హంగు ఆర్భాటాలకు అలవాటు పడి తరగతులు చెప్పననటం సిగ్గుచేటు. యూనివర్సిటీలో ప్రొఫెసర్ల కొరతతో ఒక వైపు విద్యార్థులకు అన్యా యం జరుగుతుంటే మరోవైపు ఉన్న ప్రొఫెసర్లకు తరగతుల నుంచి మినహా యింపు ఇవ్వడం విద్యార్థులను విస్మయానికి గురిచేస్తున్నది. యూనివర్సిటీ ఇచ్చిన టువంటి సర్క్యులర్ వెంటనే వెనక్కి తీసుకొని సదరు ప్రొఫెసర్ చేత తరగతులు చెప్పించాలి.

- పృథ్వి తేజ, ఏబీవీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి

డా.జ్యోతి పద్మజకు ప్రొ.గాలి మద్దతు

నవతెలంగాణ-ఓయూ



ఉస్మానియా విశ్వవిద్యాలయం కెమిస్ట్రీ విభాగం దళిత మహిళ స్కాలర్ నిరుద్యోగి డాక్టర్ జ్యోతి పద్మజ 37 రోజులుగా భిక్షాటన చేస్తూ ఉస్మానియా ప్రాంగణం ఎదు రుగా దీక్ష చేస్తున్న విషయం తెలిసిందే. ఆమెకు బుధ వారం ఓయూ మాజీ డీన్ ఫ్యాకల్టీ ఆఫ్ లా ప్రొ. గాలి వినోద్ కుమార్ సంపూర్ణ మద్దతు ఇచ్చారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ దళిత మహిళా స్కాలర్ పై వివక్షత కొనసాగిస్తున్న ఓయూ వీసీ ప్రొ. రవీందర్‌పై కెమిస్ట్రీ విభాగ అధిపతులపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ యాక్ట్ ప్రకారంగా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.

ఓయూలో ప్రతీక్ రెడ్డి వర్ధంతి



నవతెలంగాణ-ఓయూ

మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి కుమారుడు కోమటి రెడ్డి ప్రతీక్ రెడ్డి 12వ వర్ధంతి కార్యక్రమాన్ని బుధవారం ఓయూ ఆర్ట్స్ కళాశాల ఎదుట విద్యార్థి నాయకులు నోముల శేషు యాదవ్, వలిగొండ నరసింహ ఆధ్వర్యంలో నిర్వ హించారు. ఈ సందర్భంగా ప్రతీక్ రెడ్డి మెమోరియల్ ట్రస్ట్ ద్వారా విద్యా ర్థులకు, పేదలకు అందుతున్న సేవలను పలువురు విద్యార్థులు గుర్తు చేసుకు న్నారు. కార్యక్రమంలో విద్యార్థి నాయకులు కొండారెడ్డిపల్లి శేఖర్, అజయ్, ప్రభాకర్, పార్థు, వంగూరు శివ, విద్యార్థులు పాల్గొని నివాళులర్పించారు.

ఓయూలో జంతుశాస్త్ర అంతర్జాతీయ సదస్సు



నవతెలంగాణ-ఓయూ

ఓయూ సైన్సు కళాశాల జంతుశాస్త్ర విభాగం శత జయంతి ఉత్సవాల సందర్భంగా జంతుశాస్త్ర విభాగం ఆధ్వర్యంలో " రీసెంట్ ట్రెండ్స్ ఇన్ జువాలజీ-ఇన్నోవేషన్స్ ఛాలెంజస్ అండ్ అపర్చునిటీస్ " అనే అంశాలపై బుధ వారం కళాశాల సెమినార్ హాల్లో 3 రోజుల జాతీయ సదస్సు ను ప్రిన్సిపాల్ ప్రొ.బి.వీరయ్య అధ్యక్షతన నిర్వహించారు. ముఖ్యాతిథిగా హాజరైన సీసీఎంబీ డైరెక్టర్ విజయ్ కుమార్ నందికూరి మల్టీ డిస్ ప్లేనరి డ్రగ్ రిసిసెంట్ ఆఫ్ టీబీ అనే అంశంపై మాట్లాడారు. విశిష్ట అతిథిగా విచ్చేసిన యూఎస్ఏ నేషనల్ ఇనిస్టూట్ ఆఫ్ హెల్త్ డా.సి.విజయ సారథి డీఎన్ఏ సీక్వెన్సీ అండ్ డీఎన్ఏ రిపేర్ అనే అంశంపై ప్రసంగించారు. జువాలజీ విభాగం హెడ్, ఆర్గనైజింగ్ సెక్రటరీ డా.ఎం.మాధవి, కో జాయింట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ ప్రొ.ఎవి. రాజా శేఖర్‌లు మాట్లాడుతూ ప్రారంభ సదస్సులో 150 పేపర్స్, 80 పోస్టర్స్ ప్రజెంటేషన్స్ చేశారని, 110 మంది పీహెచ్డీ, పీజీ విద్యార్థులు, సబ్జెక్ట్ నిపుణులు పాల్గొన్నారన్నారు. రానున్న రెండు రోజుల్లో ఈ సదస్సులో 4 టెక్నికల్ సెషన్స్‌గా విభజించి పరిశోధకులు వారి వారి పరిశో ధన పత్రలు సమర్పించటానికి అవకాశం కల్పించామన్నారు. ఈ అంతర్జాతీయ సదస్సు కు ఓయూ ఉన్నతాధికారులు హాజరు కాకపోవడం చర్చనియాంశంగా మారింది. కార్యక్రమంలో డీన్ సీనియర్ ప్రొ.కరుణ సాగర్, విభాగం బీఓఎస్ అండ్ ఆర్గనైజింగ్ సెక్రటరీ సీనియర్ ప్రొ.ఎస్ .జితేందర్ నాయక్, ప్రిన్సిపాల్ ప్రొ.వీరయ్య ప్రొ.శ్రీని వాసులు, ప్రొ.పద్మజ, ప్రొ.చిత్ర, ప్రొ.ఎ. నాగేశ్వరరావు, విభా గం అధ్యాపకులు, విద్యార్థులు, ఉద్యోగులు పాల్గొన్నారు.



డాక్టర్ కె.రమేష్ బాబుకు శ్రీనివాస రామానుజన్ ఎక్సలెన్సీ అవార్డు



నవతెలంగాణ-ఓయూ

తెలంగాణ మేధావుల ఫోరం రాష్ట్ర శాఖ ఆధ్వర్యంలో ఈ నెల 22న ఉదయం 11 గంటలకు ఉస్మానియా యూ నివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ గణిత శాస్త్ర విభాగం అధిపతి హెచ్ఓడీ సీనియర్ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ కె.రమేష్ బాబుకు జాతీయ గణిత దినోత్సవం సందర్భంగా శ్రీనివాస రామానుజన్ ఎక్సలెన్సీ అవార్డు 2023ను అందజేయనున్నారు. ఈ మేరకు తెలంగాణ రాష్ట్రం నుంచి ఒక్కరికే ఎంపిక చేసినట్టు తెలంగాణ మేధావుల ఫోరం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ రాజ్ నారాయన్ ముదిరాజ్, కార్యదర్శి డాక్టర్ మొహమ్మద్ అక్తర్ అలీ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. 25 సంవత్సరాలుగా గణిత శాస్త్రంలో ఎనలేని కృషి చేస్తున్నారని, గణిత శాస్త్రంలో జాతీయ, అంతర్జాతీయ సదస్సులలో ప్రసంగం, పరిశోధనలు జరిపి ప్రసంగించి పేపర్ సబ్మిట్ చేసినట్టు చెప్పారు. యూనివర్సిటీ బోర్డ్ ఆఫ్ స్టడీస్‌లో డిగ్రీ ,పీజీ ,ఇంజనీరింగ్ కళాశాలలో సేవలంది స్తున్నారు. విద్యారంగంలో, కలకత్తాలో ద బెస్ట్ ఫ్యాకల్టీ బ్రౌన్డింగ్ అవార్డు 2021, డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం లైఫ్ టైం అచ్యుమెంట్ అవార్డు పాండిచ్చేరిలో కైవసం చేసుకు న్నారు.

ఈ కార్యక్రమంలో ప్రొ. బి లక్ష్మయ్య మాజీ ఓఎస్‌డీ, వీసీ ఓయూ, ఓయూ జియోగ్రఫీ విభాగంలో హెచ్ఓడీగా రిటైర్ అయిన ప్రొ. బి లక్ష్మయ్య ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించి డాక్టర్ కే రమేష్ బాబుకు శాలువా, మెమొంటో పూలమాలతో సత్కరించి అవార్డు ప్రదానం చేస్తారన్నారు.

డీఈవో కార్యాలయంలో ఘనంగా క్రిస్మస్ వేడుకలు



- స్కూల్ ఎడ్యుకేషన్ యూనిట్ ఆధ్వర్యంలో పలువురికి సన్మానం

నవతెలంగాణ-సిటీబ్యూరో

జిల్లా విద్యాశాఖలో క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరిగాయి. బుధవారం అబిడ్స్‌లోని డీఈవో కార్యాలయంలో టీఎన్జీవోస్ యూనియన్ స్కూల్ ఎడ్యుకేషన్ యూనిట్ హైదరాబాద్ జిల్లా అధ్యక్షుడు కె.ఆర్.రాజ్ కుమార్, కార్యదర్శి ఎం.భాస్కర్, అసోసియేట్ ప్రెసిడెంట్ డేవిడ్, కోశాధికారి ఎస్‌డీ ప్రేమ్ కుమార్, వారి కార్యవర్గం ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వేడుకలకు ముఖ్య అతిథులుగా టీఎన్జీవోస్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు ఎస్.ఎం.హుస్సేని (ముజీబ్), డీఈవో ఆర్.రోహిణీ, పాస్టర్ ప్రేమ్ కుమార్, జిల్లా పరీక్షల విభాగం అసిస్టెంట్ కమిషనర్ జి.నర్సింగ్ రావు ముఖ్యఅతిథులుగా హాజరై ప్రసంగించారు. డీఈవో కార్యాలయ ఉద్యోగులు, సిబ్బందికి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. ప్రపంచమంతటా ఉన్న క్రైస్తవులకు ఇది సంతోషకరమైన సమయమన్నారు. డీఈవో ఆఫీస్‌లో మతాలకు అతీతంగా అన్ని పండుగలూ జరుపుకుంటా మన్నారు. పాస్టర్ సందేశం అనంతరం కేక్ కట్ చేసి.. అతిథులను స్కూల్ ఎడ్యుకేషన్ నాయకులు శాలువతో సత్కారించారు. అనంతరం సెంట్రల్ యూనియన్ ఎగ్జిక్యూటివ్స్ చంద్రశేఖర్, పర్వతాలు సమక్షంలో యూనిట్ కార్యవర్గం ఉద్యోగుల సమస్యలపై డాక్టర్ ముజీబ్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి విక్రమ్ కుమార్, ఈసీ మెంబర్స్ శంకర్, శ్రీధర్, జాయింట్ సెక్రటరీ, ఈసీ ముజాహిద్ అలీ, ఠాకూర్, మొయినుద్దీన్, ప్రాథమిక సభ్యులు రమేష్, సూర్య, మీర్జా, సుదర్శన్, శివ, అరుణా, లావణ్య జేమ్స్, డేవిడ్ రతన్, విజయరావు, రాకేష్, రాణి, రేణుక, సునీల్, తదితరులు పాల్గొన్నారు.



జూబ్లీహిల్స్‌లో ఫ్లాగ్‌షిప్ స్టోర్ ప్రారంభం



నవతెలంగాణ-బంజారాహిల్స్


భారత సంప్రదాయ దుస్తుల బ్రాండ్‌లలో అగ్రగామిగా ఉన్న మైసూర్ శారీ ఉద్యోగ్ సంస్థ హైదరాబాద్ నగరంలోని జూబ్లీహిల్స్‌లో కొత్త అవుట్‌లెట్ ఫ్లాగ్‌షిప్ స్టోర్‌ను బుధవారం ప్రారంభిం చింది. ఈ మేరకు మైసూర్ శారీ ఉద్యోగ్ వ్యవస్థాపకులలో ఒకరైన దినేష్ తలేరా మోడల్స్ తో కలిసి ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ హస్తకళ చేనేత సంప్రదాయాలకు సంరక్షణగా ఉంటూ బెంగుళూరులోని స్టోర్‌తో ఈ స్టోర్‌ను అనుసంధానం చేస్తూ చేనేతకు హస్తకళ సంప్రదాయాలకు నిదర్శనంగా ఉండాలని లక్ష్యంతో ముందుకు వెళుతున్నామని తెలిపారు. జూబ్లీహిల్స్ పెద్దమ్మ గుడి మెట్రో స్టేషన్ వద్ద ప్రారంభమైన తమ నూతన స్టోర్ సుమారు నాలుగు అంతస్తులలో 15 వేల చదరపు అడుగుల విస్తీర్ణంలో ఏర్పాటు చేసినట్టు చెప్పారు. కొత్త స్టోర్‌లో స్వచ్ఛమైన పట్టు చీరలు, లెహంగాలు, బట్టలు (ఫాబ్రిక్స్), రెడీ-టు-వేర్, కుట్టని సూట్లు, సల్వార్ కమీజ్, దుపట్టాల అద్భుతమైన కలెక్షన్లు వినియోగదారులకు అందుబాటులో ఉన్నాయని వివరించారు. ఇవన్నీ సంప్రదాయ, సమకాలీన శైలులను సజావుగా మిళితం చేసి ప్రతి సందర్భానికి అనుగుణంగా ఉంటాయనీ తెలియజేస్తూ https://www.mysoresareeudyog.com/ను సంప్రదించాలని సూచించారు.

'ఎరుకలకు రాజకీయ అవకాశాలు కల్పించాలి'



నవతెలంగాణ-ఓయూ

తెలంగాణ ఏకలవ్య రాజకీయ జేఏసి ప్రదేశ్ కాంగ్రెస్‌కు అనుకూలంగా, మద్దతు గా జాయింట్ యాక్షన్ కమిటీ చైర్మెన్ గా సుల్తాన్ యాదగిరి ఆధ్వర్యంలో ఓయూ ఆర్ట్స్ కళాశాలలో జరిగిన రాష్ట్ర స్థాయి ముఖ్య నాయకుల రౌండ్ టేబుల్ సమావేశంలో తీర్మానం చేశారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర స్థాయిలో ఎరుకల సామాజిక వర్గానికి ప్రభుత్వం రాజకీయంగా అవకాశాల కోసం ప్రకటించిన ఎరుకల కార్పొరేషన్ ను ఏర్పాటు చేసే దశలో ఎస్టీ కమిషన్ ఏర్పాటు చేసే విధంగా విద్యా పరంగా అన్ని యూనివర్సిటీలలో పీజీ సీట్లను ఎరుకల సామాజిక వర్గానికి పెంచే విధంగా న్యాయం చెయాలన్నారు. కాంగ్రెస్ పార్టీలో అనేక సంవత్సరాలనుండి నిరంతరంగా పనిచేస్తున్న వారిని గుర్తించి నామినేటెడ్, కార్పొరేషన్ పదవులను కేటాయించాలని అందులో భాగంగా తెలంగాణ రాష్ట్రం కోసం అమరులైన జనగాం జిల్లాలో గల రెండు కుటుంబాలకు ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు.ఈ రౌండ్ టేబుల్ సమావేశంలో మేడ శ్రీను ఓయూ, బుడ్డ సత్యనారాయణ, బనాపురం రఘు, రాయపురం సమ్మయ్య, కూరాకుల కృష్ణ, కూరాకుల శ్రీనివాస్, నల్లగొండ సమ్మయ్య ఓయూ ,దేవసరి పాండు,మానుపాటి వినోద్, శ్రీరామ్ శివకుమార్, రాయపురం సంపత్, శ్రీరాముల జ్ఞానేశ్వర్, ధనుంజయ్, కోనేరు నర్సింహ్మ, కిష్టయ్య కొడంగల్ మొదలగు వారు ఈ రౌండ్ టేబుల్ సమావేశంలో పాల్గొన్నారు.



శ్రీ త్యాగరాయగాన సభలోని కళా దీక్షితులు కళా వేదిక పై ప్రదీప్ చంద్ర ఈవెంట్స్ నిర్వహణ లో తెలుగు హిందీ సినీ పాటల విభావరి జరిగింది. ప్రదీప్ చంద్ర సహా గాయకులు స్వర్ణ,రామా దేవి, లక్ష్మి రత్నం, జ్యోత్స్న, సరస్వతి, కోనేరుజైహింద్, ఖాసీం,కృష్ణ ప్రసాద్, ఆచార్యులు తదితరులు మధురమైన గీతాలను గానం చేసి శ్రోతలను ముగ్ధులు చేశారు. అనంతరం జరిగిన సభా కార్యక్ర మంలో గాయనీ గాయకులు అందరూ సామాజిక సేవకుడు కళా పోషకుడు మల్లెపూల వెంకట రమణను ఆత్మీయంగా సత్కరించి ఆయనకు కళల పట్ల అభిరుచిని కళాకారులకు అందిస్తున్న సహకారాన్ని ప్రశంసించారు.

నవతెలంగాణ-కల్చరల్

'మెజారిటీ అభిప్రాయాన్నే పరిగణలోకి తీసుకుంటాం'

నవతెలంగాణ-బంజారాహిల్స్

క్రిస్మస్ పండగను పురస్కరించుకొని క్రిస్టియన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బుధవారం బంజారాహిల్స్ జీహెచ్ఎంసి కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో నూతన కమిటీ సభ్యుల ఎన్నిక కార్యక్రమంలో ప్రభుత్వ ఆదేశాల అనుసారంగా పాల్గొన్న షేక్‌పేట్ తాసిల్దార్ అనిత రెడ్డి,ప్రభుత్వం ఏర్పాటు చేసిన ప్రత్యేక నోడల్ అధికారి రాజేందర్, ఇతర ప్రభుత్వ అధికారుల సమక్షంలోనే సభ్యుల మధ్య చిన్నపాటి వాగ్వాదం,రసభస చోటుచేసుకుంది.ఖైరతాబాద్ నియోజకవర్గ క్రిస్టియన్ అసోసియేషన్ చైర్మెన్ పాస్టర్ ప్రభు దాస్ కలగజేసుకుని బస్తీ వాసుల కోసం ప్రత్యేకంగా అన్ని వసతులు ఏర్పాటు చేస్తున్న ప్రభు త్వానికి సహకరించాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. ప్రభుత్వ విధానానికి అలాగే అధికారులకూ పూర్తిగా సహకారం అందించి ఈ అంతర్గత సమస్యలను పరిష్క రించుకుని మెజార్టీ పాస్టర్ల లేదా చర్చిలకు సేవలు అందించి పేదలకు అండగా ఉండే వారి అభిప్రాయాలను పరిగణ నలోకి తీసుకుని కమిటీలను ఏర్పాటు చేయాలని కోరారు. గతంలో ఈ కమిటీలలో పూర్తిగా రాజకీయ జోక్యం ఉండేదని విమర్శలు ఉన్నాయి. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డాక జరుగుతున్న క్రిస్మస్ పండుగ నేపథ్యంలో ప్రభుత్వ అధికారుల జోక్యంతో పటిష్టమైన డాటా సేకరించి వారి అభిప్రాయాలను ముఖ్యంగా మెజారిటీ సభ్యుల అభిప్రాయాలను పరిగణలోకి తీసుకొని కమిటీలను సిద్ధం చేసి ప్రభుత్వం అందించే కానుకలను పండుగకు కావలసిన ఏర్పాట్లను సిద్ధం చేయాలని సూచించినట్టు అధికారులు తెలిపారు. అందరి ఏకాభిప్రాయ నిర్ణయం తర్వాతే కమిటీలను ఏర్పాటు చేసి ప్రభుత్వానికి పంపుతామని ఆ తర్వాతే ప్రభుత్వం అందించే అన్ని సౌకర్యాలను తమ వద్ద ఉన్న రికార్డుల ప్రకారం పంపిణీ చేస్తామని ఖైరతాబాద్ నియోజకవర్గ క్రిస్టియన్ అసోసి యేషన్ సభ్యులు, పాస్టర్లకు అధికారులు వివరించారు. గతంలో ఈ పండగకు ఎమ్మెల్యే ప్రత్యేకంగా నిధులు కానుకలు అందజేస్తే కార్పొరేటర్లు సైతం ప్రభుత్వ అందించే కానుకలతో పాటు ప్రత్యేక నిధులు మంజూరు చేసి ఘనంగా నిర్వహించేవారు.కానీ మొదటిసారి రాజకీయాలకు అతీతంగా పూర్తి భిన్నంగా క్రిస్మస్ వేడుకలు జరగడం విశేషమని చెప్పవచ్చు.

PUBLIC NOTICE

The General public are hereby informed that **Sri. Kadari Yadaiah S/o late Kadari Sukkaiah** aged about 57 years, Occ: Business, R/o. H. No. 11-1-30, Bapunagar, Saroornagar, Hyderabad 500 035 approached my client Ms. Shriram Finance Ltd, Himayathnagar Branch, Hyderabad to obtain Loan by way of creating mortgage the below mentioned property by way of deposit of original title deed No: 3677/2016, dated 20.6.2016 regd., by S.R.O., Saroornagar in his favour with my client towards secure the loan amount

If any persons or Financial institutions have any objection, claim or interest or Right in the below mentioned property may approach the undersigned within seven days from the date of this publication, otherwise my client will proceed with the transaction

SCHEDULE OF THE PROPERTY

All that the part of house bearing GHMC No 11-1-100 (old No: 1-30), admesuring 72 sq, yards or 60.19 sq. mtrs, out of 291.33 sq yards situated at Saroornagar old village and Mandal, under LB Nagar Circle-III. R.R. District, & bounded by **North:** part of same house belongs to K. Jangaiah, **South** : part of same house belongs to K. Yadaiah, **East**-Road, **West** : Neighbours House

N.V.RAMANA MURTHY,
ADVOCATE
1-2-215/15/2 DOMALGUDA, HYDERABAD.
PHONE : 9440142424

IN THE COURT OF THE II ADDITIONAL CHIEF JUDGE CITY CIVIL COURT AT: HYDERABAD
I.A.No.610 OF 2018
IN
O.S.No.604 OF 1999

Between:
M/s.SHIVA TEX YARN LIMITED (formerly M/s.ANNAMALLAI FINANCE LIMITED) COIMBATORE
...Petitioner / Plaintiff
And
M/s.MIDLAND INDUSTRIES LIMITED and another
...Respondents / Defendants

01. M/s.MIDLAND INDUSTRIES LIMITED, Represented by its Managing Director Sri R.S.N. Raju, 31, Dwaraka puri Colony, Opp: Saibaba Temple, Punjagutta, HYDERABAD-500 082.
02. R.S.N.RAJU, S/o.Narasimha Raju, Plot No.37, Road No.5, Jubilee Hills HYDERABAD-500033.

The Petitioner/Plaintiff above named filed the above I.A.No.610 of 2018 to restore the suit bearing O.S.No.604 of 2019 to its original place by setting aside the dismissal order dated 06.02.2018. The case is posted for your appearance before Honorable Court. If you fail to appear before the Honorable Court on 09.01.2024 at 10.30 A.M. either in person or through Counsel the matter will be decided in your absence.

//BY ORDER OF THE COURT//
Dishit Bhattacharjee
B.satish
Advocates
Flat No.101 &102, Nirman Tower, East Marredpally, Secunderabad-500 026.
Mobile No.9949936611
Email: dishit.bhattacharjee@gmail.com

IN THE COURT OF THE HON'BLE 1st ADDL SENOIR CIVIL JUDGE CUM ADDL ASSISTANT SESSIONS JUDGE MEDCHAL- MALKAJGIRI DISTRICT.
AT: MEDCHAL
O.S. NO 202 OF 2023

BETWEEN :-
1) Bangaru Prabhakar S/o. Bangaru Brahmaiah, aged about 58 years, Occ; Business,
2) Bangaru Arun Kumar, S/o. Bangaru Prabhakar, Aged about 30 years, Occ: Private Employee,
3) Bangaru Vaishnavi, D/o. Bangaru Prabhakar Aged about 27 years, Occ: Private Employee,
4) Bangaru Shailaja. D/o. Bangaru Prabhakar aged about 25 years, Occ: Private Employee,
All are Residing at House No. 338, Devender Nagar, Sri Sai Nagar, Bachupally Mandal, Medchal Malkajigiri District - 500090 Telangana State.
.....Plaintiffs
AND
1) The Manager, State Bank of India, Narsapur X Road, Balanagar Branch, Hyderabad-500037,
2) The Tahsildar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri District Telangana State.
ALL Concerned
.....Defendants

NOTICE

Take notice that the plaintiffs have filed the suit vide OS No. 202/2023 for declaration of legal heirs of Late. Bangaru Ramdevi, who died on 25-07-2019, in respect of Plot bearing No. 97/B, admeasuring 320.0 Sq. yards, in survey No. 342, OF ALEAP INDUSTRIAL ESTATE, Situated at Gajularamaram Village, Quthbullapur Mandal, Medchal-Malkajgiri District, Telangana State, The Hon'ble court was pleased to direct the Defendants to appear before this court on **22-01-2024 at 10.30 A.M.** either in person or through an Advocate for any objections, claims of rights/ interest in the above said property with relevant documents, failing which the matter will be decided in your absence as per law

(By Order of court)
B. SUDHAKAR & Associate
Advocates
H.NO. 779, Pragathi Nagar, Nizampet Post, Medchal-Malkajgiri District-500090, Telangna State
Mobile: 9603759885

IN THE COURT OF THE II ADDITIONAL CHIEF JUDGE CITY CIVIL COURT AT: HYDERABAD
I.A.No.392 OF 2018
IN
O.S.No.621 OF 1999

Between:
M/s.SHIVA TEX YARN LIMITED (formerly M/s.ANNAMALLAI FINANCE LIMITED) COIMBATORE
...Petitioner / Plaintiff
And
M/s.MIDLAND INDUSTRIES LIMITED and others
...Respondents / Defendants

01. M/s.MIDLAND INDUSTRIES LIMITED, Represented by its Managing Director Sri R.S.N. Raju, 31, Dwaraka puri Colony, Opp: Saibaba Temple, Punjagutta, HYDERABAD-500 082.
02. R.S.N.RAJU, S/o. Narasimha Raju, Plot No.37, Road No.5, Jubilee Hills HYDERABAD-500 033.
03. R.VIJAYA KUMARI, W/o.R.S.N. Raju, Plot No.816, Road No.41, Jubilee Hills, HYDERABAD-500 033.

The Petitioner/Plaintiff above named filed the above I.A.No.392 of 2018 to restore the suit bearing O.S.No. 621 of 2019 to its original place by setting aside the dismissal order dated 08.02.2018. The case is posted for your appearance before Honorable Court. If you fail to appear before the Honorable Court on 09.01.2024 at 10.30 A.M. either in person or through Counsel the matter will be decided in your absence.

//BY ORDER OF THE COURT//
Dishit Bhattacharjee
B.satish
Advocates
Flat No.101 &102, Nirman Tower, East Marredpally, Secunderabad-500 026.
Mobile No.9949936611
Email: dishit.bhattacharjee@gmail.com

IN THE COURT OF THE II ADDITIONAL CHIEF JUDGE CITY CIVIL COURT AT: HYDERABAD
I.A.No.386 OF 2018
IN
O.S.No.592 OF 1999

Between:
M/s.SHIVA TEX YARN LIMITED (formerly M/s.ANNAMALLAI FINANCE LIMITED) COIMBATORE
...Petitioner / Plaintiff
And
M/s.MIDLAND INDUSTRIES LIMITED and another
...Respondents / Defendants

01. M/s.MIDLAND INDUSTRIES LIMITED, Represented by its Managing Director Sri R.S.N. Raju, 31, Dwaraka puri Colony, Opp: Saibaba Temple, Punjagutta, HYDERABAD-500 082.
02. R.S.N.RAJU, S/o.Narasimha Raju, Plot No.37, Road No.5, Jubilee Hills HYDERABAD-500 033.

The Petitioner/Plaintiff above named filed the above I.A.No.386 of 2018 to restore the suit bearing O.S.No.592 of 2019 to its original place by setting aside the dismissal order dated 08.02.2018. The case is posted for your appearance before Honorable Court. If you fail to appear before the Honorable Court on 09.01.2024 at 10.30 A.M. either in person or through Counsel the matter will be decided in your absence.

//BY ORDER OF THE COURT//
Dishit Bhattacharjee
B.satish
Advocates
Flat No.101 &102, Nirman Tower, East Marredpally, Secunderabad-500 026.
Mobile No.9949936611
Email: dishit.bhattacharjee@gmail.com

బహిరంగ ప్రకటన

ఇందుమూలంగా సమస్త ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా శ్రీ ఎర్రాల రాజేష్ మరియు శ్రీమతి ఎర్రాల సౌందర్య గారు నా యొక్క క్లయింట్స్ అయినటువంటి పి.ఎన్.బి. హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ వారిని మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లాలోని మల్కాజ్‌గిరి సర్కిల్ అండ్ మండలంలో జిహెచ్ఎంసి పరిధిలోని నేరెడుమెట్‌లోని ఆర్.కె.హౌసింగ్ సొసైటీలోని సర్వే నెంబర్లు 296 మరియు 297లోని ప్లాట్ నెం.49, యూనివర్సల్ రెసిడెన్సి, రెండింటిని కలుపుకొని యు.డి.ఎస్ 30.00చ.గ. మున్సిపల్ నెం.30-265/21/49/జి-2 (పిటిఐఎన్ నెం.1170868244), గ్రౌండ్ ఫ్లోర్‌లోని ఫ్లాట్ నెం.2 యొక్క విస్తీర్ణం 675చ.అ. కారు పార్కింగ్ విస్తీర్ణం కలిగిన ఫ్లాట్ విస్తీర్ణాన్ని పరిగణనలోకి తీసుకొని రుణాలు చేయాలని సంప్రదించారు. ఇందుమూలంగా వారి ద్వారా రిప్రెజెంట్ చేసిన విషయం ఏమిటంటే తేది:01-04-2023న, సాయినాథ్‌పురం నుండి ఎ.ఎస్.రావు నగర్‌కు వెళ్లే క్రమంలో ఎస్.ఆర్.ఓ. మల్కాజ్‌గిరి వద్ద డాక్యుమెంట్ నెం.3263/2002, సయ్యద్ ఖాసీం అలీ ద్వారా ఏ.జి.పి.ఓ. హోల్డర్ ద్వారా ఎగ్జిక్యూట్ చేయబడినది, పి.సూర్యనారాయణ మరియు మెసర్స్ యూనివర్సల్ కన్‌స్ట్రక్షన్స్ వద్ద శ్రీమతి వి.శేషపద్మిని పేరిట ఉన్న డాక్యుమెంట్ పోయినది మరియు ఎంతగా వెదికినా లభ్యం కాలేదు. సదరు డాక్యుమెంట్ ఎవరికైనా దొరికినట్లయితే దిగువ సంతకందారుకు ఈ ప్రకటన జారీ చేసిన తేదీ నుండి 10రోజుల్లోపు సంప్రదించి అప్పగించాలని కోరడమైనది.

ఇందుమూలంగా ఎవరైనా వ్యక్తి లేదా వ్యక్తులకు పైన పేర్కొన్న ఆస్తికి సంబంధించి లేదా సంబంధిత రుణ లావాదేవీకి సంబంధించి ఎలాంటి అభ్యంతరాలైనా ఉన్నట్లయితే దయచేసి దిగువ సంతకందారును ముందస్తు అనుమతిని పొందిన అనంతరం ఉ.గం.10-30 నుంచి సా.గం.5-00 లోపు అన్ని రకాల డాక్యుమెంట్లతో పాటుగా ఈ ప్రకటన జారీ చేసిన తేదీ నుంచి 10 రోజుల్లోపు సంప్రదించాల్సిందిగా కోరడమైనది. పైన పేర్కొన్న నిర్దిష్ట గడువు ముగిసిన తర్వాత వచ్చే ఏవైనా అభ్యంతరాలు/హక్కులు పరిగణించబడవని తెలియజేయనైనది మరియు నా యొక్క క్లయింట్స్ రుణ లావాదేవీలను నిర్వహిస్తారని తెలియ జేయనైనది.

సం/-
(జి.వెంకటసుబ్బయ్య)
అడ్వకేట్
ఆఫీస్ నెం.221, 2వ అంతస్తు, కుబేర టవర్స్, నారాయణగూడ, హైదరాబాద్-29.
సెల్:9866573130

CHANGE OF NAME

The General Public are hereby informed that the name of Holy Mother PG College has changed as **"BADDAM BAL REDDY INSTITUTE OF TECHNOLOGY AND BUSINESS SCHOOL (BBRIT BUSINESS SCHOOL)".**

Sd/- The Secretary
HOLY MOTHER PG COLLEGE, BALAPUR, HYDERABAD

IN THE COURT OF THE HON'BLE JUNIOR CIVIL JUDGE: RANGA REDDY DISTRICT,
AT : MAHESHWARAM
O. S. No. 234 OF 2023

Between:-
1. Jasty Chandrika Rani, W/o. Late Jasty Satyanarayana, Age: 67 years, Occ:- Housewife, R/o Plot No.36 C, Eshwaripuri Colony, Sainikpuri, Hyderabad-500094.
2. K.Pavani, Wo.Manoj Kumar, D/o.Late Jasty Satyanarayana, Age: 42 Years, Occ: Housewife, R/o.H.No:1-1-284/31, Kapra Part, Kapra, Secuendrabad-500062.
..... Plaintiffs
AND
All concerned.
.....Defendants

NOTICE

Please take notice that the Plaintiffs herein has filed the Suit for Declaration of Legal Heirs of Deceased Late Jasty Satyanarayana. The suit is stands posted to 27-12-2023 for appearance. If anybody have any right or claim regarding the mentioned suit schedule properties. The Concerned will be required to present before the Hon'ble Junior Civil Judge at Maheshwaram on **27-12-2023 at 10:30am,** either in person or through an advocate, failing which the Hon'ble Court shall proceed to determine the matter exparte.

(BY ORDER OF THE COURT)
Kunde Mahesh
Advocate,
Hyderabad
Advocate for Plaintiffs.

IN THE COURT OF THE HON'BLE XXII JUNIOR CIVIL JUDGE CITY CIVIL COURT
AT: HYDERABAD
O.S.NO. 181 OF 2022

Between:
1.Vittal Mahender son of Late V. Mahanandam Aged about 59 years. Occ; Government Service.
2.Vittal Maheshwar son of Late V.Mahanandam, Aged about 56 years, Occ: Government Service, both are residents of 8-2-45 & 46 Srinagar colony road, Panjagutta, Hyderabad - 500082. Phone No. 9491421829, 9848412053
.....Plaintiffs
AND
Smt.Lenkala Renuka wife of Karra Raju, Aged about 35 years, Occ: Proprietor of M/s Shiva Sai Home Decors, H.No.8-2-45 & 46, Ground Floor, Shop No.3, Sri NagarColony Road, Panjagutta, Hyd - 500 082. Also at 10 SRT, Besides RBI Quarters, Ameerpet, Hyd-500016. Phone No. 8367030710., 9705210710, 9121780100
.....Defendant

Please take notice that the plaintiff herein filed the above suit in OS NO.181 OF 2022, on the file of XXII nd Junior Civil Judge, city civil court at Hyderabad, for eviction mesane profits and arrears of the rent, the said suit is posted before the XXII nd Junior Civil Judge, city civil court at Hyderabad on **28-12-2023,** you are hereby directed to appear before the said court on **28-12-2023** either in person or through an advocate, or else the matter will be decided ex-parte.

P.RAMACHANDRAN
ADVOCATE
Office: Flat No.6, 2nd Floor, Dharam Apartments, Opp: Begumpet Post office, Begumpet, Hyd-500 016. Ph: 98482 57678

IN THE COURT OF THE VI JUNIOR CIVIL JUDGED CITY CIVIL COURT
AT: HYDERABAD
E.P.No.18 of 2021
IN
O.S.No.5011 of 1992

Between:
Om Prakash Gupta & others
.....Petitioners/DHR
And
The Govt.of A.P.(now Telangana)& others
.....Respondents/JDRs

TO,
8.MangatRai (died) per L.Rs.
9.Omprakash S/o.Fathe Chand, Aged about 75years,Occ:Business
10.Lali Bai W/o.late Balkishan, Agedabout67years,Occ:Household
11.Manikchand,S/o.lateBalkishan, Aged about 57years,Occ:Business
12.Suresh Kumar (died on 4-7-2019) No.8 to 12 are R/o.21-2-121 to 130, 131 and 131/1to 6, Gulzar House, Hyderabad.

NOTICE

Please take notice that the DHR has filed the above against the JDr No.3 and 4 for compliance of the Judgment and Decree passed in the above suit. As this Hon'ble Court has ordered to issue notice to the above parties you are hereby informed that the above E.P. is posted to **2nd January 2024** for your appearance and counter if any. Please make it convenient to appear before the above said Hon'ble Court on **02-01-2014** either in person or through your counsel failing which necessary orders may be passed in your absence.

Take notice accordingly
(By order)
Vesantrao Deshpande
Advocate
Flat No. 301/B, H.No.1-1-283/B, Opp: Me-seva, Chikkadkpally. COUNSEL FOR THE PETITIONERS/DHRS, Hyderabad-500020
Mobile No: 9949559896

PUBLIC NOTICE

THE GENERAL PUBLIC HEREBY INFORMED THAT MY CLIENTS 1.MR.PRAKASH MASKERI S/O PRABHAKAR MASKERI. 2. MRS.SADHANA MASKERI W/O PRAKASH MASKERI. LOST THEIR ORIGINAL SALE DEED DOCUMENTS BEARING NO 2197/1994 OF NANDHIMANGALAM VILLAGE HOSUR TAMILNADU WHILE TRAVELING AND NOT TRACEABLE. IF ANY ONE FIND THE SAME PLS CONTACT.

ADVOCATES ASSOCIATES
CONTACT NUMBER **8247295139**

IN THE COURT OF THE HON'BLE XIth JUNIOR CIVIL JUDGE, CITY CIVIL COURT,
AT : SECUNDERABAD
O.S.No.991 of 2023

Between:-
N.Surya Prakash and others
.....Plaintiffs
Verses
The Tehsildhar and another
.....Defendants

To,
All Concerned

Notice hereby to the general public that my client N.Surya Prakash and others 1.N.Surya Prakash, S/o.N. Venkatanarayana, Age: 79, Occ: Service, 2.Shiva Rama Krishna Narayanabhatla, S/o.N. Surya Prakash, Aged 52 yrs, Occ: Private Employee, 3.N.Vijay Kumar, S/o.N. Surya Prakash, Aged 49 yrs, Occ: Private Employee, All R/o.12-11-1365/A, Boudha nagar, Warasi guda, Secunderabad., do hereby state that the facts mentioned above are true to the best of my knowledge, information and belief. Hence verified on this the 20thday of December, 2023 at Secundera bad, case vide O.S.No. 991 of 2023, on the file of Hon'ble XIth Junior civil judge, City Civil Court at Secunderabad, seeking declaration of legal heir, that my client has to be declare Legal Heir of Late **Smt. NARAYANABATLA SITA** on this aspect if any person or persons have any rights, objections or claims against said issue are hereby appear personally or through pleader/advocate with all documentary proofs before the Hon'ble court on **27.12.2023 at 10.30 am**, if in case no any objections are received the case will be decided as per law.

Sd/-
DE.GANESH
V.DEEPTHI GOUD
ADVOCATES
O/A:H.No.12, Picket, Marredpally, Secunderabad, Cell : 9866243047

IN THE COURT OF THE HON'BLE XX th JUNIOR CIVIL JUDGE: CCC
AT: HYDERABAD
I.A. No. 1028 OF 2023
IN
O.S. No. 915 OF 2018

BETWEEN:-
1. Smt. T. Sirisha D/o. Dr. T. Narayan Reddy, Aged about 36yrs, Occ: Household, Rep by her GPA Holder. Dr. T. Narayan Reddy, S/o. Papi Reddy, Aged about 70yrs, Occ: Medical Practioner, R/o Flat No.207 Block No. A2, Indu Aranya Apts. Nagole Bandlaguda.
2. Smt. Roopi Reddy Lakshmi, D/o. Ch. Narasimha Reddy, Aged about 69yrs, Occ: Household, R/o.H. No.1-7-1348, Advocate Colony Hanumakonda, Warangal District.
3. Smt. T. Srilatha D/o. Dr. T. Narayan Reddy, Aged about:38yrs, Occ: Household, Defendants 1 to 3 are R/o.F.No.207, Block A2, Indhu Aranya, Pallavai Apts, Nagole, Bandlaguda, Ranga Reddy District. Rep by her GPA Holder
4. T. Purshotam Reddy S/o. Papi Reddy, Aged about 73 yrs Occ: Retired employe, R/o H.No.3113, Parimala colony, Komatipalli Village Hasanparthy, Mandal, Warangal Dist. Telangana.
...... Petitioners/Plaintiffs
And
1. M/s.Pride India Developers Rep.by its Chirman & Managing Director, Abdul Haleem Baig, S/o.Late Abdul Faiz Baig, Having office at # 18-14-6, G.M. Nagar, Kanchanbagh, Santhosh Nagar X Road, Hyderabad.
2. Kamal Siddeque, S/o. Not known, aged: Major, Occ: Business, Having office at # 18-14-6, G.M. Nagar, Kanchanbagh, Santhosh Nagar X Road, Hyderabad Imran S/o. Not known, aged: Major Occ: Business, Having office at # 18-14-6, G.M. Nagar, Kanchan bagh, Santhosh Nagar X Road, Hyderabad
.... Respondents/Defendants

The Respondents/Defendants in the above suit are here by informed that the plaintiffs herein have filed the above suit for injunction on the file of the XX th junior civil judge; City Civil Court, Hyderabad, and same is coming for plaintiffs' trial. Plaintiffs filed IA.No.1028 of 2023 to receive additional documents. The Hon'ble court ordered Paper Publication against Respondents/ Defendants No.2 and 3 to appear before the XX th junior civil judge: City Civil Court, Hyderabad, on **12-12-2023 at 10:30 AM** either in person or through your counsel, otherwise the Hon'ble court shall proceed further.

"By the order of the Court Hon'ble XX th junior civil judge: City Civil Court, Hyderabad" Hence this notice.
P. DAMODAR REDDY, ADVOCATE
H.NO.7-1-29, FLAT NO. BG-4, UNITED AVENUE NORTH END, LEELA NAGAR, AMEERPET, HYDERABAD, TELANGANA-500016. Ph: 9704638568

IN THE COURT OF THE HON'BLE MACT CUM IV-ADDL DISTRICT JUDGE
AT : MAHABUBNAGAR
O.P.No.397 of 2022

Between:
Palamoori Lingam
...Petitioner
And
Bandra Raju and others
...Respondents

NOTICE

To,
M/s Granules India Ltd.,Rep.by it's M.D.N.Jitendra S/o not kno wn,aged major,Occ;Business and owner of Mini Bus bearing No. TS07UCOO39 R/o Suraram,Jeedi metla,Hyderabad.
...Respondent No.2

Take notice that the above O.P.filed for compensation under 166 of M.V. Act, r/w Rule-475 of M.V.Rules against you and others before the Hon'ble MACT cum IV-Addl.District Judge,Mahabubnagar and it is posted on 05-01-2024 for your appearance,in person or through an authorized agent,in case if you failed to appear before this Hon'ble Court on 05-01-2024 at 10:30 AM,the petition will be decided ex-parte basing on the records available on record.

"By the order of the Hon'ble MACT cum IV-Addl.District Judge,Mahabubnagar"
Sri.Sivanna, B.Com,LL.B., Advocate, Mahabubnagar.

IN THE COURT OF HONOUBLE JUNIOR CIVIL JUDGE CUM XIV ADDL. METROPOLITAN MAGISTRATE: R.R.DISTRICT AT: HAYATHNAGAR
O.S.NO 913 OF 2023

BETWEEN:
M.Krishna Goud
.....PLAINTIFF
AND
The Thasildar & another
.....DEFENDANTS
TO,
All concern
......Defendant No.2

NOTICE

That the Plaintiff filed the above Suit for declaration to declare him as legal heir and successor of deceased **Muddagowni Pandari Goud** who expired on **10/08/2014** to succeed his Suit Property bearing Plot No.1 South Part admeasuring 42 sq. yards or 35.11 sq. meters in Survey No.154 Part, 188 Part and 189 Part situated at Akhila ndeshwarinagar, Sahebnagar Village, Hayathnagar Revenue Mandal, R.R. District, bounded by:
NORTH : Plot No.1 North Part;
SOUTH : Plot No.2
EAST : Neighbour's land
WEST : 30 Feet wide Road
against you and Defendant No.1 before the above Honourable Court and the same is posted to **29/12/2023** for your appearance. If any person/s have any objections, make it convenient to appear on **29/12/2023 at 10.30 AM** before the above Hon'ble Court either in person or through Advocate, otherwise, the matter will be decided in your absence.

//By order of the Hon'ble Court//
B.MOHAN GOUD
Advocates
Flat No. 203, Sai Harsha Towers, Hasthinapuram, Hyderabad.
COUNSEL FOR PLAINTIFF

IN THE COURT OF THE HON'BLE VI ADDITIONAL DISTRCIT JUDGE RANGA REDDY DISTRICT AT : KUKATPALLY
O.S.NO. 112 OF 2021

BETWEEN:
A.MALLESH @ A.MALLESH YADAV and others
.....PLAINTIFFS
AND
SMT.BUYYA RUKKAMMA and others
.....DEFENDANTS

TO
29. M.VENKAIAH S/o. M.Ankaiah, Aged about 68 Years, Occ: Retired, R/o. 6-3-903/A/B, Somajiguda, Hyderabad-500 022.
32. M.SRINIVAS S/o. Late Mallesh, Aged about 42 Years, Occ: Business, R/o.1-88, Masjidbanda, Kondapur, Hyderabad.
33. GHANTA SRAVAN KUMAR S/o. Shyam Sunder Rao, Aged about 45 Years, Occ: Employee, R/o.HIG 465, BHEL Township, R.C.Puram, Hyderabad.
34. SMT.SHILPA PAIDIPALLY W/o. Ghanta Sravan Kumar, Aged about 40 Years, Occ: Housewife, R/o.HIG 465, BHEL Township, R.C.Puram, Hyderabad.

NOTICE

The Plaintiffs herein had filed the above Suit for Declaration and Consequential Injunction against the Defendants herein. The Hon'ble Court had Ordered for publication of this Notice for appearance of Defendant Nos. 29, 32, 33 & 34 in the above Suit and the matter is posted to **12.01.2024 at 10.30 A.M.** Therefore, you may appear before the Hon'ble VI Additional District Judge, Ranga Reddy District at Kukatpally, either personally or through authorized Counsel or otherwise the matter will be adjudicated in due process of Law.

Hence, this Notice.
[BY ORDER OF THE COURT]
Sd/-
For
M/s RESU LAW OFFICE
Advocates.

IN THE COURT OF THE HON'BLE II ADDL. FAMILY COURT INTEGRATED FAMILY COURT PURANI HAVELI AT HYDERABAD, TELANGANA STATE.
M.C. NO. 1123 OF 2022

Between:-
Smt. P. Punyavthi alias Rupa, & another
......Petitioners
AND
Derangula Kumar,
........Respondent

N O T I C E

To,
Mr. Derangula Kumar, S/o D. Yadaiah, R/o H.No. 10-133, Prashanthi Nagar, Near Balapur X Road, Meerpet, Saroor Nagar, K.V. Ranga Reddy Dist.
Presently R/o Bommenapalle(V), Achampet(M), Nagarkurnool Dist-509375.

Sir,
Please take notice that the above name petitioner has filed the above M.C, against the respondent for Maintenance and the said M.C., is stand posted on **09-01-2024** at 10.30 A.M., for your appearance. If any person or persons have got any objections, they may appear before the above said Hon'ble Court, on the above said date and time, failing which the matter will be decided as per law.

("By Order Of the Court")
(SYED KAREEMULLAH)
(TS / 2011 / 2006)
ADVOCATE
M/s. M.A. RASHEED QURESHI LAW FIRM & ASSOCIATES
Off: 22-2-199, Flat No.102, First Floor, City Prime Complex, Komatwadi, I/s Dabeerpura, Hyderabad, Telangana State.
Cell: 9399964789.

IN THE COURT OF THE HON'BLE V ADDITIONAL DISTRICT JUDGE RANGA REDDY DISTRICT AT : L.B.NAGAR
O.S.NO. 225 OF 2021

BETWEEN :-
SRI N. RAMI REDDY
.....PLAINTIFF
A N D
SRI. SYED AHMED QUADRI and others
.....DEFENDANTS

TO
1. SYED AHMED SHAH QUADRI S/o Khasim Shah Quadri, Aged about 41 Years, Occ: Private Service, R/o. 9-4-57/A/1, Hakeempet Kunta, Tolichowki, Golconda, Hyderabad District – 500 008.
7. YADUL PASHA S/o Rasheed Abdul, Aged about 37 Years, Occ: Business, R/o. 9-4-57/A/1, Hakeempet Kunta, Tolichowki, Golconda, Hyderabad District - 500 008.

NOTICE

The Plaintiffs herein had filed the above Suit for Declaration, Recovery of Possession and Consequential Injunction against the Defendants herein. The Hon'ble Court had Ordered for publication of this Notice for appearance of Defendant Nos. 1 and 7 in the above Suit and the matter is posted to **25.01.2024** at 10.30 A.M. Therefore, you may appear before the Hon'ble V Additional District Judge, Ranga Reddy District at L.B.Nagar either personally or through authorized Counsel or otherwise the matter will be adjudicated in due process of Law.

Hence, this Notice.
[BY ORDER OF THE COURT]
For
M/s RESU LAW OFFICE
Advocates.

IN THE COURT OF THE HON'BLE V ADDITIONAL DISTRICT JUDGE RANGA REDDY DISTRICT AT : L.B.NAGAR
O.S.NO. 225 OF 2021

BETWEEN:-
SRI N. RAMI REDDY
.....PLAINTIFF
A N D
SRI. SYED AHMED QUADRI and others
.....DEFENDANTS

TO
10. THE COMMISSIONER Manikonda Municipality, Represented by its Commissioner, Having its office at Manikonda, Gandipet Mandal, Ranga Reddy District.

NOTICE

The Plaintiffs herein had filed the above Suit for Declaration, Recovery of Possession and Consequential Injunction against the Defendants herein. The Hon'ble Court had Ordered for publication of this Notice for appearance of Defendant Nos. 10 in the above Suit and the matter is posted to **25.01.2024 at 10.30 A.M.** Therefore, you may appear before the Hon'ble V Additional District Judge, Ranga Reddy District at L.B.Nagar either personally or through authorized Counsel or otherwise the matter will be adjudicated in due process of Law.

Hence, this Notice.
[BY ORDER OF THE COURT]
For
M/s RESU LAW OFFICE
Advocates.

IN THE COURT OF THE HON'BLE JUNIOR CIVIL JUDGE AT: CHEVELLA, RANGA REDDY DISTRICT
I.A.NO. 1690 OF 2023
IN
O.S.NO. 44 OF 2022

BETWEEN:-
Smt. Pulumamidi Lalitha & others
.....Petitioners/Plaintiffs
A N D
Sirangari Govind Reddy & another
.....Respondents/Defendants

To,
R-2) M/s Sark Projects India Private Limited represented by its Manager (Operations) G Venkateshwar Rao S/o Jagapathi, Aged about 41 years, Occ: Business, R/o.H.No.6-109, Mokila village, Shankerpally Mandal, Ranga Reddy District-501203, Telangana.
And also
Office at H.No.A-86, Journalist Colony, Jubilee Hills, Hyderabad.

Please take notice that the Petitioners/Plaintiffs have filed a petition in I.A.No.1690 of 2020 for appointment of Advocate commissioner to make the suit land into 5 equal shares, wherein you are the Respondent No.2/Defendant No.2 and the matter is posted to **13-02-2024** for your appearance. Therefore make it convenient to attend before the Hon'ble court on the said date at 10-30 A.M either in person or through advocate or else the matter will be heard in your absence.

// By order of the Hon'ble Court//
Sd/-
G. MAHESH KUMAR
M. MAHESH
ADVOCATES
Shankerpally, Ranga Reddy Dist.
Cell: 9866416816

IN THE COURT OF HON'BLE I ADDL. JUNIOR CIVIL JUDGE, RAJENDRA NAGAR.
AT: RAJENDRA NAGAR.
O.S. NO. 555 OF 2023.

Between :-
Talakanti Swaroopa Rani and others.
.......PLAINTIFFS.
AND
1. The Tahsildar, Gandipet Mandal.
2. All concerned.
.......DEFENDANTS.

N O T I C E

To,
All Concerned.
.....DEFENDANT No 2.

Sir/Madam,
Please take notice that the plaintiffs have filed suit for declaration to declare them for legal status of late Talakanti Anil Kumar Reddy in O.S.No.555 of 2023 on the file of above Court and the same is posted of 02-01-2024 for objections if any from anybody.

Incase anybody has got any objections, make it convenient to be present either yourself in person or through authorized agent before the above mentioned Court at 10.30 A.M. on **02-01-2024**. Otherwise the matter will be decided in ex-parte.

(BY ORDER OF THE COURT)
(Y.KONDAL REDDY)
Advocate
COUNSEL FOR PLAINTIFFS.
Flat No.309, My Home Mountview Apartments, Navodhaya Colony, Srinagar Colony, Hyderabad.
Cell Nos.9848296495, 9440496495

IN THE COURT OF THE HON'BLE IX ADDL DISTRICT JUDGE; RANGA REDDY DISTRICT: AT L.B.NAGAR
IA.NO 716 OF 2022
IN
OS.NO 1415 OF 2022

Between :-
D.Amrutha and others
...... Plaintiffs
AND
Nyalata Narayana and others
..... Defendants 11 TO 13

To,
1, E.Madhavi, S/o Late P.Ramananda Reddy, aged about 42 Years, Occ: House hold, R/o H.No 10-3-311/11, Ground Floor, Castle Hills Colony, Hyderabad
2, Pottapu Gautham, S/o Late P.Ramananda Reddy, aged about 40 Years, Occ: Business, R/o H.No 10-3-311/11, Ground Floor, Castle Hills Colony, Hyderabad
3, Pottapu Madhuri D/o Late P.Ramananda Reddy, aged about 37 Years, Occ: House hold, R/o H.No 10-3-311/11, Ground Floor, Castle Hills Colony, Hyderabad.

Place take notice in the above case was filed against you for Suit for partition and separate In respect of suit schedule property along with IA for not to alienating the suit schedule property to third parties and the case is pending before the above said court, the matter stands posted on 21.12.2023 at 10.30 A.M for your appearance. If you failed to appear on **21.12.2023** at 10.30 A.M either in person or through your counsel other wise the case will be decided against you.

(By Order of the Court)
HARIGOPAL NEELA,
B.Shirisha
ADVOCATE,
3-8-341, ROAD NO IV, CHANDRAPURI COLONY, L.B.NAGAR, HYDERABAD. PH 9959322088

IN THE COURT OF THE XIX JUNIOR CIVIL JUDGE CITY CIVIL COURT
AT: HYDERABAD
O.S.No.5515 of 2023

Between:-
M Padmini & Others
.....Plaintiffs
AND
The Tahsildar, Saidabad Mandal, Hyderabad District & Another
.....Defendants

NOTICE

To,
All concerned

Please take notice that the Plaintiffs have filed the suit for Declaration to declare them as legal heir of late MangallapallyJangaiah against the defendants, the case is posted on 04.01.2024 for your appearance if any, hence you are hereby directedtoappearbefore the Hon'ble Court on **04.01.2024 at 10:30 AM,** eitherinperson or through advocate, failing which the matter will bedecidedas per law. Hence this notice.

///BY THE ORDER OF THE HON'BLE COURT///
Mr. Deepesh Bahadur
Mr. Mohammed Asif
Advocates
Office at :
H.No. 2-2-1109/BK/LIG/28&29, Bathkammakunta, Bagh Amberpet, Hyderabad – 500013
Ph. 9573227757

మహారాజశ్రీ ఐదవ అదనపు జిల్లా జడ్జిగారి కోర్టు యందు మిర్యాలగూడ
A.S No.14 OF 2023

మధ్యన :
ధీరవత్ తుకారాం ...అప్పిలెంట్
మరియు
ధీరవత్ సక్కు మరియు ఇతరులు
....ప్రతివాదులు

To,
R-7) ధీరవత్ నాగేశ్వర రావు, తండ్రి: దాక్య, వయసు: 37 సంవత్సరాలు, వృత్తి: ప్రభుత్వ ఉద్యోగం,నివాసం:ఏడుకోట్లతండ,మిర్యాల గూడ పట్టణం మరియు మండలం, నల్గొండ జిల్లా ప్రస్తుత నివాసం ప్లాట్ నెంబర్: 158, Phase-II, రోడ్ నెంబర్-5, VT కాలనీ, TKR కాలనీ, వనస్థలిపురం, హైదరాబాద్.

ఇందు మూలముగా పై ప్రతివాదికి తెలియజేయునది ఏమనగా! పై అప్పిలెంట్ మీ పై మరియు ఇంతరుల పై పై కోర్టు వారి ఎదుట మహారాజ శ్రీ సీనియర్ సివిల్ జడ్జి గారి కోర్ట్, మిర్యాలగూడ గారు O.S.No. 154 OF 2012 నందు ఇచ్చినటువంటి తీర్పును సవాలు చేస్తూ పై అప్పిలు దావా వేసియున్నారు. ఇట్టి అప్పిలు దావాలో పై కోర్టు ద్వారా మీకు పలుమార్లు నోటీసులు పంపినప్పటికి మీకు ముట్టనందున కోర్టు వారి అనుమతితో ఇట్టి ప్రకటన జారీ చేయనైనది. కావున ఇట్టి ప్రకటనను కోర్టు నోటీసుగా భావించి పై ప్రతివాది ది.09-01-2024 నాడు ఉదయం గం॥ 10:30 ని॥ లకు పై కోర్టువారి ఎదుట స్వయంగా గాని లేదా వకీలుగారి ద్వారా గాని హాజరై ఏమైనా అక్షేపణలు ఉన్న యెడల తెలుపుకొనగలరు. లేని పక్షంలో కోర్టు వారు మీకు పరోక్షముగా తీర్మాణించెదరు.

(కోర్ట్ వారి అనుమతితో)

ఇట్లు
కంభం శ్రీనివాస రెడ్డి
మారం కిరణ్ కుమార్ రెడ్డి,
కాశీమళ్ళ విక్టర్ సుధీర్,
అడ్వకేట్లు, మిర్యాలగూడ.
సెల్ : 9849482677, 9885771369.
తేది: 21-12-2023
మిర్యాలగూడ.

IN THE COURT OF THE HON'BLE I ADDITIONAL DISTRICT JUDGE RANGA REDDY DISTRICT
AT : L.B.NAGAR
I.A.NO. 2105 OF 2022
IN
A.S.NO. 156 OF 2013

BETWEEN:-
CHAMA ANATH REDDY (Died per L.Rs) and others
.....PETITIONERS/ APPELLANTS
A N D
CHAMA VIJAY BHUSHAN REDDY and others
.....PETITIONERS/ PROPOSED APPELLANT NOs. 5 & 6
A N D
A.KRISHNA REDDY and others
.....RESPONDENTS/ RESPONDENTS/ PROPOSED RESPONDENT NO. 27

TO
27. CHAMA SHAILAJA W/o Sudhakar Reddy, Aged about 53 Years, Occ: Housewife, R/o. East Maredpally, Secunderabad.

NOTICE

The Appellants herein had filed the above Appeal to Set-A-Side Judgment in OS No. 989 of 2001 Respondents herein. The Appellants have then filed Interlocutory Application to bring the Legal Heirs of Appellant No.1. The Hon'ble Court had Ordered for publication of this Notice for appearance of Respondent/ Proposed Respondent No. 27 in the above Appeal and the matter is posted to **05.01.2024 at 10.30 A.M.** Therefore, you may appear before the Hon'ble I Additional District Judge, Ranga Reddy District at L.B.Nagar either personally or through authorized Counsel or otherwise the matter will be adjudicated in due process of Law.

Hence, this Notice.
[BY ORDER OF THE COURT]
For
M/s RESU LAW OFFICE
Advocates.

పార్లమెంట్ సభ్యుల సస్పెండ్ ప్రజాస్వామ్యాన్ని ఖునీ చేయడమే

ఆప్ తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ దిడ్డి సుధాకర్



నవతెలంగాణ-హిమాయత్ నగర్

కేంద్ర ప్రభుత్వం ఘోరమైన వైఫల్యాలను ప్రశ్నిస్తే రెండు రోజుల్లో 141 ప్రతిపక్ష పార్లమెంట్ సభ్యులను సస్పెండ్ చేయడం ప్రజాస్వామ్యాన్ని ఖునీ చేయడమేనని ఆమ్ ఆద్మీ పార్టీ తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ దిడ్డి సుధాకర్ బుధవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో మండిపడ్డారు. పార్లమెంట్ భద్రతా ఉల్లంఘనపై ప్రతిపక్ష ఎంపీలు నిలదీస్తే వారిని సస్పెండ్ చేసి అధికార బీజేపీ ప్రభుత్వం ప్రజాస్వామ్యంపై ప్రత్యక్ష దాడి చేసి అరాచకం సృష్టించిందని ఆరోపించారు. భారత రాజ్యాంగం, ప్రజాస్వామ్యంపై బీజేపీకి ఏమాత్రం విశ్వాసం లేదని మోడీ 'విపరీతమైన నియంతృత్వం' ప్రశ్నించే గొంతుకలను అణిచివేసేందుకు ప్రయత్నిస్తోం దని దేశ ప్రజలకు స్పష్టంగా అర్థమవుతుందని, వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో చిత్తుగా ఓడించితరమికొడతారని దిడ్డి సుధాకర్ హెచ్చరించారు.

వాకర్స్ క్లబ్ ఎన్నికలు నిర్వహించాలి



నవతెలంగాణ-ముషీరాబాద్

బాగ్‌లింగంపల్లి సుందరయ్య పార్కు వాకర్స్ క్లబ్ ఎన్నికలను తక్షణమే నిర్వహించాలని క్లబ్ ఉపాధ్యక్షులు కళ్యాణ్ నాయక్, సీనియర్ నాయకులు కూరగాయల, శ్రీనివాస్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా సుందరయ్య పార్కులో బుధవారం సాయంత్రం ప్లకార్డుల తో నిరసన వ్యక్తం చేశారు. కళ్యాణ్ నాయక్ మాట్లాడుతూ గత రెండేళ్లుగా సుందరయ్య పార్కు వాకర్స్ క్లబ్ లో ఏకగ్రీవం విధానాన్ని రద్దు చేసి ప్రజాస్వామ్యయుతంగా ఎన్నికలు నిర్వహిస్తున్నట్టు తెలిపారు. ఈ ఏడాది (2024) ఎన్నికలు జరపకుండా ఏకపక్షంగా ఏకగ్రీవంగా ఎన్నుకోవడం పట్ల అభ్యంతరం వ్యక్తం చేశారు. సాంప్రదాయ ప్రకారమే ఈ ఏడాది కూడా బ్యాలెట్ ద్వారా ఎన్నికలు జరపాలన్నారు. ఈ విషయంపై ఇప్పటికే వాకర్స్ ఇంటర్నేషనల్ అధ్యక్షులు, గవర్నర్‌లకు ఇప్పటికే ఫిర్యాదు చేశామన్నారు. సుందరయ్య పార్కు వాకర్స్ క్లబ్ ఎన్నికలను ఏకగ్రీవం కాకుండా బ్యాలెట్ పద్ధతి లో నిర్వహించాలని కళ్యాణ్ నాయక్, కూరగాయల శ్రీనివాస్ డిమాండ్ చేశారు. నిరసన కార్యక్రమంలో ప్రేమ్, మురళి, సుధాకర్, విక్రమ్ తదితరులు పాల్గొన్నారు.

'తొలగించిన బీసీ కులాలను జాబితాలో చేరుస్తామని సీఎం హామీ'

తెలంగాణ రాష్ట్ర తొలగించిన 26 బీసీ కులాల పోరాట సమితి అధ్యక్షులు ఆళ్ల రామకృష్ణ



నవతెలంగాణ-హిమాయత్ నగర్

తొలగించిన 26 బీసీ కులాలను తిరిగి బీసీ జాబితాలో చేరుస్తామని కాంగ్రెస్ ఎన్నికల మ్యానిఫెస్టోలో ఇచ్చిన హామీని త్వరలో నేరవేరుస్తామని సీఎం ఎ.రేవంత్ రెడ్డి తెలిపారని తెలంగాణ రాష్ట్ర తొలగించిన 26 బీసీ కులాల పోరాట సమితి అధ్యక్షులు ఆళ్ల రామకృష్ణ చెప్పారు. బీఆర్ఎస్ ప్రభుత్వం వివక్షతతో తొలగించిన 26 బీసీ కులాలను తిరిగి బీసీ జాబితాలో చేర్చే ప్రక్రియ ప్రారంభించడానికి వెంటనే చర్యలు తీసుకోవాలని కోరుతూ తొలగించిన 26 బీసీ కులాల ప్రతినిధులు ఆళ్ల రామకృష్ణ నేతృత్వంలో బుధవారం ఢిల్లీలో తెలంగాణ రాష్ట్ర సీఎం ఎ.రేవంత్ రెడ్డిని ఆయన నివాసంలో కలిసి వినతి పత్రం అందజేశారు. 1952లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఏర్పడక ముందు నుంచే తొలగించిన 26 బీసీ కులాల ప్రజలు తెలంగాణ లోని అన్ని జిల్లాలలో నివసిస్తున్నారని, తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక 2014లో బలహీన వర్గాలైన 26 బీసీ కులాలను బీఆర్ఎస్ ప్రభుత్వం ఏకపక్షంగా రాష్ట్ర బీసీ జాబితా నుండి తొలగించిందని ఆయన వివరించారు. ఈ విషయంలో సీఎం ఎ.రేవంత్ రెడ్డి స్పందిస్తూ కాంగ్రెస్ ఎన్నికల మ్యానిఫెస్టో ప్రకారం తొలగించిన 26 బీసీ కులాలను తిరిగి బీసీ జాబితాలో చేర్చే విషయంపై కట్టుబడి ఉన్నామని, త్వరలో ప్రక్రియ ప్రారంభిస్తామని చెప్పారని ఆళ్ల రామకృష్ణ వెలడించారు. ఈ కార్యక్రమంలో సమితి నాయకులు పరశురాం, చతుర్ భుజ్, అప్పు వీరన్న తదితరులు పాల్గొన్నారు.

'తెలంగాణ ఫిల్మ్ ఇండస్ట్రీ ఏర్పాటు చేయాలి'

నవరంగ్ కాంగ్రెస్ పార్టీ మల్కాజ్‌గిరి నియోజకవర్గ ఇన్‌చార్జీ ఆర్.దిలీప్ కుమార్ రాథోడ్



నవతెలంగాణ-హిమాయత్‌నగర్

ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పాటై పదేళ్లు గడిచిన నేపథ్యంలో ఉమ్మడి రాష్ట్రాల ఫిల్మ్ ఇండస్ట్రీ నుంచి తెలంగాణ ఫిల్మ్ ఇండస్ట్రీగా వేరు చేసి ప్రత్యేక టాలీవుడ్ ఇండస్ట్రీగా ఏర్పాటు చేయాలని నవరంగ్ కాంగ్రెస్ పార్టీ మల్కాజ్‌గిరి నియోజకవర్గ ఇన్‌చార్జీ ఆర్.దిలీప్ కుమార్ రాథోడ్ డిమాండ్ చేశారు. ఈ మేరకు బుధవారం బషీర్‌బాగ్ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ విభజన అయినప్పటికీ నేటి వరకు టాలీవుడ్ ఇండస్ట్రీని వీడదీయలేదన్నారు. టాలీవుడ్ ప్రముఖుల దగ్గర నుండి గత కేసీఆర్ ప్రభుత్వం ప్యాకేజీ తీసుకుని వీడదీయకుండా చేశారని ఆరోపించారు. దీంతో చాలా మంది సినీ కార్మికులు నష్టపోతున్నారని చెప్పారు. కేసిఆర్ ప్రభుత్వం సొంత ప్రయోజనం కోసం కాళేశ్వరం ప్రాజెక్టుకు వేలాది కోట్లు వాడుకున్నారని ఆరోపించారు. మాజీ సీఎం కేసీఆర్ రాష్ట్రాన్ని లోటు బడ్జెట్ చేసి కాంట్రాక్టులకు లబ్ది చేకూరే విధంగా ప్రజా ధనాన్ని దుర్వినియోగం చేశారన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు కాంట్రాక్టు మేఘా శరత్ సాగర్‌కు ఇచ్చి వారికి లబ్ది చేకూర్చుకున్నారని ఆరోపించారు. తెలంగాణకు జరిగిన నష్టాన్ని పూడ్చే విధంగా విచారించి ఈ ప్రాజెక్టులో జరిగిన అవినీతిని బట్టబయలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో హైదరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్‌చార్జీ జీనత్ బేగం, చేవెళ్ల పార్లమెంట్ నియోజకవర్గ ఇంచార్జి మహ్మద్ అబ్దుల్లా, పార్టీ సభ్యులు సయ్యద్ మహమూద్ అలీ తదితరులు పాల్గొన్నారు.

'బిగ్‌బాస్ నిర్వాహకులపై పోలీస్ కేసులు నమోదు చేయాలి'

సీపీఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఈ.టి.నరసింహ



నవతెలంగాణ-హిమాయత్ నగర్

ఇటీవల హైదరాబాద్, బంజారాహిల్స్ ప్రధాన రహదారి, బిగ్ బాస్ స్టూడియో వద్ద విధ్వంసం సృష్టించిన దోషులతో పాటు బిగ్ బాస్ నిర్వాహకులపై పోలీస్ కేసులు నమోదు చేసి చట్ట ప్రకారం చర్యలు తీసుకోవా లని సీపీఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఈ.టి.నరసింహ బుధవారం ఒక ప్రకటనలో రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. సభ్య సమాజం తలదించుకునేలా అశ్లీలతతో కూడిన సన్నివేశాలను బిగ్ బాస్ షోలో ప్రదర్శించడం సమాజానికి హానికరమన్నారు. కేంద్ర ప్రభుత్వం ఈ విషయంలో వెంటనే స్పందించి బిగ్ బాస్ రియాల్టీ షోను నిషేధించాలని ఆయన డిమాండ్ చేశారు.

గోశాలలను దత్తత తీసుకోవడానికి స్వచ్ఛంద సంస్థలు ముందుకు రావాలి

నవతెలంగాణ-అంబర్‌పేట:



గోవుల రక్షణకు, గోశాలలను దత్తత తీసుకోవడానికి స్వచ్ఛంద సంస్థలు ముందుకు రావాలని తెలంగాణ గోశాలల ఫెడరేషన్ గౌరవ అధ్యక్షుడు మహేష్ ఆగర్వాల్ పిలుపునిచ్చారు. లయన్స్ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ సమర్పన్ శాఖ ఆధ్వర్యంలో బుధవారం అంబర్‌పేట, పటేల్ నగర్‌లోని గోశాలలో గోవులకు నెలరోజులకు సరిపడ కుట్టి (దాణా), మినరల్ మిక్చర్‌ను పంపిణీ చేశారు. ప్రతినెల ఒక గోశాలకు దాణా, మినరల్ మిక్చర్ ను పంపిణీ చేయడానికి లయన్స్ క్లబ్ సమర్పన్ ప్రతినిధులు ముందుకు రావడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో లయన్స్ క్లబ్ సమర్పన్ అధ్యక్షుడు మహేం దర్ గుప్తా, కార్యదర్శి నిర్మల్ కుమార్ జైన్, కోశాధికారి ప్రేమ్ చంద్ మునోద్, స్వతంత్ర సమరయోధులు పండిత్ గంగారామ్ స్మారక్ మంచ్ అధ్యక్షుడు భక్తరామ్, అనిల్ కౌశిక్, బానోత్ గణేష్, లకావత్ రమేష్, తదితరులు పాల్గొన్నారు.

రాంనగర్‌లో సీవరేజ్ పైప్ లైన్ పనులకు శంకుస్థాపన

ఎమ్మెల్యే ముఠా గోపాల్



నవతెలంగాణ-ముషీరాబాద్

ముషీరాబాద్ నియోజకవర్గం రాంనగర్ డివిజన్ లో మెయిన్ రోడ్ లో సేవరేజ్ పైప్ లైన్ పనులను ఎమ్మెల్యే ముషీరాబాద్ రాంనగర్ కార్పొరేటర్ రవి చారితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గంలో డ్రైనేజీ వ్యవస్థ అతి పురాతనమైందన్నారు. డ్రైనేజీ వ్యవస్థను పూర్తిస్థాయిలో ఆధునికరించడానికి అత్యధిక నిధులు కేటాయించామని తెలిపారు. పనులు వేగంగా జరుగుతున్నాయని త్వరలో పూర్తి చేసి ప్రజలకు అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు ముదిగొండ మురళి, ఎర్రం శేఖర్, కొండమడుగు మధు, ముషీరాబాద్ డివిజన్ వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీధర్ రెడ్డి, సుధాకర్ గుప్తా, లక్ష్మీ గణపతి దేవస్థానం చైర్మన్ ముచ్చుకుర్తి ప్రభాకర్ , దీన్ దయాల్ రెడ్డి, రవి యాదవ్, భాస్కర్, సందీప్, మురళి, శ్రీనివాస్, వాటర్ వర్క్స్ బిజిఎం మోహన్ రాజ్ తదితరులు పాల్గొన్నారు.

వాటర్ సమస్యకు శాశ్వత పరిష్కారానికి కృషి

కార్పొరేటర్ ఇ. విజయ్ కుమార్ గౌడ్



నవతెలంగాణ-అంబర్‌పేట:

లో ప్రెషర్ మంచినీటి సమస్య శాశ్వత పరిష్కారానికి కృషి చేస్తున్నానని అంబర్‌పేట కార్పొరేటర్ ఇ. విజయ్ కుమార్ గౌడ్ అన్నారు. మంగళవారం అంబర్‌పేట డివిజన్ పరిధిలోని బాపు నగర్‌లో గత కొంతకాలంగా లో ప్రెషర్ మంచినీటి సరఫరా సరిగ్గా లేదని స్థానిక ప్రజలు కార్పొరేటర్ ఇ. విజయకుమార్ గౌడ్ దృష్టికి తీసుకెళ్లగా వెంటనే స్పందించి సమస్యను పరిష్కరించారు. మాట్లాడుతూ అంబర్‌పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ సహకారంతో నిరంతరం డివిజన్ అభివృద్ధికి కృషి చేస్తున్నానని తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

కేంద్ర సాయుధ బలగాల్లో ఉద్యోగాల భర్తీకి నిరుద్యోగులకు ఉచిత శిక్షణ

నవతెలంగాణ-అంబర్‌పేట

కేంద్ర సాయుధ బలగాల్లో ఉద్యోగాల భర్తీకి కావాల్సిన శిక్షణను అర్హులైన నిరుద్యోగులకు ఉచితంగా అందించనున్నారు. పరావస్తూ క్రియేటీవ్ ఫౌండేషన్, రాంకీ ఫౌండేషన్ సంస్థల ఆధ్వర్యంలో నిరుద్యోగ యువతి, యువకులకు ఉద్యోగ నియమకానికి కావాల్సిన నైపుణ్యాలను ఉచితంగా శిక్షణ అందించడం, ఉచిత భోజనం, వసతి, కావాల్సిన నైపుణ్య శిక్షణ నిపుణులతో ఇవ్వనున్నట్టు రాంకీ ఫౌండేషన్ చైర్మెన్ మువ్వ రాంరెడ్డి, పరవాస్తూ క్రీటీవ్ ఫౌండేషన్ ప్రతినిధులు గద్దె భాస్కర్, సందీప్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. స్టాఫ్ సెలక్షన్ కమీషన్ చే 81 వేల ఉద్యోగాల భర్తీ చేసే అవకాశం ఉందన్నారు. బీఎస్ఎఫ్, సీఐఎస్ఎఫ్, సీఆర్‌పీఎఫ్, ఐటీబీటీలతో పాటు ఆర్‌పీఎఫ్ వంటి ఉద్యోగాల కోసం శిక్షణ ఇవ్వడం జరుగు తుందన్నారు. ఆసక్తి, అర్హత ఉన్న అభ్యర్థులు 21 లోపు తమ వివరాలను నమోదు చేసుకోవాలన్నారు. దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు 23న హైదరాబాద్ గుంటూరులో అర్హత పరీక్ష నిర్వహించి ఉచిత శిక్షణ తరగుతులకు అభ్యర్థులను ఎంపిక చేస్తామన్నారు. ఎంపికైన అభ్యర్థులకు 3 నుంచి 4 నెలల పాటు ఉచిత శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. మరిన్ని వివరాల కో సం సంస్థ 9703651233, 7337585959, 9000 79778905 సంప్రదించాలన్నారు.

విద్యారంగానికి ప్రాధాన్యత ఇవ్వాలి

- విద్యార్థులందరికీ ఉచిత బస్ పాస్ సౌకర్యం కల్పించాలి
- పీడీఎస్‌యు జాతీయ నేత ఎస్ నాగేశ్వరరావు, రాష్ట్ర అధ్యక్షులు పెద్దింటి రామకృష్ణ, కార్యదర్శి అజాద్



నవతెలంగాణ-ముషీరాబాద్

నూతన ప్రభుత్వం విద్యారంగానికి ప్రాధాన్యత ఇవ్వాలని, విద్యార్థులందరికీ ఉచిత బస్ పాస్ సౌకర్యం కల్పించాలని పీడీఎస్‌యు జాతీయ నేత ఎస్ నాగేశ్వరరావు, రాష్ట్ర అధ్యక్షులు పెద్దింటి రామకృష్ణ, కార్యదర్శి అజాద్ అన్నారు. విద్యానగర్ మార్క్స్ భవన్ లో పీడీఎస్‌యు రాష్ట్ర కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో నూతన ప్రభుత్వం ప్రభుత్వ విద్యను బలోపేతం చేసి విద్యారంగానికి అధిక నిధులు కేటాయించి పేదలు బడుగు, బలహీన వర్గాల విద్యను కాపాడాలన్నారు. విద్యార్థులందరికీ ఉచిత బస్ పాస్ సౌకర్యం కల్పించాలని కోరారు. నేటి విద్యార్థులు అనేక మత్తు పానీయాలు, వైపు కాకుండా మంచి సమాజం కోసం ఆలోచన చేయాలన్నారు. చరిత్రలో ఏ పోరాటం చుసిన విద్యార్థులే ముందు వరుసలో ఉండి నడిపించారు. వాళ్ళు పాల్గొనడమే కాకుండా వల్ల ప్రాణాలు సైతం దేశం కోసం వాళ్ళు ప్రాణాలు సైతం త్యాగం చేసినవారు భగత్ సింగ్ ,చంద్రశేఖర్ ఆజాద్, లాంటి మహనీయుల స్ఫూర్తితో పోరాడితే విజయం ఎప్పుడు విద్యార్థులదేన్నారు. భగత్ సింగ్ స్ఫూర్తితో ముందుకు సాగాలన్నారు. నీళ్లు, నిధులు నియామకాల కోసం అనేక మంది విద్యార్థులు ప్రాణత్యాగాలు చేసి తెలంగాణ రాష్ట్రాన్ని తెచ్చుకుంటే ఆశించిన ఆశయాలు ఏమి నెరవేరలేదన్నారు. అందుకోసం ప్రజలు, నిరుద్యోగులు ఏకమై బీఆర్ఎస్ ప్రభుత్వాన్నీ ఓడగొట్టడం జరిగింది. ఇప్పుడు అధికారంలోకి వచ్చిన ప్రభుత్వం రావాల్సిన స్కాలర్ షిప్‌లు, రియంబర్స్‌మెంట్, మెస్ చార్జీలు సకాలంలో ఇవ్వకపోతే పోరాటం తప్పదన్నారు. అదేవిధంగా ప్రభుత్వం కాపాడుకోవాల్సిన విద్య రంగాన్ని వదిలేసి ప్రయివేటుకు వత్తాసు పలుతున్నవి అన్నారు. ప్రభుత్వం వెంటనే విద్య రంగంలోని ఖాళీలను భర్తీ చేసి అందరికీ ఉచితమైన నాణ్యమైన విద్యను అందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పీడీఎస్‌యు రాష్ట్ర ఉపాధ్యక్షులు పృథ్వి, నరేందర్, అనిల్, భాస్కర్, రాష్ట్ర సహాయ కార్యదర్శులు నర్సింహారావ్, సంధ్య, ప్రవీణ్, ప్రవీణ్ రాష్ట్ర నాయకులు సుమంత్, సీతారాం, రాకేష్, మహేందర్, అషర్, గణేష్, అజయ్, వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

అధ్యయనమే నన్ను తీర్చిదిద్దింది..

వక్త పురుషోత్తమాచార్య



నవతెలంగాణ-సుల్తాన్ బజార్

తండ్రి, తాతల స్ఫూర్తితో, అధ్యయనం పట్ల ఉన్న అనురక్తితో కవిగా, నాటక కర్తగా, విశ్లేషకునిగా రూపొందినట్లు ప్రముఖ సాహితీవేత్త డాక్టర్ పురుషోత్తమా చార్య అన్నారు. తెలంగాణ సారస్వత పరిషత్తు నిర్వహిస్తున్న కవి పండితులు, పరిశోధకుల 'నేను నా రచనలు' ప్రసంగ పరంపరలో బుధవారం ఆయన ప్రసంగించారు. వచన కవిత, పద్య కవిత్వంతో పాటు అన్నమాచార్య చరిత్రపై హరికథ రాసి స్వయంగా పలుచోట్ల గానం చేశానని తెలిపారు. చందాల కేశవదాసుపై చేసిన పరిశోధనకు మంచి గుర్తింపు వచ్చిందని, పద్య నాటకాలకు బంగారు నందులు లభించాయని పురుషోత్తమాచార్యులు వివరించారు. సినిమా పాటల్లో సంగీత సాహిత్య విశ్లేషణ గ్రంథానికి జాతీయ చలనచిత్ర పురస్కారాల్లో జాతీయ అవార్డు లభించిందని వివరించారు. అధ్యక్షులు ఆచార్య ఎల్లూరి శివారెడ్డి అధ్యక్షోపన్యాసం చేస్తూ డాక్టర్ పురుషోత్తమాచార్య పరిషత్తు పండిత శిక్షణ కళాశాలలో శిక్షణ పొందారని, అది తమకు గౌరవంగా భావిస్తున్నామని తెలిపారు. పరిషత్తు సాంస్కృతిక పునరుజ్జీవన కృషిలో తన వంతు పాత్రను 80 సంవత్సరాలుగా నిర్వహిస్తున్నదని అన్నారు. ప్రధాన కార్యదర్శి డాక్టర్ జె. చెన్నయ్య స్వాగతో పన్యాసం చేశారు. ప్రాచ్యకళాశాల ప్రధానాచార్యులు డాక్టర్ సిల్మా నాయక్ సమావేశ కర్తగా వ్యవహరించారు.

ప్రతి యూనివర్సిటీకి ఒక ప్రత్యేక కమిటీ వేయండి

స్కై ఫౌండేషన్ ప్రెసిడెంట్ సంజీవ్ కుమార్



నవతెలంగాణ- ముషీరాబాద్

రాష్ట్రంలోని అన్ని యూనివర్సి టీలకు సమస్యల పరిష్కారానికి ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేయాలని స్కై ఫౌండేషన్ ప్రెసిడెంట్ పత్రికా ప్రకటన ద్వారా తెలిపారు. ప్రతి యూనివర్సిటీలో ఒక కమిటీ వేసి నిర్దిష్ట సమయాన్ని నిర్ణయించి ఆ యూనివర్సిటీలో లోపాలను గుర్తించి చర్యలు తీసుకోవాలని సమస్యలు పరిష్కారం అయ్యే విధంగా విద్యార్థుల భవిష్యత్తుకు పునాది వేయాలని తెలిపారు.



అబిడ్స్‌లోని సెయింట్ జార్జ్ గ్రామర్ స్కూల్‌లో సెమీ క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు గడ్డం శ్రీనివాస్ యాదవ్, ఆర్ఏ వినోద్ కుమార్,ఆంథోని పవన్, మల్లేష్, శేకర్, కరుణాకర్, వినోద్, సంతోష్ తదితరులు

నవతెలంగాణ-సుల్తాన్ బజార్

ప్రభుత్వ డిగ్రీ పీజీ కళాశాల సెల్ఫ్ ఫైనాన్స్ కోర్సులను రెగ్యులర్ చేయాలి

- ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం డిమాండ్
- రాష్ట్ర విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి బుర్ర వెంకటేశంకు వినతి పత్రం



నవతెలంగాణ-ముషీరాబాద్

రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ డిగ్రీ , పీజీ కళాశాలలో నడుపుతున్న సెల్ఫ్ ఫైనాన్స్ కోర్సులను రెగ్యులర్ చేయాలని ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు బుధవారం తెలంగాణ రాష్ట్ర విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి బుర్ర వెంకటేశంను తన కార్యాలయంలో కలిసి వినతి పత్రం ఈ సందర్భంగా పీడీఎస్‌యు రాష్ట్ర అధ్యక్షులు మహేష్ ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ ఆటనమాస్ డిగ్రీ, పీజీ కళాశాలలో సెల్ఫ్ ఫైనాన్స్ కోర్సులను నడుపుతున్నారన్నారు కోర్స్ ఫీజులకు సంబంధించినటువంటి డిగ్రీ విద్యార్థులకు పూర్తిస్థాయిలో ఫీజు రియంబర్స్‌మెంట్ ఇవ్వడం లేదు, ఎమ్మెస్సీ విద్యార్థులకు కోర్స్ ఫీజు 36,500 ఉంటే రాష్ట్ర ప్రభుత్వం కేవలం 20000 మాత్రమే ఫీజు రియంబర్స్‌మెంట్ చెల్లిస్తున్నారన్నారు. మిగతా సంవత్సరానికి 16 వేల ఫీజు విద్యార్థులపైనే అదనపు ఆర్థిక భారంపడుతుందని తెలిపారు.అప్లై చేసుకున్న ప్రతి ఒక్కరికి హాస్టల్ సీట్లు ఇవ్వాలని, పెరిగిన ధరలకు అనుగుణంగా మెస్ చార్జీలు పెంచాలన్నారు. ఈ సమస్యలపై బుర్ర వెంకటేశం సానుకూలంగా స్పందించారని సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారని తెలిపారు. ఈ కార్యక్రమంలో గడ్డం శ్యామ్ , జన్నారపు రాజేశ్వర్ పీడీఎస్‌యూ రాష్ట్ర ఉపాధ్యక్షులు గోకినిపల్లి మస్తాన్, రాష్ట్ర సహాయ కార్యదర్శి వినోద్ రాష్ట్ర కోశాధికారి నాయకుడు చరణ్ తదితరులు పాల్గొన్నారు.

డీహెచ్ డా. రవీందర్ నాయక్‌కు శుభాకాంక్షలు



నవతెలంగాణ -సుల్తాన్‌బజార్

రాష్ట్ర డైరెక్టర్ ఆఫ్ హెల్త్‌గా నూతనంగా పదవీ బాధ్యతలు స్వీకరించిన డాక్టర్ రవీందర్ నాయక్‌కు శుభాకాంక్షలు తెలియచేసిన తెలంగాణ మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు ఎస్. రాబర్ట్ బ్రూస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జె. అశోక్ రామకృష్ణ తదితరులు

జిల్లా ఆస్పత్రిలో క్రిస్మస్ ఘనంగా వేడుకలు



నవతెలంగాణ-సుల్తాన్ బజార్

కింగ్ కోఠి హైదరాబాద్ జిల్లా ఆస్పత్రిలో బుధవారం క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రాజేంద్రనాథ్, హెచ్ఓడి డాక్టర్ జలజ వేరోనిక, ఆర్ఎంఓ డాక్టర్ సాధన, నర్సింగ్ సూపరింటెండెంట్ గ్రేటు ఎస్తేర్, హెల్త్ ఇన్ స్పెక్టర్‌లు జి పళేనా, సురేఖత, నర్సింగ్ ఆఫీసర్స్ శైలజ, మేరీలిన్ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

డీహెచ్‌గా డా. రవీందర్ నాయక్ బాధ్యతలు



నవతెలంగాణ -సుల్తాన్‌బజార్

రాష్ట్ర డైరెక్టర్ ఆఫ్ హెల్త్ డాక్టర్ రవీందర్ నాయక్ బుధవారం బాధ్యతలు చేపట్టిన సందర్భంగా ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి మొక్కను అందించి శాలువా కప్పి ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపిన టీఎన్జీవోస్ డిఎంహెచ్ఎస్ యూనిట్ అధ్యక్షులు మామిడి ప్రభాకర్, ప్రధాన కార్యదర్శి హరి, కోశాధికారి క్రాంతి కిరణ్, ఉపాధ్యక్షులు చంద్రశేఖర్, విష్ణువర్ధన్ రెడ్డి, భరణి, జయకుమార్, వి.ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

అనాథ పిల్లలకు అండగా యంగ్ ఉమెన్స్ క్రిస్టియన్ అసోసియేషన్



నవతెలంగాణ -సుల్తాన్ బజార్

యంగ్ ఉమెన్స్ క్రిస్టియన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అబిడ్స్ బొగ్గులకుంటలో క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరిగాయి. క్రిస్మస్ చెట్టు, విద్యుత్ దీపాలతో అందంగా అలంకరించారు. హైదరాబాద్ జిల్లా కింగ్ కోఠి ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రాజేంద్రనాథ్ ముఖ్య అతిథిగా హాజరై అనాధ పిల్లలకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా యేసు క్రీస్తు జనన కథను జీవితంలోకి తెచ్చే నాటకంతో పాటు చిన్నారులు ఉత్సాహభరితమైన నృత్య ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. సాంటా క్లాజ్‌తో పిల్లల సంభాషణ, సెలబ్రేషన్‌కు మరింత ఆనందం జోడించింది. సమాజంలో వివక్షకు గురవుతున్న మహిళల పక్షాన యాంగ్ ఉమెన్స్ క్రిస్టియన్ అసోసియేషన్ నిలబడుతుందని సంస్థ ప్రధాన కార్యదర్శి రాణి శేషాద్రి తెలిపారు. మహిళలలో ఉన్న సృజనాత్మక ఆలోచనలను నైపుణ్యాలను బయటకు తీసే విధంగా తమ సంస్థ తోడుపడుతుందన్నారు. అంతేకాకుండా అనాథపిల్లలను చేరదీసి తమ సంస్థ ద్వారా విద్యను అందిస్తున్నట్లు పేర్కొన్నారు.

సేవా ఆత్మ, సామాజిక సంఘటన స్ఫూర్తిని ప్రతిబింబించడంతో పాటు తమ అసోసియేషన్ ద్వారా కరోనా సమయంలో అనేక మందికి తోడ్పాటు అందించినట్లు రాణి శేషాద్రి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు ఓం ప్రకాష్, యంగ్ ఉమెన్స్ క్రిస్టియన్ అసోసియేషన్ అధ్యక్షురాలు పద్మ అలెక్స్ , బోర్డు సభ్యులు మిస్సెస్ లేయా ప్రేమ లీల , శిమ్మి రవి , దయామరుత, రెండు వందల అనాథ పిల్లలు పాల్గొన్నారు.

'23న వైకుంఠ ఏకాదశి, 24న వైకుంఠ ద్వాదశి'

భక్తులకు అన్ని ఏర్పాట్లు టీటీడీ డిప్యూటీ ఈవో రమేష్ బాబు



నవతెలంగాణ-హిమాయత్ నగర్

హిమాయత్‌నగర్, బాలాజీ భవన్‌లో గల టీటీడీ శ్రీవెంకటేశ్వరస్వామి ఆలయంలో 23న వైకుంఠ ఏకాదశి, 24న వైకుంఠ ద్వాదశి పర్వదినాలను పురస్కరించుకుని శ్రీవారికి ప్రత్యేక పూజలు, భక్తులకు ప్రత్యేక దర్శనాలు నిర్వహిస్తున్నామని టీటీడీ డిప్యూటీ ఈఓ రమేష్ బాబు తెలిపారు. ఈ మేరకు బుధవారం ఆలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ 23న వైకుంఠ ఏకాదశి పర్వదినం సందర్భంగా వేకువ జామున 1 గంట నుంచి 3 గంటల వరకు శ్రీవారికి ధనుర్మాస కైంకర్యాలు, తోమాల, కొలువు, పంచాంగ శ్రవణం ఏకాంతంగా నిర్వహించడం జరుగుతుందన్నారు.శ్రీవారి సర్వ దర్శనం భక్తులకు తెల్లవారు జామున 3:30 గంటల నుంచి ప్రారంభమవుతుందన్నారు. వీఐపీలకు ప్రత్యేకంగా దర్శనం కల్పిస్తామన్నారు. సాయంత్రం 6 గంటల నుంచి 6:45 వరకు శ్రీవారికి నైవేద్య విరామ సమయం ఉంటుందని, తిరిగి సాయంత్రం 6:45కు భక్తులకు శ్రీవారి దర్శనం లభిస్తుందన్నారు. 24న భక్తులకు శ్రీవారి దర్శనం కల్పిస్తామన్నారు. ఈ పర్వదినాలను పురస్కరించుకుని భక్తులు ఏలాంటి అసౌకర్యం కలగకుండ అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని ఆయన వివరించారు. జూబ్లీహిల్స్ లోని శ్రీవెంకటేశ్వంస్వామి దేవాలయంలో వైకుంఠ ఏకాదశి, వైకుంఠ ద్వాదశి కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని, 23న ఆర్జిత కళ్యాణోత్సవం సేవ రద్దు చేస్తున్నామని తెలిపారు. ఈ సందర్భంగా భక్తులకు తీర్థప్రసాదాల వితరణ జరుగుతుందని చెప్పారు. టీటీడీ ముద్రించిన నూతన సంవత్సరం క్యాలెండర్లు, డైరీల విక్రయం జరుగుతుందని, తిరుపతి నుంచి ప్రత్యేకంగా తెచ్చిన శ్రీవారి లడ్డు ప్రసాదాల విక్రయం కొనసాగుతుందన్నారు. ఈ సమావేశంలో టీటీడీ లోకల్ అడ్వైజరీ కమిటీ ప్రతినిధులు వెంకటరెడ్డి, రాజశేఖర్ రెడ్డి, హరికిషన్ తదితరులు పాల్గొన్నారు.

క్రిస్మస్ వస్తోందంటేనే సందడి... నక్షత్రాల వెలుగులు... జింగిల్ బెల్స్... శాంతాక్లాస్ అందించే కానుకలతో సందడి నెలకొంటుంది. ఈ ఆనంద సమయంలో కచ్చితంగా నోరు తీపి చేసుకుంటాం... మరి అందులో ప్రత్యేకంగా ఉండేవి కేకులు... రకరకాల కేకులు.. పలు ఫ్లేవర్‌లతో పంచుకోవాలంటే కొన్ని వెరైటీ కేకులు తయారు చేసుకోవాల్సిందే.. అందుకే కొన్ని ట్రై చేద్దాం...

క్రిస్మస్‌కు పసందైన కేకులు



జుట్టు రాలిపోతుంటే..?

ఈ రోజుల్లో చాలా మంది ఎదుర్కొనే సమస్య జుట్టు రాలిపోవడం... ఇందుకు చాలా కారణాలు ఉన్నాయి. పోషకాహార లోపం ఓ కారణం. దీనికి సరైన ఆహారం తీసుకోవడమే మార్గం. అయితే పొల్యూషన్, సరైన శ్రద్ధ చూపకపోవడం వల్ల ఈ సమస్య ఎదురు అవుతుంటుంది. అందుకోసం కొన్ని చిట్కాలు పాటిస్తే సరి.. అవేంటంటే...

❍ చాలామంది తలకు నూనె రాయటానికి ఇష్టపడరు. మీకు నచ్చిన ఏదో ఒక నూనెను రాయడం జుట్టుకు చాలా అవసరం. ఇలా చేస్తే బ్లడ్ సర్క్యులేషన్ పెరిగి మీ జుట్టు మరింత పెరిగే అవకాశం ఉంటుంది. గోరువెచ్చని నూనెతో మసాజ్ చేస్తే చాలా మంచిది. మసాజ్ చేశాక ఓ వెచ్చని టవల్‌తో కొన్ని నిమిషాల పాటు తలకు అలాగే చుట్టుకోండి. దీంతో మీ జుట్టుకు మంచి కండిషనింగ్ వస్తుంది.

❍ అన్ని రకాల జుట్టు సమస్యలకు ఉసిరి చక్కని విరుగుడు. పరగడపున రోజూ ఉసిరి కాయలు తినండి. ఎండబెట్టిన ఉసిరి ముక్కలు, ఉసిరి మురబ్బా వంటివి మీరు నిల్వచేసుకుని క్రమం తప్పకుండా తినండి. ఉసిరి ఊరగాయ కూడా మంచిదే. సీ విటమిన్ పుష్కలంగా లభించే ఉసిరిలో పొటాషియం, సోడియం, మ్యాంగనీస్, ఐరన్ పుష్కలంగా ఉన్నాయి. దీంతో మీ జుట్టు ఆరోగ్యం మరింత పెరుగుతుంది.


❍ జుట్టు రాలకుండా ఉండేందుకు కలబంద చక్కని ఔషధం. ఇది మీ తలలో తేమను, పోషకాలను పెంచేలా చేసి జుట్టు పెరిగేలా చేస్తుంది. అలోవెరాను రాసి ఓ గంటపాటు వదిలేశాక తలస్నానం చేయండి. క్రమం తప్పకుండా ఇలా చేస్తే సమస్య పరిష్కారం అవుతుంది.



❍ కొందరు తలస్నానం చేయకుండా బయటికి కాలు పెట్టరు. కానీ రోజూ తలస్నానం చేస్తే జుట్టు త్వరగా పొడైపోతుంది. అది కూడా నూనె రాయకుండా తలస్నానం అస్సలు చేయద్దు. ఇక షాంపుల్లోని రసాయనాల వల్ల కురులకు ప్రమాదం ఎక్కువ. అందుకే రోజూ షాంపుతో తలస్నానం చేయకండి.

❍ సమతులమైన ఆహారం తీసుకోవటం ద్వారా కురుల ఆరోగ్యాన్ని పెంపొందించుకోవచ్చు. పోషకాల లేమితో జుట్టు రాలటం ఎక్కువ అవ్వచ్చు. కంటి నిండా నిద్రపోవటం, పోషకాలు ఎక్కువగా ఉన్న ఆహారాన్ని తినటంతో ఈ సమస్యను అధిగమించవచ్చు. ప్రొటీన్లున్న ఆహారానికి ప్రాధాన్యం ఇవ్వండి. నూనె పదార్థాలు, కొవ్వు అధికంగా ఉన్న ఫ్యాటీ ఫుడ్స్‌ను తగ్గించి నీరు ఎక్కువగా తాగండి.


ఫ్రూట్ అండ్ డ్రై ఫ్రూట్స్



కావాల్సిన పదార్థాలు : వెన్న, చక్కెర పొడి - 100 గ్రా చొప్పున, గుడ్లు - నాలుగు, మైదా - 200 గ్రా, బేకింగ్ పౌడర్ - రెండు చెంచాలు, వంటసోడా పావు చెంచా, బత్తాయిరసం, నిమ్మరసం రెండు చెంచాల చొప్పున, అన్నిరకాల డ్రైఫ్రూట్స్- 50 గ్రా.

తయారుచేసే విధానం : ముందుగా మైదాలో బేకింగ్ పౌడర్, వంటసోడా వేసి కలిపి జల్లించుకుని పెట్టుకోవాలి. ఓ గిన్నెలో కోడి గుడ్ల సొనను తీసుకుని ఐదు నిమిషాల పాటు బాగా గిలక్కొట్టాలి. ఇందులో ఒక్కో పదార్థాన్ని వేస్తూ ఐదు నిమిషాల చొప్పున గిలక్కొట్టాల్సి ఉంటుంది. అంటే ముందుగా వెన్న వేసి ఐదు నిమిషాలు గిలక్కొట్టాక చక్కెర పొడి, బత్తాయిరసం, నిమ్మరసం వేసుకుంటూ గిలక్కొట్టాలి. చివరగా జల్లించి పెట్టుకున్న మైదాను వేసినప్పుడు మాత్రం పది నిమిషాలు కలపాలి. బేక్ చేసే ముందు డ్రైఫ్రూట్లు వేసి ఓసారి కలిపితే పిండి తయారైనట్లే. ఓవెన్‌ను 180 డిగ్రీల్లో ముందుగా వేడిచేసి ఈ మిశ్రమాన్ని నెయ్యి లేదా వెన్న రాసిన గిన్నెలోకి తీసుకుని బ్రేక్ చేయాలి. కనీసం ఇరవై, ఇరవై అయిదు నిమిషాలకు కేక్ తయారవుతుంది.

రైస్ కేక్



కావాల్సిన పదార్థాలు : బియ్యప్పిండి (కొత్తబియ్యంతో చేసిన దయితే మంచిది) - నాలుగున్నర కప్పులు, ఎండు ఖర్జూరాలు - మూడు, ముదురు గోధుమ రంగులో ఉండే చెక్కెర - రెండున్నర కప్పులు, మంచినీళ్లు - ఒకటిన్నర కప్పులు, నూనె - అరకప్పు

తయారుచేసే విధానం : మందపాటి గిన్నెలో నీళ్లుపోసి మరిగించి చెక్కెర, నూనె వేయాలి. చెక్కెర కరిగాక దించి చల్లారనివ్వాలి. అందులోనే బియ్యప్పిండి వేసి కలపాలి. ఈ మిశ్రమాన్ని అల్యూమినియంతో చేసిన కుక్కర్ లేదా రేకు గిన్నెలో వేసి, మధ్యలో ఖర్జూరాలు పెట్టి అల్యూమినియం పాయిల్‌తో మూసేయాలి. ఇప్పుడు ఓ వెడల్పాటి పాన్‌లో అడుగున నీళ్లు పోసి అందులో ఈ కేకు గిన్నె పెట్టి సుమారు గంటసేపు సిమ్‌లో ఉడికించి తీయాలి.

ఆపిల్ అనార్ కేక్

కావాల్సిన పదార్థాలు : మైదా - రెండున్నర కప్పులు, బేకింగ్ సోడా - 2 టీస్పూన్లు, బేకింగ్ పౌడర్ - అరటీ చెంచా, ఉప్పు - ముప్పావు చెంచా, దాల్చిన చెక్క పొడి - అర చెంచా, లవంగాల పొడి - ముప్పావు చెంచా, బ్రౌన్ షుగర్ - ఒకటిన్నర కప్పులు, వెనీలా ఎక్స్‌ట్రాక్ట్ - అరటీ చెంచా, ఖర్జూర తేనె - అరకప్పు, నూనె - ముప్పావు కప్పు, గుడ్లు - రెండు, యాపిల్‌సాస్ -అరకప్పు, దానిమ్మరసం - అరకప్పు, చెక్కెర - అరకప్పు, నిమ్మరసం - చెంచా, దానిమ్మ గింజలు - ముప్పావుకప్పు

తయారుచేసే విధానం : గిన్నెలో మైదా, బేకింగ్ సోడా, బేకింగ్ పౌడి, ఉప్పు, దాల్చినచెక్క, లవంగాల పొడులు వేసి కలిపి ఉంచాలి. మరో గిన్నెలో బ్రౌన్ షుగర్, వెనీలా ఎక్స్‌ట్రాక్ట్, నూనె బాగా కలిపి ఖర్జూరతేనె, గుడ్ల సొనలు వేసి గిలకొట్టాలి. యాపిల్‌సాస్ వేసి కలిపాక పిండి మిశ్రమం వేసి కలిపి బేకింగ్ ట్రేలో పోసి 350 డిగ్రీలకు వేడి చేసిన ఓవెన్‌లో సుమారు 40 నుంచి 60 నిమిషాలు బేక్ చేయాలి. మరో గిన్నెలో దానిమ్మ రసం, పంచదార, నిమ్మరసం వేసి మీడియం మంట మీద మరిగించాక సిమ్‌లో పెట్టి 15 నిమిషాలు తిప్పుతూ ఉడికించి దించి దానిమ్మ గింజలు వేసి ఉంచాలి. కేక్ బయటకు తీశాక ఈ జ్యూస్‌ని కేక్ మీదుగా పోయాలి.



నటెల్లా మగ్ కేక్



కావాల్సిన పదార్థాలు : మైదా: మూడు చెంచాలు, చక్కెర - మూడు చెంచాలు, గుడ్డు - ఒకటి, కకోవా పొడి - రెండు చెంచలు, పాలు - రెండు చెంచాలు, నటెల్లా చాక్లెట్ - రెండు చెంచాలు, నూనె - రెండు చెంచాలు, వెనీలా ఎక్స్‌ట్రాక్ట్ : చెంచా


తయారుచేసే విధానం : ఓ గిన్నెలో అన్నీ వేసి బాగా కలిసేలా గిలకొట్టి రెండు మగ్గుల్లో మూడు వంతుల వరకు పోసి, ఓవెన్ హైలో పెట్టి ఐదు నిమిషాలు బేక్ చేయాలి. బేకింగ్ సమయం ఓవెన్‌ను బట్టి మారుతుంది కాబట్టి రెండు నిమిషాల తర్వాత ప్రతి నిమిషానికి చెక్ చేసుకోవాలి. బయటకు తీశాక గిలకొట్టిన క్రీమ్ అలంకరిస్తే సరి.

కోవా, స్ట్రాబెర్రీ కేక్



కావాల్సిన పదార్థాలు : వెన్న - 200 గ్రా., చక్కెర - 100 గ్రా. మైదా - 200 గ్రా., పచ్చి కోవా, మిల్క్ మెయిడ్ - 50 గ్రా చొప్పున, బేకింగ్ పౌడర్ - చెంచా, వంటసోడా పావుచెంచా, స్ట్రాబెర్రీ స్లైసులు ఆరు. స్ట్రాబెర్రీ ఎసెన్సు నాలుగైదు చుక్కలు.

తయారుచేసే విధానం : ఓ గిన్నెలో మైదా, బేకింగ్ పౌడర్, వంట సోడా తీసుకుని బాగా కలిపి జల్లించి పెట్టుకోవాలి. మరో గిన్నెలో వెన్న, చక్కెర తీసుకుని ఐదు నిమిషాలు గిలక్కొట్టాలి. అదయ్యాక మిల్క్‌మెయిడ్, కోవా ఒకదాని తర్వాత ఒకటి వేస్తూ.. ఐదు నిమిషాల చొప్పున గిలక్కొట్టుకోవాలి. ఒకవేళ పిండి మరీ గట్టిగా ఉంటే పావుకప్పు పాలు వేసుకోవచ్చు. ఇప్పుడు స్ట్రాబెర్రీ ఎసెన్సు, జల్లించి పెట్టుకున్న మైదా వేశాక పది నిమిషాలు కలపాలి. ఈ మిశ్రమాన్ని వెన్న రాసిన కేక్ మౌల్డ్‌లో సగం వేసి పైన స్ట్రాబెర్రీ ముక్కల్ని పరవాలి. దానిపై మిగిలిన పిండిని కూడా వేసేయాలి. ముందుగా ఓవెన్‌ను 180 డిగ్రీల్లో వేడిచేసి దీన్ని బేక్ చేయాలి. ఈ కేక్ పన్నెండు నుంచి ఇరవై నిమిషాల్లో తయారవుతుంది.



మొత్తం అప్పులు రూ.6,12,343 కోట్లు

(మొదటిపేజీ తరువాయి)

కూడా పెరిగాయని శ్వేతపత్రంలో విశ్లేషించారు. భారీ మూల ధన వ్యయంతో ప్రతిష్టాత్మక మౌలిక సదుపాయాల కల్పన కార్యక్రమాన్ని గత సర్కారు చేపట్టిందని విశదీకరించారు. ఆయా పనుల వివరాలు, ఇప్పటి వరకూ చేసిన ఖర్చులు, చేయాల్సిన చెల్లింపుల గురించి సవివరంగా పేర్కొన్నారు. వనరుల లభ్యత, వ్యయాల మధ్య భారీ వ్యత్యాసం కారణంగా రాష్ట్ర ప్రభుత్వం... రిజర్వ్ బ్యాంక్ స్వల్పకాలిక రుణాలపై ఆధారపడిందని ఆ పత్రంలో పేర్కొన్నారు. రెవెన్యూ లోటు, ద్రవ్యలోటు విషయాల్లో ప్రభుత్వ పని తీరు, విద్య, ఆరోగ్యం వంటి ముఖ్యమైన రంగాలపై వ్యయ వివరాలను, వాస్తవ పరిస్థితులను పేర్కొన్నారు.

వడ్డీ భారం తడిసి మోపెడు...

ప్రభుత్వం ఇచ్చిన మొత్తం గ్యారెంటీల్లో 95 శాతం రుణాలను పొందిన మొదటి ఐదు (కాళేశ్వరం, మిషన్ భగీరథ, రాష్ట్ర నీటి వనరులు, మౌలిక సదుపాయాల అభివృద్ధి సంస్థ, రాష్ట్ర గృహ నిర్మాణ కార్పొరేషన్, రాష్ట్ర రోడ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్) కార్పొరేషన్లు చెల్లించే సగటు వడ్డీ రేటు 8.93 శాతం నుంచి 10.49 శాతంగా ఉంది. బహిరంగ మార్కెట్ రుణాల సగటు వడ్డీ రేటు 7.63 శాతంతో పోల్చినప్పుడు ఇది చాలా ఎక్కువని శ్వేతపత్రంలో పేర్కొన్నారు. ఆయా కార్పొరేషన్లకు సొంతంగా చెప్పుకోదగ్గ ఆదాయ వనరులు లేనందువల్ల, ప్రభుత్వమే అధిక వడ్డీ భారాన్ని భరించాల్సి వస్తుందని తెలిపారు. దీని వల్ల రాష్ట్ర ఆర్థిక స్థితి గతుల మీద ప్రతికూల భారం పడుతోందని వివరించారు.

మూడింతలు పెరిగిన జీతాలు, పెన్షన్ల వ్యయం

మరోవైపు జీతాలు, పెన్షన్ల వ్యయం 2014-15లో రూ.17,130 కోట్లు ఉండగా, 2021-22 నాటికి వాటి వ్యయం రూ.48,809 కోట్లకు పెరిగిందని శ్వేతపత్రంలో పేర్కొన్నారు. దాదాపు మూడు రెట్లు ఈ వ్యయం పెరిగిందంటూ విశదీకరించారు. ఈ కాంపోనెంట్లు మొత్తం రాష్ట్ర రాబడిలో 38 శాతం వాటాను కలిగున్నాయి. రాబోయే వేతన సవరణ సంఘం సిఫారసులు, ఖాళీల భర్తీ, డియర్‌నెస్ అలవెన్సు (డీఏ) బకాయిల చెల్లింపుతో ఇది మరింత పెరగనుందని అంచనా వేశారు.

పతంజలి శాస్త్రికి సాహిత్య అకాడమీ అవార్డు

(మొదటిపేజీ తరువాయి)

గానూ ఈ అవార్డు వరించింది. సాహిత్య అకాడమీ-2023 అవార్డులను బుధవారం ప్రకటించారు. మొత్తం 24 భాషల్లో అవార్డులు ప్రకటించగా... ఇందులో 9 కవిత్వల పుస్తకాలు, 6 నవలలు, 5 షార్ట్ స్టోరీలు, 3 వ్యాసాలు, ఒక లిటరరీ స్టడీస్‌కు అవార్డులు వచ్చాయి. వచ్చే ఏడాది మార్చి 12న ఢిల్లీలోని కోపర్ నికస్ మార్గ్‌లోని కమాని ఆడిటోరియంలో ఈ అవార్డులు ప్రదానం చేయనున్నారు. అవార్డుతో పాటు రూ.లక్ష నగదు, తామ్రపత్రం అందించనున్నారు.

పోచంపల్లి కార్మికుల గొప్ప కృషి...

- చేనేత కళను వారసత్వంగా అందించడం అభినందనీయం
- పోచంపల్లి వస్త్రాలు అబ్బురపరిచాయి
- నా ప్రాంతం వారిని ఇక్కడికి పంపిస్తాను
- రాష్ట్రపతి ద్రౌపతి ముర్ము

నవతెలంగాణ-భువనగిరి



చేనేత రంగంలో పోచంపల్లి చేనేత కార్మికులు చేస్తున్న కృషి గొప్పదని, భారతీయ సంస్కృతి సంప్రదాయాలు ఉట్టిపడే చేనేత కళను వారసత్వంగా మరొకరికి అందించడం అభినందనీయమని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము అన్నారు. రాష్ట్రంలో శీతాకాలం విడిదిలో భాగంగా ప్రముఖ పర్యాటక ప్రదేశం సిల్క్ సిటీ అయిన నల్లగొండ జిల్లా భూదాన్ పోచంపల్లిలో బుధవారం రాష్ట్రపతి పర్యటించారు. రాష్ట్రపతికి హెలిపాడ్ వద్ద వ్యవసాయ, మార్కెటింగ్, చేనేత శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, పంచాయతీ రాజ్, గ్రామీణభివృద్ధి శాఖల మంత్రి దనసరి అనసూయ (సీతక్క), ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య, కేంద్ర జౌళి శాఖ కార్యదర్శి రచన షా, రాష్ట్ర చేనేత శాఖ కార్యదర్శి అలుగు వర్షిణి, కలెక్టర్ హనుమంతు కె.జెండగే, భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్‌రెడ్డి పుష్పగుచ్చాలు అందజేసి ఘన స్వాగతం పలికారు. రాష్ట్రపతి పోచంపల్లిలోని శ్రీరంజన్ సిల్క్ ఇండస్ట్రీ ప్రొడక్షన్ కంట్రోల్ యూనిట్స్‌ను సందర్శించారు. అక్కడ చీరల నేత, పనితీరును పరిశీలించారు. అనంతరం తెలంగాణ ఉత్పత్తులతో ఏర్పాటు చేసిన పేవిలియన్ థీమ్‌ను సందర్శించి చరక ద్వారా నూలు తయారీ, మగ్గం ద్వారా వస్త్ర ఉత్పత్తి పరిణామక్రమాన్ని తెలియజేసే చేనేత స్టాళ్లను పరిశీలించారు. అక్కడ ఆచార్య వినోబాభావే చిత్రపటానికి రాష్ట్రపతి పూలమాల వేసి నివాళి అర్పించారు. వినోబా భావే ఫొటో ఎగ్జిబిషన్‌ను తిలకించారు. మహిళలు చరఖాలతో నూలు వడకడాన్ని రాష్ట్రపతి పరిశీలించారు. చేనేత రంగంలో కృషి చేస్తున్న అవార్డు గ్రహీతలు భోగ సరస్వతి, లోక శ్యామ్ కుమార్, కూరపాటి వెంకటేశం చేనేత రంగం పట్ల తమ అనుభవాలను పంచుకున్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేనేత కార్మికులను ఉద్దేశించి మాట్లాడారు. ఈరోజు 'మీ అందరినీ ఇలా కలవడం, మీ మధ్యలోకి రావడం చాలా సంతోషంగా ఉంది' అన్నారు. చేనేత రంగం గ్రామీణ ప్రాంతాల ప్రజలకు ప్రోత్సాహకరంగా ఉందన్నారు. 35 లక్షల మంది ప్రతిరోజూ జీవనోపాధి పొందుతున్నారని తెలిపారు. తెలంగాణలో నేసిన వస్త్రాలు ప్రపంచంలోనే ప్రఖ్యాతిగాంచాయన్నారు. పోచంపల్లి, వరంగల్, గద్వాల, నారాయణపేట, సిద్దిపేట, కొత్తకోట వస్త్రాలకు ఒక ప్రత్యేకత ఉన్నదన్నారు. వీటికి జీఐట్యాగ్ వచ్చిందన్నారు. చేనేత రంగాన్ని భవిష్యత్ తరాలకు అందిస్తున్న కార్మికులు నేసే చీరలను చూసి సంతోషం కలిగిందన్నారు. ఇది భారతీయ సంస్కృతిలో ఒక భాగమని చెప్పారు. యుఎన్‌డబ్ల్యుటీఓ ప్రపంచ పర్యాటక రంగంలో 2021లో పోచంపల్లి ప్రాంతాన్ని పర్యాటక గ్రామంగా ప్రకటించడం పట్ల మనస్ఫూర్తిగా అభినందనలు తెలుపుతున్నానన్నారు.

న్యూస్‌క్లిక్‌పై మరోసారి పంజా

(మొదటిపేజీ తరువాయి)

ఖాతాలను ఫ్రీజ్ చేశారు. దీంతో సకాలంలో జీతాలు అందక ఉద్యోగులు నానా అగచాట్లు పడుతున్నారు. ఆదాయపన్ను శాఖ తన బ్యాంక్ ఖాతాలను స్తంభింపజేసిందని, దీంతో ఉద్యోగులకు జీతాలు చెల్లించడం కష్టమవుతోందని న్యూస్‌క్లిక్ పోర్టల్ తెలిపింది. ఇప్పటికే చేపట్టినపాలనాపరమైన, చట్టపరమైన చర్యలకు కొనసాగింపుగా ఆదాయపన్ను శాఖ ఈ చర్యకు పాల్పడినట్లు కన్పిస్తోందని న్యూస్‌క్లిక్ వెబ్‌సైట్ ఓ ప్రకటనలో వ్యాఖ్యానించింది. తనపై 2021 ఫిబ్రవరిలో ఈడీ చేసిన దాడులు, సెప్టెంబర్‌లో ఐటీ చేసిన సర్వే, ఈ సంవత్సరం అక్టోబర్ 3న ఢిల్లీ పోలీస్ ప్రత్యేక విభాగం జరిపిన దాడులను ప్రస్తావించింది.

అక్టోబర్ 3న ఢిల్లీ పోలీసులు న్యూస్‌క్లిక్‌తో సంబంధం ఉన్న పలువురు పాత్రికేయుల నివాసాలపై దాడులు చేశారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాల నిరోధక చట్టం కింద వెబ్‌సైట్ వ్యవస్థాపకుడు ప్రబీర్ పుర్కాయస్థ, మానవ వనరుల విభాగం అధిపతి అమిత్ చక్రవర్తిని అరెస్ట్ చేశారు.

చైనాకు అనుకూలంగా ప్రచారం చేసేందుకు న్యూస్‌క్లిక్‌కు సొమ్ము అందిందని పోలీసులు ఆరోపణలు మోపారు. 2021లో ఢిల్లీ పోలీసులకు చెందిన ఆర్థిక నేరాల విభాగం న్యూస్‌క్లిక్‌పై కేసు నమోదు చేసింది. న్యూస్‌క్లిక్ పోర్టల్ చట్ట విరుద్ధంగా అమెరికాకు చెందిన ఓ కంపెనీ నుండి విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు పొందిందని ఆరోపించింది. డిజిటల్ న్యూస్ వెబ్‌సైట్లలో విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు 26%కి మించరాదని ఆ చట్టం నిర్దేశిస్తోంది. ఇక ఈ కేసుకు సంబంధించి 2021 ఫిబ్రవరిలో ఈడీ అధికారులు న్యూస్‌క్లిక్ కార్యాలయాలు, సంపాదకుడి నివాసంపై దాడి చేశారు.

అధికారులు మోపిన ఆరోపణలన్నింటినీ న్యూస్‌క్లిక్ ఆ ప్రకటనలో తోసిపుచ్చింది. తాను ఎప్పుడూ పన్ను నియంత్రణ నిబంధనలు సహా చట్టానికి కట్టుబడి ఉన్నానని స్పష్టం చేసింది. ఈ కేసును తన న్యాయవాది సమీక్షిస్తున్నారని, న్యాయసమ్మతం కాని, క్రూర చర్యలకు వ్యతిరేకంగా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని వివరించింది. ఎలాంటి సమాచారం ఇవ్వకుండా తన బ్యాంక్ ఖాతాలను స్తంభింపజేశారని ఆరోపించింది. చెల్లింపులు జరిపేందుకు తమ సిబ్బంది ప్రయత్నించగా అప్పటికే బ్యాంక్ ఖాతాలు ఫ్రీజ్ అయ్యాయని తెలిసిందని పేర్కొంది. 'ఈ చర్య కారణంగా పాత్రికేయులు, వీడియోగ్రాఫర్లు, కార్యాలయ సిబ్బంది, కన్సల్టెంట్లు, కంట్రిబ్యూటర్లకు జీతాలు చెల్లించలేకపోయాం. ఈ నెలలో పనిచేసిన 19 రోజులకు కూడా జీతాలు ఇవ్వలేదు' అని తెలిపింది. బ్యాంక్ లావాదేవీలను తిరిగి ఎప్పుడు అనుమతించేదీ ఆదాయపన్ను శాఖ అధికారులు చెప్పడం లేదు. దీంతో సిబ్బంది, వారి కుటుంబసభ్యులలో అనిశ్చితి నెలకొంది. ముఖ్యంగా జీతాల పైనే ఆధారపడిన వారి పరిస్థితి అగమ్యగోచరంగా ఉంది. ఇది లావుండగా న్యూస్‌క్లిక్‌పై పెట్టిన కేసులో విచారణను పూర్తి చేసేందుకు మరికొంత సమయం ఇవ్వాలంటూ పోలీసులు ఢిల్లీ కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు.

14 కోట్ల ఓటర్లకు గొంతుకే లేదు!

(మొదటిపేజీ తరువాయి)

సభ్యులూ సస్పెండ్ అయ్యారు. రాజ్యసభలో కాంగ్రెస్‌కు 12, డీఎంకేకు 5, తృణమూల్ కాంగ్రెస్‌కు 5, జేడీయూకు 2, ఎన్సీపీకి 3, ఆర్జేడీకి 4, సీపీఐ (ఎం)కు 2, జేఎంఎం, సమాజ్‌వాదీ పార్టీకి ఒక్కొక్క సభ్యుడు మాత్రమే మిగిలారు. రాజ్యసభలో సీపీఐ (ఎం)కు ఐదుగురు సభ్యులు ఉండగా ముగ్గురిని సస్పెండ్ చేశారు.

మరో ఇద్దరు ఎంపీలపై వేటు..

(మొదటిపేజీ తరువాయి)

కేంద్రం యోచిస్తున్నది.

టెలి కమ్యూనికేషన్ బిల్లు ఆమోదం

లోక్‌సభలో టెలి కమ్యూనికేషన్ బిల్లు ఆమోదం పొందింది. ఆన్‌లైన్ కమ్యూనికేషన్ సేవలను బిల్లు పరిధిలోకి చేర్చారా లేదా అని ముగ్గురు ఎంపీలు అడిగినప్పటికీ సమాచార ప్రసార శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ స్పష్టం చేయలేదు. బిల్లును మూజువాణి ఓటుతో ఆమోదించారు. అలాగే రాజ్యసభలో సీజీఎస్టీ రెండో సవరణ బిల్లు ఆమోదం పొందింది.

ట్రంప్‌కు షాక్

(మొదటిపేజీ తరువాయి)

జరిగిన దాడి కేసులో ఈ మేరకు కోర్టు తీర్పు ఇచ్చింది. అమెరికా రాజ్యాంగంలోని 14వ సవరణలోని సెక్షన్ 3 ప్రకారం ఈ తీర్పు వెలువరించింది. ఈ సెక్షన్ ప్రకారం ఒక కోర్టు తీర్పు ఇవ్వడం అమెరికా చరిత్రలోనే ఇదే మొదటిసారి. తిరుగుబాటులో భాగమైన వ్యక్తులను ప్రభుత్వ కార్యాలయాలకు వెళ్లకుండా నిరోధించడం, అధ్యక్ష అభ్యర్థిని అనర్హులుగా చేయడానికి ఈ సెక్షన్ ఉపయోగించవచ్చు. 'యునైటెడ్ స్టేట్స్ రాజ్యాంగంలోని పద్నాలుగో సవరణలోని సెక్షన్ 3 ప్రకారం మాజీ అధ్యక్షుడు ట్రంప్ అధ్యక్ష పదవిని నిర్వహించడానికి అనర్హుడని కోర్టులో ఎక్కువ మంది అభిప్రాయపడ్డారు' అని కొలరాడో కోర్టు నాలుగు-మూడు మెజారిటీతో తీర్పు ఇచ్చింది. అయితే ఇది కొలరాడో రాష్ట్రంలో మాత్రమే వర్తిస్తుంది. 2021 జనవరి 6న కాపిటల్‌పై తన మద్దతుదారులతో దాడి చేయించినట్టు ట్రంప్ ఆరోపణలు ఎదుర్కొంటున్నారు. దీనితోపాటు ట్రంప్‌పై మరికొన్ని కేసులు కూడా ఉన్నాయి.

బడ్జెట్ సమావేశాల నాటికి ఒకే చోట రెండు సభలు

- ఆర్‌అండ్‌బీ అధికారుతో మండలి ఛైర్మెన్ సమావేశం

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

వచ్చే బడ్జెట్ సమావేశాల నాటికి తెలంగాణ శాసనసభ, శాసన మండలి ఒకే చోట ఉండేలా పనులు చేపట్టాలని మండలి చైర్మెన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, శాసన సభ స్పీకర్ గడ్డం ప్రసాద్ అన్నారు. బుధవారం అసెంబ్లీ కమిటీ హాల్‌లో ఆర్‌అండ్‌బీ శాఖ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్లమెంట్ మాదిరిగానే అసెంబ్లీ, శాసన మండలి రెండు కూడా ఒకే చోట ఉండాలని ప్రభుత్వం ఆలోచన చేయడం శుభపరిణామన్నారు. రెండు సమావేశ మందిరాలు ఒకేచోట ఉంటే సభ్యులకు, మంత్రులకు, అధికారులకు ఉపయోగకరంగా ఉంటుందని అన్నారు. వచ్చే బడ్జెట్ సమావేశాల లోపు అన్ని పనులు పూర్తి చేసుకొని ఇక్కడే బడ్జెట్ సమావేశాలు నిర్వహించాలని ముఖ్యమంత్రి ఆదేశించడం జరిగిందని చెప్పారు. ఆర్‌అండ్‌బీ అధికారులు సంబంధిత అన్ని శాఖల అధికారులతో సమన్వయం చేసుకొని పనులను వేగంగా పూర్తి చేయాలని శాసన సభ స్పీకర్ గడ్డం ప్రసాద్ సూచించారు. ఈ సమావేశంలో శాసన సభ వ్యవహారాల శాఖ మంత్రి శ్రీధర్ బాబు, డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాష్, తెలంగాణ లెజిస్లేచర్ సెక్రెటరి డాక్టర్ నరసింహా చార్యులు. ఇతర అధికారులు పాల్గొన్నారు .

'శివుడి నెత్తిన గంగను మీరే తెచ్చారా?'

నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

'తెలంగాణ ప్రజలు 2014కు ముందు మంచినీళ్లే తాగలేదా? నల్లాలే లేవా? శివుడి నెత్తిన గంగను భూమిపైకి తెచ్చి మీరే రాష్ట్రంలో పారించారా?' అని ముఖ్యమంత్రి ఏ రేవంత్‌రెడ్డి బీఆర్‌ఎస్ సభ్యులు హరీశ్‌రావును ఉద్దేశించి అన్నారు.

శ్వేతపత్రంపై సెగలు..


(మొదటిపేజీ తరువాయి)

అక్బరుద్దీన్ ఓవైసీనీ, సీపీఐ పక్ష నేతగా కూనంనేని సాంబశివరావును ఎన్నుకున్నట్టు ఆయా పార్టీలు తనకు సమాచారమిచ్చాయనే విషయాన్ని స్పీకర్ ప్రకటించారు. అందువల్ల సభలో ఆయా పార్టీలకు వారే నేతలుగా వ్యవహరిస్తారని తెలిపారు.

అనంతరం 'రాష్ట్ర ఆర్థిక స్థితిగతులు-శ్వేతపత్రం'పై లఘు చర్చను స్పీకర్ ప్రారంభించారు. ప్రధాన ప్రతిపక్షం నుంచి తన్నీరు హరీశ్‌రావు చర్చను ప్రారంభిస్తూ... సభ ప్రారంభమైన తర్వాతే శ్వేతపత్రానికి సంబంధించిన నోట్‌ను తమకు అందజేశారని తెలిపారు. అందువల్ల దానిపై మాట్లాడేందుకు సన్నద్ధం కాలేకపోయామని వివరించారు. ఒక గంటపాటు సభను వాయిదా వేయటం ద్వారా నోట్‌పై ప్రిపేర్ అవటానికి అవకాశమివ్వాలని సభాపతిని కోరారు.సీపీఐ సభ్యుడు కూనంనేని మాట్లాడుతూ... నోట్‌పై లోతుగా అధ్యయనం చేయటానికి వీలుగా ఒక రోజు సమయం కేటాయించాలని కోరారు. ఈ అంశంపై తుది నిర్ణయం తీసుకోవాల్సింది స్పీకరేనని శాసనసభా వ్యవహారాల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు స్పష్టం చేశారు. స్పందించిన స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్... తేనీటి విరామం కోసం సభను అరగంటపాటు వాయిదా వేస్తున్నట్టు ప్రకటించారు. ఉదయం 11.28 గంటలకు వాయిదా పడిన సభ తిరిగి మధ్యాహ్నం 12.47 గంటలకు ప్రారంభమైంది.

అనంతరం ఒకవైపు హరీశ్‌రావు, మరోవైపు సీఎం రేవంత్ వ్యాఖ్యలతో సభ హీటెక్కింది. అంకెలు, సంఖ్యలు, గణాంకాలతో పోటాపోటీగా వీరిద్దరూ చర్చలో పాల్గొన్నారు. 'కాళేశ్వరంలో అవినీతి జరిగినట్టు, అత్యంత అవినీతికరంగా కాంగ్రెస్ వారు మాట్లాడుతున్నారు...' అంటూ హరీశ్ విమర్శలు గుప్పిస్తే, 'నిజాలు చెబితే పరువు పోతుందంటూ బీఆర్‌ఎస్ నేతలు అంటున్నారు..

కానీ ఊరుకుంటే ప్రజల ప్రాణాలే పోయే దుస్థితి దాపురించింది...' అని సీఎం ఎద్దేవా చేశారు. కాళేశ్వరంపై రూ.80 వేల కోట్లను మేం ఖర్చు పెడితే, రూ.లక్ష కోట్ల అవినీతి జరిగినట్టు ప్రభుత్వం చెబుతోందంటూ మాజీ ఆర్థిక మంత్రి పేర్కొంటే... ఆ ప్రాజెక్టు పేరుతో లక్ష కోట్లు దుర్వినియోగం చేశారు, అబద్ధాలతో వాస్తవాలను కప్పిపుచ్చేందుకు ప్రయత్నిస్తున్నారంటూ రేవంత్ ఎదురుదాడికి దిగారు. మధ్యలో మంత్రులు పొన్నం ప్రభాకర్, కాంగ్రెస్ సభ్యుడు కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి తదితరులు బీఆర్‌ఎస్ సభ్యులతో వాగ్వావాదానికి దిగారు. ప్రధాన ప్రతిపక్ష సభ్యుడు పాడి కౌశిక్‌రెడ్డి ఒకానొక దశలో స్పీకర్ పోడియం వద్దకు వెళ్లి.. ఆయనతో వాదనకు దిగారు. ఈ అంశాన్ని సీరియస్‌గా పరిగణించాలంటూ మంత్రి శ్రీధర్‌బాబు స్పీకర్‌కు విజ్ఞప్తి చేశారు. శ్వేతపత్రాలపై లఘు చర్చలో ఎంఐఎం నుంచి అక్బరుద్దీన్ ఓవైసీ, సీపీఐ సభ్యుడు కూనంనేని సాంబశివరావు, బీజేపీ నుంచి ఏలేటి మహేశ్వర్‌రెడ్డి మాట్లాడారు. అనంతరం సభ్యులు లేవనెత్తిన వివిధ అంశాలపై ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్క సమాధానమిచ్చారు. సభ గురువారం కూడా కొనసాగనుంది.


నాగ చైతన్య

నవచిత్రం

అరుదైన కథతో డెకాయిట్


శృతిహాసన్

ఉడిపిలో షూటింగ్ షురూ..

నాగ చైతన్య, దర్శకుడు చందూ మొండేటి కాంబినేషన్‌లో గీతా ఆర్ట్స్ పతాకంపై అల్లు అరవింద్ సమర్పణలో బన్నీ వాసు నిర్మిస్తున్న చిత్రం 'తండేల్'. ఈ సినిమా కొద్ది రోజుల క్రితం గ్రాండ్‌గా లాంచ్ అయింది. బుధవారం ఈ సినిమా రెగ్యులర్ షూటింగ్ ఉడిపిలో ప్రారంభమైంది.

యాక్టర్స్ అందరూ పాల్గొంటున్న ఈ కీలక షెడ్యూల్‌లో చిత్ర యూనిట్ టాకీ, యాక్షన్ పార్ట్‌ను చిత్రీకరించనుంది. ప్రస్తుతం ఈ సినిమా చిత్రీకరణ కర్ణాటకలోని మల్పే పోర్ట్ (ఉడిపి)లో జరుగుతోంది. నాగ చైతన్యతో పాటు ఫైటర్స్ పై యాక్షన్ సీక్వెన్స్ తీస్తున్నారు.

యదార్థ సంఘటనల ఆధారంగా తెరకెక్కుతున్న ఈ సినిమాలో నాగ చైతన్య సరసన సాయి పల్లవి హీరోయిన్‌గా నటిస్తోంది. ఇది పూర్తిగా భిన్నమైన నేపథ్యంలో సాగే ప్రేమకథ. ఇందులో నాగ చైతన్య మత్స్యకారునిగా నటిస్తున్నారు. ఈ చిత్రానికి దేవి శ్రీ ప్రసాద్ సంగీతం సమకూరుస్తుండగా, షామ్‌దత్ సినిమాటోగ్రాఫర్‌గా, శ్రీనాగేంద్ర తంగాల కళా దర్శకత్వాన్ని పర్యవేక్షిస్తున్నారు.

అనౌన్స్‌మెంట్‌తోనే ప్రేక్షకుల్లో క్యూరియాసిటీ పెంచిన అడివి శేష్, శ్రుతి హాసన్ నటిస్తున్న పాన్-ఇండియా యాక్షన్ డ్రామా చిత్రానికి 'డెకాయిట్' అనే పవర్ ఫుల్ టైటిల్‌ని మేకర్స్ ఖరారు చేశారు.

అడివి శేష్, శ్రుతి హాసన్ గన్స్‌తో కనిపిస్తున్న అనౌన్స్‌మెంట్ పోస్టర్, టీజర్‌ను మేకర్స్ షేర్ చేశారు. ఇందులో హై-ఆక్టేన్ ఫేస్ ఆఫ్‌లో తలడుతునట్లు కనిపించారు. ఈ ప్రాజెక్ట్‌ని అన్నపూర్ణ స్టూడియోస్ సమర్పణలో సుప్రియ యార్లగడ్డ నిర్మిస్తున్నారు. సునీల్ నారంగ్ సహ నిర్మాత. ఈ చిత్రాన్ని హిందీ, తెలుగు భాషల్లో ఏకకాలంలో చిత్రీకరిస్తున్నారు. అడివి శేష్-శృతి హాసన్ ప్రధాన పాత్రలు పోషిస్తున్న ఈ సినిమా ఇద్దరు మాజీ ప్రేమికుల నేపథ్యంలో సాగే గ్రిప్పింగ్ స్టోరీగా రూపొందుతోంది. దర్శకుడిగా షానెల్ డియోకు ఇది తొలి చిత్రం.

అడివి శేష్ మాట్లాడుతూ,'బిగ్ స్క్రీన్‌పై ఎన్నడూ చూడని సరికొత్త ప్రపంచాన్ని షానీల్ డియో అద్భుతమైన విజన్‌తో రూపొందిస్తున్నారు. అందరినీ ఆకట్టుకునే స్టైలిష్ ఎంటర్‌టైనర్ ఇది. ఇంటెన్స్ క్యారెక్టర్స్‌తో భారతదేశంలోని అరుదైన ప్రాంతాలు, గ్రామాలు, పట్టణాలలో నేపథ్యంలో ఉండే ఈ సినిమా ప్రేక్షకుల మనసుల్ని గెలుచుకుంటుదని నమ్ముతున్నాను. 'డెకాయిట్'ని 'అరుదైన కథ'అని చెప్పిన శ్రుతి హాసన్ ఈ చిత్రంలో భాగమైనందుకు చాలా సంతోషిస్తున్నాను' అని తెలిపారు.

విధ్వంసం నేను.. వినాశనం నేను..


రవితేజ

రవితేజ నటిస్తున్న యూనిక్ యాక్షన్ థ్రిల్లర్ 'ఈగల్'. కార్తీక్ ఘట్టమనేని దర్శకత్వంలో పీపుల్ మీడియా ఫ్యాక్టరీ నిర్మించిన ఈ సినిమా థియేట్రికల్ ట్రైలర్‌ను మేకర్స్ బుధవారం లాంచ్ చేశారు.

'పోలీసులు, గ్యాంగ్‌స్టర్లు, నక్సలైట్లకు కూడా మోస్ట్ వాంటెడ్ అయిన వ్యక్తి, అతను ఒక మిషన్‌లో ఉన్న క్రూరమైన హంతకుడు. దేశ వ్యాప్తంగా విధ్వంసం సృష్టించాడు. 'ఆయుధంతో విధ్వంసం చేసేవాడు రాక్షసుడు... ఆయుధంతో విధ్వంసం ఆపే వాడు దేవుడు... ఈ దేవుడు మంచోడు కాదు... మొండోడు. విధ్వంసం.. నేను, వినాశనం నేను..' అంటూ ట్రైలర్ చివర్లో రవితేజ చెప్పిన డైలాగ్స్ గూజ్ బంప్స్ తెప్పించాయి.

ట్రైలర్ లాంచ్ సందర్భంగా రవితేజ మాట్లాడుతూ, 'ఈ సినిమాకి అద్భుతమైన సౌండ్ ఇచ్చాడు దావ్‌జాంద్. ఖచ్చితంగా ప్రేక్షకులు కొత్త అనుభూతిని ఫీలౌతారు. కార్తిక్ రూపంలో మరో మంచి దర్శకుడు రాబోతున్నాడు. సినిమా చాలా బావుంటుంది. హీరోయిన్స్ కావ్య, అనుపమ, నవదీప్, అవసరాల చక్కగా నటించారు. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ నా హోమ్ ప్రొడక్షన్ లాంటింది. నిర్మాత విశ్వ ప్రసాద్‌తో మరొక చిత్రం స్టార్ట్ చేయబోతున్నాం. దీంతో హ్యాట్రిక్ కొడతామని ఆశిస్తున్నా. ఇందులో అజయ్ ఘోష్ పాత్ర మరో హైలెట్. మామూలుగా నవ్వించలేదు. మా మాటల రచయిత మణి చాలా పవర్ ఫుల్ డైలాగ్స్ రాశారు' అని తెలిపారు.

'గత ఏడాది రవితేజతో 'ధమాకా' అనే బ్లాక్ బస్టర్ హిట్ ఇచ్చాం. ఈ సంక్రాంతికి నెక్స్ట్ బ్లాక్ బస్టర్‌కి రెడీ అవుతున్నాం. 'ఈగల్'లో మీకు కావాల్సిన యాక్షన్, ఎమోషన్స్, విజువల్స్ అన్నీ ఉంటాయి' అని నిర్మాత టీజీ విశ్వప్రసాద్ చెప్పారు. అనుపమ పరమేశ్వరన్ మాట్లాడుతూ,'కొన్నేళ్ళ క్రితం రవితేజతో పని చేసే అవకాశం వచ్చింది. కానీ అప్పుడు కుదరలేదు. అయితే మళ్ళీ ఆ లక్ష్యాన్ని చేరుకోవడానికి చాలా ఏళ్ళు పట్టింది ఫైనల్‌గా 'ఈగల్'తో వచ్చింది. కార్తిక్‌తో వర్క్ చేయడం ఇది నాలుగోసారి. సంక్రాంతికి అందరూ థియేటర్‌కి వచ్చి సినిమా చూడండి. తప్పకుండా మీ అందరినీ అలరిస్తుంది' అని అన్నారు. దర్శకుడు కార్తీక్ ఘట్టమనేని మాట్లాడుతూ, "ఈగల్ పండక్కి గొప్ప థియేట్రికల్ ఎక్స్ పీరియన్స్ ఇచ్చే చిత్రం' అని తెలిపారు. 'ట్రైలర్ రిలీజ్ వేడుకని మీ అందరితో జరుపుకోవడం ఆనందంగా ఉంది. జనవరి 13 కోసం ఆసక్తిగా ఎదురుచూస్తున్నాను' మరో నాయిక కావ్య థాపర్ అన్నారు.



వాస్తవ ఘటనలతో
సర్కారు నౌకరి


భావన, ఆకాష్

సింగర్ సునీత తనయుడు ఆకాష్ హీరోగా పరిచయం అవుతున్న సినిమా 'సర్కారు నౌకరి'. భావన కథానాయిక. ఆర్కే టెలీ షో బ్యానర్ పై దర్శకేంద్రుడు కె.రాఘవేంద్రరావు నిర్మిస్తున్నారు. గంగనమోని శేఖర్ దర్శకుడు. న్యూ ఇయర్ సందర్భంగా జనవరి 1న థియేటర్స్‌లో ఈ సినిమా విడుదల వుతోంది. ఈ నేపథ్యంలో ఈ చిత్ర ట్రైలర్ విడుదల కార్యక్రమం బుధవారం ఘనంగా జరిగింది.

రాఘవేంద్రరావు మాట్లాడుతూ, 'నా చేతుల మీదుగా ఎంతో మంది కొత్త నటీనటులను పరిచయం చేశాను. వెంకటేష్, మహేశ్ బాబు, ఎన్టీఆర్ వంటి హీరోలను ఇంట్రడ్యూస్ చేశాను. వారంతా ఇప్పుడు గొప్ప పొజిషన్‌లో ఉన్నారు. ఈ సినిమాతో పరిచయం చేస్తున్న ఆకాష్ కూడా హీరోగా అలాంటి మంచి పేరు తెచ్చుకోవాలి. అలాగే హీరోయిన్ భావన మహానటి సావిత్రిలా పేరు తెచ్చుకుంటుంది. 'పంచతంత్ర' కథలు చూశాక శేఖర్‌ను పిలిచి చెక్ ఇచ్చాను. ఈ సినిమాని అద్భుతంగా తీశాడు' అని తెలిపారు.

'కెరీర్‌లో మొదటి సినిమా అంటే ఎవరికైనా ప్రత్యేకమే. అలాంటి స్పెషల్ మూవీని మా అబ్బాయికి అందించిన దర్శకేంద్రుడుకి, దర్శకుడు శేఖర్‌కి జీవితాంతం రుణపడి ఉంటాం' అని సునీత చెప్పారు.

డైరెక్టర్ గంగనమోని శేఖర్ మాట్లాడుతూ, 'నిజ జీవిత ఘటనల ఆధారంగా ఈ సినిమాను రూపొందించాం. అందర్నీ అలరిస్తుంది' అని తెలిపారు. 'నటుడు కావాలనుకునే ప్రతి ఒక్కరికి తొలి సినిమా అవకాశం ఎంతో ముఖ్యం. అలాంటి అవకాశం ఈ సినిమాతో నాకు లభించింది' అని హీరో ఆకాష్ చెప్పారు.

సాత్విక్-చిరాగ్ జోడికి ఖేల్ రత్న



- హుసాముద్దీన్, షమీకి అర్జున
- జాతీయ క్రీడా అవార్డుల ప్రకటన

న్యూఢిల్లీ: 2023 ఏడాదికి జాతీయ క్రీడా అవార్డులను కేంద్ర ప్రభుత్వం బుధవారం ప్రకటించింది. దేశంలో అత్యున్నత క్రీడా పురస్కారమైన మేజర్ ధ్యాన్‌చంద్ ఖేల్ రత్న అవార్డును భారత బ్యాడ్మింటన్ ద్వయం చిరాగ్ చంద్రశేఖర్ శెట్టి-రంకిరెడ్డి సాత్విక్ సాయిరాజ్‌లకు ప్రకటించారు. సాత్విక్ సాయిరాజ్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అమలాపురంకు చెందిన వాడు. ఇక తెలంగాణలోని నిజామాబాద్‌కు చెందిన బాక్సర్ మహ్మద్ హుసాముద్దీన్, క్రికెటర్ మహ్మద్ షమీతో కలిపి మొత్తం 26మంది అర్జున అవార్డుకు ఎంపికయ్యారు. జనవరి 9, 2024న రాష్ట్రపతి భవన్‌లో వీరంతా రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేతులమీదుగా అవార్డులను అందుకోనున్నారు.

జాతీయ క్రీడా అవార్డులు-2023

అర్జున్ అవార్డులు..

ఆర్చరీ : ఓజాస్ ప్రవీణ్ దేతలే, అదితి గోపీచంద్ స్వామి
అథ్లెటిక్స్ : శ్రీశంకరన్, పారుల్ చౌదరి
బాక్సింగ్ : మహ్మద్ హుసాముద్దీన్
చెస్ : ఆర్.వైశాలి
క్రికెట్ : మహ్మద్ షమి
ఈక్వెస్ట్రిన్ : అనూష్ అగర్వాల్లా
ఈక్వెస్ట్రిన్ డ్రెస్సేజ్ : దివ్యకృతి సింగ్
గోల్ఫ్ : దీక్షా దగర్
హాకీ : కృష్ణ బహదూర్ పాఠక్, సుశీలా ఛాను
కబడ్డీ : పవన్ కుమార్, రీతు నేగి
ఖోఖో : నస్రీన్
లాన్‌బాల్ : పింకి
షూటింగ్ : ఐశ్వరీ ప్రతాప్ సింగ్ థోమర్, ఈషాసింగ్
స్క్వాష్ : హరీందర్ పాల్‌సింగ్ సంధు
టేబుల్ టెన్నిస్ : అహికా ముఖరీ
రెజ్లింగ్ : సునీల్ కుమార్, అంతిమ్
వుషూ : నౌరిమ్ రోషిబిన దేవి
పారా ఆర్చరీ : షీతల్‌దేవి,
అంధుల క్రికెట్ : ఇల్లూరి అజయ్‌కుమార్ రెడ్డి,
పారా కనోయింగ్ : ప్రచీ యాదవ్
రెజ్లింగ్ : లలిత్ కుమార్
చెస్ : ఆర్‌బి రమేశ్ :
పారా అథ్లెటిక్స్ : మహవీర్ ప్రసాద్ సైనీ
హాకీ : శివేంద్ర సింగ్
మల్లక్కంబ్ : గణేశ్ ప్రభాకర్

లైఫ్‌టైమ్ కేటగిరీ...

జస్క్రిత్ సింగ్ గ్రెవాల్(గోల్ఫ్)
భాస్కరన్(కబడ్డీ)
జయంత కుమార్ పుషిలాల్(టేబుల్ టెన్నిస్)

ధ్యాన్‌చంద్ లైఫ్‌టైమ్ అచీవ్‌మెంట్స్ అవార్డు..

మంజూష కన్వర్(బ్యాడ్మింటన్)
వినీత్ కుమార్ శర్మ(హాకీ)
కవితా సెల్వరాజ్(కబడ్డీ)

మౌలానా అబుల్ కలామ్ అజాద్ ట్రోఫీ-2023

గురునానక్‌దేవ్ యూనివర్శిటీ(అమృత్‌సర్) - ఓవరాల్ అత్యుత్తమ యూనివర్శిటీగా అవార్డు
లౌవ్లీ ప్రొఫెషనల్ యూనివర్శిటీ, పంజాబ్ - తొలి రన్నరప్ యూనివర్శిటీ
కురుక్షేత్ర యూనివర్శిటీ, కురుక్షేత్ర - రెండవ రన్నరప్ యూనివర్శిటీ

ఆటలు

అంజనాకు మూడు మెడల్స్



హైదరాబాద్ : బియాంక పనోవ ఇంటర్నేషనల్ రిథమిక్ జిమ్నాస్టిక్స్ కప్ 2023లో తెలంగాణ చిన్నారి అంజనా జి మూడు మెడల్స్‌తో మెరిసింది. హూప్, బాల్, ఆల్‌రౌండ్ విభాగాల్లో అంజనా పతకాలు సాధించింది. ఓవరాల్ వ్యక్తిగత చాంపియన్‌షిప్స్‌లో నాల్గో స్థానంలో నిలిచింది. సింగపూర్ అమ్మాయికి గోల్డ్ దక్కగా.. వియత్నాం జిమ్నాస్ట్‌లు రజత, కాంస్య పతకాలు దక్కించుకున్నారు. సింగపూర్ వేదికగా జరుగుతున్న ఇదే టోర్నీలో హైదరాబాద్‌కు చెందిన అలికా జోయ్ జడ్జిగా ఎంపికైంది. మూడు మెడల్స్ నెగ్గిన అంజనాను జోయ్ అభినందించారు.

చెస్‌లో మెరిసిన అమ్మాయిలు



హైదరాబాద్ : 6వ ఏపీసీఎఫ్ ఆల్ ఇండియా ఓపెన్ ప్రైజ్‌మనీ చెస్ టోర్నమెంట్‌లో తెలంగాణ మైనారిటీ రెసిడెన్షియల్ ఎడ్యుకేషన్ స్కూల్స్ విద్యార్థినీలు పతకాలు సాధించారు. హైదరాబాద్‌లోని పుచ్చలపల్లి సుందరయ్య హాల్‌లో జరిగిన టోర్నీలో వివిధ విభాగాల్లో బి. శ్రీనిజ, గ్రీష్మ, ఐషనాజ్, సాహితి, మైమూన ఫాతిమా, జోషి, రోషిత, పావనిలు ప్రతిభ చాటారు. ఆసిఫ్‌నగర్ బాలికల మైనారిటీ గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ విజయ్ కుమార్, పీఈటీ పుష్పలత, చెస్ కోచ్ షేక్ ఫయాజ్‌లు విజేతలను అభినందించారు.

సిరీస్ కొట్టాలంటే.. సఫారీలతో గెలవాల్సిందే..!

నేడు చివరి వన్డే

పార్ల్(బోలండ్‌పార్క్): తొలి వన్డేలో నెగ్గిన టీమిండియా.. రెండో వన్డేలో అనూహ్యంగా ఓటమిపాలైంది. దీంతో నిర్ణయాత్మక మూడో, చివరి వన్డేకు బోలండ్ పార్క్ ఆతిథ్యమివ్వనుంది. మూడు వన్డేల సిరీస్‌లో ఇరుజట్లు ఒక్కో మ్యాచ్ గెలిచి సిరీస్‌ను చేజిక్కించుకోవాలనే దృఢ నిర్ణయంతో ఉన్నాయి. తొలి రెండు వన్డేల్లో తొలిగా బ్యాటింగ్‌కు దిగిన జట్టు పరాజయాన్ని చవిచూడడంతో సఫారీ పిచ్‌లపై ఛేదన సులువుగా ఉందనే విషయం స్పష్టమౌతోంది. టీమిండియా జట్టులో యువ ఓపెనర్ సాయి సుదర్శన్ వరుసగా రెండో వన్డేల్లోనూ అర్ధసెంచరీలతో రాణించగా.. కెఎల్ రాహుల్ రెండో వన్డేలో అర్ధసెంచరీతో మెరిసాడు. టి20 సిరీస్‌ను చేజిక్కించుకున్న టీమిండియా.. ఈ సిరీస్‌ను చేజిక్కించుకుంటేనే వన్డేల్లోనూ టాప్‌ర్యాంక్‌ను కాపాడుకోగలుగుతుంది.

టాప్‌లోనే 'సూర్య'

ఐసిసి టి20 ర్యాంకింగ్స్ విడుదల



దుబాయ్: అంతర్జాతీయ క్రికెట్‌మండలి(ఐసిసి) తాజా టి20 ర్యాంకింగ్స్‌లో మిస్టర్ 360 డిగ్రీస్ సూర్యకుమార్ యాదవ్ టాప్‌లోనే నిలిచాడు. ఐసిసి బుధవారం విడుదల చేసిన బ్యాటర్స్ జాబితాలో సూర్యకుమార్ యాదవ్ 887రేటింగ్ పాయింట్లతో అగ్రస్థానంలో నిలువగా.. ఆ తర్వాత పాకిస్తాన్ వికెట్ కీపర్ రిజ్వాన్(787రేటింగ్ పాయింట్లు) రెండోస్థానంలో నిలిచాడు. రుతురాజ్ గైక్వాడ్(674) 7వ స్థానంలో నిలిచి టాప్-10లో చోటు దక్కించుకున్నాడు. ఇక భారత యువ స్పిన్నర్ రవి బిష్ణోయ్ బౌలింగ్ విభాగంలో 3వ స్థానానికి పడిపోయాడు. టాప్‌లో ఇంగ్లండ్ స్పిన్నర్ అదిల్ రషీద్ ఎగబాకాడు. ఇంగ్లండ్ నుంచి టి20 క్రికెట్‌లో అగ్రస్థానాన్ని దక్కించుకున్న బౌలర్లలో రషీద్ రెండో స్పిన్నర్ కావడం గమనార్హం. గతంలో గ్రేమ్ స్వాన్ ఇంగ్లండ్ తరఫున టి20లలో తొలి స్థానం దక్కించుకున్న దశాబ్దకాలం తర్వాత మరో స్పిన్నర్ ఈ ర్యాంకుకు చేరుకోవడం విశేషం. ప్రస్తుతం వెస్టిండీస్ పర్యటనలో ఉన్న రషీద్.. విండీస్‌తో జరిగిన మూడు మ్యాచ్‌లలో ఐదు వికెట్లు పడగొట్టాడు. దీంతో అతడు ఆఫ్ఘన్ స్పిన్నర్ రషీద్ ఖాన్, భారత యువ స్పిన్నర్ రవి బిష్ణోయ్‌లను వెనక్కినెట్టి అగ్రస్థానాన్ని కైవసం చేసుకున్నాడు. ఆ తర్వాత జాబితాలో వనిందు హసరంగ, మహీశ్ తీక్షణ ఉన్నారు. టాప్-5లో ఉన్న బౌలర్లందరూ స్పిన్నర్లే కావడం గమనార్హం. టి20 ఆల్‌రౌండర్ల విభాగంలో హార్దిక్ పాండ్యా 196రేటింగ్ పాయింట్లతో 4వ స్థానంలో ఉండగా.. ఈ విభాగంలో షకీబ్-అల్-హక్(బంగ్లా) 272పాయింట్లతో అగ్రస్థానంలో ఉన్నాడు. ఆ తర్వాత మహ్మద్ నబి(ఆఫ్ఘన్) 210పాయింట్లు, ఆడెన్ మార్క్రమ్(దక్షిణాఫ్రికా) 205పాయింట్లతో టాప్-3లో ఉన్నారు.

రెండో వన్డేలో న్యూజిలాండ్ గెలుపు

బంగ్లాదేశ్‌తో సిరీస్



ఓవల్(న్యూజిలాండ్): బంగ్లాదేశ్‌తో జరిగిన రెండో వన్డేలోనూ నెగ్గిన ఆతిథ్య న్యూజిలాండ్ జట్టు మరో మ్యాచ్ మిగిలి ఉండగానే సిరీస్‌ను చేజిక్కించుకుంది. నెల్సన్ వేదికగా బుధవారం జరిగిన రెండో వన్డేలో బంగ్లాదేశ్ జట్టు 291పరుగులకు ఆలౌట్ కాగా.. న్యూజిలాండ్ జట్టు ఆ లక్ష్యాన్ని 46.2 ఓవర్లలో 3వికెట్లు కోల్పోయి ఛేదించింది. తొలిగా బ్యాటింగ్‌కు దిగిన బంగ్లాదేశ్‌ను ఓపెనర్ సౌమ్య సర్కార్(169) భారీ శతకానికి తోడు ముస్తాఫిజుర్ రహీమ్(45) మాత్రమే బ్యాటింగ్‌లో రాణించారు. దీంతో సౌమ్య సర్కార్(169పరుగులు) న్యూజిలాండ్‌గడ్డపై అత్యధిక స్కోర్ చేసిన సచిన్ టెండ్కూర్ రికార్డును సమం చేశాడు. కెప్టెన్ శాంటో(6) లింటన్ దాస్(6), అన్మోల్(2) నిరాశపరిచారు. న్యూజిలాండ్ బౌలర్లు డఫీ, విలియమ్‌కు మూడేసి, మిల్నే, క్రాక్‌సన్, ఆశోక్‌కు ఒక్కో వికెట్ దక్కాయి. అనంతరం న్యూజిలాండ్ ఓపెనర్లు యంగ్(89), రచిన్ రవీంద్ర(45) తొలి వికెట్‌కు 76పరుగులు జతచేశారు. ఆ తర్వాత నికోల్స్(95) సెంచరీకి చేరువలో ఔట్ కాగా.. కెప్టెన్ లాథమ్(34), వికెట్ కీపర్ బ్లండెల్(24) మరో వికెట్ పడకుండా మ్యాచ్‌ను ముగించారు. బంగ్లా బౌలర్లు హసన్ మహ్మద్‌కు రెండు, షోరిఫుల్ ఇస్లామ్‌కు ఒక వికెట్ దక్కాయి. ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ సౌమ్య సర్కార్‌కు లభించింది. తొలి వన్డేలో 44పరుగుల తేడాతో నెగ్గిన న్యూజిలాండ్ మూడు వన్డేల సిరీస్‌ను మరో మ్యాచ్ మిగిలి ఉండగానే 2-0తో చేజిక్కించుకుంది. మూడో, చివరి వన్డే శనివారం నెయ్‌ఫైర్ వేదికగా జరగనుంది.

Printed and Published by Nandayala Narsimha Reddy On behalf Of Navatelangna Printers Private Limited, Printed At M.H Bhavan, 1st Floor, Plot No. 21/1, Azamabad Near Rtc Kalyana Mandapam, Baghlingampally, Hyderabad-500020,Telangana State, Published at Navatelangana Printers Private Limited, M.H Bhavan,1st Floor No.21/1, Azamabad, Near Rtc Kalyana Mandapam, Baghlingampally, Hyderabad-500020, Telangana State, Editor : R.Sudha Bhaskar TELTEL/2014/59462.

హైదరాబాద్‌లో..
బంగారం ధరలు
(10 గ్రాములకు రూ.లలో)

24 క్యారెట్లు	63,000	▲	380
22 క్యారెట్లు	57,750	▲	350
కిలో వెండి	80,200	▲	700


చికెన్ ధరలు
హైదరాబాద్
బ్రాయిలర్ చికెన్

ఫారం రేటు	రూ.	95
రిటైల్ (లైవ్)	రూ.	117
స్కిన్‌తో	రూ.	170
స్కిన్‌లెస్	రూ.	193

అనూహ్యం...హఠాత్పరిణామం

అగ్నిపథ్‌పై మాజీ ఆర్మీ చీఫ్ నారావనే





న్యూఢిల్లీ : అగ్నిపథ్ పథకాన్ని కేంద్ర ప్రభుత్వం ప్రకటించినప్పుడు సైన్యం ఆశ్చర్యపోయిందని, నౌకాదళానికి, వైమానిక దళానికి ఇది హఠాత్పరిణామంగా, అనూహ్యమైనదిగా అనిపించిందని సైనిక దళాల మాజీ ప్రధానాధికారి జనరల్ ఎంఎం నారావనే వ్యాఖ్యానించారు. 'ఫోర్ స్టార్స్ ఆఫ్ డెస్టినీ' పేరిట ఆయన రచించిన ఓ పుస్తకం త్వరలో విడుదల కాబోతోంది. అందులో ఆయన వివాదాస్పద అగ్నిపథ్ పథకాన్ని ప్రస్తావించారు. జనరల్ నారావనే 2019 డిసెంబర్ 31 నుండి గత సంవత్సరం ఏప్రిల్ 30 వరకూ ఆర్మీ చీఫ్‌గా వ్యవహరించారు. కేంద్రం ఈ పథకాన్ని తానే 2020 ప్రారంభంలో ప్రతిపాదించానని ఆయన తెలిపారు. అయితే కొన్ని నెలల తర్వాత కేంద్రం ప్రకటించిన ఈ పథకం పరిధి పెరిగిందని, త్రివిధ దళాలనూ ఇందులో చేర్చారని వివరించారు.

'సైన్యంలో ఉన్న మేము ఈ పథకాన్ని గురించి విని ఆశ్చర్యపోయాం. అయితే నౌకాదళం, వైమానిక దళం మాత్రం ఈ హఠాత్పరిణామాన్ని ఎంతమాత్రం ఊహించలేదు. ఇది కేవలం సైన్యానికే పరిమితం చేయాలని తొలుత ప్రతిపాదించానని ఆ రెండు దళాలకు చెప్పాను. ఈ పథకం కింద నియమితులైన వారిలో 75% మందిని సర్వీసులో కొనసాగించి మిగిలిన వారిని విడుదల చేస్తారని అనుకున్నాను' అని జనరల్ నారావనే ఆ పుస్తకంలో రాశారు. కానీ కేంద్రం మాత్రం 25% మందిని కొనసాగించి, మిగిలిన వారిని సాగనంపుతానని ప్రకటించింది. 'నేను ప్రధానికి తొలుత ఈ పథకం గురించి చెప్పాను. అప్పుడది సైనికుల స్థాయిలో స్వల్ప కాలిక ఆప్షన్. అంటే అధికారులకు ఉద్దేశించిన షార్ట్ సర్వీస్ కమిషన్ పథకం వంటిది. అందులో ప్రతి సంవత్సరం పరిమిత సంఖ్యలో అధికారులను తీసుకుంటారు. ఇక్కడ కూడా సైనికులను పరిమిత సంఖ్యలో తీసుకొని గడువు పూర్తికాగానే విడుదల చేయాల్సి ఉంది. వారు అర్హులైతే పదవీకాలాన్ని పొడిగించాలి' అని వివరించారు. అయితే ప్రధాని కార్యాలయం ఈ పథకం పరిధిని విస్తరించి, త్రివిధ దళాలకూ వర్తింపజేసిందని జనరల్ నారావనే తెలిపారు.

ఇది త్రివిధ దళాలకు సంబంధించిన విషయమైనందున డిఫెన్స్ స్టాఫ్ చీఫ్ జనరల్ బిపిన్ రావత్ ఆ ప్రతిపాదనను ముందుకు తీసికెళ్లే బాధ్యత తీసుకున్నారని అన్నారు. అగ్నివీర్‌గా నియమితుడైన సైనికుడికి నెలకు రూ.20 వేలు ఇవ్వాలని ప్రభుత్వం తొలుత చేసిన ప్రతిపాదనను ఆయన తప్పుపట్టారు. 'దేశం కోసం జీవితాన్నే త్యాగం చేసేందుకు సిద్ధపడిన సుశిక్షితుడైన సైనికుడిని ఓ దినసరి వేతన కార్మికుడితో ఎలా పోల్చగలం? మేము గట్టిగా సిఫార్సు చేసేటప్పటికి ఈ మొత్తాన్ని రూ.30 వేలకు పెంచారు' అని అన్నారు.

2020లో భారత్, చైనా దళాల మధ్య జరిగిన ఘర్షణలను జనరల్ నారావనే తన పుస్తకంలో ప్రస్తావించారు. 'మీరు ఏది అనుకుంటే అది చేయమని రక్షణ మంత్రి రాజ్‌నాథ్ నాకు చెప్పారు. కానీ దేశంలో పరిస్థితి బాగా లేదు. కోవిడ్ మహమ్మారి తన ప్రతాపం చూపుతోంది. ఆర్థిక పరిస్థితి దారుణంగా ఉంది. అంతర్జాతీయ సరఫరాలకు ఆటకం కలుగుతోంది. ఈ పరిస్థితుల్లో దీర్ఘకాలిక చర్యలకు ఎలా దిగగలం?' అని తెలిపారు.

బిజినెస్

జీడీపీలో తగ్గిన వ్యవసాయం వాటా

- 30 ఏండ్లలో 35 శాతం నుంచి 15 శాతానికి పతనం
- పెరిగిన సేవలు, పారిశ్రామిక రంగాలు : మంత్రి అర్జున్ ముంద్రా వెల్లడి



న్యూఢిల్లీ : దేశ ఆర్థిక వ్యవస్థకు వెన్నెముకలాగా ఉన్న వ్యవసాయ రంగం పరపతి క్రమంగా తగ్గిపోతోంది. కోవిడ్ సమయంలోనూ అన్ని రంగాలు విఫలం కాగా.. వ్యవసాయం, దాని అనుబంధ రంగాలు జీడీపీకి మద్దతుగా నిలిచాయి. అయినా ప్రభుత్వాలు వ్యవసాయంపై చేస్తున్న నిర్లక్ష్యంతో ఆ రంగం జీడీపీలో క్రమంగా కీలక వాటాను కోల్పోతోంది. ఇందుకు కేంద్ర మంత్రి లోకసభకు ఇచ్చిన వివరణనే నిదర్శనం. "జీడీపీలో వ్యవసాయ రంగం వాటా 1990-91లో 35 శాతంగా ఉంది. 2022-23లో 15 శాతానికి తగ్గింది. పారిశ్రామిక, సర్వీస్ సెక్టార్ వేగంగా వృద్ధి చెందడంతోనే వ్యవసాయ రంగం వాటా తగ్గింది." అని లోక్‌సభలో కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి అర్జున్ ముంద్రా అన్నారు. ఉత్పత్తి పడిపోవడం వల్ల వ్యవసాయ రంగం వాటా తగ్గిపోలేదని.. పరిశ్రమలు, సర్వీస్ సెక్టార్‌లో ఉత్పత్తులు వేగంగా పెరగడమే కారణమన్నారు. వ్యవసాయం, అనుబంధ రంగాలు గత ఐదేండ్లలో ఏడాదికి 4శాతం చొప్పున వృద్ధి సాధించాయన్నారు. వ్యవసాయానికి సంబంధించి కేవలం మన దేశంలోనే కాకుండా అంతర్జాతీయంగా కూడా ఇలాంటి పరిస్థితులే ఉన్నాయన్నారు. గ్లోబల్ జీడీపీలో వ్యవసాయ రంగం వాటా 4శాతంగా ఉందన్నారు. వ్యవసాయ రంగంలో ఉత్పత్తి పెంచడానికి, మౌలిక సదుపాయాలు కల్పించేందుకు, వనరులను సమర్థంగా వినియోగించేందుకు ప్రభుత్వం వివిధ పథకాలు, సంస్కరణలు తీసుకొచ్చిందన్నారు. కేంద్ర ప్రభుత్వం రైతులకు ఆర్థిక సహాయం అందిస్తుందన్నారు. 2019 నుంచి పీఎం కిసాన్ కింద ఏడాదికి మూడు విడతల్లో ఎకరాకు మొత్తంగా రూ.6వేలు ఇస్తుందన్నారు. 11 కోట్ల మంది రైతులకు ఇప్పటి వరకు రూ.2.81 లక్షల కోట్లు అందించామన్నారు.

గ్రాన్యూల్స్ ఇండియాకు అవార్డ్



హైదరాబాద్ : ప్రముఖ ఔషధ ఉత్పత్తుల కంపెనీ గ్రాన్యూల్స్ ఇండియాకు మరో అవార్డు దక్కింది. బుధవారం హైదరాబాద్‌లో తెలంగాణ స్టేట్ రెన్యూవబుల్ ఎనర్జీ డెవలప్మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ 2023 అవార్డుల ప్రధానోత్సవం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలంగాణ స్టేట్ ఎనర్జీ కన్సర్వేషన్ అవార్డ్ 2023లో గ్రాన్యూల్స్ ఇండియా ప్రథమ స్థానం గోల్డ్ అవార్డు గెలుచుకుంది. ఈ అవార్డ్‌ను చందన్ మిత్రా చేతుల నుంచి గ్రాన్యూల్స్ కంపెనీ ప్రతినిధులు ఇంజనీరింగ్ విభాగం జీఎం బంగారు బాబు భాగవతుల, ఎలక్ట్రికల్స్ ఏజీఎం చెల్లూరి వెంకటేశ్వర రావు అందుకున్నారు. సంస్థ గత వార్షిక సంవత్సరం 2022-23 లో 27.48 లక్షల యూనిట్ల విద్యుత్, కర్బన ఉద్గారాలను నివారించడంలో ఈ అవార్డ్‌ను దక్కించుకుంది.

10వేల విద్యా సంస్థలకు రుణాల జారీ లక్ష్యం : ఆక్సిలో ఫిన్‌సర్వ్

హైదరాబాద్ : వచ్చే 2028 నాటికి దేశంలో 10,000 పాఠశాలలు, విద్యా సంస్థలకు రుణ నిధులు సమకూర్చాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు ఆక్సిలో ఫిన్‌సర్వ్ పేర్కొంది. విద్యా సంస్థలు తమ సామర్థ్య పెంపుదల, ప్రాంగణాల విస్తరణ కోసం భూమి కొనుగోలు, బోధనా సౌకర్యాల ఆధునీకరణ, అధిక ఖర్చుతో కూడిన అప్పుల భర్తీకి సంబంధించిన అవసరాలను తీర్చడానికి నిధులు అందించనున్నట్లు పేర్కొంది. 'మేము మార్చి 2018లో విద్యా సంస్థలకు నిధులను అందించడం ప్రారంభించాము. కరోనా తర్వాత సాధారణ స్థితికి పరిస్థితులు రావడంతో, మేము ఇప్పుడు ఈ విభాగాన్ని దూకుడుగా ముందుకు కొనసాగిస్తున్నాము..." అని ఆక్సిలో ఫిన్ సర్వ్ ఎండి, సీఈఓ నీరజ్ సక్సేనా పేర్కొన్నారు.

కర్నూలుకు విస్తరించిన నివా బుపా


నవతెలంగాణ బిజినెస్ బ్యూరో

niva Bupa Health Insurance

ఆరోగ్య బీమా సంస్థ నివా బుపా హెల్త్ ఇన్సూరెన్స్ (గతంలో మ్యాక్స్ బుపా హెల్త్ ఇన్సూరెన్స్) తాజాగా కర్నూలుకు తన సేవలను విస్తరించినట్లు ప్రకటించింది. నగరంలో ప్రజలకు తగిన అవగాహన కార్యక్రమాలను నిర్వహించడం ద్వారా తన వ్యాపార అవకాశాలను మెరుగుపరుచుకోవాలని భావిస్తోందని నివా బుపా హెల్త్ ఇన్సూరెన్స్ డైరెక్టర్ అంకుర్ ఖర్బందా తెలిపారు. నగరంలో నివసిస్తున్న గృహిణులు, సీనియర్ సిటిజన్లను బీమా ఏజెంట్లుగా ప్రోత్సహించడం ద్వారా వారు ఆర్థికంగా స్వతంత్రులుగా మారేందుకు కంపెనీ తన వంతు సహకారాన్ని అందిస్తుందన్నారు. వచ్చే ఏడాదిలో దేశ వ్యాప్తంగా దాదాపు 200 మంది సలహాదారులను నియమించుకోవాలని నిర్దేశించుకున్నట్లు పేర్కొంది.

ఆందోళన వద్దు..అప్రమత్తం తప్పనిసరి

'జెఎన్-1'పై రాష్ట్రాలకు కేంద్ర ఆరోగ్యశాఖ మార్గదర్శకాలు





న్యూఢిల్లీ : దేశంలో మళ్లీ కోవిడ్ కలకలం రేపుతోంది. జెఎన్-1 సబ్ వేరియంట్ కారణంగా కోవిడ్ పాజిటివ్ కేసులు మళ్లీ పెరుగుతున్న నేపథ్యంలో కేంద్ర ఆరోగ్యశాఖ మంత్రి మన్‌సుఖ్ మాండవీయ రాష్ట్రాల అధికారులతో ఉన్నత స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వాలకు ఆయన కీలక సూచనలు చేశారు. కొత్త వేరియంట్‌పై ఆందోళన అవసరం లేదని అయితే అప్రమత్తత తప్పనిసరి అని ఆయన తెలిపారు. ప్రతి మూడు నెలలకోసారి ఆస్పత్రుల్లో మాక్ డ్రిల్ నిర్వహించాలని సూచించారు. 'ఆస్పత్రుల సన్నద్ధత, వైరస్ వ్యాప్తిని నిరోధించడం, ప్రజలకు అవగాహన కల్పించడంపై సిద్ధంగా ఉండాలి. ఆస్పత్రుల్లో ప్రతి మూడు నెలలకోసారి మాక్ డ్రిల్ నిర్వహించాలి' అని ఆయన కోరారు.

కాగా కోవిడ్ సబ్‌వేరియంట్ జెఎన్-1 ఇప్పటికే పలు దేశాల్లో వెలుగు చూసినట్లు ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యుహెచ్ఓ) వెల్లడించింది. అమెరికా, చైనా, సింగపూర్‌తోపాటు భారత్‌లోనూ ఈ కేసులు నమోదైనట్లు తెలిపింది. మరోవైపు గతవారం రోజుల్లోనే సింగపూర్‌లో 56 వేల కోవిడ్ కేసులు నమోదయ్యాయి.

3 రాష్ట్రాల్లో 21 కేసులు నమోదు

కోవిడ్-19 ఉపరకం జెఎన్-1కు సంబంధించి మూడు రాష్ట్రాల్లో ఇప్పటి వరకు 21 కేసులు గుర్తించినట్లు కేంద్ర ఆరోగ్యశాఖ పరిధిలోని ఇండియన్ సార్స్-కోవ్2 జీనోమిక్స్ కన్సార్టియం వెల్లడించింది. గోవాలో అత్యధికంగా 19, కేరళ, మహారాష్ట్రలో ఒక్కొక్కటి చొప్పున కోవిడ్-19 ఉపరకం కేసులు నమోదైనట్లు తెలిపింది. కేంద్ర ఆరోగ్యశాఖ బుధవారం వెల్లడించిన సమాచారం ప్రకారం.. ఒక్కరోజే 614 కేసులు, మూడు మరణాలు నమోదయ్యాయి. మే 21 తర్వాత ఈ స్థాయిలో కేసులు నమోదు కావడం ఇదే తొలిసారి. దీంతో దేశంలో కోవిడ్ క్రియాశీల కేసుల సంఖ్య 2,311కు చేరింది.

కేరళ అప్రమత్తం

కోవిడ్ కేసులు మళ్లీ పెరుగుతున్న దరిమిలా కేరళ ప్రభుత్వం అప్రమత్తమైంది. ఇప్పటికే 1,192 ప్రభుత్వ ప్రయివేటు ఆస్పత్రుల్లో ఈ నెల 13 నుంచి 16 వరకు ఆన్‌లైన్ మాక్‌డ్రిల్ నిర్వహించారు. ఉన్నతాధికారులతో రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి వీణాజార్జి ఎప్పటికప్పుడు పరిస్థితిని సమీక్షిస్తున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కోవిడ్ రోగుల చికిత్స కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని, ఆస్పత్రుల్లో ఐసోలేషన్ వార్డులు, రూములు, ఆక్సిజన్, ఐసీయూ బెడ్లు, వెంటిలేటర్స్ ఉండేలా చూసుకోవాలని ఆదేశించినట్టు తెలిపారు. విషమంగా లేని రోగులను మెడికల్ కాలేజీలకు పంపించకుండా, స్థానిక ఆస్పత్రుల్లోనే చికిత్స అందిచాలని సూచించినట్లు తెలిపారు.

కోవిడ్ పాజిటివ్‌గా తేలితే, పరీక్ష చేసిన ఆస్పత్రులోనే వెంటనే చికిత్స అందించాలని అధికారులను నిర్దేశించారు. గర్భిణీలు, వద్దుల పట్ల ప్రత్యేక దృష్టి సారించాలని, ఆస్పత్రి సిబ్బంది, రోగులు, విజిటర్లు తప్పనిసరిగా మాస్కులు ధరించాలని సూచించినట్లు పేర్కొన్నారు. రాష్ట్రంలో 1,957 ఆక్సిజన్ బెడ్లు, 2,454 ఐసీయూ బెడ్లు, 937 వెంటిలేటర్ ఐసీయూ బెడ్లు అందుబాటులో ఉన్నాయని ఆమె తెలిపారు. పస్తుతం రాష్ట్రంలో ఉన్న యాక్టివ్? కేసుల్లో ఒక వ్యక్తి తప్ప మిగిలిన వారంతా సాధారణ లక్షణాలతోనే ఉన్నారని ఆమె చెప్పారు. ఇటీవల కరోనాతో మరణించిన వారందరూ 65 ఏండ్లకు పైబడి, క్యాన్సర్, డయాబెటిస్ లాంటి ఇతర ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్నవారేనని వీణా జార్జి వివరించారు. ఒక వ్యక్తికి మాత్రమే కోవిడ్ ఉపరకం జెఎన్ 1 ఒమిక్రాన్ సోకిందని, అతను సైతం కొలుకున్నారని ఆమె తెలిపారు.



దాహం..దాహం

తాగునీటి ఎద్దడితో గాజాలోని చిన్నారులకు పెను ప్రమాదం : ఐరాస హెచ్చరిక

వాషింగ్టన్ : గాజాపై ఇజ్రాయిల్ భీకర దాడులతో ఆ ప్రాంతం తీవ్ర మంచి నీటి ఎద్దడి, పారిశుద్ధ సమస్యలు ఎదుర్కొంటోందని, ఈ సమస్యలతో చిన్నారులకు పెను ప్రమాదం పొంచిఉందని ఐరాసకు చెందిన యూనిసెఫ్ హెచ్చరించింది. ఇజ్రాయిల్ దాడులతో గాజా ప్రాంతంలోకి ప్రజలకు రోజుకు కేవలం 1.5 నుంచి 2 లీటర్ల వరకూ మాత్రమే అనుమతి ఇస్తున్నారని, ఇది ప్రజల మనుగడ కోసం సిఫారసు చేసిన అవసరాల కంటే చాలా తక్కువని యూనిసెఫ్ ఆవేదన వ్యక్తం చేసింది.

సరైన తాగునీటి సౌకర్యం, పారిశుద్ధం వ్యవస్థ లేని చిన్నారులు వివిధ వ్యాధుల భారీన పడే అవకాశం ఎక్కువగా ఉందని తెలిపింది. ఇజ్రాయిల్ దాడుల ప్రభావానికి గురువుతున్న ప్రజల్లో సగం మంది చిన్నారులై ఉన్నారని వివిధ గణాంకాలు చెబుతున్నాయని గుర్తు చేసింది. వీరికి ఆహారం, నీరు, ఆశ్రయం, మందులు అత్యవసరమని పేర్కొంది. ఇజ్రాయిల్ వరస దాడుల కారణంగా గాజాలో నీరు, పారిశుధ్య వ్యవస్థలు అధ్వాన స్థితిలో ఉన్నాయని తెలిపింది. ప్రజలకు కేవలం మనుగడ కోసమే రోజుకు 3 లీటర్లు అవసరమని, స్నానం, వంట, ఇతర అవసరాలను కూడా లెక్కిస్తే రోజుకు కనీసం 15 లీటర్లు అవసరమని యూనిసెఫ్ స్పష్టం చేసింది. సరైన మంచినీరు లేక గాజాలో ప్రస్తుతం ప్రజలు లవణీయత ఎక్కువగా ఉన్న, కాలుష్యం ఎక్కువగా ఉన్న నీటిని కూడా ఉపయోగించాల్సి వస్తోందని యూనిసెఫ్ ఆందోళన వ్యక్తం చేసింది.

దీని వలన ప్రజలు వ్యాధుల భారీన పడుతున్నారని తెలిపింది. ప్రపంచ ఆరోగ్య సంస్థ సమాచారం ప్రకారమే నవంబర్ 29 నుంచి డిసెంబరు 10 వరకూ కేవలం అతిసారం కేసులే ఐదేళ్లలోపు చిన్నారుల్లో 66 శాతం, మిగిలిన వారిలో 55 శాతం పెరిగాయి. మెనింజైటిస్, చికెన్‌పాక్స్, కామెర్లు, శ్వాసకోశ ఇన్‌ఫెక్షన్లు వంటి కేసులు కూడా భారీగా పెరిగాయి. పూర్తి, సరైన సమాచారం లేని కారణంగా కచ్చితమైన గణాంకాలను వెల్లడించలేకపోతున్నామని కూడా ప్రపంచ ఆరోగ్య సంస్థ తెలిపింది.

మార్కెట్లపై బేర్ పంజా

- సెన్సెక్స్ 931 పాయింట్ల పతనం

ముంబయి : అమ్మకాల ఒత్తిడితో మార్కెట్లు కుప్పకూలాయి. బుధవారం ఉదయం లాభాలతో ప్రారంభమైన సూచీలు మధ్యాహ్నం వరకు సానుకూలంగా రాణించినప్పటికీ.. ఆ తర్వాత ఒక్క సారిగా పతనం వైపు మళ్లాయి. అన్ని రంగాల షేర్లు ఒత్తిడికి గురి కావడంతో చివరి రెండు గంటల్లో భారీ నష్టాలను ఎదుర్కొన్నాయి. తుదకు బీఎస్ఈ సెన్సెక్స్ 931 పాయింట్లు లేదా 1.3 శాతం క్షీణించి 70,506 కు పడిపోయింది. ఇంట్రాడేలో 71,913-70,303 పాయింట్ల మధ్య కదలాడింది. ఎన్ఎస్ఈ నిఫ్టీ 303 పాయింట్లు కోల్పోయి 21,150 వద్ద ముగిసింది. దీంతో మార్కెట్లు 2023 అక్టోబర్ తర్వాత అతిపెద్ద ఒకరోజు నష్టాన్ని నమోదు చేశాయి. గత కొన్ని రోజులుగా భారీగా పెరిగిన సూచీలకు.. అంతర్జాతీయ ప్రతికూల అంశాలు అమ్మకాలకు పురిగొల్పాయని నిపుణులు పేర్కొంటు న్నారు. డాలరుతో పోలిస్తే రూపాయి మారకం విలువ రూ.83.18 వద్ద ముగిసింది. సెన్సెక్స్-30 సూచీలో ఒక్క హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ మినహా, నిఫ్టీ 50లో 46 స్టాక్స్ నష్టాలను చవి చూశాయి. టాటా స్టీల్, ఎన్‌టిపిసి, టాటా మోటార్స్, హెచ్‌సిఎల్ టెక్, ఎంఅండ్ఎం, ఎస్‌బిఐ, పవర్‌గ్రిడ్, టెక్ మహీంద్రా, ఎల్అండ్‌టి స్టాక్స్ అధికంగా నష్టపోయిన వాటిలో ముందు వరుసలో ఉన్నాయి.

తృణమూల్ ఎంపీ మిమిక్రీపై మోడీ విచారం

న్యూఢిల్లీ : కేంద్ర ప్రభుత్వ నిరంకుశ వైఖరిని నిరసిస్తూ ప్రతిపక్షాల సభ్యులు పార్లమెంటు ఆవరణలో నిర్వహించిన మాక్ పార్లమెంటు తీరుపై ప్రధానమంత్రి నరేంద్ర మోడీ విచారం వ్యక్తం చేశారు. తృణమూల్ కాంగ్రెస్ ఎంపి కల్యాణ్ బెనర్జీ రాజ్యసభ ఛైర్మన్ జగదీప్ ధన్కడ్‌ను అవమానించేలా మిమిక్రీ చేశారని ఆయన ఆరోపించారు. ఇదే అంశంపై ఉపరాష్ట్రపతి కార్యాలయం కూడా బుధవారం ఒక ప్రకటన విడుదల చేసింది. జగదీప్ ధన్కడ్‌కు ప్రధాని మోడీ ఫోన్ చేసి..తన విచారాన్ని వ్యక్తీకరించినట్లు ఆ ప్రకటనలో పేర్కొన్నారు. అయితే 'ఇలాంటి అవమానాలు నా లక్ష్యాన్ని మార్చలేవు' అని ధన్కడ్ సామాజిక మాధ్యమాల్లో తన స్పందన తెలియజేశారు. తనను అవమానించినా భరిస్తాను కానీ, పార్లమెంటును అవమానిస్తే సహించేది లేదని ఆయన హెచ్చరించారు. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము కూడా మిమిక్రీ అంశంపై తీవ్రంగా స్పందించారు. ధన్కడ్‌పై సదరు ఎంపీ పార్లమెంటు కాంప్లెక్స్ మిమిక్రీ చేయడాన్ని చూసి తాను విస్తుపోయానని, ప్రజా ప్రతినిధులకు భావాలు వ్యక్తీకరించే స్వేచ్ఛ ఉందని, కానీ ఆ వ్యక్తీకరణ నిబంధనలకు లోబడి ఉండాలని ఆమె అభిప్రాయపడ్డారు. పార్లమెంట్ కాంప్లెక్స్‌లో ఉపరాష్ట్రపతిని అనుసరిస్తూ మిమిక్రీ చేయడం తీవ్రమైన దుష్ప్రవర్తన అని లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా పేర్కొన్నారు. ధన్కడ్‌ను ప్రత్యక్షంగా కలిసి ఓం బిర్లా విచారం వ్యక్తం చేసినట్లు ఉపరాష్ట్రపతి కార్యాలయం పేర్కొంది. మరోవైపు పార్లమెంటులో ఎన్‌డిఎ సభ్యులు కూడా తృణమూల్ ఎంపీ తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. సభలో తమతమ స్థానాల్లో నిలబడి నిరసన తెలియజేశారు.

ఎవరినీ ఉద్దేశించినది కాదు : కల్యాణ్ బెనర్జీ

అయితే తాను చేసిన మిమిక్రీ ఎవరినీ ఉద్దేశించినది కాదని మాక్ పార్లమెంటులో మిమిక్రీ చేసిన తృణమూల్ కాంగ్రెస్ ఎంపీ కల్యాణ్ బెనర్జీ చెప్పారు. మాక్ పార్లమెంటు లోక్‌సభ గురించా, రాజ్యసభ గురించా అనేది తానెక్కడా చెప్పలేదన్నారు. తనకంటే సీనియర్‌గా, మాజీ గవర్నర్‌గా, ఉపరాష్ట్రపతిగా ధన్కడ్ అంటే తనకు ఎంతో గౌరవమని పేర్కొన్నారు.

ఎవరు ఎవరినీ అవమానించారు? : రాహుల్

ఈ ఘటనపై బిజెపి నేతల వాదనను కాంగ్రెస్ సీనియర్ నేత రాహుల్ గాంధీ ధీటుగా తిప్పికొట్టారు. ఎవరు ఎవరినీ అవమానిస్తున్నారో ప్రజలందరికీ తెలుసునని ఆయన వ్యాఖ్యానించారు. అప్రజాస్వామికంగా రికార్డు స్థాయిలో ప్రతిపక్ష సభ్యులను సస్పెండ్ చేయగా తామంతా పార్లమెంటు ఆవరణలో కూర్చొని నిరసన తెలిపామని, ఆ దృశ్యాలను తాను కూడా ఫోన్‌లో రికార్డు చేశానని రాహుల్ పేర్కొన్నారు. కానీ ఎవరు? ఎవరిని అవమానించారో అందరికీ తెలుసన్నారు. సుమారు 150 మంది ప్రతిపక్షాల ఎంపీలను బయటకు నెట్టేశారని, వారి గురించి ఏ మీడియాలోనూ చర్చ జరగడం లేదని ఆయన వాపోయారు. అదానీ, రఫేల్, నిరుద్యోగం వంటి వాటిపైనా చర్చ జరపడం లేదన్నారు. ప్రతిపక్షాల ఎంపీలు సభ వెలుపల కూర్చుంటే ..మిమిక్రీ పెద్ద ద్రోహమైనట్లు మాట్లాడుతుండటం సిగ్గుచేటు అని పేర్కొన్నారు. మీడియా సంస్థలు కొన్ని వార్తలను చూపించాలని, అది వారి బాధ్యత అని రాహుల్ హితవు పలికారు

ఆ మంత్రిని తొలగించండి : తమిళనాడు గవర్నర్ డిమాండ్

చెన్నై : తమిళనాడు ప్రభుత్వంపై గవర్నర్ ఆర్.ఎన్.రవి మరోసారి అక్కసు వెళ్లగక్కారు. రాష్ట్ర క్యాబినెట్ నుంచి కె. పొన్ముడిని తొలగించాలని గవర్నర్ డిమాండ్ చేసినట్టు సంబంధిత వర్గాలు బుధవారం పేర్కొన్నాయి. ఈ మేరకు రాష్ట్ర ముఖ్యమంత్రి ఎం.కె. స్టాలిన్‌కి లేఖ రాసినట్టు ఆ వర్గాలు తెలిపాయి. రాష్ట్ర అసెంబ్లీ పంపిన బిల్లులను ఆమోదించకుండా గవర్నర్ ఉద్దేశపూర్వకంగా జాప్యం చేస్తున్నారని డిఎంకె సుప్రీంకోర్టును ఆశ్రయించిన సంగతి తెలిసిందే. తమ నేత అసెంబ్లీ సీటు, క్యాబినెట్ స్థానాన్ని కోల్పోవచ్చని డీఎంకే ప్రతినిధి శరవణన్ అన్నాదురై మీడియాకి తెలిపారు. అయితే సుప్రీంకోర్టులో అవకాశం ఉందని అన్నారు. అక్రమాస్తుల కేసులో ఉన్నత విద్యాశాఖ మంత్రి కె. పొన్ముడిని మద్రాస్ హైకోర్టు దోషిగా నిర్ధారించిన సంగతి తెలిసిందే. పొన్ముడి, ఆయన భార్యను గురువారం కోర్టు ఎదుట హాజరుకావాలని ఆదేశించింది. అయితే గతంలో పొన్ముడి పిటిషన్‌ను సుప్రీంకోర్టు తిరస్కరించింది. కాగా, ఈ కేసు 2006-2011 సమయంలో అధికారంలో ఉన్న డిఎంకె ప్రభుత్వానిది. పొన్ముడి రూ.1.36 కోట్లకు పైగా ఆస్తులను కలిగి ఉన్నాడని ఆరోపణ. అయితే 2011లో అన్నాడిఎంకె అధికారంలోకి వచ్చిన తర్వాత ఈ కేసుని తిరిగి తెరపైకి తీసుకువచ్చింది.

సమాచారం ఇస్తే స్పందిస్తాం

- 'ఖలిస్తానీ నేత పన్నూ హత్యకు కుట్ర'పై మోడీ

న్యూఢిల్లీ : ఖలిస్థానీ ఉగ్రవాది, నిషేధిత 'సిక్ ఫర్ జస్టిస్' నేత గురుపత్వంత్ సింగ్ పన్నూ హత్యకు అమెరికాలో జరిగిన కుట్రలో భారత్‌కు చెందిన వ్యక్తి ఉన్నారనే ఆరోపణలపై ప్రధానమంత్రి నరేంద్ర మోడీ తొలిసారి స్పందించారు. ఈ కేసుకు సంబంధించి అలాంటి సమాచారం ఏదైనా తమకు అందిస్తే కచ్చితంగా పరిశీలిస్తామని గురువారం ఓ ప్రముఖ ఆంగ్ల దినపత్రికకు ఇచ్చిన ఇంటర్వ్యూలో మోడీ చెప్పారు. ఇలాంటి కొన్ని ఘటనలు ప్రపంచంలోని రెండు అతిపెద్ద ఆర్థిక వ్యవస్థలు, ప్రజాస్వామ్య దేశాలైన భారత్-అమెరికా మధ్య సంబంధాలను దెబ్బతీయలేవని ఆయన వ్యాఖ్యానించారు. 'భారత పౌరులు ఇతర దేశాల్లో ఏదైనా చేసినట్లు సమాచారం వస్తే దానిపై విచారణ జరిపేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉంటుంది. చట్టానికి లోబడి పాలన చేసేందుకు కట్టుబడి ఉన్నాం. అదేవిధంగా భారత్‌కు వ్యతిరేకంగా కొన్ని ఉగ్రవాద గ్రూపులు విదేశాల్లో కార్యకలాపాలు నిర్వహించడం ఆందోళనకరం. భావప్రకటనా స్వేచ్ఛ పేరుతో హింసను ప్రేరేపిస్తున్నారు. ఇటీవలి కాలంలో జరిగిన కొన్ని ఘటనలను భారత్-అమెరికా ద్వైపాక్షిక సంబంధాలతో ముడిపెట్టడం భావ్యం కాదు. ఎంతోకాలంగా రెండు దేశాల మధ్య ద్వైపాక్షికంగా బలమైన సంబంధాలు ఉన్నాయి' అని మోడీ అన్నారు. పన్నూ హత్యకు అమెరికాలో కుట్ర జరిగిందంటూ కొన్ని రోజుల క్రితం ఓ కథనం ప్రచురించిన అంతర్జాతీయ మీడియా సంస్థ దాని వెనక భారత్ హస్తం ఉందని పేర్కొంది.